R.N.I. No. APTEL 06225 / 1 / 1 / 99 - TC

### సాయం సంధ్యార్ఘ్యము.

పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభే అభ్యుదయ ముహూర్తే జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవి సహిత ఏకైక అఖండ గురుసత్తా ప్రీత్యర్థం సాయం సంధ్యార్ఘ్య ప్రధానం కరిష్యే.

(గాయత్రీ మంత్రంతో 3 సార్లు అర్ఘ్యం)

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ స్వాహా॥

### మంత్రజపము

గాయత్రీ మంత్రజపము 12 సార్లు.
అనుగ్రహ మాలామంత్రము 3 సార్లు.
శరణాగతి మంత్రము 3 సార్లు. (ఓం హ్రీం శ్రీకృష్ణ శ్యామ కమలనయన దత్తాత్రేయాయ శరణం మమ హ్రీం)

### సూర్యార్ఘ్యము

ఓం సూర్యదేవ సహస్రాంశో తేజోరాశే జగత్పతే
అనుకంపయ మాం భక్త్యా గృహాణార్ఘ్యం దివాకర

ఓం సూర్యాయ నమః ఓం ఆదిత్యాయ నమః ఓం భాస్కరాయ నమః

### యంత్రమును గీయాల్సిన విధానము

తూర్పు

| ఉత్తరం | | | | దక్షిణం |
|---|---|---|---|---|
| | 6 | 7 | 2 | |
| | 1 | 5 | 9 | |
| | 8 | 3 | 4 | |

పడమర

ఆదివారము (రవి)

| | | |
|---|---|---|
| 7 | 8 | 3 |
| 2 | 6 | 10 |
| 9 | 4 | 5 |

సోమవారము (చంద్రుడు)

| | | |
|---|---|---|
| 8 | 9 | 4 |
| 3 | 7 | 11 |
| 10 | 5 | 6 |

మంగళవారము (కుజుడు)

| | | |
|---|---|---|
| 9 | 10 | 5 |
| 4 | 8 | 12 |
| 11 | 6 | 7 |

బుధవారము (బుధుడు)

| | | |
|---|---|---|
| 10 | 11 | 6 |
| 5 | 9 | 13 |
| 12 | 7 | 8 |

గురువారము (గురుడు)

| | | |
|---|---|---|
| 11 | 12 | 7 |
| 6 | 10 | 14 |
| 13 | 8 | 9 |

శుక్రవారము (శుక్రుడు)

| | | |
|---|---|---|
| 12 | 13 | 8 |
| 7 | 11 | 15 |
| 14 | 9 | 10 |

శనివారము (శని)

From:
Swarnayugamu, Near: Nataraj Theatre, Bhimavaram - 534 002, W.G. Dt. Ph. 35911 (R).

రూ. 50-00

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 నవంబరు 1998 సంచిక - 10



మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.

## విషయసూచిక


| | |
|---|---|
| 1. పరివ్రాజక వృత్తి - ఒక పరిచయం | 4 |
| 2. పరివ్రాజకుల మానసిక స్థితి | 10 |
| 3. పరివ్రాజకుల త్రివిధ శక్తులు | 16 |
| 4. పరిణామక్రమం | 22 |


## విజ్ఞాపన

పరిజనులకు నమస్కారం,

నవంబరు, డిశంబరు, జనవరి స్వర్ణయుగము పత్రిక కొరకు ఎదురు చూస్తున్న మీకు బహుశా గుప్తవిద్య - ఒక పరిచయం పుస్తకం కొంత ఊరటని కలిగించి ఉంటుంది.

మాష్టారు సీక్రెట్ డాక్టిన్‌పై ఇచ్చిన ఉపన్యాసాలను ప్రత్యేక పుస్తకాలుగా అందించే ప్రయత్నాన్ని సెప్టెంబరు 24న మొదలు పెట్టి, ఒక నెల రోజుల్లో ఆ పని పూర్తవుతుందని భావించాను. కాని జనవరి 1 నాటికి ఒక పుస్తకం మాత్రమే పూర్తయింది.

జరిగిన జాప్యంలో ప్రధానమైన కారణాలు, గుప్తవిద్యలాంటి సబ్జెక్ట్‌ని అర్థం చేసుకొని పుస్తక రూపంలో మలచాలి అని చేసిన ప్రయత్నం ఒకటైతే, డి.టి.పి. వర్కుని ఎక్కువ సమయం తీసుకొని చేయాల్సిరావడం ఇంకొక కారణం. పై కారణాలలోని సహేతుకతని అర్థం చేసుకొని పత్రికకు మీ ప్రోత్సాహాన్ని కొనసాగించ వలసినదిగా కోరుచున్నాను. పత్రికకు ప్రస్తుతం ఒక సొంత కంప్యూటరు ఏర్పడడంతో ఈ నెలాఖరు నుండి పత్రిక సకాలంలో వెలువడడం సాధ్యమైతుందని తెలియజేస్తూ,

మీ,

సీతారాముడు


*From :-* ☏ 231755.
P. SITA RAMUDU,
8-3-5. R.T.C. Depot Back Road,
BHIMAVARAM - 534 203.



స్వర్ణయుగము

చందా వివరాలు:
విడి ప్రతి - రూ. 10-00
ఒక సంవత్సరం - రూ. 120-00
(నాలుగు ప్రత్యేక సంచికలతో)
3 సంవత్సరాలు - రూ. 360-00
(పన్నెండు ప్రత్యేక సంచికలతో)

ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా
పి. సీతారాముడు
గాయత్రి ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ
శ్రీరామ్ టెక్ కాంప్లెక్స్
సుందరం థియేటర్ వద్ద
భీమవరం - 534202 ప.గో. జిల్లా
ఫోన్: 24650




**Stand up**

**Be bold**



**Be strong**

**Take the whole responsibility on your own shoulders**

ఓం ..... ఓం ..... ఓం .....

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురవే నమః
అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరం
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవే నమః
ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మావాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే
ఓం భూర్భువః స్వః తత్సంతుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్
ఓం భూర్భువః స్వః తత్సంతుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్
ఓం భూర్భువః స్వః తత్సంతుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

# స్వర్ణయుగము

పరిజనులకు నమస్కారం,

నూతన యుగావిష్కారానికి ఇంకా కేవలం కొన్ని నెలలు మాత్రమే సమయం ఉండడంతో భారతీయ ఆధ్యాత్మికత యొక్క ప్రభను ప్రపంచం నలుమూలలా వ్యాపింపజేయడానికి చేపట్టవలసిన కార్యక్రమాల బజారోపణను మాష్టారు చాలా వేగంగా చేస్తున్నారు. వాటిల్లో ఈ కాలానికి తగినట్టుగా నవీన పరివ్రాజకల నిర్మాణం ఒకటి. తమకు తెలిసిన జ్ఞానాన్ని ఇతరులకి అందించాలనే సహజమైన ప్రవృత్తిగల వారందరూ ఈ పరివ్రాజకా బాధ్యతలను స్వీకరించడానికి ఆహ్వానితులే.

ఈనాడు జరుగుతున్న మహాద్భుత సంఘటనలలో నిమిత్తమాత్రులుగా క్రియాశీలక భూమిక నిర్వహించే పరివ్రాజకులకి మాష్టారు చేస్తున్న మార్గదర్శనం ఈ సంచికలో ఇవ్వబడింది. రాబోవు రెండు, మూడు సంచికలు గూడా ప్రధానంగా ఈ విషయంపైనే ఉంటాయి. ఈ సంచికలు మనలో సహజంగా ఉండే పరివ్రాజక ప్రవృత్తిని జాగృతం చేయడానికి ఉపకరిస్తాయని భావిస్తూ,

సీతారాముడు.

> నన్ను ఏకాగ్రతతో ఆహ్వానిస్తే, కాదనగలిగే ధైర్యం నాకు లేదు.
>
> మెహెర్‌బాబా

# పరివ్రాజక వృత్తి - ఒక పరిచయం

**భారతీయ సనాతన ధర్మ సాంప్రదాయంలో పరివ్రాజక వృత్తి అనేది ఒక విశేషమైన విశిష్టమైనటువంటి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరచుకొన్న వ్యక్తులకు నిర్దేశించినటువంటి ఒక జీవిత విధానం. ఆ జీవిత విధానాన్ని ఈనాడు మనం అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాం.**

**పరివ్రాజక వృత్తి**

- పరివ్రాజక వృత్తి నిర్వచనం
- పరివ్రాజకుల సహజ బాధ్యత
- పరివ్రాజకుల లక్ష్యం
- ఋషులకి, సైంటిస్టులకి మధ్య ఉన్న సంబంధం

*పరివ్రాజక వృత్తి అంటే తాను అర్థం చేసుకొన్నటువంటి పరమ సత్యాలను అందరికి అందించడం.* పరమ సత్యాలు (Absolute truths) అంటే సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు, ఆరోగ్యంగా ఉన్నటువంటి వ్యక్తికి ఆకలేస్తుంది, ప్రతి ప్రాణి నిద్రపోతాడు, ఉప్పు ఉప్పగా ఉంటుంది, పంచదార తీయగా ఉంటుంది మొదలైన ప్రకృతిలోని రహస్యాలు. వీటిని సనాతన ధర్మం నిత్యనూతనంగా మనకి అందిస్తూనే ఉంది.

*సనాతనమైన, నిత్యనూతనమైన, శాశ్వతమైన ఈ పరమ సత్యాలను అర్థం చేసుకొన్న వ్యక్తులు, వాటిని అందరికి అందించాలనే బాధ్యతను సహజంగానే స్వీకరిస్తారు.* ఈ బాధ్యత చాలా సహజంగా ఉద్భవిస్తుంది. వాళ్ళకు అది చాలా సహజమైన ప్రవృత్తి. ఆ సహజమైన ప్రవృత్తి మనకు కూడా ఉంది కనుకనే ఈ విషయాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ విషయాన్ని అర్థం చేసుకొని మనం ఈ బాధ్యతని మరవ కూడదు.

ఈ పరివ్రాజక వృత్తిలో ఉన్న నియమం ఏమిటంటే *సనాతనమైన, శాశ్వతమైన, నిత్యనూతనమైనటువంటి వాటిని మాత్రమే మనం ప్రచారంలోకి తీసుకురావాలి.* భారతీయ సాంప్రదాయంలో ఉన్న గొప్పతనం అది. ఒకసారి మీరు చెప్పేశాక ఇంక అది మారదు. అది మారదు అనే ప్రమాణం ఎక్కడ్నుంచి వస్తోంది అంటే అవి అపౌరుషేయాలు కనుక. అపౌరుషేయాలు అంటే శాశ్వతమైన, సనాతనమైన, నిత్యనూతనమైనవై ఉండి, వ్యక్తిగత అభిప్రాయాలతో సంబంధం లేకుండా ఉండేవి. అపౌరుషేయాలలో నేను ఇలా అనుకొంటున్నాను అనే పదాన్ని ఉపయోగించ లేం. గురుత్వాకర్షణ శక్తి ఉంది అని నేను నమ్ముతున్నాను అని ఏ సైంటిస్టు అనడు. వాడు నమ్మినా నమ్మక పోయినా గురుత్వాకర్షణ శక్తి ఉంది. అది ఒక శాశ్వతమైనటువంటి నియయం. అది న్యూటన్ కంటే ముందు ఉంది, న్యూటన్ కనిపెట్టినపుడు ఉంది, న్యూటన్ తర్వాత కూడా ఉంది.

*శాశ్వతమైన, నిత్యనూతనమైన, సనాతనమైన సత్యాలను మనం చెప్తున్నామా లేదా అనేది నిరంతరం మనం గుర్తుంచుకోవాలి.* గాయత్రీ మంత్రం చేసినా, యజ్ఞాలు చేసినా ఆ సత్యాలను మనం దర్శించాలి. ఈ లక్ష్యాన్ని మనం మరువకూడదు. గాయత్రీ మంత్రం, యజ్ఞాలు పరమ సత్యాలు కావు. అవి ఎటువైపు తీసుకెళుతున్నాయో అవి పరమ సత్యాలు. గాయత్రీ మంత్రం ద్వారా గాని, యజ్ఞ విధానం ద్వారా గాని లేకపోతే రేపు ఇంకొక క్రొత్త విధానం, ఎలక్ట్రోడ్సు ద్వారా గాని ఈ మార్పును తీసుకొనిరావచ్చు. శాశ్వతమైనవి, నిత్యనూతనమైనవి, సనాతనమైన అపౌరుషేయాలు మాత్రమే పరివ్రాజకుల వద్ద స్థానాన్ని పొందుతాయి.

అపౌరుషేయాలు అంటే వ్యక్తి వాటిని నిర్మించలేదు, వాటిని దర్శించాడు. అందుకే వేదాలను దర్శించిన ఋషులను మంత్ర ద్రష్ట ఋషులు అంటారు. ఆ వేద మంత్రాలను వాళ్ళు కనిపెట్ట లేదు, వాటిని దర్శించారు. ఆ విధంగా అలోచించుకొంటే **ఆధునిక శాస్త్రజ్ఞులు కూడా మంత్ర ద్రష్ట ఋషులే.** మంత్రము అంటే మననాత్ త్రాయతే, మననం చేసుకొంటే రక్షించేది లేకపోతే మననం వల్ల ఉత్పత్తి అయ్యేది. **సైంటిస్టులు కూడా మననమే చేస్తారు.** నేను దీన్ని సంపాదించాలి, దీన్ని తెలుసుకోవాలి, ఈ రహస్యాన్ని ఛేదించాలి, లేకపోతే ఈ రోగాన్ని మందు కనిపెట్టాలి, లేకపోతే ప్రకృతిలోని ఈ రహస్యం ఎందుకలావుంది అని వాడు నిరంతరం మననం చేసుకొంటూ ఉంటాడు. ఈ మననం చేసుకోవడం వల్ల ఖచ్చితంగా వాడు ప్రకృతిలో ఉన్నటువంటి శాశ్వతమైన, సనాతనమైన, నిత్యనూతనమైనవంటి సత్యాన్ని దర్శిస్తాడు. **మంత్ర ద్రష్ట అవుతాడు.**

ఆ మంత్ర ద్రష్ట స్థితికి మనం గాయత్రీ మంత్రం చేస్తున్నప్పుడు వెలుతున్నామా? **భగవంతుడి యొక్క వనామాన్ని మనం తీసుకొన్నా, అవి ఆ మంత్ర ద్రష్ట స్థితికి వెళ్ళటానికే ఉపయోగపడతాయి.** అలా చేయకపోతే ఆ మంత్రాలు అనవసరం. వాటి వల్ల మీ కోరికలు తీరవచ్చు, కాని ఆ కోరికలు శాశ్వతమైనవి, సనాతనమైనవి, నిత్యనూతనమైనవి కావు.

**యుగధర్మం**

- **యుగము - యుగసంధి కాలము**
- **యుగసంధి కాలంలో సంపూర్ణ ప్రాణికోటి కార్యక్రమాలు**
- **యుగసంధి కాలంలో పరివ్రాజకులు చేపట్టే కార్యక్రమాలు**

ఇక్కడ మనం నేర్చుకొనేడటువంటి సత్యాలను అర్థం చేసుకోవటానికి మొట్టమొదట మనం **యుగము - యుగధర్మం** గురించి అర్థం చేసుకోవాలి. యుగము, యుగధర్మం అనే మాటల్ని మనం చాలా తరచుగా వింటున్నాం. ఈ యుగ ధర్మమంటే ఏమిటో, ఆ యుగధర్మాన్ని మనం ఎందుకు పాటించాలో అర్థం చేసుకొందాం.

***ప్రస్తుతపు కాలాన్ని మనం యుగసంధి కాలం అని చెప్తున్నాం, రెండు యుగాల మధ్యన ఉన్నటువంటి సంధి కాలం.*** మన వేదాలలో, పురాణాలలో యుగము అనే పదాన్ని ఎప్పుడు ఉపయోగించినా ఒక జంటకి ఉపయోగిస్తాం.

ఉచ్ఛ్వాస - నిశ్వాసల మధ్య కాలం, శ్వాస లోపలి కెళ్ళింది - శ్వాస బయటకి వచ్చింది, అది ఒక యుగం.

కనురెప్పలు మూసుకొన్నాయి - తెరుచుకొన్నాయి, అది ఒక యుగం.

అలాగే కలియుగం నుంచి సత్యయుగం, సత్యయుగం నుంచి త్రేతాయుగం - ఈ విధంగా ఎక్కడ ఎక్కడ సంధి కాలమున్నదో అక్కడక్కడ యుగం ఉంటుంది. యుగం ఉన్నచోట యుగసంధి ఉంటుంది.

యుగసంధి కాలంలో సంపూర్ణ ప్రాణి కోటి ఒకే విధమైన ఆచరణ చేస్తాయి. దీనిని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ప్రతీ వాళ్ళూ రకరకాలైన ఉద్యోగాలు చేస్తూవుంటారు. ఒకడి ఉద్యోగానికి, ఇంకొకడి ఉద్యోగానికి పొంతన ఉండదు. వాళ్ళ పనులు గాని, ఆహారపు అలవాట్లు గాని అన్నీ వేరు వేరుగా ఉంటాయి. కానీ సంధి కాలంలో అందరి ఆచరణ ఒకేలా ఉంటుంది.

నిద్రలేచారు, సూర్యోదయం అవుతోంది. చీకటిపోయి ఉషోదయం, నూతన యుగావిష్కారణ జరుగుతోంది. అప్పుడు అందరూ ఒకేలాగ పనిచేస్తారు, కామన్ యాక్టివిటీ. అందరూ కళ్ళు తెరుస్తారు, పళ్ళు తోముకొంటారు, స్నానం చేస్తారు, వాళ్ళు ఏ పనులు చేయదలుచుకొన్నా ఆ పనులకు కావలసినటువంటి పనిముట్లను రెడీ చేసుకొంటారు. మొదటి పనిముట్టు ఏమిటి, శరీరమే. శరీరాన్ని మేకప్ చేసుకొంటారు, బయటకు వెళ్ళే ముందు ఎంతో కొంత ఆహారాన్ని తీసుకొంటారు. ఈ కార్యక్రమాలన్నీ కూడా ప్రపంచంలో యుగసంధి కాలంలో కామన్‌గా జరుగుతాయి.

రాత్రి వదుకొన్నారు - ఉషోదయం కాబోతోంది, యుగసంధి వచ్చింది. ఈ రాత్రి నుండి పగలు అనే సంధి కాలంలో సంపూర్ణ చేతనత్వాలన్నీ గూడా ఒకే విధమైనటువంటి కార్యక్రమాలు ఏ విధంగా చేస్తున్నాయో, అదే విధంగా ఈ యుగసంధిలో కూడా, మహా యుగసంధి, పెద్ద యుగసంధిలో కూడా మనం ఒకే విధమైన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుంది. ఆ కార్యక్రమాలు శాశ్వతమైనవి, సనాతనమైనవి, నిత్యనూతనమైనవి అయివుండాలి.

వరివ్రాజకులుగా బయలుదేరబోతున్న మనం ఏ కార్యక్రమాలు చేపట్టాలి? ***ప్రపంచానికి మనం అందచేయబోయేది అందరికి తగిన విధంగా ఉండాలి.*** ప్రొద్దున్నే నిద్రలేవగానే పళ్ళు తోముకో, ఎవడూ కాదనడు. పళ్ళు తోముకోకుండా తినకు, ఎవడూ కాదనడు. తింటే వాడికే ఇబ్బంది. జంతువులు తినడంలేదా అంటే మనం జంతువులం కాదని జవాబు చెప్పుకోవాలి. స్నానం చెయి, బట్టలు ఉతుక్కో, నీవు పడుకొన్నటువంటి స్థలాన్ని శుభ్రం చెయి -చాలా చోట్ల

కావలసినంత వసతి ఉండదు. అందుచేత నీ దగ్గర ఉన్నటు వంటి వసతినే ఆ యుగసంధి దాటిపోయాక చేయవలసిన కార్యక్రమాలకు అనుగుణ్యంగా మార్చుకోవాలి.

పై కార్యక్రమాలన్నీ గ్యారంటీగా,

*నిత్యనూతనమైనవి* - ఎవరికి వాళ్ళకే క్రొత్త, ప్రతీ రోజూ క్రొత్త.

*సనాతనమైనవి* - మన పూర్వీకులు అదే చేశారు.

*శాశ్వతమైనవి* - మారవవి. ఈ అవగాహనలు మారవు.

యుగసంధి కాలంలో ఇలాంటి కార్యక్రమాలు మనం చేపట్టబోతున్నాం. ఇది మొదటి పాయింట్.

యుగసంధి అంటే అర్థమైంది కదా! మనం అర్థం చేసుకోలేక పోతున్నాం గాని, ***యుగసంధిలో అందరు గురువులు ఇలాంటివే చెప్తూవుంటారు.*** వాళ్ళు చెప్తున్న శాశ్వతమైన, సనాతనమైన, నిత్య నూతనమైనటువంటి కార్యక్రమాలను మీరు చేపట్టి తీరాల్సిందే. నేను చేపట్టను, మధ్యాహ్నం పన్నెండు గంటలకి స్నానం చేస్తాను అంటే తప్పేంలేదు గాని, అది ధర్మం కాదు. ధర్మం కాదంటే సామాన్యంగా అలా జరగదు. జరిగేవి జరుగుతూనే ఉంటాయి. యుగసంధి అంటే ఏమిటో అర్థమైంది కదా!

### గురువుల ఏకసూత్రత

- **గురువుల కార్యక్రమాల నుండి అవగాహన**
- **గురువుల ఎన్నిక**
- **గురువుల మధ్య మార్పు ఆవశ్యకత**

తరవాత, పరివ్రాజకులుగా మీరు అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే, గురువులందరి ఉద్దేశ్యం ఒకటే. గురువులందరి ఉద్దేశ్యం ఒకటే అని మనం మట్లాడుకొంటున్నప్పుడు, గురువు అంటే అర్థం ఏమిటో తెలిస్తే గందరగోళం రాదు. **గురువు అంటే చీకటిని పోగొట్టేవాడు, అజ్ఞానాంధకారాన్ని పోగొట్టేవాడు.** ఏ గురువైనా ఆ పని చేస్తూవుండాలి. మనల్ని ఇంకాస్త అజ్ఞానంలోకి తీసుకెళితే ఆయన చెప్పేదటువంటి మాటలు ఖచ్చితంగా మనకు ఎదురుతిరగొచ్చు.

కానీ ఆ అజ్ఞానాంధకారాన్ని వాళ్ళు ఏ విధంగా పోగొడు తున్నారో మనం స్పష్టంగా అవగాహన చేసుకోవటానికి, మనం ఏ దేశ కాల పరిస్థితుల్లో పుట్టివున్నామో, అక్కడ ఉన్నటువంటి ***గురువుల యొక్క కార్యక్రమాలను జాగ్రత్తగా గమనిస్తే, మనం చేయవలసినటువంటి కార్యక్రమాలు, మనం తీసుకోవలసినటు వంటి కార్యక్రమాలు, మనకి చాలా స్పష్టంగా బోధపడతాయి.***

ఇంకొక విషయం ఏమిటంటే, గురువులను ఎన్నుకోవడం. ఎందుకు ఎన్నుకోవడం? పళ్ళు తోముకొంటాం. తోముకోవాలని ఉన్నా, అన్ని టూత్‌పేస్టులతో తోముకోలేం. మనకి నచ్చిన ఏదో ఒక బ్రాండుని ఎన్నుకొంటాం. అలాగే గురువుల్లో కూడా ఒక బ్రాండు పేరుని ఎన్నుకొండి.

**సి. వి. వి.** - **బ్లావెట్స్కీ** బ్రాండ్ కావాలా, ఎన్నుకోండి.

**లాహిరీ మహాశయ - యోగానంద** బ్రాండ్ కావాలా, ఎన్నుకోండి.

**రామకృష్ణ పరమహంస - శారదామాత,**

**షిర్డీసాయి - సత్యసాయి,** దత్తాత్రేయ కాన్సెప్ట్,

**అరవిందో - శ్రీమాత,**

**శ్రీరామశర్మ ఆచార్య - మాతా భగవతీదేవి శర్మ,**

వీళ్ళలో మీకు నచ్చిన బ్రాండుని ఎన్నుకోండి. వీళ్ళేనా గురువులు? మిగతా గురువులు కూడా ఇదే చెప్పారు. ఇది మీరు చాలా జాగ్రత్తగా గమనించి, సాధించవలసిన విషయం ఏమిటంటే, ఈ గురువులందరి మధ్య సమన్వయం కాదు, అసలు సమన్వయం అనే ప్రశ్నే లేదు. వాళ్ళు ఒకటే చెప్పారు, వేరు వేరుగా ఏం చెప్పలేదు. కాని భాష మార్చి చెప్పారు. ఆ భాషను మనం పట్టుకోగలగాలి.

థియోసాఫికల్ సొసైటీలో ఏదైతే **ఆస్ట్రల్ బాడీ** అని చెప్పబడి ఉందో, అరవిందో దాన్ని **వైటల్ బాడీ** అన్నాడు. **విజ్ఞానమయ కోశము, బుద్ధి** అని థియాసఫీలో చెప్పబడిన దాన్ని, **సూపర్ మైండ్** అని అరవిందో అన్నాడు. అంచేత ***ఈ మాటల లోపల ఉన్నటువంటి సత్యాలను, శాశ్వతమైనటువంటి సత్యాలను పట్టుకోవలసిన బాధ్యత, పరివ్రాజకులది.***

మొదట యుగధర్మం అంటే ఏమిటో తెలుసుకోవాలి, రెండవది, గురువుల మధ్యన ఉన్నటువంటి ఏకసూత్రత, ఒకే విషయాన్ని రకరకాలుగా ఎలా చెప్పారో తెలుసుకోవాలి. ఒకే వంకాయిని రకరకాలుగా వండుకోవచ్చు. రకరకాలుగా వండుకోవాలి కూడా.



వంకాయకూర కథ చెప్తూవుంటాను కదా! ఒక సైకాలజిస్ట్ దగ్గరకి ఒకావిడ వెళ్ళి, మా ఆయనకి బుద్ధి పనిచేయడం లేదు అంది. మొదటిరోజు వంకాయకూర చేస్తే బావుందన్నాడు, రెండోరోజు చేస్తే ఏమీ అనలేదు, మూడోరోజు చేస్తే అస్తమానం ఆ వంకాయా అన్నాడు, నా మొగుడు మాట మీద నిలబడడం లేదు అంది........

గురువుల మధ్య కూడా మనం మార్పు అందుకు తీసుకొస్తాం. గురువులు కూడా మార్పు అందుకు తీసుకు వస్తారు. మొదటిది యుగధర్మము, రెండవది గురువులు చెప్తున్న ఏకత్వము తెలుసుకొన్న తరవాత మూడవ విషయానికి వస్తాం.

### శరీరమే దేవాలయం

- **సత్యాలను శరీరంలో దర్శించడం**
- **మన జీవితాలలోని యాంత్రికత**
- **మనలో అభివృద్ధి చెందుతున్న చేతనత్వం**
- **శరీరగతమైన సత్యాలు**

పరివ్రాజకులు తెలుసుకోవలసిన మూడవ విషయం ఏమిటంటే, గురువులు చెప్పినటువంటి వాటిని మనం ముందు మన శరీరంలో చూసుకోవాలి, గురువులు చెప్పినవి మన శరీరంలో ఎంత వరకూ దిగుతున్నాయో చూసుకోవాలి. వేదాలలో చెప్పినట్లు, అపౌరుషేయమైనటువంటి జ్ఞానాలలో చెప్పినట్లు దేహో దేవాలయ ప్రోక్తః జీవభూతస్సనాతనః - ఈ దేహమే దేవాలయం. అందరూ గురువులు చెప్పేదదే. కాని ఇక్కడ దేవాలయం అంటే అర్థం ఏమిటో కూడా చూసుకోండి, వెలుగుతో ఉన్నటువంటి చేతనత్వం.

వెలుగుతో ఉన్నటువంటి చేతనత్వం మీకు లేదా? మన జీవితాలన్నీ యాంత్రికమైనవే అని మనం అనేక సార్లు తెలుసు కొన్నాం. దాన్ని మీరు చాలా బాగా గుర్తుంచుకోవాలి: స్కూటరు మీద వెళుతూ, వెనకాల కూర్చున్న వారితో మాట్లాడుతూ స్పీడుగా వెళ్తూ ఉంటారు. ఇంతలో గబుక్కున ఎవరో అడ్డు వస్తారు, సడన్ బ్రేక్ వేస్తారు. సడన్ బ్రేక్ వేయక ముందు మీ మానసిక స్థితి చూసుకోండి, బ్రేక్ వేసినపుడు మీ మానసిక స్థితి చూసుకోండి. అంతవరకూ మీరు యాంత్రికంగా నడిపారు, ఏమీ గమనించుకోరు. సడన్‌గా ఎవరో అడ్డు వచ్చారు, మీరు ఎలర్ట్ అయ్యారు.

**పత్రిక అడ్రసులో స్వల్ప మార్పు**

**వి. సీతారామయ్య,**
**గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్,**
**శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,**
**నటరాజ్ థియేటర్ వద్ద,**
**భీమవరం - 534 202**

**ఫోన్ నెం. 24650**

నేను విష్ణు సహస్రనామాలు అవీ చదువుతూ ఉన్నప్పుడు స్వయంగా నా అనుభవంలో ఇది చూశాను. మధ్యలో మనస్సెటో వెళ్ళిపోతుంది. ఓ పదిహేను పదహారు శ్లోకాలు అయ్యాక, అవి నేను చదివానా లేదా అనే అనుమానం వస్తుంది. ఖచ్చితంగా చదివాను, కాని చదివాను అనేదటువంటి గమనం లేదు, ధ్యానం లేదు, అవేర్‌నెస్ (జాగరూకత) లేదు.

చేతనత్వం, దేవాలయం అంటే అవేర్‌నెస్. దేవుడు అంటే అవేర్‌నెస్, చేతనత్వం. ఆ చేతనత్వం యొక్క భాషే దేవుని యొక్క భాష అనేది తెలుసుకోండి. మూడవ పాయింట్ ఏమిటంటే ఆ అవేర్‌నెస్, ఆ చేతనత్వం మనకి ఎలా డెవలప్ అవుతోంది అనేది తెలుసుకోవడం.

మొదటిది యుగధర్మం. రెండవది ఆ గురువుల మధ్య ఉన్నటువంటి ఏకీకరణ సూత్రాలు. మూడవది, వాళ్ళు చెప్పినటువంటి సత్యాలు మొత్తం శరీరగతమైనటువంటి సత్యాలు. మీ శరీరానికి అవి ఉపయోగపడకపోతే, మీకు వ్యక్తిగతంగా అవి ఉపయోగపడక పోయినట్లయితే అది ఆధ్యాత్మికమైనటువంటి సూత్రం కాదు. సమాజానికి ఉపయోగపడేటటువంటి సూత్రాలు వాళ్ళు చెప్పలేదు.

ఇలాంటి వ్యక్తుల సమూహం సమాజం అవ్వవచ్చు,
చాలా అద్భుతమైనటువంటి సమాజం అవ్వవచ్చు,
ఇలాంటి వ్యక్తుల వల్ల, కలయిక వల్ల ఏర్పడినటువంటి
సమాజం, స్వర్గం కంటే గొప్పదైన సమాజం కావచ్చును.
కాని, దాని కోసం మాత్రం వాళ్ళు చెప్పలేదు.

వాళ్ళు చెప్పినదేమిటంటే, మీ శరీరమే - ఒక సంపూర్ణ జాగరూకతకి, సమగ్రమైనటువంటి వ్యక్తిత్వానికి, ఉన్నది అది ఒక్కటే అనే చేతనత్వ స్థితికి వెళ్ళగలిగేటటువంటి వ్యక్తిత్వానికి పునాది. మీరు అర్థం చేసుకోవాల్సిన మూడవ విషయం ఇది. పై మూడింటిని అర్థం చేసుకొన్న తరవాత, ఏ మానసిక స్థితిలో

ఈ విద్యను మనం అభ్యసించాలో మనకు చాలా స్పష్టమైనటువంటి అవగాహన ఉండాలి.

### పరివ్రాజకుని మానసిక స్థితి

- **మానసిక స్థితిపై అవగాహన ఆవశ్యకత**
- **స్థితప్రజ్ఞత్వము, గుణత్రయాతీత స్థితి**
- **పరివ్రాజక వృత్తి అనేది ఒక 24 గంటల వృత్తి**

ఇంజనీరింగ్ స్టూడెంట్, కన్‌స్ట్రక్షన్స్‌కి వస్తువులు ఎలా ఉపయోగపడతాయి అనేది చదువుతాడు. గ్లాసుతో కిటికీలు పెట్టుకోవచ్చేమో గాని, గ్లాసుతో గోడలు కట్టడు. ఒకవేళ కట్టాలి అనుకొంటే ముందు ఆ గ్లాసుని అన్‌బ్రేకబుల్‌గా మార్చాలి. వాడి దృష్టి ఎప్పుడూ కట్టడాలు మీద ఉంటుంది.

వైద్యుడి యొక్క దృష్టి, ఈ ఔషదం, ఇది తింటే ఏం ప్రమాదం జరగవచ్చు, ఇది తింటే శరీరం ఎలా అనుకూలంగా మారవచ్చు అనే విషయాలపై ఉంటుంది.

కవికి అసలు ఈ లోకంతో పనేం ఉండదు. వాడెక్కడో అలోచిస్తూ ఉంటాడు.

యోగి, పరివ్రాజకుడు ఏ మానసిక స్థితిలో ఉండాలో అర్థం చేసుకోండి. దాన్ని 'భగవద్గీతలో రెండు సూత్రాల్లో చెప్పారు. ***స్థిత ప్రజ్ఞత్వము, గుణత్రయాతీత స్థితి. మీకు ఈ రెండు స్థితులు అప్పుడప్పుడు కాకుండా నిరంతరం ఉండాలి.***

మా బాబాయి, అమరేశ్వరరావు గారు ఒక డాక్టరు. 1964లో చాలా గొడవ పెట్టి ఆయన్ని సినిమాకి తీసుకెళ్ళాను. 'ఒద్దురా రామకృష్ణా, నేను సినిమా చూడడం కుదరదు' అన్నా నేను విన్పించుకోలేదు. సినిమాకి వెళ్ళిన పది నిమిషాలకి ఏదో ఎమర్జెన్సీ కేసు అని ఫోన్ వచ్చింది. ఏం చేస్తారాయన, వెళ్ళిపోయారు.

మీకు కూడా ఆ మానసిక స్థితి, ఆ పరివ్రాజక మానసిక స్థితి, స్థిత ప్రజ్ఞత్వస్థితి, గుణాతీత స్థితి ఉండాల్సిందే. **ఇది పరివ్రాజకుడికి మొట్ట మొదటి ఆధారభూతమైన స్థితి. చివరి స్థితి కాదు.** మీరు నిరంతరం ఈ గుణాతీత స్థితి, స్థిత ప్రజ్ఞత్వస్థితిలో ఉండాలి. దీనిని మీరు బాగా సాధన చేసుకోవాలి.

యుగధర్మాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయండి. యుగధర్మం తర్వాత గురువులందరూ ఏం చెప్పినా కంగారు పడకుండా, వాళ్ళు క్రొత్త విద్య ఏమీ చెప్పడంలేదు అనేది అర్థం చేసుకోండి. మాష్టారు ఇన్ని సాధనలు చెప్తేస్తున్నారా అని అనుకోకండి. అన్ని సాధనలూ ఒకటే. తరవాత గురువుల యొక్క ఏకత్వము, తరవాత శరీరమే చేతనత్వము, దేవాలయము. ***ఆ సాధనలు, శరీరం దేవాలయంగా మారటానికి మీకు ఏలా ఉపయోగపడుతున్నాయో చూసుకోండి.*** దాని తరవాత ఏ మానసిక స్థితిలో మీరు పరివ్రాజకులుగా ఉండాలో అర్థం చేసుకోండి. ఆ మానసిక స్థితి మాత్రం ఎప్పుడూ మారకూడదు.

*డాక్టరు ఎప్పుడూ డాక్టరే. లాయరు ఎప్పుడూ లాయరే. ఈ పరివ్రాజక వృత్తి అనేది ఒక 24 గంటల వృత్తి. ఈ మానసిక స్థితి - స్థిత ప్రజ్ఞత్వ స్థితి, గుణాతీత స్థితిలో ఎలా ఉంటామో మీరు గమనించుకోండి.*

### నాడీ విద్య

- **నాడీ విద్యతో శరీర దోషాల గురింపు - నివారణ**
- **పరివ్రాజకునికి నాడీ విద్య యొక్క ఆవశ్యకత**
- **వివిధ రకాల వైద్య విధానాలు**

ఇది అంతా కాకుండా, ఈ పరివ్రాజక వృత్తిలో మీరు ఇంకొక విషయాన్ని చాలా స్పష్టంగా, ఒక నిపుణుడివలే ఇంకొక విద్యను మీరు అవగాహన చేసుకోవాలి.

మన శరీరంలో ఉన్నటువంటి ఆత్మ, మన శరీరంలో ఉన్నటువంటి చేతనత్వము, మన శరీరంలో ఉన్నటువంటి జీవుడు, ఒక విశేషమైనటువంటి గతిని ఎప్పుడూ చెప్తూ వుంటాడు. దాన్ని నాడి అంటాం. నాడి తెలిసిపోయింది అంటాం కదా!

నాడీవిద్య ద్వారా మన శరీరాల్లో ఉన్న దోషాలను మనం పట్టుకోగలిగితే, ఆ దోషాలను నివారించేడటువంటి ఆహార పదార్థాలను మనం తెలుసుకోగలిగితే, పరివ్రాజకులకి ఎప్పుడూ, ఏ విధమైనటువంటి రోగాలు రావు. ఎందుకంటే పరివ్రాజకులు అనారోగ్యానికి లోను కాకూడదు. నిరంతరం యాక్టివ్‌గా ఉండాలి. ***డాక్టరే రోగగ్రస్తుడైతే ఎట్లా?***

జీవాత్మ యొక్క నాడి, బ్రొటనవేలు క్రింద ఉంటుంది. అంగుష్ఠమాత్రంగా హృదయంలో ఉంటుందని మన జీవాత్మను బ్రొటనవేలుతో చెప్తూవుంటారు.



**మన శరీరంలో ఉన్నటువంటి ఆత్మ, మన శరీరంలో ఉన్నటువంటి శక్తి, మూడు రకాలైనటువంటి ప్రమాదాలకు లోను కావచ్చును.** సత్వ రజస్తమో గుణాలకి అనువుగా ఉండేడటువంటి వాత పిత్త కఫాలు, ఇంకా మనం స్పష్టంగా మామూలు వేదాంత భాషలో చెప్పుకోవాలంటే వాయు సంబంధమైనటువంటి దోషాలు, జల సంబంధమైనటువంటి దోషాలు, అగ్ని సంబంధమైనటువంటి దోషాలు మనకి రావచ్చును. వీటిని ఏ ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా నివారించుకోవచ్చునో పరివ్రాజకుడికి తెలియాలి.

***ఎందుచేతనంటే పరివ్రాజకుడికి డాక్టరు దగ్గరికి వెళ్ళి మందు తీసుకోవడానికి కూడా టైము ఉండదు. నిరంతరం వాడు బిజీగా ఉంటాడు.***

**వాయు సంబంధమైన దోషాలు (వాతము),**
**జల సంబంధమైనటువంటి దోషాలు (కఫము),**
**అగ్ని సంబంధమైనటువంటి దోషాలు (పిత్తము).**

- ఇవి రెండు ప్లేట్స్ మధ్య పెట్టబడి ఉంటాయి. **అవి ఆకాశము, పృథ్వీ తత్వాలు.**

పరివ్రాజకులకి వచ్చే ఈ దోషాలను నివారించడానికి హోమియోపతీ వైద్య విధానమని, రంగులని, వర్ణవిధానమని, సూర్యుడు నుంచి వచ్చేడటువంటి సూర్యకిరణ చికిత్సా విధానమని, రకరకాలైనటువంటి వైద్య విధానాలను కూడా మీరు పరివ్రాజకులుగా నేర్చుకోవలసి ఉంటుంది. మూడు, నాలుగు రోజుల శిబిరాలలో వీటికి సంబందించిన గైడెన్స్ మీకు ఇవ్వబడుతుంది.

### సారాంశం

ఈ అధ్యాయంలో మనం చర్చించుకొన్న విషయాలను అర్థం చేసుకొని, శిబిరాలలో వాటిని నేర్చుకొనేడటువంటి మానసిక స్థితిని ఉంచుకొండి.

- ★ **మొట్టమొదట మీ మనస్సు స్థితప్రజ్ఞత్వ స్థితిలో, గుణాతీత స్థితిలో నిరంతరం ఉండాలి.**
- ★ **రెండవది మీ నాడీ గమనం చూసుకొంటూ ఉండండి. ప్రతి గంటకి ఆ నాడీ గమనం ఎలా ఉందో గమనించుకొని, అది వాయుతత్వమా, అగ్నితత్వమా, జలతత్వమా అనేది పరిశీలించడం నేర్చుకోండి. ఆ దోషాలను నివారించడానికి ఏ విధమైనటువంటి ముద్రలు మనం వెయ్యాలి అనేది గమనించుకొందాం.**
- ★ **మూడవది, మనం ఒక విషయం గురించి మాట్లాడుకొంటున్నప్పుడు మిగతా గురువులు కూడా అదే విషయాన్ని ఏ భాషలో చెప్పారో అనేది గమనించుకొని, గురువుల మధ్య సమన్వయాన్ని సాధిద్దాం.**
- ★ **అన్నిటికంటే ముఖ్యమైనది, నిద్రలేవగానే చేసేడటువంటి పనులు సమాజం అంతటా ఒకేలా ఏ విధంగా ఉంటాయో, అల్లాగే యుగసంధి కాలంలో యుగధర్మం కూడా ఒకటే. దాంట్లో మార్పు ఉండదు. ఆ మార్పులేనటువంటి యుగధర్మం ఏమిటో కూడా పరివ్రాజకా శిబిరాలలో తెలుసుకొందాం.**

ఒక్క నిముషం కళ్ళు మూసుకొని,
శరీరాన్ని పైకి లాగి పెట్టి,
శ్వాస మీద దృష్టి ఉంచుకొని,
ఒక రెండు నిముషాలు అలా ఉండిపొండి.

స్వస్తి.

# పరివ్రాజకుల మానసిక స్థితి

**స్థితప్రజ్ఞత్వము**

**గుణాతీత స్థితి**

**జ్ఞాన జ్యోతులను ప్రసాదించుటకు విశ్వభ్రమణం చేసిన పరివ్రాజకులు**

భారతదేశం నుంచి విభిన్న దేశాలకు పరివ్రాజకులు వెళ్ళి ఈ శాశ్వత, నిత్యనూతనమైనటువంటి సనాతన ధర్మం యొక్క జ్ఞానాన్ని అందించారు. ఎక్కడ మనం చూసుకొన్నా, విదేశాలలో భారతీయ సంస్కృతి యొక్క అవశేషాలు మనకు కనిపిస్తూనే ఉంటాయి. మాయన్ సివిలైజేషను (అమెరికా); ఈజిప్టు సివిలైజేషను, మలేషియా మొదలైనవి కొన్ని ఉదాహరణలు. చాలా చోట్ల మనకంటే వాళ్ళే ఎక్కువగా భారతీయ సంస్కృతిని గౌరవించడం, వాళ్ళ రూపాయి నోట్ల మీద, వాళ్ళ వ్యవస్థ మీద మన దేశపు చిహ్నాలు, మన ఆచార, విచారాల యొక్క ముద్రలు మనకి కనిపిస్తూ ఉంటాయి. ఇదంతా ఎందువల్ల జరిగింది? ఈనాడు ఉన్నటువంటి రవాణా సౌకర్యాలు, ఈనాడు ఉన్నటువంటి కమ్యూనికేషను వ్యవస్థ లేకపోయినా ఇదంతా జరగటానికి కారణం పరివ్రాజకులే. ఈ పరివ్రాజక వృత్తి అంత ఉత్తమమైనది.

*ఈ పరివ్రాజక వృత్తి యొక్క చరిత్రని మనం చూసుకొంటే అది అనాదిగా వస్తోంది. అనేకమంది రాజపుత్రులు, అశోకుడి యొక్క కొడుకు, కూతురు సిలోన్ మొదలైన చోట్లకి వెళ్ళడం గమనిస్తాం. అంటే దీని అర్థం ఏమిటి, చాలా అత్యున్నతమైనటువంటి స్థితిలో ఉన్న వ్యక్తులు కూడా పరివ్రాజక స్థితికి ఎక్కువ విలువ చూపించారు. చూపించారు అనే దానికి నిదర్శనం, భారతీయ సంస్కృతి దేశ దేశాలకూ వ్యాపించడమే.*

పరివ్రాజకులుగా మారటానికి ముందు ఒక మానసిక స్థితి చాలా అవసరం. ఎవరు పడితే వాళ్ళు పరివ్రాజకులుగా మారలేరు. నెత్తురు చూసి భయపడేవాడు వాడు ఎంత గొప్ప వాడైనా కావచ్చు గాని, సర్జన్ అవలేడు. అదే విధంగా పరివ్రాజకులు అవ్వాలి అంటే మీకు ఖచ్చితంగా ఒక విశేషమైనటువంటి మానసిక స్థితి ఉండాలి.

దానినే జగద్గురువు రెండు మాటలలో చెప్పాడు. **స్థిత ప్రజ్ఞత్వము, గుణాతీత స్థితి.** ఈ మానసిక స్థితి గురించి అర్జునుడు చాలా విచిత్రంగా ప్రశ్నిస్తాడు,

*స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ*
*స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్.*

(భగవద్గీత. 2-54)

**స్థితప్రజ్ఞత్వం**

- **స్థితప్రజ్ఞుని లక్షణాలు**
- **పరివ్రాజకులకి బాడీ లాంగ్వేజ అవశ్యకత**
- **స్థితప్రజ్ఞత్వ స్థితికి చేరుకోవడానికి బాడీ లాంగ్వేజ**

*స్థితప్రజ్ఞస్య కా భాషా?* - వాడు ఉపయోగించేటటువంటి భాష ఏమిటి?

*సమాధిస్థస్య కేశవ?* - వాడి మనస్సు నిరంతరం ఎక్కడ ఉంటుంది?

*స్థితధీః కిం ప్రభాషేత?* - వాడు ఎలా చలిస్తాడు?

*కిమాసీత?* - ఎలా కూర్చుంటారు,

*వ్రజేత కిమ్?* - ఎలా నడుస్తారు?

మన శరీరాన్ని బట్టి మన మానసిక స్థితి ఎలా ఉంటుందో చెప్పవచ్చు అని ఇప్పుడిప్పుడే సైంటిస్టులు **బాడీలాంగ్వేజ్** అనే పేరుతో అర్థం చేసుకొంటున్నారు. కాని ఒకప్పుడు ఈ బాడీ లాంగ్వేజ్ చాలా ప్రచారంలో ఉండేది. **ఈ బాడీ లాంగ్వేజ్ అనేది మనస్సు యొక్క మిర్రర్ (ప్రతిబింబం)** అని ఆ ప్రశ్నలోనే మనకి తెలుస్తోంది. వాడు ఎలా కూర్చొంటాడు, ఎలా నడుస్తాడు, ఎలా మాట్లాడతాడు, పదిమందిలో ఎలాగ ప్రవర్తిస్తాడు? - అంటే బాడీ లాంగ్వేజ్‌తో మనిషిని చూడడంతోనే అతని మానసిక స్థితి ఎలా ఉంటుందో మనం చాలా ఈజీగా చెప్పగలం.

పరివ్రాజకులు ఈ బాడీ లాంగ్వేజ్‌లో ఎక్స్‌పర్ట్స్ అవ్వాలి. ***ఎదుటివాడి మాటలు విని మోసపోకుండా ఉండటానికి బాడీ లాంగ్వేజ్ తెలియాలి.*** మాటలు అందరూ చాలా అందంగానే చెప్తారు. అందరూ ఆ ఆత్మవిద్య గురించే చెప్తారు. కానీ, ఆ చెప్తోన్నటువంటి విషయాల మీద వాడికి అనుభూతి ఏమైనా ఉన్నదా అన్నది వాడి మాటలలో, వాడి చేతలలో, వాడి వాక్కులో ఉన్నటువంటి ఇంటెనేషన్, స్ట్రెస్ వల్ల బయటపడి పోతుంది. వాడు ఎంత దాచుకోవాలనుకొన్నప్పటికి ఆ బాడీ లాంగ్వేజ్ ద్వారా, ఆచరణ ద్వారా, వాడు కూర్చొన్నటువంటి విధానం ద్వారా ఆ మానసిక స్థితి బయటపడిపోతుంది.

అంచేత దానికి రివర్స్‌గా, **ఆ మానసిక స్థితిని మనం తెచ్చుకోవాలి అంటే అలాంటి శారీరకమైనటువంటి చేష్టలు కనుక మనం చేస్తే, మెల్లి మెల్లిగా ఆ మానసిక స్థితిలోనికి మనం వెళ్ళటానికి వీలవుతుంది.** దీనిని అర్థం చేసుకొని మన మనస్సు ఎలా ఉన్నప్పటికి, కనీసం మన శరీరాన్ని ఆ స్థితప్రజ్ఞత్వ స్థితిలో ఉన్నప్పుడు ఎలా ఉంటుందో అలాగ పెట్టుకోగలిగితే, అద్భుతమైన ఫలితాలు వచ్చి మీరు పరివ్రాజకులుగా మారతారు. నిరంతరం మీరు ఆ స్థితిలో శరీరాన్ని ఉంచుకోగలిగితేనే ఇది సాధ్యం అవుతుంది.

**స్థితప్రజ్ఞుని మనస్సు**

- **భగవంతుని సాన్నిధ్యాన్ని మాత్రమే కోరుకోవడం**
- **సుఖ దుఃఖాలలో ఒకే విధమైన భాష**
- **రాగ భయ క్రోధాలకి అతీతంగా ఉండటం**
- **పరివ్రాజకులకి స్థితప్రజ్ఞత్వ లక్షణాల అవశ్యకత**

*ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్*
*ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞ స్తదోచ్యతే.* (భ.గీ. 2-55)

స్థితప్రజ్ఞుడి యొక్క మానసిక స్థితి ఎలా ఉంటుందో నొక్కి చెప్తున్నాడు. **ఆత్మ తప్ప ఇంక ఏదీ వాడు ఇష్టపడడు. అందుచేత మనం కూడా ఇష్టపడనట్లు నటిద్దాం.**

***స్థిత ప్రజ్ఞత్వ స్థితికి మనం వెళ్ళాలి అంటే మొదటి నియమం ఏమిటంటే, భగవంతుడు తప్ప మనకేమీ అక్కర్లేదు అనే స్థితి.*** కానీ మనకి ఇప్పుడు భగవంతుడు ఎందుకు కావలసి వస్తున్నాడు, కోరికలు తీర్చటానికి. అంటే భగవంతుడి మీద మనకి ప్రేమ లేదు. కోరికలు మీద ప్రేమ ఉంది. ఒకవేళ రావణాసురుడు దగ్గరకి వెళితే కోరికలు తీరిపోతాయి అంటే, **మీ సంగతి నాకు తెలియదు కాని, నేను మాత్రం గ్యారంటీగా వెళ్ళిపోతాను.** ఎందుచేత? అక్కడ ఎవరు తీరుస్తున్నారు అనేది ముఖ్యం కాదు, కోరికలు తీరడం ముఖ్యం.

స్థితప్రజ్ఞత్వానికి మొట్టమొదటి కండిషను ఏమిటంటే, ప్రహ్లాదుడి వలే ఉండాలి. తండ్రే వద్దంటున్నాడు, తల్లి కూడా పోనీలే నాయనా, తండ్రి చెప్పినట్లు విను అంటోంది. గురువులు వద్దంటున్నారు. సమాజం వద్దంటోంది, ఆ రాక్షస గణాలు ఒప్పుకోవు కదా! అయినా కూడా మానుకోలేక పోతున్నాడు.

మనం కూడా మానుకోలేక పోతున్నాం అన్నదానికి నిదర్శనం ఏమిటంటే ఎన్ని కోరికల లంపటంలో మనం చిక్కుకొన్నా, ఎంత గందరగోళంలో ఉన్నా తిరిగి తిరిగి మళ్ళా అక్కడికే వస్తున్నాం. ***కాబట్టి స్థితప్రజ్ఞత్వానికి తగిన అర్హత మనకి ఉంది.*** ఆ స్థితప్రజ్ఞత్వం అంటే అర్థమైంది కదా, నా యొక్క కోరికలు, నా యొక్క మనస్సు అంతా కూడా ఆ భగవంతుడి మీదే లగ్నమై ఉంటుంది. దానికి మంచి ఉదాహరణ, ప్రహ్లాదుడు. ***"నువ్వు ఏదైనా చేసెయ్యి, ఏనుగులు చేత త్రొక్కించేస్తావా, త్రొక్కించేయి."***

మనం మిగతా కోరికలకు ఈ స్థితిలో ఉంటాం. ఏదైనా చేసి ఆ కోరిక తీరిపోవాలి అనుకొంటాం. అలా కాకుండా

*ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్*
*ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞ స్తదోచ్యతే*

అందుచేత పరివ్రాజకులైనట్టి సాధకుల సమూహం మొట్టమొదట భగవంతుడు తప్ప నాకు ఇంక ఏమీ అక్కరలేదు అనే లక్షణాన్ని ఏర్పరచుకోవాలి. చాలా సార్లు సమాజం

ఏమనుకొంటోందో అని చూసుకొంటాం. సమాజం ఏమను కొన్నా, భగవంతుడు ఒప్పుకొంటే ఓ.కె. సమాజం మీకు నీరాజనాలు ఇచ్చినా భగవంతుడు ఒప్పుకోకపోతే వద్దు. అంచేత ఒక్క భగవంతుడు తప్ప ఇంక ఎవరూ మనకి మార్కులు వేసేవాళ్ళు కాదు.

**స్థితప్రజ్ఞుడి భాష ఎలా ఉంటుంది?** శ్రీకృష్ణుడు దానికి సమాధానం ఇలా ఇస్తున్నాడు.

***దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః***
***వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే*** (భ.గీ. 2-56)
***యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభాశుభమ్***
***నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా*** (భ.గీ. 2-57)

భాష ఎలా ఉంటుందో చెప్తున్నాడు. పరీక్ష పాసయ్యాడు, అప్పుడు భాష ఎలా ఉంటుందో మనకు తెలుసుకదా! రిజల్ట్ అనుకొన్నట్లు రాకపోతే భాష మారిపోతుంది. పరివ్రాజకులకి ఈ భాష వద్దు. ఏ విధమైన పరిస్థితులు ఉన్నప్పటికీ,

***దుఃఖేష్వనుద్విగ్నమనాః*** - **దుఃఖంగా ఉంది.** కానీ మనసులో ఏ విధమైనటు వంటి ఉద్విగ్నత ఉండకూడదు. ఇది ప్రాక్టీస్ చెయ్యండి.

***సుఖేషు విగతస్పృహః*** - **సుఖంగా ఉంది,** ఓ.కే., సుఖంగా ఉందంతే. దాని గురించి ఎంతో గాబరాపడిపోయి, ఇది ఎంతో బాగుంది, ఇది ఎలా ఉంటుంది, ఇది ఇలా కంటిన్యూ అయితే బాగుంటుందా అని మన మాటల్లోనే మనం బయట పడిపోతాం. సుఖంగా ఉందో, దుఃఖంగా ఉందో మీ మాటల్లోనే తెలిసిపోతుంది. అది ఉండకూడదు.

***వీతరాగభయక్రోధః*** - ఈ మూడూ పరివ్రాజకులకి ఉండ కూడదు. రాగం ఉండకూడదు, భయం ఉండకూడదు, క్రోధం ఉండకూడదు.

రాగం ఎప్పుడొస్తుంది, ఇష్టపడితే.

భయం ఎప్పుడొస్తుంది, ఉన్నది పోతుందనుకొంటే.

క్రోధం ఎప్పుడొస్తుంది, ఉన్నది ఎవడైనా లాగేసు కొంటాడనుకొంటే.

***వీతరాగభయక్రోధః*** - రాగం వద్దు, భయం వద్దు, క్రోధం వద్దు.

***స్థితధీర్మునిరుచ్యతే*** - అటువంటి మానసిక స్థితి మీకు ఎవరిలో అయినా కనిపిస్తే, ఖచ్చితంగా అతను చెప్పిన దాన్ని మీరు ఆచరించవచ్చు. ఎంచేతంటే అతను స్థితప్రజ్ఞత్వ స్థితిలో ఉన్నాడు. స్థితప్రజ్ఞత్వ స్థితి అంటే అతను ఏం కోరు కొంటున్నాడు, నిరంతరం భగవత్ సాన్నిధ్యాన్నే కోరు కొంటున్నాడు. అటువంటి వ్యక్తుల్ని కలిస్తేనే సత్సంగం అంటాం.

అందుచేత ఈ లక్షణాలను మనం పట్టుకోగలిగితే, ఆ లక్షణాలు కలిగించేదటువంటి వ్యక్తులను మీరు పట్టుకో గలిగితే, స్థితప్రజ్ఞత్వం వస్తుంది. అప్పుడు మీరు పరివ్రాజక స్థితిని, అంటే శాశ్వతమైన, నిత్యనూతనమైన, సనాతనమైనటు వంటి ఆ వేదిక **అపౌరుషేయ విజ్ఞానాన్ని** అందించేదటువంటి బాధ్యతను మీరు స్వీకరించగలరు. లేకపోతే **వేదాల గురించి మేం చెప్తేస్తాను మీరు కబుర్లు చెప్పినా, మీకు కోపం వస్తే ఏం చెప్తారు?**

ఋషులు ఎప్పుడూ కూడా రాక్షసుల మీద కోపాన్ని చూపించలేదు. విశ్వామిత్రుడి ఉదాహరణ మీకు ఎప్పుడూ చెప్తూవుంటాను కదా! యజ్ఞ సంరక్షణ కోసం రామ లక్షణుల్ని తీసుకెళ్ళాడు. యజ్ఞ సంరక్షణకి అవసరమైన అస్త్ర, శస్త్ర విద్యల్ని తనే ఇచ్చాడు. ఇచ్చి రక్షించమన్నాడు తప్ప, అతను చేయలేదు. ఆ విద్యను ఇచ్చినవాడు, తనే ఆ మాత్రం రక్షించుకోలేడా? వాళ్ళకి కోపం రాదు. మరి ఎందుకు రక్షించాలి? బాధ్యత, **బాధ్యత వల్ల అంతే. కోపం వల్ల మాత్రం కాదు.** అందుకే దేశం కోసం మనుష్యుల్ని చంపిన వారికి పరమ వీరచక్ర ఇస్తాం. కోపమొచ్చి ఎవర్నైనా చంపేస్తే, ఉరిశిక్ష వేస్తాం. ఉద్దేశ్యం!

స్థితప్రజ్ఞస్య కా భాషా, భాష గురించి చెప్తున్నాడు. అక్కడితో ఆగలేదు. ఇంకా చెప్తున్నాడు,

**స్థితప్రజ్ఞుని ప్రవర్తన**

- **ఏ విధమైన స్నేహం లేకపోవడం**
- **శుభాశుభాలను ఒకే విధంగా స్వీకరించడం**
- **ఇంద్రియాలను వశంలో ఉంచుకోవడం**

***యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభాశుభమ్*** - ఎవరితోనూ **స్నేహం లేదు.** ఎవరితోనూ స్నేహం లేదు అన్నది పరిస్థితులకి కూడా వర్తిస్తుంది. ఇది నా గుడి, నా రాముని గుడి, నా అల్లా మందిరం. నా ఏసుప్రభువు యొక్క చర్చి - స్నేహం - ఒప్పుకోదు. **స్థితప్రజ్ఞత్వం మీకు ఎవరి మీద స్నేహం ఉండటానికి ఒప్పుకోదు.** వస్తువులు మీద కాని, మనుష్యుల మీద కాని, స్నేహితుల మీద కాని, **భగవంతుడి మీద తప్ప ఇంక దేని మీద గూడా మీకు ఏ విధమైనటువంటి ఆకాంక్ష ఉండకూడదు.**

ఎవరో వచ్చి నీ మెడలో దండ వేసేస్తారు. వెనకాల వాడి చేతిలో దండ ఉందా లేదా అని చూశావనుకో, దొంగచూపులే చూసినా, అది తప్పు. **అక్కడే ఎవడో నిన్ను తిట్టేవాడు గ్యారంటీగా ఉంటాడు.** ఊరుకోవాలి. తిట్టినా ఓ.కే., తిట్టకపోయినా ఓ.కే.

షిర్డీసాయి చరిత్రలో ఇది చాలా అద్భుతంగా మనకు కనిపిస్తుంది. నానావళి వచ్చి లే అంటాడు, లేచిపోతాడు. ఇంకొకడెవడో వచ్చి, నువు నా శిష్యుడివి పద అంటాడు. సరే పద అంటాడు. దేనికీ యస్ అనడు, దేనికీ నో అనడు. ........ ఏ విధమైనటువంటి పరిస్థితి మీకు కల్పించినా ***తత్తత్ప్రాప్య శుభాశుభామ్.***

***నాభినందతి న ద్వేష్టి*** - **అభినందన చేయడు. ద్వేషించడు.** ఆ మానసిక స్థితిని అభివృద్ధి చేసుకోవాలి.

***కిమాసీత*** - **ఎలా కూర్చుంటాడు?** భాష గురించి చెప్పుకొన్నాం, ఏ పరిస్థితులలో ఎలా ప్రవర్తిస్తాడో చెప్పుకొన్నాం. ఇప్పుడు కిమాసీత - ఎలా కూర్చుంటాడో చెప్తున్నాడు.

***యదా సంహరతే చాయం కూర్మోంగానీవ సర్వశః***
***ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా*** (భ.గీ. 2-58)

ఏ విధంగా అయితే కూర్మము, కచ్ఛపము తన కాళ్ళను, తలను ముడిచేసుకొంటుందో.....

తాబేలు నడిచేడప్పుడు చూశారు కదా, ఎవరైనా దాని మీద రాయి వేస్తారు అనిపిస్తే, తల అంతా లోపలకి పెట్టేసుకొని హార్డ్ డిస్క్ లాగా అయిపోతుంది. అలాగే ఇంద్రియాలు వాటి పని అవి చేసుకొంటున్నాయి, వాటి వల్ల వీడికేవిధమైనటువంటి ప్రమాదం రాదు అన్నంత వరకూ, వాటి పని అవి చేసుకొంటున్నాయిలే అని పరివ్రాజకుడు ఊరుకొంటాడు. ప్రక్కన ఎవరో అపరిచిత వ్యక్తి వెళుతూ ఉంటే లేదా ఏదో చెట్ల ఆకులు కదులుతూ ఉంటే, మీకేం ప్రమాదం జరగటం లేదని ఊరుకొంటారు. కాని మీకు ఇష్టమైన వస్తువు ఏదైనా వెళుతోంది, అప్పుడేం చెయ్యాలి?

***కూర్మోంగానీవ సర్వశః*** - కూర్మం ఏ విధంగా అయితే తన అంగాలను లోపలికి తీసికెళుతుందో, మీరు కూడా మీ మనస్సుని, ఇంద్రియాలను లోపలికి తీసేసుకోవాలి. **కిమాసీత** - ఆ విధంగా కూర్చోవాలి.

మీకు సంబంధించినంత వరకూ రాగము, ద్వేషము, క్రోధము కలుగజేయనటువంటి పరిస్థితులు ఉంటే మీరేమీ పట్టించుకోనక్కరలేదు. చెట్లు కదులుతూ ఉంటే, ప్రక్కన ఏవో మాటలు విన్పిస్తూవుంటే మీకు ఏంటట? కాని అదే మీకు ఇష్టమైన పాట వచ్చిందనుకోండి, ఒక్క నిముషం ఆగు అంటారు. అంటే ఏమైంది, మీ ఇంద్రియం **రాగం** చూపించింది. ఒప్పుకోడు! ***కూర్మోంగానీవ సర్వశః***

***ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా*** - **అతని యొక్క ప్రజ్ఞ స్థిరత్వము పొందినది.** ఆచరణ ఇలా ఉండాలి, కూర్చోవడం ఇలా ఉండాలి. అలా అని చెప్పి నేను కళ్ళు మూసేసుకొని కొంగ జపం చేస్తామంటే ఒప్పుకోము అంటారు.

**స్థితప్రజ్ఞుని అంతరంగం**

- **దివ్య చేతనత్వంపై లగ్నమైన మనస్సు**
- **కామ, క్రోధాదులు ఏర్పడే విధానం**
- **రాగ, ద్వేష రహిత స్థితిలో లభించే శాంతి**
- **నిశ్చలమైన మనస్సుతో కలిగే వివేక బుద్ధి**
- **ఇంద్రియ, మనస్సంయమాలతో స్థిరమయ్యే ప్రజ్ఞ**

***విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః***
***రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే*** (భ.గీ. 2-59)

***రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే*** - కళ్ళు మూసుకొన్నా నీ మనస్సు ఈ కోరికల మీదకే వెళితే కుదరదు.

***పరం దృష్ట్వా*** - ఆ లోపల కూడా ఉన్నటువంటి ఆ దివ్య చేతనత్వము, ఆ గురు చేతనత్వము, సర్వజ్ఞుడు, సర్వ వ్యాపకుడు, సర్వసమర్థుడు, **గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః** అనే ఆ చేతనత్వాన్ని మనం కళ్ళు మూసుకొనే చూస్తాం తప్ప, కళ్ళు మూసుకొని మనస్సెక్కడికో వెళ్ళిపోతుంటే చూడలేం.

***యతతో హ్యపి కౌంతేయ పురుషస్య విపశ్చితః***
***ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః*** (భ.గీ. 2-60)

జాగ్రత్త అర్జునా! కళ్ళు మూసుకొని కూర్చోవడమే అక్కడ అనుకొంటావేమో, ఇంద్రియాలతో చాలా ప్రమాదం. ఒకసారి నువు వాటిని వదిలావో, అవి చాలా ప్రమాదాన్ని కలుగ జేస్తాయి.

*తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః*
*వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా* (భ.గీ. 2-61)

అందుచేత ఇంద్రియాలన్నిటిని నువు పూర్తిగా నీ వశం చేసుకో. నీ కిష్టమైతేనే ఇంద్రియాలు బయటకు వెళ్ళాలి. ఇష్టం లేకపోతే అవి చలించకూడదు. అలాంటి మానసిక స్థితి మనం నిరంతరం ప్రాక్టీసు చేసుకొంటూ, ఆ స్థితిని పొందగలిగితే,

***వశే హి యస్యేంద్రియాణి యుక్త ఆసీత మత్పరః***

ఆ లోపల ఉన్నటువంటి ఆ గురు చేతనత్వం మీద మాత్రమే నీ మనస్సు ఎప్పుడైతే లగ్నం అయి ఉంటుందో, ***తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా.*** ఎందుచేత,

***ధ్యాయతో విషయాన్ పుంసః సంగస్తేషూపజాయతే*** - నీ మనస్సుకు దేని మీద ధ్యానం ఉంటుందో, దాని సంగతినే అది కోరుకొంటుంది.

సినిమా చూడాలి, సినిమా చూడాలి, చాలా మంచి సినిమా వచ్చింది అనుకొన్నావనుకో, అప్పటి కప్పుడే గ్యారంటీగా ఓ పదిమందిని పోగేసుకొని సినిమాకి వెళ్ళిపోతావు. **లోపలి ఉన్నటువంటి ఆ సర్వజ్ఞుడి మీద నీ మనస్సుంటే ఎప్పటికో అప్పటికి ఆ సర్వజ్ఞుడు నిన్ను పట్టుకొంటాడు.** రెండు చోట్లకీ ఆ సూత్రం కరెక్టే. అందుచేత,

*ధ్యాయతో విషయాన్ పుంసః సంగస్తేషూపజాయతే*

*సంగాత్సంజాయతే కామః* - ఆ విషయాల మీద ఎపుడైతే మీకు సాంగత్యం వస్తుందో, కోరిక జనిస్తుంది.

***కామాత్ క్రోధోభిజాయతే*** - సినిమాకి వెళ్ళాలనే కోరిక వచ్చింది, అమ్మ డబ్బులివ్వదు, కోపం వస్తుంది.

***క్రోధాభజాయతే సమ్మోహః*** - క్రోధం వల్ల ఏమొస్తుంది, ఎలాగో అలాగ ఆ కోరిక తీర్చుకోవాలనే మోహం వస్తుంది.

***సమ్మోహాత్ స్మృతి విభ్రమః*** - ఆ మోహం వల్ల, ఆ కోరిక అదుపు తప్పడం వల్ల ఏది మంచో, ఏది చెడ్డో పోతుంది. తండ్రి జేబులోవో, ఇంకెక్కడవో డబ్బులు మాయమయిపోతాయి. కాని ఇదంతా దేని వల్ల వచ్చింది?

మొట్టమొదట ఆ కోరికను నువ్వు నీ మనస్సులో నాటుకోనిచ్చావు. **అంచేత ముందు అక్కడ పెకిలించు.** ఎలా పెకిలిస్తావు? ఆ నిరంతర గురు సాన్నిధ్యం, ఆ నేను అనేడటువంటి భావన మీద మనస్సును ఉంచుకొంటే,

*రాగ ద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్*
*ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి* (భ.గీ. 2-64)

అందుచేత ఈ రాగము, ద్వేషము లేకుండా అద్భుతమైన ఆ సర్వవ్యాప్తమైనటువంటి చేతనత్వం మీద మనస్సుంటే,

***ప్రసాద మధిగచ్ఛతి*** - అద్భుతమైనటువంటి శాంతిని పొందుతావు.

*ప్రసాదే సర్వ దుఃఖానాం హానిరస్యోపజాయతే*
*ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతి* (భ.గీ. 2-65)

మెల్లి మెల్లిగా ఎపుడైతే ఈ *ప్రసాదే*, నిశ్చలమైన మనస్సు మనకి లభిస్తుందో, అపుడు మెల్లి మెల్లిగా,

***బుద్ధిః పర్యవతిష్ఠతి*** - నీ బుద్ధి నెమ్మది నెమ్మదిగా సక్రమమైనటువంటి మార్గంలో పడుతుంది.

*నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా*
*న చాభావయతః శాంతిరశాంతస్య కుతః సుఖమ్* (భ.గీ. 2-66)

ఇంద్రియ నిగ్రహము, మనస్సంయమము లేనివాడికి వివేక బుద్ధి కలుగదు. **వివేక బుద్ధి, ఆత్మచింతన జరుగని వాడికి ఈ శాంతి ఎలా ఉంటుంది?** అందువల్ల ఈ మానసిక స్థితిలో,

*తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః*
*ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా*

అందుచేత సింపుల్‌గా పరివ్రాజకుడు ఎలా జీవించాలి అంటే, ఇంద్రియాలు వాటి పని అవి చేసుకొంటూ ఉంటాయి. వచ్చినటువంటి ఆహారాన్నిగాని, వచ్చినటువంటి సుఖాలను గాని, వచ్చినటువంటి తిట్లనుగాని, వచ్చినటువంటి మర్యాదలను గాని, దేన్నీ పట్టించుకోకుండా, వాడు ఎక్కడ తన లంగరు వేసుకొని ఉంటాడో, ఆ లోపల ఉన్నటువంటి ఆ సాక్షీ భావనలో, లోపలున్నటువంటి ఆ దైవీ చేతనత్వాన్ని మాత్రమే గుర్తిస్తాడు. *ఆ విధంగా లోపలికి దూరిపోయినటువంటి వ్యక్తి యొక్క ప్రజ్ఞ, బుద్ధి స్థిరత్వం పొందుతుంది. స్థిత ప్రజ్ఞత్వం.*

ఆ స్థిత ప్రజ్ఞత్వం ఉన్నటువంటి వాడు ఇంకొక మానసిక స్థాయిని పొందాలి. అది గుణాతీత స్థితి.

**గుణాతీత స్థితి**

- **సత్వ రజస్తమో గుణాల ప్రభావం**
- **గుణాల ప్రభావంలో గుణాతీతుని ప్రవర్తన**
- **మానావమానాలలో గుణాతీతుని ప్రవర్తన**
- **గుణాతీత స్థితికి వెళ్ళే విధానం**



మూడు రకాలైనటువంటి గుణాలు ప్రపంచంలో ఉంటాయి. **సత్వగుణము, రజోగుణము, తమోగుణము.** భగవద్గీత 14వ అధ్యాయంలో వీటి గురించి చాలా విపులంగా వివరాలున్నాయి. ఆ అధ్యాయాన్ని చాలా బాగా అధ్యయనం చేయండి. అక్కడ అధ్యయనం చేయాల్సిందేమిటంటే,

- సత్వగుణమంటే జాగ్రదావస్థ.
- రజోగుణమంటే నిద్ర లేచేడపుడు ఉండే అవస్థ.
- తమోగుణమంటే నిద్ర పోబోతున్నటువంటి అవస్థ.

ఈ మూడు అవస్థలలోను ఆ సర్వజ్ఞుడే జీవించి ఉంటాడు. ఆ చేతనత్వమే జీవించి ఉంటుంది.

**రజోగుణం ఏం చేస్తుంది,** కోరికలను పెంచుతుంది. అందుచేత ముందు బాగుంటుంది, తరవాత దుఃఖం వస్తుంది.

**తమోగుణం ఏం చేస్తుంది,** కొంప ముంచేస్తుంది. నిద్రాలస్య ప్రమాదం - వీటిలోకి తీసుకెళుతుంది. ఈ రెండూ వద్దు.

**సత్వగుణం,** తస్యాం జాగ్రతి సంయమి - మెలకువగా ఉంటాడు. ప్రతీచోటా అవేర్‌నెస్‌గా ఉంటాడు. ఇంద్రియాలు వాటి ఇష్టం వచ్చినట్లు పారిపోతూవుంటే పారిపోనివ్వడు.

ఇంద్రియాలను పారిపోనివ్వకుండా ఉన్నటువంటి వాడు ఏ విధంగా జీవిస్తాడు, ఏ విధమైనటువంటి స్థితిలో ఉంటాడు,

*ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహమేవ చ పాండవ*
*న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి.* (భ.గీ. 14-22)

జరుగుతున్నది గుణాల యొక్క ప్రభావమే. ఆ గుణాలు వాటి ఇష్టం వచ్చినట్లు చేసుకొంటాయి. ఇవాళ మంచిగా పనిచేయాలనిపించింది కనుక మనమేదో చాలా గొప్ప సాధకులమని, రేపు సాధన చేయడం లేదు కనుక బాధ పడిపోవడం ఒప్పుకోడు. గుణాతీత స్థితి. *న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి.*

*ఉదాసీన వదాసీనో గుణైర్యో న విచాల్యతే*
*గుణా వర్తన్త ఇత్యేవ యో వతిష్ఠతి నేంగతే.* (భ.గీ.14-23)

నిద్రొస్తోంది, అపుకోడు. మెలకువ వచ్చేసింది, ఇంకాసేపు నిద్రపోదాం అనుకోడు. లేచాడు, శరీరం ఎటో తీసుకెళుతోంది, ఇంద్రియాలు ఎటో తీసుకెళుతున్నాయి, ఆ దత్తాత్రేయ స్థితి, ఆ అవధూత స్థితే గుణాతీత స్థితి. వాడేమీ చెయ్యడు. మెలకువ వచ్చింది, మేలుకొన్నాడు. నిద్రొచ్చింది, పడుకొన్నాడు. శరీరం అటు కదులుతోంది, కదిలాడు. తిండి పెట్టారు, తిన్నాడు. తిండి దొరకలేదు, ప్రయత్నం చేయడు. దొరికింది, మొత్తం తినేస్తాడు.

*సమదుఃఖసుఖస్స్వస్థస్సమలోష్టాశ్మకాంచనః*
*తుల్యప్రియాప్రియో ధీరస్తుల్యనిన్దాత్మసంస్తుతిః* (భ.గీ. 14-24)

*మానాపమానయోస్తుల్యస్తుల్యో మిత్రారిపక్షయోః*
*సర్వారంభ పరిత్యాగీ గుణాతీతస్స ఉచ్యతే.* (భ.గీ. 14-25)

అందుచేత గుణాతీత స్థితికి మనం ఎలా వెళతాం?ఏదీ మొదలెట్టకుండా ఉండాలి.

*సర్వారంభ పరిత్యాగీ* - నువ్వు ఏదీ మొదలు పెట్టవు. మరి యజ్ఞం చేయటానికి రావాలా, అక్కర్లేదా? జపం చేయాలా, అక్కర్లేదా? గుణాతీత స్థితి గురించి చెప్తూ మనమే ఏదీ మొదలెట్టకూడదు అనుకొంటున్నాం కదా!

గుణాతీత స్థితి వచ్చినపుడు అది సహజంగానే జరుగుతుంది. అపుడు నువ్వేమీ చెయ్యవు. ప్రకృతి నీ ద్వారా చేస్తుంది. ప్రకృతి నీ ద్వారా ఎలా చేస్తుందో, ఎలా జరుగుతుందో అన్న స్థితికి ఏం చెప్పమన్నాదక్కడ,

***సమదుఃఖసుఖస్స్వస్థః*** - సుఖంగా ఉన్నా, దుఃఖంగా ఉన్నా వాడు ఆరోగ్యంగానే ఉంటాడు.

***సమలోష్టాశ్మ కాంచనః*** - బంగారం వాడికిచ్చినా, మట్టి వాడికిచ్చినా ఒకలాగే ట్రీట్ చేస్తాడు.

***తుల్యప్రియాప్రియో ధీరః*** - మీరు వాడిని మెచ్చుకొన్నా, మెచ్చుకోకపోయినా ఒకలాగే ఉంటాడు.

***తుల్యనిందాత్మసంస్తుతిః*** - మీరు చాలా గొప్ప వారన్నా వాడేమీ గాబరాపడిపోడు, మీ అంత వెధవని నేనెక్కడా చూడలేదన్నా వాడేమీ అనుకోడు. ఈ మానసిక స్థితి మెల్లి మెల్లిగా అభివృద్ధి అయిన తరవాత,

***మానావమానయోస్తుల్యస్తుల్యో మిత్రారిపక్షయోః***

వీడు స్నేహితుడా, వీడు నన్ను మోసగిస్తున్నాడా, వీడు నన్ను అభిమానిస్తున్నాడా, వీటన్నిటికీ కూడా తనంతట తాను ఏ విధమైనటువంటి మార్పు ఎవడైతే తెచ్చుకోకుండా ఉంటాడో,

*సర్వారంభ పరిత్యాగీ* - దేన్నీ ఎవడైతే మొదలెట్టకుండా ఉంటాడో అలాంటి మానసిక స్థితి కలిగిన గుణాతీత స్థితి.

అంచేత, స్థిత ప్రజ్ఞత్వస్థితి, గుణాతీత స్థితి ఈ రెండు స్థితులు పరివ్రాజకులకి చాలా అవసరమే. ఈ స్థితుల్ని మనం ఎలాగ సాధించాలి అనేది మనం మధించుకోవాలి.

మీ జీవితాలలో ఎక్కడ సుఖం వస్తుందో, ఎక్కడ దుఃఖం వస్తుందో మీకు తెలుసుకదా! ఈ విషయాలను అక్కడ నెమరేసుకొని నేను స్థితప్రజ్ఞుడు వలె ఉంటాను, గుణాతీతుడి వలె ఉంటాను అనే మానసిక స్థితి మనమందరం తెచ్చు కొందామని ఆ లోపలున్నటువంటి అంతర్యామిని ప్రార్థిస్తూ,

స్వస్తి.

# పరివ్రాజకుల త్రివిధ శక్తులు

దేవాలయం

వైద్యాలయం

విద్యాలయం

**భారతదేశం యొక్క సనాతన, నిత్యనూతన, శాశ్వత ఆధ్యాత్మిక విద్య యొక్క అపౌరుషేయ విజ్ఞానాన్ని ప్రపంచం అంతటికి అందించేటటువంటి పరివ్రాజకుల్ని అందించడానికే ఈ ప్రయత్నం. పరివ్రాజకులుగా మనం ప్రజలకి అందించాల్సిన మూడు ముఖ్యమైనటువంటి విషయాలను బాగా అవగాహన చేసుకోవాలి. క్రిందటి అధ్యాయాల్లో మానసిక స్థితులు గురించి చెప్పుకొన్నాం కదా! ఆ మానసిక స్థితిలో ఉంటూ, ఈ మూడు విషయాలు మీద పరిపూర్ణమైనటువంటి Mastery, Expertise, పరిపూర్ణమైన నిర్దేశిక సామర్థ్యము ఉండాలి. ఈ మూడు విషయాలు ఏమిటంటే దేవాలయము, వైద్యాలయము, విద్యాలయము.**

**దేవాలయం, వైద్యాలయం, విద్యాలయాల సమన్వయమే పరివ్రాజకుడు**

దేవాలయం, వైద్యాలయం, విద్యాలయం - ఈ మూడూ ఎక్కడ ఉంటాయో, అక్కడ సాధారణంగా మనం మనుష్యుల యొక్క కూటమిని చూస్తాం. ఈ మూడూ ఒకే వసతిలో ఉంటే ఇంకా అద్భుతం.

- విద్య ఇచ్చే గురువు దగ్గర శిష్యులు చేరతారు.
- ఆరోగ్యానిచ్చే వైద్యుడి దగ్గర వ్యక్తులు చేరతారు.
- దేవతా శక్తులు, ఇప్పుడు దేవతా శక్తుల యొక్క అర్థం మారిపోయిందిగాని, దేవతా శక్తులు అంటే ప్రకృతి యొక్క శక్తులు. ఇప్పుడు ప్రకృతి శక్తులతో సైంటిస్టులు ఏ పని చేస్తున్నారో, పూర్వకాలంలో దేవతా శక్తులతో ఋషులు ఆ పని చేసేవారు. అక్కడకి కూడా మళ్ళా వ్యక్తులు చేరతారు.

***ఈ దేవాలయము, వైద్యాలయము, విద్యాలయము ఒకే చోట ఉంటే, వాడు పరివ్రాజకుడు.*** అటువంటి పరివ్రాజక స్థితికి మనం వెళ్ళాలి. ఈ మూడింటి జ్ఞానాన్ని ఇతరులకు అందించాలి అనేదటువంటి లక్ష్యం ఉన్నవాడు, పరివ్రాజకుడు.

**యోగవిద్యను అందించడానికి అవసరమయ్యే త్రివిధ ఆలయాలు**

పరివ్రాజకుడు అందించవలసిన జ్ఞానం ఏమిటంటే యోగవిద్య. యోగవిద్య అంటే సూర్యుడి యొక్క విద్య. మిగతా విద్యలేం లేవు. ఉన్నది ఒకే ఒక విద్య, అది సూర్యుని యొక్క విద్య. ఆ సూర్యుడి యొక్క విద్యను నేర్పించడానికి కావలసిన మానసిక స్థితిని ఉంచుకొంటూ, ఆ మానసిక స్థితిని అందుకోవడానికి వచ్చిన వాళ్లకి మనం డైరెక్ట్‌గా ఆ జ్ఞానాన్ని ఇవ్వలేం. వచ్చిన వాళ్ళందరకి, ***ఇదంతా ఏం లేదు, ఇంక నువ్వు కళ్ళు మూసుకొని కూర్చో సమాధిస్థితిలో లీనమయిపో*** అని యోగవిద్యని అందించలేం. అది అందించటానికి ముందు ఈ మూడు రకాలైనటువంటి స్థితులు, విద్యలూ మన దగ్గర ఉండాలి. విద్యాలయం, వైద్యాలయం, దేవాలయం - మూడూ ఇప్పుడు తప్పు దారిన పడ్డాయి.

యోగవిద్యా పరంగా వెళ్ళవలసినటువంటి విద్యాలయాలు లేవు. ఒకవేళ అది నేర్పుతామన్నా మనం నేర్పనివ్వం. బైఘా... ఎవరైనా, ఎక్కడైనా ఒక సరస్వతీ సూక్తాన్నో, సరస్వతీ దేవి ఉపాసననో చదివాడు అనుకోండి, ఇంక కొంప ముంచేశామే వాడ్ని మనం అది చెయ్యనివ్వం, మంచి మార్గంలో వెళ్ళనివ్వం. ఎందుచేత వెళ్ళనివ్వం? దాని యొక్క ఉపయోగం తెలియదు గనుక. ఆ వ్యక్తులే, ఎవరైతే భగవంతుడు లేడు, ఇది లేదు అని గందరగోళం చేస్తూ ఉంటారో, వాళ్ళే బాబాల వెనకాతల క్యూలు కడుతూ ఉండటం మనం చూస్తూవున్నాం కదా! మరి బాబాల వెనుక క్యూ ఎందుకుంది?

**గురువులు, బాబాల వద్ద మనం గమనించగలిగే త్రివిధ శక్తులు**

కళ్ళు మూసుకో, నువు సమాధిస్థితిలోకి వెళ్ళిపో అని బాబాలు చెప్పరు. బాబాల దగ్గర దేవాలయం, వైద్యాలయం, విద్యాలయం - ఈ మూడూ కనిపిస్తాయి. అద్భుతమైనటువంటి వైద్యులు వాళ్ళు. ఇతరులు, అంటే ఆధునిక వైద్యశాస్త్రం నయం చేయలేని రోగాలను వాళ్ళు నయం చేయగలరు. ఆధునిక విద్య నేర్పలేని అనేక రహస్యమయ పరిశోధనలను మనకు అందజేయగలరు. ఇవంతా గాకుండా, ప్రకృతిలో ఉన్నటువంటి

...నేక దేవతా శక్తులను వాళ్ళు ఉపయోగించగలరు. ఆఖరికి, ...స్పష్టంగా భాషరాని, స్పష్టంగా తన మనస్సులోని భావాలను ...ప్పలేనటువంటి, పూర్తిగా విద్యా రాహిత్యం ఉన్నటువంటి ...రువుల కోవలోకి చెందిన వాళ్ళు కూడా అనేక రకాలయినటు ...ంటి ఈ మూడు రకాల శక్తులను ప్రదర్శించడం మనం ...మనించుకొంటున్నాం.

ఈ యోగులు, పరివ్రాజకులు నేర్పేదటువంటి విద్య.

ఈ యోగులు, పరివ్రాజకులు, మన భారతీయ మార్గంలో ఉన్నటు వంటి యోగులు నేర్పేదటువంటి వైద్యము.

ఈ పరివ్రాజకులు అందించేదటువంటి దేవతా శక్తుల యొక్క *దేవాలయ క్రమము*. ఈనాడు మనం ఏం చేస్తున్నామో దానికి పూర్తిగా భిన్నంగా ఉండి, అందులో ప్రతి అడుగూ కూడా ఆ యోగవిద్య వైపుకు తీసుకెళుతుంది.

**...వ్రాజకుని మొదటి కర్తవ్యం - యోగవిద్యా పరంగా విద్యావ్యవస్థని సవరించటం**

ఆ యోగవిద్య వైపుకు తీసుకెళ్లడానికి పరివ్రాజకుడు మొట్ట ...మొదట అతను ఎక్కడుంటే అక్కడ ఈనాటి విద్యావ్యవస్థను ...సవరించాలి. వాళ్ళు ఏది చదువుకొంటూ ఉన్నప్పటికి, ఆ ...చదువు యోగవిద్య వైపుకు తీసుకెళ్ళేటట్లుగా దాన్ని సవరించాలి.

మనం ఇప్పుడు దేనికి చదువుతున్నాం? ఓ డాక్టరీ కోర్సు, ...డబ్బు సంపాదించడానికి. ఓ ఇంజనీరు, డబ్బు ...సంపాదించడానికి.

చాలా మంది పేరెంట్స్ నా దగ్గరకి వస్తారు, "మాష్టారు, ...ఇదేదో కంప్యూటర్ కోర్సట, ఇదేదో బయో కెమిస్ట్రీ అట, ఇదేదో ...మైక్రో బయాలజీ అట, ఇందులో ఏది చదివితే మా వాడికి ...మంచిది?" మా వాడికి మంచిది అనటంలో వాళ్ళ ఉద్దేశ్యం ...ఏమిటో అర్థమవుతోంది కదా! ఏం చదివితే డబ్బు బాగా ...వస్తుంది అని.

ఉద్యోగంలో చేరతారు. ఉద్యోగంలో చేరాక, "మావాడు చాలా మంచి ఉద్యోగంలో చేరాడండి." ఏ ఉద్యోగంలో చేరాడంటే, ఓ క్లర్కు. కానీ వాడు చాలా ఆనందంగా చెప్తాడు, 'అద్భుతమైన సీటండి అది. ఆ సీటు కోసం చాలా కాంపిటీషను ఉందండి. అయినా మావాడికి ఆ క్లర్కు ఉద్యోగం వచ్చిందండి." ఏంటట ఆ కాంపిటీషను, ఆ అద్భుతం? ఆ సీటులో పై ఆదాయం బాగా వస్తుందట.

ఇదీ నేటి విద్యా వ్యవస్థ, నేటి ఆలోచనా విధానం. ముందు మనలో అలాంటి ఆలోచనలు లేకుండా ఉంటూ విద్య యొక్క అసలైన లక్ష్యాన్ని తెలియజెప్పాలి.

**విద్యకు, అణకువకు గల సంబంధం**

విద్యా దధాతి వినయం - అసలా వినయత్వం, హ్యుమిలిటీ లేనే లేదుగా! ఎందుకు విద్య అనేసరికల్లా హ్యుమిలిటీ వచ్చేస్తుంది? విద్యలో ముందుకి వెళ్ళే కొలది, అర్థం కానిది చాలా ఉందనేది వాడికి అర్థం అవుతుంది.

ఒక సైంటిస్టు పరమాణువు గురించి తెలుసుకొంటూ, తెలుసుకొంటూ, తెలుసుకొంటూ Atom వరకూ వెళ్ళిపోతాడు. Atom వరకూ వెళ్ళిపోయాక, ఇంకా లోతుకు వెళ్ళాలని ప్రయత్నం చేస్తూ, చివరకు ఎక్కడికి వెళుతున్నాడో తెలియక, అసలు పదార్థం ఉందా, లేదా? లేకపోతే మొత్తం అంతా శక్తా అని అయోమయంలో పడిపోతాడు. అంచేత వాడికి జ్ఞానం మీద గర్వం రాదు. నిజంగా వాడు విద్యను అభ్యాసం చేస్తూ వుంటే, చివరికి వాడికి ఏమీ అర్థమవలేదనేది అర్థమవుతుంది.

ఈ విద్యా విధానము, సర్వాన్ని తెలుసుకోవటానికి ప్రయత్నించే విద్యా విధానం ఎప్పుడూ ఫలించదు. నువ్వు ఎంత గొప్పగా నేర్చుకోవడానికి మొదలెడితే అంత తక్కువ నువ్వు నేర్చుకొంటావన్నది ఈనాడు స్పెషలైజేషన్ గురించి చూస్తూవుంటే అర్థం అవుతుంది. M.B.B.S. డాక్టర్‌కి అన్నీ తెలుస్తాయి. కంటి స్పెషలిస్టుకి? ఏయిందక్కడ? లోతుకు వెళుతూ ఉంటే దాని పరిధి తగ్గుతోంది కదా! విద్య ఇంకా లోతుకు వెళితే అసలేం ఉండదనేగా దాని అర్థం?

మీరు అసలు నమ్మరుకాని, కొంచెం జాగ్రత్తగా, లాజికల్‌గా ఆలోచించగలిగితే చివరకు అదే కదా జరుగుతోంది. 10వ తరగతిలోనో, 12వ తరగతిలోనో అనాటమీ చదివితే శరీర శాస్త్రం మొత్తం తెలుస్తుంది. కానీ వాడు స్పెషలైజేషను చేసి, ఎమ్.డి. లేదా డి. ఎమ్. చేశాడనుకోండి, లేదా పిహెచ్.డి. చేశాడనుకోండి, వాడి సబ్జెక్టులో ఒక అణువు మాత్రమే తెలుస్తుంది. అందువల్ల విద్య వల్ల ఏం వస్తుంది, నాకు చాలా తక్కువ తెలుసు అనే అణకువ వస్తుంది. ఇది కబుర్లు చెప్పడానికి కాదు. ***ఈ మధ్య అదో రకం కబుర్లు అలవాటయిపోయాయి. 'నాకేం తెలుసు' అంటే, మనమేం అనాలి, ఇమ్మిడియేట్‌గా 'కాదండి, మీకన్నీ తెలుసు' అనాలి.*** మనకి కావలసింది ఆ విద్య కాదు. వాస్తవానికి మనకు ప్రకృతి గురించి గాని, మన జీవితం యొక్క లక్ష్యం గురించి గాని స్పష్టమైన అవగాహన లేదు.

**యోగవిద్యను సాధించగల భౌతిక ఉపకరణం - మానవ శరీరం**

***ఏ విద్య మీరు చదువుకొన్నా, విద్య యొక్క అసలైన, సిసలైన పరమార్థం ఏమిటంటే ఈనాడు మీకు వచ్చినటువంటి భౌతిక శరీరం, ఏ విశేషమైనటువంటి లక్ష్యం కొరకు ఏర్పరచబడినదో తెలుసుకోవటమే.***

మనకు ఎటువంటి విశేషమైనటువంటి భౌతిక శరీరం ఉంది? ఓ Stomuck, కడుపు, ఊపిరితిత్తులు, హృదయం, మెదడు, కన్ను, చెవి... వీటిల్లో స్పెషలైజ్ చేసిన డాక్టర్లను చూస్తే, అసలు **ఈ భౌతిక యంత్రం ఎంత సూక్ష్మాతి సూక్ష్మమైనటువంటి రహస్యతలను కలిగి ఉందో మనకు అర్థం అవుతుంది.**

- అద్భుతమైనటువంటి అవయవాలను కలిగివున్న శరీరాన్ని ప్రకృతి మనకు అందించింది. ఎందుకు అందించింది? అందరికీ అందించదది: దానికి తగినటువంటి పాత్రత మనలో వుండి ఉంటేనే ఆ శరీరం వస్తుంది అనేది గుర్తుంచుకోండి. ***ప్రకృతి వరదానాలు ఇవ్వదు. మీకు అర్హత లేనిది, మీరు కష్టపడి సంపాదించనిది మీకు రాదు.*** తిన్నది అరగకపోతే, ఆ అహారం ఎంత గొప్పదైనా మీకు బలం రాదు.

మీకు ఇంత అద్భుతమైనటువంటి శరీరం వచ్చిందంటే, ఈ శరీరాన్ని ఉపయోగించుకొనే సామర్థ్యం కూడా మీలో ఉండి ఉండాలి. ఆ సామర్థ్యం ఏమిటి? యోగవిద్య. ***సర్వజ్ఞత్వం, సర్వ వ్యాపకత్వం, సర్వసమర్థతలను ఖచ్చితంగా మీరు సాధించడానికి ఇంత కంటే అద్భుతమైన శరీరం మీకు లభించదు.*** ఇది ఎంత అద్భుతమైనటువంటి శరీరమో అనేక సార్లు మనం చెప్పుకొంటూనే ఉన్నాం. మళ్ళీ మళ్ళీ దానికి మీరు అనేక ఉదాహరణలు ఇచ్చుకోండి. చెప్పుకొన్న ఉదాహరణలను గుర్తు చేసుకోండి. ఇది ఎంత అద్భుతమైన యంత్ర సమూహమో గుర్తించండి.

**మీ దగ్గర కంప్యూటర్ లేదని అబద్ధాలు చెప్పకండి**

ఒక లేబొరేటరీలో మైక్రోస్కోపు ఉంటుంది, టెలిస్కోపు ఉంటుంది, థర్మామీటర్సు ఉంటాయి, థర్మోస్టాట్స్ ఉంటాయి, థర్మోకపుల్స్ ఉంటాయి, ఎమిటర్స్ ఉంటాయి. ఓల్టామీటర్సు ఉంటాయి, దూరాలను ఖచ్చితంగా లెక్కవేసేడటువంటి కంప్యూటర్స్ ఉంటాయి. మా దగ్గర కంప్యూటర్ లేదు మాష్టారు అని ఎంత అబద్ధం చెప్పుకొంటామో!

సైకిల్ మీద వెళ్ళిపోతూ ఉంటాం, ఒకవైపు నుంచి బస్సు వచ్చేస్తూ ఉంటుంది, ఇంకొకవైపు నుంచి ఎవరో కుర్రాడు పరిగెడుతూ ఉంటాడు. ఇంకోవైపు నుంచి పది స్కూటర్లు వస్తూ ఉంటాయి. వాటి మధ్య మీరు వెళ్ళిపోతూవుంటారు. మీరే కాదు, వాళ్ళూ వెళ్ళిపోతూవుంటారు. కాని సాధారణంగా ఏం జరగాలి? అన్ని వాహనాలు, అన్ని వెహికల్స్ ఎదురెదురుగా వస్తూవున్నా ఒకదానికొకటి ఢీకొట్టు కోవడంలేదు అంటే, ఎదుటివాడు ఎంత వేగంతో వస్తున్నాడో, మీరు ఎంత వేగంతో వెళుతున్నారో, ఆ వేగంతో యిద్దరూ ఎదురెదురుగా వస్తున్నప్పుడు ఢీకొట్టు కోకుండా ఉండాలంటే ఎక్కడ స్టీరింగ్ ప్రక్కకి త్రిప్పా ప్రతి వ్యక్తీ కేలిక్యులేట్ చేసుకోగలుగుతున్నాడు. ఎప్పుడో త సాధారణంగా యాక్సిడెంట్సు అవ్వవు కదా! అన్ని వంద వాహనాలు ప్రతిరోజూ వెళ్ళిపోతూ ఉంటే ఇన్ని వందల మంది గూడా ఆ బ్రెయిన్ కాలిక్యులేట్ చేస్తూ ఉంటే **అది కంప్యూట టెక్నాలజీయే కదా!** అది మీకు తెలియడం లేదనేది వి విషయం. యోగవిద్య అంటే అది తెలియడం.

## పరివ్రాజకుల విద్యాపరమైన లక్ష్యాలు

**మొదటి లక్ష్యం - పరిణామక్రమాన్ని వివరించడం**

యోగవిద్య, శరీర నిర్మాణం యొక్క అద్భుతాన్ని మన పట్టుకోవడానికి కావలసినటువంటి ఈ విద్యను, రెండు విశే మైనటువంటి మానసిక స్థితుల ద్వారా పరివ్రాజకులమైన వంటి మనం సమాజానికి అందించాలి.

మొట్టమొదటిది ఏమిటంటే, ఇప్పుడున్నటువంటి మానవశరీరం అనేక జన్మల యొక్క పరాకాష్ఠ. ఖనిజ జగత్ నుంచి వృక్ష జగత్తు గుండా, జంతు జగత్తుగుండా, జంతువులలో శ్రేష్ఠమైనటువంటి మానవశరీరాన్ని మనం పొందాం. ఈ Evolution, ***పరిణామక్రమం మొత్తాన్ని మనం అర్థం చేసుకోవాలి, ఇతరులకు అవగాహన అయ్యేటట్టు చెప్పాలి. ఇంత అద్భుతమైన వరాన్ని మీరు వృథా చేసుకోకండి.***

***వృథా చేసుకోకపోతే మరి ఏం చెయ్యాలి?*** - భవిష్యత్ జీవితాలు గురించి చెప్పగలగాలి, భవిష్యత్ ప్రణాళిక గురించి చెప్పగలగాలి. ఎవరి యొక్క భవిష్యత్ ప్రణాళిక? మానవజాతి యొక్క భవిష్యత్ ప్రణాళిక గురించి చెప్పగలగాలి. దానిని అర్థం చేసుకోవాలి. అర్థం చేసుకొని, **ఇదీ మనవజాతి యొక్క పరిణామక్రమంలో ప్రస్తుతం మనం ఉన్న స్థితి. మనవజాతి యొక్క పరిణామక్రమంలో మనము పొందబోయేడటువంటి స్థితి ఇది అని చెప్పగలగాలి.**

అంచేత మొట్టమొదట పరివ్రాజకుడికి పరిపూర్ణమైనటువంటి అవగాహన ఉండవలసినటువంటి విద్యాపరమైన లక్ష్యం ఏమిటంటే పరిణామ క్రమము, Evolutionary Factor. అది ఏడు అనేదటువంటి సంఖ్య మీద పూర్తిగా ఆధారపడివుంది. అందుకనే ఆ ఏడు అనేడటువంటి సంఖ్యకు మనం అంత విలువ ఇస్తాం.

ఏడు అనేడటువంటి సంఖ్యకి, పరిణామక్రమానికి మధ్య ఉన్నటువంటి సంబంధం ఏమిటి? పరిణామ క్రమంలో ఎలాంటి మార్పులు వస్తున్నాయి,తరవాత తరవాత క్లాసుల్లో రు చర్చించుకోవాలి. 7× 7 = 49 అనేది అద్భుతమైనటు టి ఒక ఆధ్యాత్మిక రహస్య విద్యా సూత్రము.

**వ లక్ష్యం - ప్రారబ్ధ, సంచిత, ఆగామి కర్మల అవగాహనని కలిగించడం**

విద్యాపరంగా రెండవది మనం చెప్పాల్సిందేమిటంటే, **కర్మ** ధము - **ప్రారబ్ధకర్మ, సంచితకర్మ, ఆగామికర్మ,** దీని గురించి డా చాలా విశేషమైనటువంటి మాస్టరీ, యోగవిద్యా కుడికి ఉండాలి.

వెంకయ్యస్వామిని మందు వేసుకోమనే వారు. చివరి చివరి లంలో ఆయన నడవలేక పోయేవారు. అనేకమందికి గాలను నయం చేసినటువంటి వ్యక్తి, అయన తనకి తాను ందు వేసుకొనేవాడు కాదు,ఇతరులు మందు వేస్తే సుకొనేవాడు కాదు. ఏమనేవాడు, ***క్రిందటి జన్మలో నేను ఆర్జించిలు ఎగగొట్టాను, ఆ ప్రారబ్ధం ఇప్పుడు తీరిపోతే మంచిది.*** లేకపోతే ళ్ళా ఏమవుతుంది, దాని కోసం మళ్ళా ఇంకొక స్పెషల్‌గా క జన్మ ఎత్తాల్సి వస్తుంది, పూర్తికాకపోతే. ఈ విధమైనటువంటి మాండ్, ఏ కర్మ వల్ల, ఏ పనులు చేయటం వల్ల, ఏ విధమైన ధలు వస్తున్నాయి అనేది పరివ్రాజకులకి తెలియాలి.

కాని ఈ విద్య భారతదేశంలో చాలా వికృతమైనటువంటి పం ధరించింది. ఏంటా వికృతమైనటువంటిరూపం, ***నీ ఖర్మ లా ఉంది, నువ్వు ఏడు.***

***నీ ఖర్మ అలావుంది, ఏడవమని చెప్పడానికి ఈ విద్య అంతా*** ందుకు? ఈ విద్య ఎందుకు అంటే దాని నుంచి ఎలా యటపడాలి? సంచితకర్మ ప్రారబ్దకర్మ ఆగామికర్మ నుంచి యటకి ఎలా వెళ్ళాలి? విద్యలో ఈ విషయాలు మనం ప్పాలి. అందులోనే మిగతావన్నీ వస్తాయి,

ఫలానా వాళ్ళకే మనం భార్యగా గాని, భర్తగా గాని మనం ఎందుకున్నాం?

ఫలానా వాళ్ళే ఎందుకు మనకి పిల్లలుగా పుట్టారు?

ఫలానా వాళ్ళ దగ్గరే మనం ఎందుకు ఉద్యోగం చేస్తున్నాం?

ఆ ఉద్యోగం చేస్తున్నప్పుడు వాడు మన మీద మాత్రమే ఎందుకు కక్ష కట్టినట్టు ప్రవర్తిస్తున్నాడు?

మిగతా వాళ్ళందరితోను ఎందుకు అలా ప్రవర్తించటంలేదు?

వీటన్నిటికి జవాబు చెప్పగలిగి, అవగాహన చెప్పగలిగేడటువంటి విద్యను మనం అవగాహన చేసుకొని ప్రపంచానికి అందివ్వాలి.

## పరివ్రాజకుల వైద్యపరమైన లక్ష్యాలు

**షట్చక్రాల ద్వారా సూర్యకిరణ చికిత్సా విధానం**

వైద్యము. వైద్యం గురించి చాలా రకాలుగా మనం చెప్పుకొన్నా, మూడు రకాలైనటువంటి వైద్య విధానాలు, రోగ నివారణ చికిత్సా విధానాలు అతి త్వరలో ప్రపంచానికి చాలా అలవాటు పడిపోతాయి. ఇప్పుడెలా అయితే అల్లోపతి నర్సింగ్ హోమ్స్‌కి వెళ్ళిపోతున్నామో, అదే విధంగా మన వర్ణ చికిత్స, కలర్ థెరపీ, రోగ నివారణలో రంగుల యొక్క ప్రభావము, దాన్నే సూర్యకిరణ చికిత్సా విధానం అని కూడా అంటాం,వాటిని మనం నేర్చుకోవాలి.

ఆ సూర్యకిరణాల నుంచి మనకి కావలసినటువంటి కిరణాన్ని ఎలా తెలుసుకొంటాం, ఎలా తీసుకొంటాం? దీనికి మనం ఇప్పుడు ప్రస్తుతం ఏం చేస్తున్నాం, రకరకాలైనటువంటి రంగు గ్లాసులు గాని, రంగు కిటికీలు గాని, రంగులు ఉపయోగించుకొంటున్నాం.

కాని యోగులు రంగులు ఉపయోగించుకోరు. మూలాధారం నుంచి సహస్రారం వరకూ ఉన్న షట్చక్రాలే ఆ రంగులకి నిలయాలు. ***సర్వలోకేశ్వరి, సప్తముఖీ తల్లి కూడా ఆ సూర్యకిరణ విజ్ఞానాన్నే మనకి అందిస్తోంది.*** ఆ రంగులు, ఆ చక్రాల వద్ద నుంచి సహజంగానే మీలోంచి బయటకి వెళుతూ ఉంటాయి. అంచేత ఎరుపు రంగు కావాలి, మూలాధారం. ఊదా రంగు కావాలి, సహస్రారం. రాబోయే యుగంలో రంగుల యొక్క వ్యవస్థ ఇది.

**కేవలం సంకల్పశక్తితో వ్యాధుల్ని నివారించే చికిత్సా విధానం**

ఇది అంతా గాకుండా, ఉపవాసం యొక్క అద్భుతమైన ప్రయోగాలు. ఉపవాసం యొక్క అద్భుతమైనటువంటి ప్రయోగాలు అంటే ఏమిటి, తిండి మానుకొని కూర్చోవడం కాదు. ***ఉపవాసము అంటే అసలు తిండి మానుకొని కూర్చోవడం కానేకాదు. ఉపవాసము అంటే దగ్గరగా ఉండడం.*** మీలో ఉన్నటువంటి ఆ అంతర్యామి దగ్గరగా కూర్చొని నువ్వు ఉంటే,

సినిమా చూస్తున్నప్పుడు ఆకలేసినా టైమయిపోయిందని భోజనానికి మనం బయల్దేరం. సినిమా పూర్తిగా అయ్యాకే, ఇంటికొచ్చి అప్పుడు భోజనం చేస్తాం. రోజూ 7.30కే తింటూ ఉండొచ్చు. కాని ఫస్ట్ షోకి వెళ్ళాం, నాకు తెలిసున్నంత వరకూ టైమయిపోయిందని 7.30కే భోజనానికి ఇంటికి వచ్చేయం. అంత గ్రాండు సినిమా అయితే అది వేరే విషయం. అప్పుడూ వదలం, వాడు ఎందుకు అంత చెత్తగా తీశాడో అని చూస్తాం.

అంచేత ఈ ఉపవాసముతో రోగ నివారణ అంటే ఆ అంతర్యామి శక్తి దగ్గర కూర్చొని, ఆ శక్తితో రోగ నివారణని చేయడం. ఆ శక్తి కలిగినటువంటి వ్యక్తులు ఇప్పటికీ ఆఫ్రికాలో చాలా మంది ఉన్నారు, వీడియోలు తీశారు.

కంతులు, ట్యూమర్సు, ముఖ్యంగా కేన్సరు ట్యూమర్స్‌ని తగ్గించటం అమెరికన్ మెడికల్ సొసైటీ వాళ్ళు వీడియోలు తీసారు దాన్ని, డాక్టర్స్ వెళ్ళి. వాడు ఉత్తినే ఎదురుగుండా కూర్చుని ఉంటాడు. వాడేమీ చెయ్యడు, మీ ముందు కూర్చొని ఉంటాడంతే. మెల్లిగా మీ ముందే ఆ కంతి కరిగిపోతుంది, నిముషాలలో. మళ్ళా ఎప్పుడో ఆపరేషను చెయ్యడం అదీ ఏం లేదు. ఏమీ చదువు రానటువంటి ఒక ఫార్మరు, అంటే భూమి దున్నుకొనేవాడు, రైతు ఆపరేషను చేసేస్తాడు.

దేనితో ఆపరేషను చేస్తాడు, అక్కడ ఎదురుగుండా ఏదో తుప్పు పట్టినటినటువంటి బ్లేడు పడి ఉంటుంది, దాంతో మీ కన్ను కోసేస్తాడు, అపెండిసైటిస్ తీసేస్తాడు, మీకు ఏ రోగం ఉందో డాక్టరు నిర్ధారించలేకపోయినా లోపలున్నటువంటి దాన్ని నిర్ధారణ చేసి మీముందే తీసేస్తాడు, అందరి ముందూ. సర్టిఫికెట్స్ ఏం లేవు. అది గూడా వీడియో టేప్పు తీసారు వాళ్ళు. సర్టిఫికెట్స్ ఏం లేవు ఆయన దగ్గర.

సర్టిఫికెట్ లేకుండా ప్రాక్టీసు చేస్తున్నాడు, అది వాడు చేస్తున్నటువంటి తప్పు, జైల్లో వేసారు. ఆ జైల్లో వాడికి జైలు శిక్ష వేసిన జడ్జీ వచ్చాడు, కంటి ఆపరేషను చేయించుకొన్నాడు. రీడర్సు డైజెస్ట్ పత్రికలో వచ్చాయివి. ఇవి సర్వజనీనము కాబోతున్నటువంటి వైద్య విధానాలు. ఏవిధంగా అవి జరుగుతున్నాయి, దానికి తగిన పుస్తకాలు మీరు సేకరించుకొని చదువుకోవాలి.

ప్రస్తుతం మీకు సిలబస్ మాత్రమే చెప్పబడుతోంది. ఈ వివరాలన్ని నేను మీకు చెప్పలేను. కాని ఈ డీటైల్సు మీరు చాలా ఈజీగా పోగు చేసుకోగలరు. నేను చెప్పిన చాలా విషయాలలోనే, నేను చెప్పిన చాలా పుస్తకాలలోనే మీకు ఆ విధమైనటువంటి జ్ఞానం లభిస్తుంది.

వైద్యవిద్య, రోగ నివారణ యొక్క విచిత్రమైనటువంటి విద్య ఏమిటంటే, ఆ సంకల్పము, కేవలము ఈ వ్యాధి నయమై పోవాలి అనేటటువంటి ఆ సంకల్పం చాలు, ఆ సంకల్పంతో ఆ వ్యాధులు నయమైపోతూ వుంటాయి. ముఖ్యంగా వాళ్ళ సమక్షంలో. వాళ్ళు ఉన్నంత వరకే కాకుండా వాళ్ళు వెళ్ళిపోయిన తరవాత గూడా ఎందుకు తగ్గుతోంది అంటే మాగ్నటిజమ్. అయస్కాంతం ప్రక్కన ఉన్నటువంటి ఇనుము కూడా Induction పవరుతో, ప్రేరణా శక్తితో అయస్కాంతంలా పనిచేస్తుంది. ఆ పెద్ద అయస్కాంతాన్ని తీసేశాం అనుకోం ఈ ఇనుము యొక్క అయస్కాంత శక్తి పోతుంది. కాని పెద్ద అయస్కాంతం ఉండగానే, ఆ చిన్న ఇనప ముక్క కూ అయస్కాంతంగా మారిపోతే, దానికి గూడా ఆ శక్తి లభిస్తుం

వైద్య విధానంలో ఈ విద్యుదయస్కాంత తరంగా ప్రభావాన్ని, ముఖ్యంగా మృత్యువుకి కాషాయరంగుకి మ ఉన్నటువంటి సంబంధాన్ని మనం అర్థం చేసుకోవాలి. అంద సన్యాసులందరూ కాషాయ బట్టలు వేసుకొంటారు. చా మంది ఏమనుకొంటారు, త్యాగం యొక్క సంకేతం అని. అ కరెక్టే. **కాని అమృతత్వం వేపుకి తీసుకెళ్ళేటటువంటి శక్తి కూ కాషాయరంగుకి ఉంది.** ఆ కాషాయానికి జలతత్వాని స్వాధిష్ఠాన చక్రానికి గూడా సంబంధం ఉంది.ఈ సంబం బాంధవ్యాలను తెలిపేటటువంటి వైద్య విద్య తెలుసుకోవాలి.

## పరివ్రాజకుల దేవతా శక్తుల లక్ష్యాలు

**విద్యా వైద్యాలయాల కంటే దేవాలయాల ప్రాముఖ్యత**

దేవాలయాలు! దేవతా శక్తులు అనేవి ప్రాకృతిక శక్తులు కేలండరులో అది రాముడి బొమ్మా, కృష్ణుడి బొమ్మా అనే మనం ఏవిధంగా చెప్తాం? ఒక సినిమాలో ఒకావిడ హార ఇచ్చేస్తోంది. ఏమని హారతి ఇచ్చేస్తోంది, తోక చాలా బావుంది చాలా పొడుగ్గా ఉంది అని హనుమంతుడికి హారతి ఇస్తోంది మొగుడేమో అక్కడున్నది హనుమంతుడు కాదు, వినాయకుడు అంటాడు. కారణమేమిటంటే హారతులు ఇచ్చి, ఇచ్చి ఆ ఫోటో పొగజూరిపోయివుంది. చివరికి ఏం చేస్తాడు, 'కాదే, ఒకసా ఆ మసి తుడిచి చూద్దాం.' 'హమ్మమ్మా ఫోటో ముట్టు కూడదు.' కాని సినిమా కనుక ముట్టుకోనిచ్చింది. తుడిచాడు తుడిస్తే, తొండం ఉంది, 'అవునుసుమా, వినాయకుడే ఎన్నేళ్ళబట్టి హారతి ఇస్తోందో! ఇన్నేళ్ళబట్టీ హనుమంతుడనుకొ హారతి ఇచ్చేస్తోంది. ఈనాడు దేవాలయాలు గూడా అ పరిస్థితిలో ఉన్నాయి.

ఈ దేవాలయాలలో ఏ విద్య ఉండేది? పూర్వకాలంలో రాజులు, మహారాజులు వాళ్ళు ఎప్పుడు ఏ విజయయాత్ర వెళ్ళినా, ఏమి చేసినా చాలా చాలా ధనము, విద్యాలయా కంటే ఎక్కువ, వైద్యాలయాలకంటే ఎక్కువ ఈ దేవాలయాల ఇచ్చేవారు. ఎలాంటి వ్యక్తులు వాళ్ళు? ఒక్కొక్కళ్ళ ఆస్థానంలో రత్నాలు ఉన్నారని, అద్భుతమైనటువంటి పాండిత్యం గిన వ్యక్తులు ఉన్నటువంటి ఆస్థానము, అంటే ఏంటి ఆ జు ఆ విద్యల యొక్క క్వాలిటీ తెలుసున్నవాడు, ఆ ద్యలను పోషించాలనే ఆర్తి ఉన్నవాడు. అలాంటి వ్యక్తులు వాలయాలకి వాళ్ళ సంపూర్ణ సహకారాలు అందించేవారు. రి ఇప్పుడో దేవాలయాలు?

**తా శక్తుల మధ్యన ఉన్న తేడాను వివరించటం**

సర్వ దేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి - అందరి దేవుళ్ళూ కటే!

ఫ్రిజ్ అయినా, హీటరు అయినా ఒకటే! అంచేత చన్నీళ్ళు వాలంటే హీటరు మీద పెట్టుకొందాం! చన్నీళ్ళు కావాలని టరు మీద పెట్టుకొంటే ఏమవుతుంది? ఖర్మం చాలక టరు ఆన్ చేస్తే? ఆన్ చేయకపోతే పర్వాలేదు. లేకపోతే మవుతుంది?

- ***అందరు దేవతలు ఒకటి కాదు. ఇది పరివ్రాజకులు ప్రపంచానికి అందజేయవలసినటువంటి చాలా ప్రముఖమైనటువంటి బాధ్యత. ప్రపంచమంతా దీనికి ఎదురు తిరుగుతుంది.***

శివుడికి, విష్ణువుకి తేడా లేదు! ఉంది తేడా, ఎందుకు దు? శివుడు వరాలిస్తే, పాపం విష్ణువు దాన్ని సవరిస్తూ ర్చోవాలి. తేడా ఉంది ఇద్దరికీ.

**ఎక్కడ తేడా లేదు. ఫ్రిజ్ ఏ కరెంటుతో పనిచేస్తోందో, అదే రెంటుతో హీటరూ పని చేస్తుంది అంటే ఒప్పుకొంటాం.** కాని టరు ఎక్కడ ఉపయోగించుకోవాలో అక్కడ ఫ్రిజ్‌ని వయోగిస్తామని మనం అనం. కంప్యూటరు ఎక్కడ వయోగించుకోవాలో అక్కడ టి.వి.ని ఉపయోగించు ంటాను! ఉపయోగించుకో, కావలసినటువంటి మార్పులు సుకొని, చేర్పులు చేసుకొని.

మరి ఈ దేవతా శక్తులు అన్నిటిని మనం ఎలా గుర్తించ లం? దేవతా శక్తుల్ని గుర్తించటానికి, ప్రకృతిలో ఉన్నటు వంటి క్తుల్ని గుర్తించడానికి, మన ఋషులు చాలా లభమయినటువంటి విధానం అందజేశారు, రాముడు, ష్ణుడికి తేడా ఏమిటి? అదే మొహం. క్యాలండరులో మొహం ం మారదు. రాముడెలా ఉన్నాడో, కృష్ణుడెలా ఉన్నాడో ఎవడికి లుసు? తెలియదు. తేడా ఏమిటంటే రాముడయితే ధనుస్సు, ణాలు ఉంటాయి. కృష్ణుడయితే మురళి ఉంటుంది. ఒక మలి పింఛం ఉంటుంది.

ఎందుకుట? ఎందుకు అలా పెట్టుకోవాలి ఎప్పుడూను? డాక్టరు ఎందుకు స్టెతస్కోపు వేసుకొని తిరుగుతాడు? స్టెతస్కోపు వేసుకొని తిరిగితే మీరేం అనరే? ఇంకా వాళ్ళి గౌరవిస్తారు. ఎంచేత, అది ఒక విశేషమైనటువంటి శక్తికి సంకేతం. స్టెతస్కోపు వేసుకొని ఎవడైనా తిరుగుతూ ఉంటే వాడిని చూడగానే మనకి ధైర్యం, వీడి దగ్గర రోగ నివారణకి సంబంధించిన సామర్థ్యం ఉందని. ***అలాగే ఆ దేవతా శక్తుల యొక్క ఆయుధాలు, ఏ ప్రాకృతిక శక్తుల్ని అవి సంకేతింప చేస్తున్నాయో, ఆ క్లూ ఇస్తాం.***

అంచేత దుర్గకి, కాళికి తేడా ఉంది. గాయత్రికి, కాళికి తేడా ఉంది. తారకి, మాతంగికి తేడా ఉంది. దశ మహావిద్యలు అని చెప్పుకొంటూ ఉంటాం. లలితకి, రాజ రాజేశ్వరీదేవికి తేడా ఉంది. ఒకటే అనుకోకండి. కంటి స్పెషలిస్ట్ వేరు, ఇ.ఎన్.టి. స్పెషలిస్ట్ వేరు. ఇద్దరూ డాక్టర్లే, అందులో తేడా ఏం లేదు. ఆ తేడా!

దేవాలయాల్ని ఇది వరకు మానవజాతి ఎలా ఉపయోగించుకొనేదో, ఆ ఆయుధాలను, ఆ దేవతా శక్తుల యొక్క, ప్రాకృతిక శక్తుల యొక్క ఆయుధాలను మనం ఎలా ఉపయోగించు వచ్చు అనేది గూడా నేర్పవలసిన బాధ్యత పరివ్రాజకుల మీద ఉంది. అంచేత ఈ పరివ్రాజకులు కాషాయ బట్టలు వేసేసుకొని చెప్పేస్తున్నామని ఉత్తినే తిరగటానికి వీల్లేదు.

విద్యాలయము, వైద్యాలయము, దేవాలయము - ఈ త్రిపుటి యొక్క సశరీరధారి అయినటువంటి స్వరూపము పరివ్రాజకుడు.

అందువల్లనే కాషాయ బట్టలు వేసుకొన్నటువంటి వ్యక్తులకి మనం ఇప్పటికీ గౌరవం ఇస్తాం, మన నరనరాలలో జీర్ణించుకుపోయింది. వాడు ఎవడైనా గాని, కాషాయ బట్టలు వేసుకొని వచ్చేసరికల్లా వాడిని చాలా గౌరవంతో చూస్తాం. లోపలుంది ఇప్పటికీ, పైకి మీరు ఎన్నైనా తిట్టుకోండి. ఎంచేత ఆ గౌరవం ఉంది, ఈ మూడు విద్యలు, ఈ మూడు శక్తులు వాడిలో ఉన్నాయి, దేవాలయము, వైద్యాలయము, విద్యాలయము. దీన్ని మనసులో ఉంచుకొని కార్యక్రమాలు నిర్వర్తించుకోండి.

స్వస్తి.

# పరివ్రాజకులు ప్రపంచానికి అందజేయవలసిన జ్ఞాన వాహిని - 1

## పరిణామక్రమం

యుగసంధి కాలంలో శాశ్వత, నిత్యనూతన, సనాతన భారతీయ ఆధ్యాత్మికతను ఇంటింటికి తీసుకొని వెళ్ళవలసినటు వంటి బాధ్యత పరివ్రాజకుల మీద ఉంది. ఈ బాధ్యత ఎవరో ఇచ్చేది కాదు, మనంతట మనం స్వీకరించేది. ఏ గురువుకూ ఎవడూ బాధ్యతం ఇవ్వలేదు. ఆ అవతారమూర్తికి గూడా తనంతట తను స్వీకరించినటువంటి ఒక బాధ్యత ఉంది.

*యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత*
*అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్.*

ఎప్పుడు ఎప్పుడు అధర్మం ప్రబలుతుందో, ఎప్పుడెప్పుడు ధర్మానికి గ్లాని కలుగుతుందో,

*తదాత్మానం సృజామ్యహమ్* - నా అంతట నేనే, ఐ క్రియేట్ మై సెల్ఫ్

పరివ్రాజక బాధ్యతను ఎవరో ఇవ్వరు. ఎవరో ఇస్తే జరిగే పనులు, ఇప్పుడు ఉద్యోగం కోసమో, వాడు ఇచ్చే డబ్బులు కోసమో మన బ్యాంకుల్లో, ఆఫీసుల్లో చేస్తే పనులు లాగానే ఉంటాయి. అంచేత మనంతట మనం స్వీకరించుకొని పరివ్రాజకులుగా అవుదాం అనే ఒక నిర్ణయానికి రావాల్సిన అవశ్యకత ఉంది.

**ఈ అధ్యాయంలో మనం తెలుసుకోవలసిన విషయాలు.**

- పరిణామక్రమం, చక్రీయ గమనంపై అవగాహన.
- పరిణామక్రమంలో ఏడు అనే సంఖ్యకి గల ప్రాముఖ్యత, మరియు ఆ సంఖ్యకు కాలచక్రంతో ఉన్న సంబంధం,
  - మానవశరీరంతో ఉన్న సంబంధం,
  - రసాయన శాస్త్రంతో ఉన్న సంబంధం,
  - జ్ఞానేంద్రియాలతో ఉన్న సంబంధం.
- ఖనిజ, వృక్ష, జంతు జాతుల్ని దుర్వినియోగం చేస్తున్న మానవజాతి.
- శక్తుల దుర్వినియోగంతో నాశనమైన పూర్వపు మానవజాతులు.
- పరిణామ క్రమాన్ని వేగిరపరచే యక్ష, గంధర్వ, నాగలోకాలు
- మానవజాతికి జగద్గురువు చేస్తున్న హెచ్చరిక.
- మానవజాతి చేసిన తప్పులను సవరించే యజ్ఞ విధానం.
- ఖనిజాలు మొదలైన ఏడు జగత్తులకి, సప్తచక్రాలకు గల సంబంధం.
- పరిణామక్రమంపై పరివ్రాజకుడికి ఉండవలసిన అవగాహన.

కేవలం కాషాయ బట్టలు వేసేసుకా నాలుగైదు ముక్కలు కంఠతా పట్టేసి, దా మాత్రమే ఇచ్చేడటువంటి పరివ్రాజకుల వ మనకు ఇప్పుడు ప్రయోజనం లేద పరివ్రాజకులకి ఒక విశేషమైనటువం అవగాహన ఉండాలి. ఆ అవగాహన భాగంగా పరిణామక్రమం గురించి మన తెలుసుకొందాం.

*ఏడు, సెవెన్ అనేడటువంటి సం పరిణామక్రమానికి సంబంధించినటువం* సంఖ్య పరిణామ క్రమము, చక్రీయ క్రమమ ఒకదానికొకటి కలిసి ఉంటాయి. చక్రీయ క్రమం అన్నా, పరిణామ క్రమం అన్నా ఒక

చక్రీయగమనము అంటే సైక్లిక్ ప్రొసె ఎక్కడ్నుంచి మొదలెడతామో, మళ్ళా అక్కడి వస్తూ ఉంటాం. ప్రొద్దున లేచాం, జీవించా రాత్రి పడుకొన్నాం, మళ్ళా నిద్రలేస్తాం. అదో చక్రీయ గమనం.

విత్తనం నాటాం, పెరిగింది, వృక్షం అయింది, ఫలం యింది, మళ్ళా విత్తనం వచ్చింది. అదొక చక్రీయ గమనం. ఋతువులు ఒక చక్రీయ గమనం.

ప్రతీది చక్రీయ గమనమే. ఆఖరికి మనము దేనిగురించి యితే చెప్పుకొంటున్నామో, ఆ ఆధ్యాత్మికత కూడా కాలము యొక్క చక్రీయ గమనం మీద ఆధారపడి ఉంది. దాన్ని మనం గా వంట బట్టించుకోవాలి. ఇట్ ఈజ్ టైమ్,

*కాలోస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో*
*లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః*

కాలం రావాలి దేనికైనా. కాలం రాకపోతే భగవంతుడు డా ఏం చేయలేడు. కాలం వచ్చినపుడు భగవంతుడు స్తున్నపుడు మనం ఎక్కడున్నాం అనేది చాలా అవసరం. అంతే ప్ప, మనంతట మనం ఏం చేయలేం.

భారతీయ సంస్కృతిని ఇంటింటికి అందించాలని ప్పుడ్నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి? ఈ గాయత్రీ మంత్రాన్ని సర్వజనీనము చేయాలనేడటువంటి ప్రయత్నం నాటిది కాదు. ఖచ్చితంగా దాని వెనకాతల ఒక 150 సంవత్సరాల కనీస చరిత్ర ఉంది. మనం ఇంకా ఇంకా వెనకాతలకి వెళితే, ప్రతీ యోగి, ప్రతీ ఆధ్యాత్మికతవేత్త ఆ ర్శిని సనాతనంగా చూపిస్తూనే ఉన్నారు.

భారతీయ ఆధ్యాత్మికత యొక్క నిత్యనూతన, శాశ్వత, సనాతన పదాల్ని నిరంతరం గుర్తుంచుకోండి. ఈ లక్షణాలు ఉండాలి. లేకపోతే అది ధర్మం కాదు. నిత్యనూతనమై, సనాతనమై, శాశ్వతమై ఉండాలి. ఎటర్నల్, ఎవర్‌న్యూ, ఈ ప్రెజంట్ నుంచి పాస్ట్ నుంచి ఫ్యూచర్ వరకూ ఆ నియమాలు దేశ కాల పరిస్థితులకి అతీతంగా ఉపయోగపడుతూ ఉండాలి.

కాలము అనేడటువంటి దాని యొక్క చక్రీయ గమనాన్ని గనక మనం చూసుకొంటే, ఏడు అనే సంఖ్య ప్రాముఖ్యాన్ని మనం గుర్తిస్తాం. **ఆదివారం, సోమవారం, మంగళవారం, బుధవారం, గురువారం, శుక్రవారం, శనివారం, మళ్ళీ ఆదివారం. ఈ చక్రీయ గమనాన్ని దాటి మీరు జీవించలేరు.** కోట్ల కోట్ల సంవత్సరాలను మనం లెక్క పెట్టుకొంటున్నప్పటికి, కలియుగం ఇన్ని కోట్ల సంవత్సరాలు, త్రేతాయుగం ఇన్ని కోట్ల సంవత్సరాలు, ద్వాపరయుగం ఇన్ని కోట్ల సంవత్సరాలు, ఇవంతా కలిపి మహా మహా కోట్ల సంవత్సరాలు, మహా మహా యుగాలు అని ఏది చెప్పుకొన్నా మూలాధారం ఏమిటంటే ఈ ఒక వారం. ఆ ఒక వారం దేని మీద ఆధారపడి ఉంది, మళ్ళా ఏడింటి మీద సెవెన్ మీద, ఆధారపడి ఉంది.

ఏ శరీరంతో మనం జీవించాలి అని అనుకొంటున్నామో, ఏ శరీర నిర్మాణం గురించి ఇంత అద్భుతంగా మనం తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామో, ఆ అద్భుతమైనటు వంటి మానవ శరీర నిర్మాణం కూడా ఏడు ధాతువుల మీద ఆధారపడి ఉంది. మానవ శరీరం గూడా ఏడు యొక్క సైక్లిక్ ప్రొసెస్సే. ప్రతీది సెవెనే. మీరు ఎక్కడ చూసుకొన్నా, ఏడు ఏడు ఏడు వస్తుంది. ఏడు ద్వీపాలు, ఏడుగురు ఋషులు.

ఆఖరికి సైన్సులోకి వెళ్ళినా, కెమిస్ట్రీకి ఆధారభూతమైన లేకపోతే పదార్థ జగత్తుకే ఆధారభూతమైన మూలకాలు, ఎలిమెంట్స్ గూడా ఏడు గ్రూపులే. ఎనిమిదో గ్రూపు ఉంటే దాన్ని జీరో గ్రూపు అంటారు, దాన్నే ఋషుల సమూహం అనుకోండి.

అంచేత ఈ పరిణామక్రమంలో ఈ ఏడు అనేడటువంటి సంఖ్య ప్రాముఖ్యతను తెలుసుకొని మన జీవితాలలో ఆ ఏడు అనే సంఖ్య కూడా ఎంత బాధ్యత వహిస్తుంది అంటే మన జ్ఞానేంద్రియాలను గనక మనం జాగ్రత్తగా చూసుకొంటే, మన శరీరం పైన ఉన్నటువంటి శిరస్సుకి మొండెము, చేతులు, కాళ్ళు, లింక్ అప్ అయి ఉన్నాయి. ఆ శిరస్సులో ఎన్ని కన్నాలు ఉన్నాయి? ***ఏడు కన్నాలున్నాయి. రెండు చెవులు, రెండు కన్నులు, రెండు నాసికా రంధ్రాలు, ఒక నోరు. అక్కడా ఏడే.*** ఆ ఏడింట్లో యే ఒక్క కన్నమైనా మీకు పనిచేయకపోతే, ఆ పార్ట్‌కి మీరు హేండీకేప్డ్ కదా!

ఏడు అనే సంఖ్య యొక్క ప్రాముఖ్యతని గమనించుకోవడమే ఆధ్యాత్మికతలోని మొదటిమెట్టు. ఈ ఏడు అనేడటు వంటివి కలిసి ధృవనక్షత్రం చుట్టూ తిర్గేడటువంటి ప్రక్రియ మన జీవితాలలో తెచ్చుకోగలిగితే, అది ఆధ్యాత్మిక జగత్తులోని అతి ఉచ్ఛమైనటువంటి స్థితి.

మానవ పరిణామక్రమంలో **యక్ష గంధర్వ నాగ** అనే మూడు రకాలైనటువంటి విశేష శక్తి కేంద్రాలు చాలా ప్రముఖ పాత్ర వహిస్తాయి. క్రిందన ఉన్న మూడూ మనకి ఈనాడు చాలా బాగా పరిచయమైవున్నాయి. ఖనిజాన్ని చాలా బాగా ఉపయోగించుకొంటున్నాం. ఉపయోగించుకోవడం తెలియనటువంటి పదార్థం లేదు. ఎలిమెంట్సు 92 ఉన్నాయి. 93వ ఎలిమెంటు ప్రకృతిలో లేదు. 105, 106 అని సైంటిస్టులు చేసినా, అవంతా ఎక్కడ, లేబరేటరీలో మనిషి నిర్మించుకొన్నాడు. దాన్ని ట్రాన్స్‌యురేనియమ్ ఎలిమెంట్స్ అంటాం. హైడ్రోజన్ నుంచి యురేనియం వరకూ ఉన్న 92 మూలకాలు గురించి మనకి చాలా స్పష్టమైనటువంటి అవగాహన ఉంది.

వృక్షము, అగ్రికల్చర్! ఒక వృక్షానికి ఒక వృక్షానికి మధ్య హైబ్రేడైజేషన్ (సంకరజాతి, కలుపకోవడం), వాటి యొక్క

జెనెటిక్స్, ఆ వృక్షాలు ఎలా ఉంటాయో ఖచ్చితంగా ఈనాటి సైంటిస్టులకి తెలియడమే కాకుండా, ఆ వృక్షాలలో ఈ హైబ్రీడైజేషన్ టెక్నిక్‌ని ఉపయోగించి, రోగ నివారణకి అద్భుతమైనటు = [illegible] **జెనెటిక్ ఇంజినీరింగ్** అని పేరు దానికి.

సెల్సు యొక్క మూలభూతమైనటువంటి తత్వాలను ఎలా మార్చి, డయాబెటిస్ ఉంటే ఈ సంకరజాతి ఫలాలను తినండి, డయబెటిస్ నయమైపోతుంది, ఫలానా రోగం ఉంది మీకు, ఈ సంకరజాతికి సంబంధించినటువంటి ఫలం తినండి, మీకు నయమైపోతుంది అని చెప్పగలుగు తున్నారు. టెక్నికల్లీ అది పాజిబులే. అందరికి పనికొచ్చేడటువంటి పరిస్థితులు ఇంకా అభివృద్ధి చేయలేకపోయినా సైద్ధాంతికంగా అది సంభవం అని ఈనాడు ప్రపంచం అంతా ఒప్పుకొంటోంది.

ఈ వృక్షజాతిని ఉపయోగించుకొని అయః ప్రమాణాన్ని ఎంత వరకూ కావాలో, అంత వరకూ పొడిగించుకోవచ్చు. కాని ఎంత వరకూ కావాలో అనే కండిషను గుర్తుంచుకోండి. ఈ ఆయః ప్రమాణాన్ని పెంచుకొనేడటువంటి విద్య వల్లే ఋషులు అడవుల్లో ఉండాల్సి వచ్చేది. మనం ఫ్యాక్టరీ కట్టాలి అనుకొంటే కొండ మీద కట్టం. ఎందుకు కట్టం? కొండ మీద కడితే అక్కడికి నీళ్ళు రావు, ఎలక్ట్రిక్ పోల్స్ తీసుకెళ్ళడానికి తల ప్రాణం తోకకి వస్తుంది. ట్రాన్సుపోర్టేషనుకి మీకు విపరీతమైనటువంటి ఖర్చు అవుతుంది. అంచేత ఎక్కడ కడతాం, వనరులు ఎక్కడ ఉంటే అక్కడ కడతాం. వృక్ష సముదాయాన్ని పరిపూర్ణంగా ఉపయోగించుకో గలిగేడటువంటి ఋషి సముదాయము అడవుల్లో జీవించేవారు. అడవుల్లో జీవించడానికి కారణం అది. ఎప్పుడు ఏ విధమైనటువంటి ఖనిజమైనా. వృక్షమైనా అందుబాటులో ఉంటాయి.

వృక్షమే కాకుండా జంతువు, యానిమల్స్ గురించి కూడా మనకి పరిపూర్ణమైన అవగాహన ఉంది.

- **కాని వీటి గురించి మనకి అవగాహన ఉన్నప్పటికి, వీటన్నిటి కంటే విశేషమైన పరిణామకమ్రం గురించి మనకు తెలియక పోవడంతో అదుపు లేనటువంటి, ఒక రోగగ్రస్తమైన మానవ సమాజాన్ని ఏర్పరచుకొన్నాం.**

ఇనుము ఉంది, ఉపయోగించేసుకొంటున్నాం. దేనికి ఉపయోగిస్తున్నాం మనం? అసలు ఇనుము భూమి మీద ఎందుకుంది?

మన శరీరంలో కొంత శాతం ఇనుము ఉంది. అంత కంటే ఎక్కువైనా మనకి మంచిది కాదు, అంత కంటే తక్కువైనా మనకి మంచిది కాదు. మరి భూమి యొక్క శరీరంలో ఉన్నటువంటి ఇనుముని మనం నిర్దాక్షిణ్యంగా, కేవలమ్ర దేనికి అంటే ఒక మైక్ తయారుజేసుకోవడానికో, ఒక మైక్ స్టాండ్ తయారుజేసుకోవడానికో ఉపయోగించేస్తున్నాం. ఇంత జేస్తే అది ఎందుకు పనికొస్తుంది, ఎందుకూ పనికిరాదు. అలా అన్ని ఎలిమెంట్సు. మానవ శరీరంలో ట్రేస్ ఎలిమెంట్సు అ ఉన్నాయి. కాపరు, జింకు మొదలైనవి చాలా అల్ప పరిమాణ లో $10^{-9}$, $^{-12}$ గ్రామ్సులో ఉంటాయి. కాని అవి లేకపోతే మాన శరీరంలో ఉండేడటువంటి అనేక జీవ రసాయన ప్రక్రియల జరగవు. ఎక్కువైనా ప్రమాదమే, తక్కువైనా ప్రమాదమే.

**పరిణామ క్రమంలో చంద్రగ్రహం నుంచి మనం ఇక్కడ వచ్చాము అని ఆధ్యాత్మిక పరిణామక్రమం తెలుపుతోంది. చందమ్ర మనసోజాతః చంద్రమండలంలోంచి వచ్చిన వాళ్ళకే ఆ మనస అనేడటువంటి విశేషమైనటువంటి పనిముట్టు ఏర్పడి ఉంది.**

ఏ పృథ్వి అయితే చంద్రమండలం నుంచి వచ్చిన మన ఆశ్రయాన్ని ఇచ్చిందో, ఆ పృథ్విని మనం ఎలా ఉపయోగించ కొంటున్నాం? ఎన్విరాన్మెంటల్ పొల్యూజను లాంటి గంద గోళాలు గురించి మనం మాట్లాడక్కరలేదు. ఎదుటివా శరీరంలో ఉన్న అంగాన్ని కోసేసుకొని నేను ఉపయోగించేస కొంటాను అంటే మనం శిక్షిస్తున్నాం కదా!

- శరీరంలో ఉన్నటువంటి అంగాలను కోసుకొ అమ్ముకొంటూ ఉంటే, వాటితో దొంగ వ్యాపారాల అవీ చేస్తూ ఉంటే, అది ఎంతో పరమ కిరాతకమైనట వంటి చర్య, శిక్షింపబడాలి అనుకొంటూ ఉంటే ఇష్టమొచ్చినట్లు పృథ్వీ గ్రహంలో ఉన్నటువంటి వనరులని తీసేసుకొంటే మనల్నేం చేయాలి?

పృథ్వీ గ్రహానికి పాపం అవి ఎందుకు కావాలో? పెట్రోలు పృథ్వీ గ్రహంలో ఏవిధంగా ఉపయోగపడుతోందో మన తెలీదు. **మనకి బ్లడ్ సర్క్యులేషను ఎలా ఉపయోగపడుతోం పృథ్వికి అలా ఉపయోగపడుతోందేమో!** మీకేం కావాలిట? మీ సినిమా చూడటానికి వెళ్ళటానికి స్కూటరుకి పెట్రోలు కావాలి

ఈ విషయాలు ఎందుకు చెప్తున్నానంటే ఉపయోగించు కోవడం తప్పుగా ఉపయోగించుకొంటూ ఉన్నప్పటికి, వాటి మీద మాత్రం మనకి పరిపూర్ణమైనటువంటి అవగాహన ఉంది ఖనిజ, వృక్ష, జంతువులను మనం పూర్తిగా ఉపయోగించు కోవడమే కాకుండా, చివరకి ఏ పరిస్థితికి తీసుకొచ్చామంటే కొన్ని రకాలైనటువంటి డైనోసార్స్‌లాంటి పెద్ద పెద్ద జంతువులు అంతరించిపోయాయి. వాటిలో చాలా జంతువులు, శాస్త్రజ్ఞుల చెప్పేదేమిటంటే ఆ పెద్ద పెద్ద ప్రాణులు, అవన్నీ కూడ శాకాహారులే. శాకాహారులు అనే మాట ఎప్పుడైతే వాడామో వి మనుషులకి ప్రమాదకరమైనవి కావనే కదా అర్థం. మరి ఎందుకు అంతరించిపోయాయి? ఏ విధంగా అంతరించిపోయాయి?

మన మానవజాతి యొక్క ఆ చరిత్రను గనక చదువుకొంటే, సుమేరియన్ పిరియడ్ అని చెప్తావుంటాం, రామాయణ కాలం. అలాగే అట్లాంటిక్ పీరియడ్. ఆ పీరియడ్స్ గురించి మనం చదువుకొంటూ ఉంటే, మానవ శరీరంలో ఉండి ఎంత నికృష్ట మైనటువంటి పనులు చేశామో అర్థమవుతుంది.

- **మొదట మానవులు శరీరం లోపల ఉండేవారు కాదు. రామాయణ, మహాభారత కాలాల్లో కూడా శరీరం బయట ఉండేది. మనం మోటారు సైకిలు, లూనా అదీ ఎలా పెట్టుకొంటామో, అలాగే వాడికి అవసరమయితే దూరేవాడు, ఉపయోగించుకొనేవాడు, బయటకి వచ్చేసేవాడు. కాలక్రమంలో దూరేక, నచ్చిందది. నచ్చేక ఇంక బయటకి రావడం మానేశాడు. చివరకి బయటకి రావాలి అనేదే మర్చిపోయాడు. పరిణామక్రమాల్లో వచ్చినటువంటి గందరగోళాలు!**

ఈ గందరగోళాలను దాటాలి అంటే ఖనిజ, వృక్ష, జంతు క్రమనాన్ని అర్థం చేసుకొంటోన్నటువంటి మానవుడు దీని పైనున్నటువంటి మూడును అంటే యక్ష, నాగ, గంధర్వ తత్వాల గురించి అర్థం చేసుకోవాలి. మనుష్యలను కూడా కలుపుకొంటే, మళ్ళా మొత్తం ఏడు అవుతాయి. ఆ ఏడు అనేడటువంటి సంఖ్య యొక్క గొప్పతనాన్ని గుర్తుంచుకోండి. యక్ష, నాగ, గంధర్వులతో పరిణామక్రమాన్ని విపరీత మైనటువంటి స్పీడుగా మార్చవచ్చు. శంబరాసురుడి వధలో, పురాణ కథలలో వీటి గురించి ఎంతో స్పష్టంగా వివరించబడి ఉంది. ఎంత స్పష్టంగా వివరించబడి ఉంది అంటే, దాన్ని అర్థం చేసుకొంటే, ఈ సైన్సు ఎంత యాక్యురేటో మనకి తెలుస్తుంది.

ఫలానా ఎలిమెంటు ఇలా ప్రవర్తిస్తుంది, ఇనుముకి ఈ లక్షణాలు ఉన్నాయి, రాగికి ఈ లక్షణాలు ఉన్నాయి, ప్లాస్టిక్‌కి ఈ లక్షణాలు ఉన్నాయి. ఐరను, నికెలును కలిపితే ఈ లక్షణాలు వస్తాయి, ఇలా రకరకాలుగా మనం ఎలా చెప్పుకోగలుగుతున్నామో, యక్ష గంధర్వ నాగలోక నియమాలు కూడా అంత కరెక్టుగా ఉండటమే కాకుండా పరిణామ క్రమంలో అవి చాలా విశేషంగా మనకి సహకరించబోతున్నాయి, మనం వాటిని ఉపయోగించుకోగలగాలి. శంబరాసుర వధకి ప్రద్యుమ్నుడి యొక్క పరిణామక్రమంలో తీవ్రమైనటువంటి మార్పులు తీసుకురాబడ్డాయి.

- ఇప్పుడున్నటు వంటి ఈ యుగసంధి కాలంలో కూడా పరిణామక్రమంలో తీవ్రమైనటువంటి మార్పులు మనం తీసుకురాకపోతే రెండే జరుగుతాయి. చాలా ఖచ్చితంగా దీన్ని అర్థం చేసుకొండి, **మీరు మారారా, ఇక్కడుండండి. మారలేదు, భూమి మీద నుంచి వెళ్ళిపొండి! యూ విల్ బి జస్ట్ కిక్డ్ ఆఫ్.**

**క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవ యోనిషు**

విసిరిపారేస్తానన్నాడు. ఎందుకు అంత కఠోరంగా చెప్పాల్సి వస్తోంది అంటే, అంత కఠోరంగా చెప్పినా మనలో మార్పులు రావటంలేదు. **విసిరి పారేస్తానయ్యా, తాన్ అంధాన్, ఆ గుడ్డి వాళ్ళను.**

మీరు పరివ్రాజకులుగా ప్రపంచంలోకి వెళుతోన్నప్పుడు మీలో ఆ గుడ్డితనం ఉండకూడదు. ఆ గుడ్డితనం ఒకవేళ ఉన్నా, దాన్ని దాటడానికి ప్రయత్నిస్తూ, మీరు మిగతా వాళ్ళని ఇది స్పష్టంగా గమనించేడట్టు చెయ్యాలి. మన గుడ్డితనం ఏమిటి?

ఏంటిట మీరు చేసే ఘనకార్యాలు? ఉద్యోగాలు, పెళ్ళిళ్ళు, పిల్లలు, చక్రీయ క్రమం. అది జరుగుతూనే ఉంటుంది, ఆగేదేం లేదక్కడ. ఇప్పుడయినా, ఎప్పుడయినా అంతే. ఋషులకి కూడా అదే జీవిత విధానం. అందులో ఏం మార్పేం లేదు. కాని మనవి ఎంత లక్ష్యరహితమైనటువంటి బ్రతుకులు చూసుకోండి.

- **ఇనుము ఇనుములాగే ప్రవర్తిస్తుంది, పెట్రోలు పెట్రోలు లాగే ప్రవర్తిస్తుంది, సింహం సింహంలాగే ప్రవర్తిస్తుంది, వేపచెట్టు వేపచెట్టు లాగే ప్రవర్తిస్తుంది. భగవంతుడికి తెలియాలి మనిషి ఎలా ప్రవర్తిస్తాడో!** ఎలా ప్రవర్తిస్తాడో వాడికే తెలియదు. ఏం ఫర్వాలేదు నేను చూసుకొంటాను అంటాడు. తరవాత నేను అన్నానా ఆ మాట అంటాడు. పాపం వాడికే తెలీదు. మనిషి పెద్ద గందరగోళం!

ఈ స్థితి నుంచి మనిషి దాటాలి. దాటడమే కాకుండా, ఖనిజాలను, వృక్షాలను వాటి ఖర్మానికి వాటిని వదిలేయండి, దయచేసి వాటిని చావగొట్టకండి. కాని చావగొట్టకండి అని వదిలేస్తే సరిపోదు. చేసిన తప్పులకి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి.

**చెట్లను కొట్టాం కదా, చెట్లను నాటండి.** ఇనుముని వాటిని పీల్చాం కదా, శోషించాం కదా, ఆ ఇనుముని మనం ఎలాగ వెనక్కి పంపిస్తాం? ఖనిజాలను ఎలాగ పంపిస్తాం? **ఖనిజాలని మళ్ళా భూమిలోకి ఎలాగ పంపిస్తాం! తెలీదు మనకి. కాని యక్ష గంధర్వ నాగలోక వాసులకి ఆ విషయాలు తెలుసు. అందుకని యజ్ఞ ప్రవృత్తి, యజ్ఞ విధానం తీసుకొచ్చాం మనం.**

వృక్షాలను సమిధలుగా ఉపయోగించుకొని వాటిని మనం ఆహుతులు వేస్తూ వుంటే, దానికి తగినటువంటి ఖనిజాలను అది పీక్కుకురాగలదు.

అనంతమైనటువంటి బంగారపు రాశి హిమాలయాలలో ఉంది. ఈ లెక్చరు వినేసి, హిమాలయాలలో అంత అనంతమైన బంగారం ఉందా, అయితే మేం వెతుకుతాం అని పరిగెట్టకండి. నాకు తెలీదు ఎక్కడుందో. తెలుసుంటే నేనూ వెళ్ళిపోయే వాడ్నేమో! ఇప్పటికి అనంతమైనటువంటి బంగారం ఉంది అని చెప్తారు. ఒంటెలు మొదలైన వాటి మీద మీరు మోసుకొని వెళ్ళినా గూడా ఆ బంగారాన్ని మీరేం చేయలేరు, అక్కడ ఉన్నాయవి. కాని ఏం చేసుకుంటామని మనం? బంగారం తెచ్చుకొని ఏం చేసుకొంటాం, అక్కడుండేవి ఇంట్లో పెట్టుకొంటాం, లేకపోతే మెడకి తగిలించుకుంటాం. మీరు దేనికి ఉపయోగిస్తారు ఆ బంగారాన్ని? పరిణామక్రమంలో బంగారాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవచ్చో మనకి తెలిస్తేకదా!

ఆ పరిణామక్రమానికి సంబంధించిన ఈ విధమైన భావనని ప్రపంచానికి అందించడానికి అవసరమైన జ్ఞానం మనకి ఎక్కడ్నుంచి వస్తుంది? ప్రద్యుమ్నుడ్ని యక్ష గంధర్వ నాగుల సహాయంతో మార్చడానికి బాణామతికి ఆ శక్తి ఎక్కడ్నుంచి వచ్చింది? మళ్ళా ఆ బ్రహ్మ విష్ణు మహేశ్వరులే. గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః అక్కడ్నుంచే వస్తుంది మళ్ళా. ప్రద్యుమ్నుడికి ఏమైనా తెలుసా, బాణామతికి ఏమైనా తెలుసా? శాపగ్రస్తురాలు ఆవిడ. ఆ విద్య అంతా మర్చిపోయింది.

***కాని ఎప్పుడయితే నేను పరిణామక్రమానికి సహాయపడతాను, పరిణామక్రమంలో ఉండకూడనటువంటి వస్తువుల్ని తీసివేయటానికి నేను నిలబడతాను అని నిర్ణయించానో, సంపూర్ణ ప్రకృతి సహకరించింది.*** నారదుడు వాళ్ళు వచ్చి, నువ్వేదో అనుకొంటున్నావు. నీ దగ్గర చాలా శక్తి ఉందని గుర్తుచేస్తారు. మామూలుగా అయితే రారు. నారదుడు మన దగ్గరకి వస్తాడా? రాడు.

కానీ, మనము కూడా పరివ్రాజకులుగా మారి, ఈ సంపూర్ణ విశ్వానికి. ఈ యక్ష గంధర్వ నాగశక్తులను గురించి అర్థము చేసుకోవటానికి తగినటువంటి ప్రయత్నాలు నేను చేస్తానని ఎప్పుడైతే మీరు నిర్ణయించుకొంటారో, నిర్ణయించుకొంటే చాలు, ఆ కావలసినటువంటి జ్ఞానం మీ దగ్గరకి గ్యారంటీగా వస్తుంది. ఇది మీరు మనసులో నిరంతరం పెట్టుకోవాలి.

ఎందుకు అదే యజ్ఞాలు చేసి బోరుకొడుతుంది అంటే ఆ యజ్ఞాలు ఎందుకు చేస్తున్నామో తెలీదు. పరిణామ క్రమంలో యక్షులు యొక్క రోలు, గంధర్వులు యొక్క రోలు, నాగలోకం యొక్క రోలు మనకు తెలీదు. రామాయణ, మహా భారతాలలో చాలా సార్లు వీటి పేర్లు మనం వింటూ వుంటాం. ఎంచేతంటే, వాటితో వాళ్ళు సంబంధాలు పెట్టుకొని ఉపయోగించుకొన్నారు. ఇప్పుడు అసలు ఆ సూక్ష్మ లోకాల[...] ఉన్నటువంటి ఆ దేవతాశక్తుల్ని మనం మర్చిపోయాం. [...] మళ్ళా మనం గుర్తుచేసుకొవటానికి కావలసిన అనంతమైన[...] వంటి విజ్ఞానం భాగవతంలో, రామాయణంలో ఉం[...] రామాయణ, మహాభారతాలు అందుకు అంత ఫేమస్.

నాకు తెలిసినంత వరకూ నా అంతట నేను ఎప్పుడ[...] రామాయణం పుస్తకం చదవలేదు. నా అంతట నే[...] మహాభారతం పుస్తకం తెరిచి చదవలేదు. కాని రామాయ[...] మహాభారతాల కథలన్నీ మనకి తెలుసు. ఎందువల్ల? ఆశ్చర్య[...] కదా! శృతి. వినికిడి ద్వారానే వస్తున్నాయి. ఎప్పుడైనా పుస్త[...] తీశామా మనం, రామాయణం పుస్తకం? కాని రామాయణ[...] కథలు తెలియందెవరికి? సంఘటనలు తెలియందెవరి[...] అందులో ఉన్నటువంటి ధర్మసూక్ష్మాలు తెలియందెవరికి? కా[...] ఆ ధర్మ సూక్ష్మాలు వృక్ష ఖనిజ జంతులోకాలు కం[...] పైలోకాలలో జీవించే వాడికి ఉపయోగపడతాయి. స్టెతస్కో[...] ఎవడికి ఉపయోగపడుతుంది? ఓ ఇంజనీరింగు సెట్ స్క్వే[...] ఎవడికి ఉపయోగపడుతుంది? ఓ ఇంజక్షన్ సిరంజి ఎవడి[...] ఉపయోగపడుతుంది? ఆ జ్ఞానం ఉన్నవాడికి. లేనివాడు ఉ[...] ఆడుకోవచ్చు. బొమ్మలాట. దానికేముంది. అంచే[...] పరిణామక్రమంలో ఏడు అనే సంఖ్యను బాగా అవగాహ[...] చేసుకోండి.

నాలుగు అయిపోయాయి. ఖనిజ, వృక్ష, జంతువుల్ని మన[...] ఉపయోగించుకొంటున్నాం. జంతువులలో మనం పరాకాష్ఠ[...] వెళ్ళాం. కాని ఈ పరాకాష్ఠ వల్ల ఏమయిపోయింది అం[...] ప్రతీవాడు అంతా నా కోసమే అనుకొంటున్నాడు. ప్రతీ వ[...] భగవంతుణ్ణి కూడా ***అసలు ఉన్నావా? ఉంటే నాకెందుకు ఉద్యో[...] రాలే. లేకపోతే ఫలానావాడి బుర్ర ఎందుకు బద్దలయిపోలే.*** అం[...] భగవంతుడు గూడా ఎందుకు ఉన్నాడు అంటే మన కోసం[...] ఉన్నాడు. ఆఖరికి మనకి పరిచయం ఉన్న పెద్దవాళ్ళతో మన[...] పనిచేయించం. కాని భగవంతుడికి ఏ పని చెప్పటానికీ మన[...] వెనకాడం. ఆఖరికి చెప్పులు కూడా భగవంతుడే చూసుకోవా[...] అందుకే నేను మా వాళ్ళని అడుగుతాను.

***ఏమయ్యా సైకిలూ అదీ బయట పెట్టారు, తాళం వేశారా!***

గురువుగారు చూసుకొంటారు మాష్టారు.

గురువుగారి ఖర్మ సైకిలు కాపలా కాయటమా? అవగాహనా లోపం నుండి బయటపడండి. మీ బాధ్యత[...] మీరు నిర్వర్తించండి. మీరు చేయలేనటువంటి పనులు, మ[...] వశంలో లేనటువంటి పనులు, ఓ శంబరాసుర వధలాంటి[...] గురువులకి అప్పచెప్పండి.



మన వశంలో లేనటువంటివి అంటే, ఇప్పుడు అద్భుతమైన రాక్షసీ శక్తులు ఉన్నాయి. వాతావరణ కాలుష్యము, బుద్ధి మాంద్యము వంటివి. బుద్ధి ఎంత పెర్వర్టెడ్ అయిపోయింటే అసలు ప్రపంచ కళ్యాణం కోసం ఎవడూ ఏ పనీ పట్టుకోడు. ఏదైనా ఒక పని బై చాన్స్ వాడు చేసినా, వాడు పేరు కోసమే చేస్తాడు. విశ్వ కళ్యాణం కోసం చేసేదటువంటి పనులే లేవు, సద్బుద్ధి ప్రవర్ధదాయక మైనటువంటి పనులే లేవు. ఏవిధమైన ఈ అవగాహన లేకుండా జీవిస్తున్నటువంటి మనము పరివ్రాజకులుగా మారితే మన ప్రయత్నాలకు ఖనిజ, వృక్ష, జంతు, మానవ జగత్తుల సహకారమే కాకుండా, మిగతా మూడు, యక్ష గంధర్వ నాగలోకాల యొక్క సహాయ సహకారాలు మనకి లభిస్తాయి. ఆ సహాయ సహకారాలు లభించటానికి మన శరీరంలో వాటికి సంబంధించినటువంటి ఏడు సెన్సిటివ్ కేంద్రాలు ఉన్నాయి. అవే మూలాధార చక్రము, స్వాధిష్ఠాన చక్రము, మణిపూరక చక్రము, అనాహత చక్రము, విశుద్ధి చక్రము, ఆజ్ఞా చక్రము, సహస్రార చక్రము. ఈ చక్రాల గురించి కూడా మనకు సరియైన అవగాహన లేదు.

- వాసన చూస్తున్నటువంటి ముక్కు మంచి, చెడు వాసనల్ని చూడటానికి ఉపయోగించుకొంటున్నాం తప్ప, ఉచ్ఛలోకాలకి ముక్కు ద్వారా ఎలా వెళ్ళాలో తెలియదు.
- రుచి, స్వాధిష్ఠాన చక్రము, దివ్య రుచుల్ని ఎలా పట్టుకోవాలో తెలియదు.
- మణిపూరక చక్రము, దివ్య దర్శనము ఎలా చూడాలో తెలియదు.
- అనాహత చక్రము దివ్య స్పర్శ ఎలా పొందాలో తెలియదు.
- విశుద్ధి చక్రము, దివ్య శ్రవణము ఎలా డెవలప్ చేసుకోవాలో మనకి తెలియదు.

ఈ అయిదింటిని గనక ముందు మనం పట్టుకోగలుగుతే ఆ దివ్యత్వాన్ని నింపుకోవచ్చును., మనలో ఉన్నటువంటి ఆ ఏడు అనే సంఖ్య యొక్క ఆ సింబాలిజమ్స్, ఈ ఏడు ఏడు గ్రహాల చైన్స్‌గా ఏడు ఏడులు నలభై తొమ్మిది గ్రహాల పరిణామ క్రమంగా ఎలా జరుగుతుందో మనకి థియాసఫీ వాటిలో గూడా తెలుస్తాయి. ఈ మొత్తము పరిణామ క్రమాన్ని కూడా పరివ్రాజకుడు పూర్తిగా తెలుసుకొని ఉండాలి.

పరిణామ క్రమంలో పృథ్వి ఎక్కడుందో తెలియాలి, ఖనిజ సమూహం ఎక్కడుందో తెలియాలి, వృక్ష సమూహం ఎక్కడుందో తెలియాలి, జంతు సమూహం ఎక్కడుందో తెలియాలి, మనిషి ఎక్కడున్నాడో తెలియాలి. ఆ మనిషిలో విభిన్న గురువులు ఎక్కడున్నారో తెలియాలి. ఆ విభిన్న గురువుల్లో ఏడు ఎక్కడున్నాదో తెలుసుకొని, ఉపయోగించుకొనేదటువంటి ఒక అతి సహజమైనటువంటి ప్రకృతి జనీనమైనటువంటి పరిణామక్రమాన్ని మనమందరమూ కూడా అర్థం చేసుకొంటూ ఇతరులకి చెప్పడం కూడా పరివ్రాజకుల యొక్క బాధ్యత.

స్వస్తి.

### ఈ అధ్యాయంపై మన అవగాహన?

- పరివ్రాజక బాధ్యతలను స్వయంగా స్వీకరించవలసిన ఆవశ్యకత?
- పరిణామక్రమాన్ని అర్థంచేసుకోవడంలో ఏడు అనే సంఖ్య ప్రాధాన్యత?
- పరిణామక్రమంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న మూడు శక్తి కేంద్రాలు?
- ఋషుల అడవులలోనే నివశించడానికి గల కారణం?
- చంద్రలోకం నుండి భూమి మీదకి ఆశ్రితులై వచ్చిన మానవజాతి చేస్తున్న కిరాతక చర్యలు?
- రామాయణ, మహాభారత కాలాల తర్వాత మానవుడు మర్చిపోయిన అతి ముఖ్య విషయం?
- జగద్గురువుకి కూడా వళ్ళు మండేలా చేస్తున్న మనలోని గొప్పగుణం?
- మనిషి యొక్క ప్రవర్తన అర్థం కాకపోవడానికి కారణం?
- పరిణామక్రమానికి సంబంధించిన జ్ఞానాన్ని పొందడానికి చేయాల్సిన పని?

# ఈనాటి అవాంఛనీయ పరిస్థితులు విశ్వ ప్రణాళికలో భాగమే

ఇంత పెద్ద సృష్టిని సృష్టించిన బ్రహ్మ మనిషిని సృష్టించుకున్నాడు పాపం. అతనే సృష్టించాడు. మనమేం సృష్టించమని అడగలేదు. అతను సృష్టించిన మనిషి ఇప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నాడు అంటే చచ్చిపోవటానికి తన విధానాలను తను వెదుకుతున్నాడు. ఆటంబాంబుల వల్లగాని, కాలుష్యం వల్లగాని, అతవంతట అతనే చంపుకునిగాని (టెర్రరిజమ్, సమాజంలో అవాంఛనీయ పోకడలు) ఇచ్ఛితంగా చచ్చిపోయే పరిస్థితిలో ఉన్నాడు అని అనేకమంది చెప్తున్నారు.

కాని సీక్రెట్ డాక్ట్రిన్, భవిష్య పురాణం, భారతీయ సంస్కృతి, మనలో ఉన్నటువంటి అనేకమంది మహానుభావులు ముఖ్యంగా అరవిందోలాంటి వాళ్ళు, వీళ్ళందరూ ఏం చెప్తున్నారు అంటే బ్రహ్మ సృష్టించినటువంటి మానవుడు పతనం యొక్క పరాకాష్టకి వెళ్ళిపోయాడు అనేది ఒప్పుకుంటున్నాం తప్ప నాశనం మాత్రం గ్యారంటీగా కాదు. ఎందుకు గ్యారంటీగా నాశనం కాదు అనే దాని గురించి సావిత్రిలో అరవిందో ఆయన ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చాడు. బ్రహ్మపురాణంలో వ్యాసుడు ఆయన వివరణ యిచ్చాడు. రామకృష్ణ పరమహంస ఆయన వివరణ యిచ్చాడు. కీరో అనేటటువంటి ఒక అత్యద్భుతమైనటువంటి హస్త సాముద్రికవేత్త ఆయన వివరణ యిచ్చాడు.

సీక్రెట్ డాక్ట్రిన్ మొదటి భాగం కాస్మోజెనెసిస్ (సృష్టి ఆవిర్భావం)లో 6,7 స్టేంజాల్లో రాబోయేటటువంటి తరం ఎలా ఉంటుందో ఎంతో అందంగా వర్ణిస్తాడు. అంత అందంగా వర్ణిస్తూ రేపు అటువంటి పరిస్థితులు రావటానికి ఈనాడు ఇలాగే ఉండాలి, ఇలా ఉండకపోతే అసలు ఆ పరిస్థితులు రావు అంటాడు. ఛాలెంజ్ అన్నమాట. మీరేదో గాబరా పడిపోయి మనిషి, ఛ, ఎందుకూ పనికిరాడు వీడు, వీడివల్ల ప్రపంచం నాశనం అయిపోతోంది అంటున్నారేమో, కాదు. ప్రపంచం యొక్క ఇంత అద్భుతమైనటువంటి ప్రణాళికలో ఇది కూడా ఒక భాగమే. ఏటొచ్చి ఆ భాగంలో భాగం తీసుకొంటున్న మనం కూడా అది తెలుసుకోవటానికి ప్రయత్నం చేద్దాం.

-డా॥ యం. శ్రీరామకృష్ణ

Printed & Published by Editor **P. SITA RAMUDU**, Gayatri Building Constructions,
Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, **BHIMAVARAM**, W.G. Dist. Pin - 534 202.

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 డిశంబరు 1998 సంచిక - 11





మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.

విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | జ్యోతిర్విద్య | 4 |
| 2. | శ్వాసవిజ్ఞానము | 11 |
| 3. | యజ్ఞవిద్య | 20 |



బహుమతి!

స్వర్ణయుగము

## 3 సంవత్సరాలకు

## చందా చెల్లించండి....

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సుమారు 12 నెలల స్వర్ణయుగము పత్రిక పాత సంచికలు బహుమతిగా పొందండి.

*ఈ అవకాశం పాత సంచికలు ఉన్నంత వరకూ మాత్రమే.*

ప్రస్తుత చందాదారులు తమ చందాను మూడు సంవత్సరాలకు పొడిగించుకొని, పాత సంచికలు పొందవచ్చు. వారు తమ చందాకు ఇవ్వబడిన రి.నెం. తప్పక ఉదహరించ వలసినదిగా మనవి.


స్వర్ణయుగము
చందా వివరాలు:

విడి ప్రతి: రూ. 10-00
ఒక సంవత్సరం: రూ. 120-00
(నాలుగు ప్రత్యేక పుస్తకాలతో)
3 సంవత్సరాలకు: రూ. 360-00
(పన్నెండు ప్రత్యేక పుస్తకాలతో)

ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా
పి. సీతారాముడు,
గాయత్రి బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్,
శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 202,
ప.గో. జిల్లా.
ఫోన్: 24650







నేను మారినంత మాత్రాన ప్రపంచం మారుతుందా అనేది తప్పు ప్రశ్న. నిజంగా మారి చూడు. నీకే తెలుస్తుంది. హిట్లర్, నెపోలియన్, బుద్ధుడు తాము మారారు, ప్రపంచాన్ని మార్చారు.
- జిడ్డు కృష్ణమూర్తి

ఓం ...... ఓం ...... ఓం ......
గురుబ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీగురవే నమః
అఖండమండలాకారం వ్యాప్తంయేనచరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవే నమః
ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే.
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్.
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్.
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్.

## స్వర్ణయుగము

...జనులకు నమస్కారం,

నవంబరు సంచికలో వలెనే ఈ సంచికలో కూడా పరివ్రాజకులకు మాష్టారు యిస్తున్న మార్గదర్శనం యివ్వబడింది.

ఈ మధ్యకాలంలో పత్రికకు పరిచయం కాబడిన కొంతమంది పరిజనులు స్వర్ణయుగము పత్రికపై వెలుబుచ్చుతున్న అభిప్రాయం ఏమిటంటే, పత్రికలో వస్తున్న విషయాలు సమగ్రంగా ఉండటంలేదని. ఈ అభిప్రాయం చాలా వరకూ కరెక్టే.

కాని పత్రికలో ఆయా విషయాలను సమగ్రంగా ఇవ్వలేకపోవడానికి పత్రిక తరపున ఉన్న సమస్య ఏమిటంటే, మాష్టారు ...లకు వివిధ విషయాలపై సుమారు ఒక 50 కేసెట్ల ఉపన్యాసాలను ఇస్తూ ఉంటే, పత్రిక ద్వారా వస్తున్నవి కేవలం రెండు ...సెట్లకు సరిపడా ఉపన్యాసాలు మాత్రమే. వాస్తవానికి జ్యోతిర్విద్య, సృష్టి పరిణామక్రమంలాంటి విశాలమైన విషయాల్ని ...ంత చిన్న పుస్తకంలో వివరించడం సాధ్యం కాదు. కాబట్టి పత్రిక ద్వారా కేవలం మాష్టారు తెలియజేస్తున్న విషయాలను ...ంచెంగా రుచిని మాత్రమే చూపించగలం. మొత్తం ఉపన్యాసాలను ప్రత్యేక పుస్తకాల ద్వారా, సాధనా శిబిరాల ద్వారా ...ందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ ప్రయత్నాల వివరాలకు, ఈ దిగువ అడ్రసు వారిని సంప్రదించగలరు.

శ్రీ వై.వి. రామసుబ్బయ్య, కన్వీనర్, దేవమాత గౌతమి సమాఖ్య, 3-18-22, 3వ లైను,
పాత పట్టాభిపురం, గుంటూరు. ఫోన్ నెం. 353164

ఇంకొక విషయం ఏమిటంటే మాష్టారు యిస్తున్న ఉపన్యాసాలు చాలా వరకూ ఆయా విషయాల్ని మనం ఏవిధంగా ...ధ్యయనం చేయాలి, ఏ దిశలో మన ప్రయత్నాలు సాగాలి అనేవాటికి సంబంధించిన మార్గదర్శనంగా (గైడెన్స్‌గా) ...ంటాయి. ఆ గైడెన్స్‌లో గనక మనం వెళ్ళినట్లయితే మనకి ఇప్పటికే వివిధ గురువులు మరియు ఆయా రంగాలలో ...ష్ణాతులైన వారు వ్రాసిన రచనల నుండి ఆ విషయాలను మనం సమగ్రంగా అర్థం చేసుకోవడానికి అవకాశం ఉందని ...విస్తూ,

సీతారాముడు.

# పరివ్రాజకులు ప్రపంచానికి అందజేయవలసిన జ్ఞానవాహిని - 2

## జ్యోతిర్విద్య

- జ్యోతిర్విద్య వలన లభించే మూడు లాభాలు :

  సంచిత, ప్రారబ్ధ, ఆగామి కర్మలను తెలుసుకోవడం

  పంచాంగం ద్వారా ముహూర్త బలాన్ని ఉపయోగించుకోవడం

  విశ్వ ప్రణాళికలోని ముఖ్య సంఘటనలను తెలుసుకోవడం
- జ్యోతిశ్శాస్త్రములోని పన్నెండు సమూహాలు
- పన్నెండు రాసులకి, మానవ శరీరానికి గల సంబంధం
- మన జీవితంలో మార్చుకోకూడని సంఘటనలు
- జ్యోతిర్విద్య ద్వారా ఈ యుగసంధి కార్యక్రమాల అవగాహన
- గ్రహాలకు, మానవ శరీరానికి గల సంబంధం
- భగవద్దర్శనానికి సహాయపడే జ్యోతిర్విద్య

పరివ్రాజకుల వద్ద ఒక విశేషమైనటువంటి శక్తి ఉండాలి. దానిని జ్యోతిర్విద్య అని చెప్తాం మనం. ఆ ***జ్యోతిర్విద్య అనేది ఒక విధంగా మన సనాతన, శాశ్వత, నిత్యనూతన సంస్కృతికి కన్ను వంటిది.*** కన్ను లేకపోతే ఏ విధంగా అయితే 90% జీవితం వృధాయో, అనేక అనుభూతులకి మనం ఏ విధంగా అయితే దూరం అయిపోతామో, జ్యోతిశ్శాస్త్ర ప్రవేశము లేకపోవడం వల్ల మన చుట్టూరా ఉన్నటువంటి ఆ శాశ్వతమైనటువంటి, సనాతనమైనటువంటి, నిత్యనూతనమైనటువంటి ధర్మాలను మనం గుర్తించలేకపోతున్నాం.

జ్యోతిర్విద్య తెలుసుకోవడం వల్ల మూడు ముఖ్యమైనటువంటి లాభాలు ఉంటాయి.

ఒకటి, మూడు రకాలైనటువంటి కర్మల గురించి మనకి చాలా స్పష్టమైనటువంటి అవగాహన వస్తుంది. ఇది మొదటి లాభం. జ్యోతిశ్శాస్త్రం మనం చదువుకోవడం ఎందుకు అంటే, మనకు ఉద్యోగం వస్తుందా రాదా, ప్రమోషను వస్తుందా రాదా, మా కూతురికి పెళ్ళి ఎప్పుడవుతుంది.... ఇవి కాదు ముఖ్యం. ఏ సంచితకర్మ నుంచి ఇప్పుడున్న ప్రారబ్ధకర్మను మనం పొందామో, ఈ ప్రారబ్ధకర్మనుంచి ఆగామీకర్మ వైపుకి ఎలా వెళ్ళగలమో, జ్యోతిశ్శాస్త్రం చాలా స్పష్టంగా చెప్తుంది. ఇది మొదటి లాభం.

రెండవ లాభం ఏమిటి, ఆ రోజు ఉన్నటువంటి,

**తిథి** - ***సూర్యుడు, చంద్రుడికి మధ్య ఉన్నటువంటి కోణము,***

**వారము** - ***సూర్యుడు యొక్క కిరణాలు ఏ గ్రహం మీద నుండి మన గ్రహం మీదకి పరివర్తన చెందుతున్నాయో,***

నక్షత్రాలు - ***చంద్రుడు ఆ రోజ ఏ తారలో ఉన్నాడో, ఏ నక్షత్రంలో ఉన్నాడో,***

ఇవి కాకుండా ఇంకా రెండు, **యోగము, కరణము** కనక మనకు తెలుస్తే, అనేక మార్పులు మన జీవితంలో చేసుకో గలుగుతాం. దాన్నే పంచాంగం (***5 అంగాలు - తిథి, వార, నక్షత్ర, కరణ, యోగాలు***) అంటాం. ఈ పంచాంగములో తాత్కాలికమైనటువంటి, ఆ క్షణంలో తీసుకోవలసినటువంటి అనేక నిర్ణయాలను మనం తీసుకోవచ్చు.

**ముహూర్తబలం** అని చాలా సార్లు అనేస్తూ ఉంటాం. ఈ ముహూర్తబలం యొక్క అద్భుతం ఏమిటంటే, గృహ ప్రవేశానికి, పెళ్ళిళ్ళకి వాటికి మనం ముహూర్తాలు పెట్టుకుంటాం. చాలా మంది పెళ్ళిళ్ళు నిర్ణయించుకొన్నప్పుడు గాని, గృహప్రవేశం ముహూర్తం నిర్ణయించుకొన్నప్పుడు గాని ఆ తాహతుకు తగిన స్థితిలో ఉండరు. మన ఆర్థిక పరిస్థితులతో, మన వనరులతో ఆ సంఘటనని మనం సక్రమంగా నిర్వర్తించుకోగలమా లేదా అనేడటువంటి డౌటు ఉంటూనే ఉంటుంది. కాని ముహూర్తబలం ఉంటే ఆ పని జరిగిపోతుంది అని మనం చెప్తానే ఉంటాం.

ముహూర్తం అంటే పంచాంగ విద్య, పంచాంగాన్ని చూసుకొని తిథి, వార, నక్షత్ర, కరణ, యోగాలు - వీటిని ఉపయోగించుకోవటం. ఇది రెండవ లాభం.

ఒకటేమిటి, కర్మను అర్థం చేసుకోవటం. పాస్ట్, ఫ్యూచర్, ప్రజంట్‌లో ఎలా ఉంది కర్మ, ప్రస్తుతం ఈ కర్మని ఎలా మార్చుకోవచ్చు? రెండవది, ముహూర్తం.

ఇది అంతా కాకుండా, ***విశ్వ ప్రణాళికలో కొన్ని సంఘటనలను మార్చలేం.*** <u>కొన్ని సంఘటనలే, అన్ని సంఘటనలూ కాదు.</u> ఆ మార్చగలిగేవి, మార్చుకోలేని సంఘటనల్ని మన నిత్య జీవితం నుండి గూడా చాలా తేలికగా అర్థం చేసుకోవచ్చు.

అర్ధరాత్రి 12 గంటలకి రోడ్డు మీద ఎవరూ లేరు, ట్రాఫిక్ పోలీసులు లేరు, కారు నీ ఇష్టం వచ్చినట్టు నువు నడుపుకో, రూల్సు ఏం పాటించక్కర్లే. పాటించినా, పాటించక పోయినా పర్వాలేదు. పాటిస్తూవుంటే మంచిది. పాటించక పోయినా మిమ్మల్నెవరూ క్వెశ్చన్ చేయరు. మిట్ట మధ్యాహ్నం ఎండాకాలంలో ఒకళ్ళో ఇద్దరో ఉంటారు, ట్రాఫిక్ పోలీసు కూడా ఎక్కడో అలసి సొలసి ఉంటాడు. నువు కాస్త రూలు అతిక్రమించి వెళ్ళినా, ఏం అనడు. కాని ఎవడి మీదకయినా ఎక్కించేశావు, వాడు పడిపోయాడు, ఇంక తప్పదు.

అలాగే మన నిత్య జీవితంలో గూడా తప్పించుకోలేనటువంటి సంఘటనలు చాలా తక్కువ ఉంటాయి. చాలా తక్కువ ఉంటాయి. <u>*ప్రతీది ప్రారబ్ధం కాదు.*</u> ప్రతీది జరిగి తీరవలసిందే అనేం కాదు. కాని ***విశ్వ ప్రణాళికలో కొన్ని ప్రధాన సంఘటనలు ఉంటాయి, అవతారం యొక్క ప్రాకట్యములాంటివి. అవి తప్పవు.*** ఎంత ధైర్యంగా వాళ్ళు ముందే ఎనౌన్స్ చేసేస్తారో!

జరాసంధుడు, కంసుడు మొదలైన వాళ్ళు అద్భుతమైనటువంటి శక్తి సంపన్నులు అయినప్పటికీ కూడా విశ్వ ప్రణాళికలో భాగంగా మీ చావు ఖాయం అని ముందే ఎనౌన్స్ చేసేశారు. ఎవరి చేతిలో, ఫలానా వాడి చేతిలో. అది తప్పదు.

అయినా ఋషుల యొక్క గ్రేట్‌నెస్ ఏమిటంటే ఒకవేళ, ఏవో ముందు చెప్పేస్తే వాళ్ళయినా మారిపోతారేమో! మారరు. కాని వారిలో మారిన వాళ్ళు ఉన్నారు. ఒక బాణాసురుడు కాని, ఒక బావామతి కాని, ఒక విభీషణుడు కాని, ఒక సుగ్రీవుడు కాని, వాలి మారలేదు. కాని సుగ్రీవుడు ముందే మారిపోయి ఉన్నాడు కదా! అంచేత ***ముందే ఇలాంటి పరిస్థితులు రాబోతున్నాయి అని తెలుస్తే, మారదలుచుకొన్న వాళ్ళు మారటానికి అవకాశం ఉంది.*** అంచేత జ్యోతిశ్శాస్త్రాన్ని ఈ విధంగా మీరు అర్థం చేసుకోండి.

మొట్టమొదట ఏమిటి, ప్రతీవ్యక్తి తన యొక్క ఈ జీవితంలో అనుభవించ వలసినటువంటి ప్రారబ్ధ కర్మ ఏమిటో జ్యోతిశ్శాస్త్రం చాలా స్పష్టంగా చెప్తుంది. కాని అనుభవించవలసిన ప్రారబ్ధకర్మ, అనుభవించి తీరాల్సిందే అని రూలేం లేదని చెప్పాను కదా! ఖచ్చితంగా జరగాల్సినటు వంటివి చాలా తక్కువ ఉంటాయి. మిగతావన్నీ మీరు మార్చుకోవచ్చు.

***ప్రారబ్ధకర్మని ముహూర్తబలంతో మార్చుకోవచ్చు.*** దాన్నే హోరాశాస్త్రమని, దాన్నే ప్రశ్నశాస్త్రమని అంటూ ఉంటాం. ప్రశ్నశాస్త్రం అంటే ఏదైనా ఒక వస్తువు పోతే, దొరుకుతుందో దొరకదో ఆ క్షణమే లెక్కలు వేసి చెప్తారు. ముహూర్తబలాన్ని బట్టి మొత్తం జీవితాన్ని మార్చలేం కాని, గ్రహగతుల యొక్క బలాన్ని మనం గనక ముందే తెలుసుకొంటే తాత్కాలిక ఉపశమనాన్ని పొందవచ్చు. అంటే ఎండ ఉంది, ఏసీ పెట్టుకొన్నావు. వాతావరణం ఏం మారిపోదు. కాని నీకు చల్లగా ఉంటుంది. ముహూర్తబలం అంటే అది. అది కూడా చెప్తుంది, జ్యోతిశ్శాస్త్రం.

ఇదంతా కాకుండా విశ్వప్రణాళికలో జరగబోయేదటు వంటి ఖచ్చితమైనటువంటి మార్పుల్ని మీరు మార్చలేరు. దానికి అనుగుణ్యంగా మాత్రమే మీరు జీవించగలరు. రామావతారం వస్తే, మీ జీవితం మొత్తం రామునికి అనుగుణ్యంగా మారాల్సిందే, ఋషుల జీవితంతో సహా. కృష్ణావతారం వస్తే, ఋషుల జీవితం మొత్తము కృష్ణావతారానికి అనుగుణ్యంగా మారాల్సిందే.

**ఇది, జ్యోతిశ్శాస్త్రం మనకి తెలిపే మూడు బ్రాడ్ అవుట్ లైన్స్.**

ఈ మూడింటిని జ్యోతిశ్శాస్త్రం ఎలా తెలుపుతుంది? చాలా సింపులు అది, పెద్ద కష్టమైంది ఏం కాదు. "చాలా అద్భుతమైనటువంటి ప్రకృతి నియమాన్ని మనం పట్టుకొన్నాం అని మనకు ఎలా తెలుస్తుంది" అని ఐన్‌స్టీన్‌ని అడిగారు. "మీరు ఇంత గొప్ప సైంటిస్టు కదా, మాకు చాలా రీసెర్చి చేయాలని ఉంది", ఒక యూనివర్సిటీకి ఆయన్ని పిలిచినపుడు అడిగారు స్టూడెంట్సు, "మాకూ మీ అంత అయిపోవాలని ఉంది, మేం చాలా గొప్ప విషయాన్ని పట్టుకొన్నాము" అని ఎలా తెలుస్తుంది? "If it is simple, it is greate" అన్నాడు.

మీరు కనిపెట్టినటువంటి సిద్ధాంతము సింపులుగా ఉంటే, అంటే అందరికీ అర్థమయ్యేదట్టు ఉంటే అది చాలా గొప్పది, లేకపోతే గందరగోళం.

వేదాంతం ఖచ్చితంగా సింపులుగా లేదు. అంచేత అ గొప్పది కాదు. కాని వైదిక ధర్మం చాలా సింపులు. ఋషుల మనకి అందజేసినటువంటి ధర్మం ఉంది, చాలా సింపుల **జ్యోతిశ్శాస్త్రము వాళ్ళు అందజేసినటువంటి వాటిలో కన్ను లాంటి** అంటే visible, చూడటం చాలా సింపులు కదా! అంచే జ్యోతిశ్శాస్త్రము ఖచ్చితంగా చాలా సింపులే.

మరి ఇదంతా ఎలా తెలుస్తుంది, అది తెలియటాని వాళ్ళు జ్యోతిశ్శాస్త్రాన్ని పన్నెండు భాగాలు చేశారు. **మేషము వృషభము, మిథునము, కర్కాటకము, సింహము, కన్య, తుల వృశ్చికము, ధనస్సు, మకరము, కుంభము, మీనము.** పన్నెండ పన్నెండు గ్రూప్పు. పన్నెండు రాశులలో మానవ జీవితా మొత్తం విభజన చేసేసారు.

## పన్నెండు రాశులలో విభజింపబడిన మానవజీవితం

**1వ రాశి:** శిరస్సుకి సంబంధించినటువంటి, మీ వ్యక్తిత్వానికి సంబంధించినటువంటి కర్మలు. Personal, extremely personal. దీనిని తను భావం అని అంటారు.

**2వ రాశి:** మాటల ద్వారా మీరు పొందేదటువంటి కర్మ, లేకపోతే కుటుంబము ద్వారా మీరు పొందేదటువంటి కర్మ. దీనిని కుంటుంబము అని అంటారు.

**3వ రాశి:** పెంపుడు జంతువులు, ఖనిజాలు, ఉంగరాలు, మీ ఇంట్లో మీరు నాటిన చెట్లు, చిన్న చిన్న యాత్రలు ఇంటర్వ్యూలు, మీరు చూపించవలసినటువంటి చిన్న చిన్న పరాక్రమ సంఘటనలు, ఇవంతా కాకుండ అన్నదమ్ములు లేకపోతే అక్కాచెల్లెళ్ళు, వీళ్ళతో మీకు వచ్చేదటువంటి కర్మ. దీనిని సోదర భావం అ అంటారు.

**4వ రాశి:** తల్లి, విద్య. అన్ని రకాల విద్యలు. అస్ట్రాలజీ మీ డిగ్రీలు గురించి మాట్లాడదు. ఎంచేతంటే, ఎమ్. ఏ ఇంగ్లీషులో డిగ్రీ వ్రాసిన వాళ్లకి లీవులెటరు వ్రాయడంరాదు. కాని ఏ డిగ్రీలు లేని వాళ్ళు అద్భుతంగా ఇంగ్లీషు వ్రాయగలరు. అంచేత వాడు ఇంగ్లీషులో వ్రాయగలడా వ్రాయలేడా చెప్పగలుగుతుంది. కాని, డిగ్రీ ఉంటుందా ఉండదా అనేది అస్ట్రాలజీ చెప్పదు. అదీ వచ్చిన పెద్ద ప్రమాదం

**5వ రాశి:** మంత్రము, రోమాన్సు, గేంబ్లింగ్, జూదము ఇవంతా ఐదో సమూహం.

**6వ రాశి:** అప్పులు, రోగాలు, శత్రువులు.

**7వ రాశి:** ఫ్రెండ్సు, పార్టనర్సు, బిజినెస్ డీల్సు అంటే, అడ్వకేటు - వాడి యొక్క క్లయింటు. డాక్టరు - పేషెంటు భర్త - భార్య, బిజినెసుమేను - ఆ క్షణంలో వచ్చినటువంటి కస్టమరు, ఇవంతా గూడా ఏడవ సమూహము

**8వ రాశి:** రహస్యమయంగా, ఇతరులకి తెలియకుండా మనం చేసేదటువంటి పనులు. మృత్యువు.

**9వ రాశి:** తండ్రి, పూర్వపుణ్యము. అస్ట్రాలజీలో తొమ్మిదవ స్థానాన్ని గనక మనం చూసుకోగలుగుతే, అది మన సంచిత ప్రారబ్ధ కర్మలు గురించి చెప్తుంది. ఆ సంచిత ప్రారబ్ధ కర్మలనే తండ్రి యొక్క బీజం నుంచి మనకు ఈ శరీరాలు వస్తున్నాయి.





**10వ రాశి:** ఈ జన్మలో మీరు చేస్తున్నటువంటి కర్మ, ప్రారబ్ధకర్మ. సంచిత ప్రారబ్ధకర్మ తండ్రి నుంచి వస్తోంది, తొమ్మిదవ స్థానం నుంచి వస్తోంది. పదవ రాశి, ఇప్పుడు మీరు చేస్తోన్నటువంటి ప్రారబ్ధకర్మ, ఈ జీవితంలో ఈ శరీరం చేసేదటువంటి ప్రారబ్ధకర్మ.

**11వ రాశి:** ప్రాఫిట్సు, ఎల్డెర్లీ ప్యూపులు, కోరికలు తీర్చేదటువంటివి, గురువులు ఇవంతా పదకొండవ సమూహము.

**12వ రాశి:** మోక్షకారకులు, ముక్తి, ఫ్రీడమ్, ఫారిన్ ట్రావెల్స్ ఇవంతా.

పై సమూహాలలో ఋషులు మిస్సయినటువంటి కర్మబంధం ఎక్కడుంది? పన్నెండో రాశి కాకుండా మేం పదమూడో రాశి ఒకటి కనిపెడతాం అంటే ఆ అవసరం లేదు. జీవితంలో మనం చేసేదటువంటి అన్ని గందరగోళాలు ఈ పన్నెండు సమూహాల్లో, ఈ పన్నెండు రాశుల్లో వచ్చేస్తాయి. ఆ రాశుల్ని శరీరంలో కూడా వాళ్ళు చాలా స్పష్టంగా, శిరస్సు నుంచి కాళ్ళ వరకూ సూపర్ఇంపొజ్ చేశారు.

| | |
|---|---|
| **మేషం** | **శిరస్సు.** |
| **వృషభం** | **నోరు, ముఖము.** |
| **మిథునం** | **కంఠము, చేతులు.** |
| **కర్కాటకం** | **ఊపిరితిత్తులు.** |
| **సింహం** | **హృదయం.** |
| **కన్య** | **లివరు, స్టమక్.** |
| **తుల** | **నాభి, కిడ్నీలు.** |
| **వృశ్చికం** | **మర్మావయవాలు.** |
| **ధనుస్సు** | **తొడలు.** |
| **మకరం** | **మోకాళ్ళు, పిక్కలు** |
| **కుంభం** | **మడిమలు.** |
| **మీనం** | **పాదాలు.** |

అంతా ఒకదానికొకటి సంబంధాన్ని కలిగిఉంటాయి. అంటే మీ శరీరము యొక్క ఏ అవయవములో, ఏ విధమైనటువంటి కర్మకి మీరు బద్ధులు అవుతారో మనకు తెలుస్తుంది. ఉదాహరణకి మిధున రాశి, మిధున రాశి అంటే మూడవ సమూహం. మూడవ గ్రూపు అంటే ఫ్రండ్సు, సోదరులు వీళ్ళతో ఉన్న సంబంధం దేనితో మనకి వస్తుంది, చేతులు ద్వారా వస్తుంది. మన చేతలు ఎలా ఉంటే, అలా ఈ సంబంధ, బాంధవ్యాలు వస్తాయి. అంచేత మిధున రాశి మన చేతల్ని కంట్రోలు చేస్తుంది. ఈ విధంగా ఈ రాశి సంబంధమైన గ్రూప్పుని మీరు గుర్తుంచుకోండి.

ఇంకొక రెండు ముఖ్యమైన విషయాలు మీరు గుర్తుంచుకోవాలి. జ్యోతిర్విద్యలో సూర్యుడు, చంద్రుడు చాలా ప్రధాన పాత్ర వహిస్తారు. జ్యోతిర్విద్య అంటే ఏమిటో మళ్ళీ మళ్ళీ మీరు గుర్తు చేసుకోండి, జ్యోతిర్విద్య అంటే ఏమిటి?

ఏ విధంగా అవుతే ధర్మము అంటే నిత్యనూతనంగా ఉండాలి, శాశ్వతమైనదైవుండాలి, సనాతనమైనదై ఉండాలో, అలాగే జ్యోతిర్విద్య అంటే, ఖచ్చితంగా అది మీ యొక్క సంచిత, ప్రారబ్ధ, ఆగామీ కర్మల్ని స్పష్టంగా తెలపాలి. మీరు చూడగలగాలి, దర్శించగలగాలి. అంతే తప్ప ఇదేమో, ఇలా అవ్వచ్చేమో అని మీరు ఊహించడం కాదు. అస్ట్రాలజీలో ఏమోలు లేవు. వాడు చెప్పాడంటే, ఇంక అది అంతే, ఇంక మారదది. మారవచ్చు అనేది కూడా చెప్తాడక్కడ. అస్ట్రాలజీలో మీకు ఈ కర్మ ఉన్నది, దాన్ని ఇలా మార్చుకోవచ్చు అని కూడా చెప్పవచ్చు. అందుకనే శాంతులు.

చాలా మంది, ***జ్యోతిశ్శాస్త్రంలో అంతా జరిగేదే ఉంటే, ఇంక ఎందుకు అది అసలు మన ఋషుల మనకు అందించడం*** అని ప్రశ్నిస్తారు. ఇంక ప్రయత్నించినా, ప్రయత్నించక పోయినా జరిగేది అలాగే జరగవలసి ఉంటే, అసలదో పెద్ద శాస్త్రంగా ఋషులు పుస్తకాలు మీద పుస్తకాలు ఎందుకు వ్రాయడం? మార్చుకోవచ్చు. నేను చెప్పాను కదా, కేవలం కొన్ని సంఘటనలు మాత్రమే మీరు మార్చుకోలేరు. ఆ మార్చుకోలేని సంఘటనలు కూడా మన జ్యోతిశ్శాస్త్రం చెప్తుంది. ఈనాడు మనం అది పట్టించుకోవటంలేదు గనక గంగలో దిగిపోతున్నాం.

పెళ్ళిళ్ళు. ***ఎవరితో పెళ్ళి జరగాలో మార్చుకోకూడదు.*** కాని ఇప్పుడు డబ్బు మీద వ్యామోహం ఎప్పుడవుతే వచ్చిందో, ఎవరితో పెళ్ళి జరిపించాలి అనేది మీరు ఆలోచించడం లేదసలు. డబ్బు ఎంత వస్తోందనేది చూసి గంగలో దిగి పోయాం. అక్కడ తప్పు అవుతోంది.

అలాగే రెండవది, **మృత్యువు యొక్క పరిస్థితులు. దీన్ని మార్చుకోవద్దు అంటుంది, జ్యోతిశ్శాస్త్రం.** మార్చుకోవచ్చు. కాని దీన్ని మీరు మార్చుకోకండి. ప్రకృతి మీకు ముందే చెప్పేస్తుంది, జ్యోతిశ్శాస్త్రము ఆరు నెలలు ముందు ప్రతీ వ్యక్తికీ నీకు టైమయి పోయింది అని చెప్తుంది. 'Close it up.' కాని మార్చుకోకండి. Don't change it. మార్చుకోవచ్చు.

ద్వాపర యుగంలో ప్రతీ వాడికీ ఇచ్ఛా మృత్యువు ఉంది. భీష్ముడికే కాదు ఇచ్ఛా మృత్యువు ఉండేది, దుశ్శాసనుడికీ ఉంది. ఖచ్చితంగా భీముడి చేతిలోనే చావాలి. ఇంకొకడు చంపగలిగినా చంపేవాడు కాదు. మీరు మహాభారత యుద్ధం చూడండి, చంపటానికి మిగతావాళ్ళకి చాలా అవకాశాలు వచ్చాయి. అలాగే కొట్టుకొని చస్తే, కర్ణుడో అర్జునుడో ఎవరో ఒకరే చావాలి. చివరి వరకూ, ఎవడు చస్తాడో అనే డౌటు ఉందనేది వేరే విషయం. మనకయితే కథ తెలుసు కనక చెప్పేస్తాం కాని, చివరి నిమిషం వరకూ అర్జునుడా, కర్ణుడా అనేది డౌటే. ఓటు కర్ణుడికే ఎక్కువుంది. అక్కడా ఇచ్ఛా మృత్యువే. వాళ్ళిద్దరే కొట్టుకోవాలి, ఎవడో ఒకడు బ్రతకాలి.

మళ్ళా ఇంకొక అయిదుగురు ఉన్నారు, **భీముడు, దుర్యోధనుడు, జరాసంధుడు, కీచకుడు, బకాసురుడు.** మహాభారత యుద్ధం అయిపోయాక వీళ్ళలో ఒకడే బ్రతకాలి, మిగతా నలుగురు చావాలి. ఆ మిగతా నలుగురు ఆ ఐదవ వాడి చేతిలోనే చావాలి. మళ్ళా మేం చంపుతాం అంటే ప్రకృతి ఒప్పుకోదు. అంత విశాలంగా, విశదంగా జీవితం ఉండేది, అప్పటికప్పుడు వాళ్ళు అలాగే జీవిస్తూవుండేవారు.

- ***కొన్ని సంఘటనలు మార్చుకోకండి. ఎంచేతంటే అలా మార్చుకొంటే, సంచిత ప్రారబ్ధ ఆగామి కర్మల కంప్యూటరైజేషన్‌లో ప్రకృతికి గందరగోళం అవుతుంది. ఇప్పుడున్న గందరగోళం అంతా దాని వల్లే వస్తోంది.*** మొత్తం గందరగోళం అంతా దాని వల్లే వస్తోంది. అంచేత పరివ్రాజకులుగా మనం ప్రపంచానికి అందజేయాల్సింది ఇది. అంతే తప్ప, **ఉండు మేం చార్టు చూసి చెప్పేస్తాం. నువు బ్రతుకుతావా బ్రతకవా, నీ కూతురికి పెళ్ళి అవుతుందా, అవదా? అసలు అది చెప్పకండి.** చెప్పవచ్చు, అసంభవం ఏం కాదది. చెప్పకూడదు. ఎంచేత, మనిషికి ఉన్న ఫ్రీ విల్. మనిషికి, సాధకుడికి ఆ పరిస్థితుల్ని మార్చుకొనేడటువంటి హక్కు పరిపూర్ణముగా ఉంది. అలా చేస్తే, వాటితో వచ్చే ఇబ్బందులు వాటికుంటాయి.

జ్యోతిశ్శాస్త్రం మనకు అందజేసేడటువంటి అద్భుతమైనటువంటి వెరాటో ఏమిటంటే, ***నువ్వేమీ కంగారు పడక్కర్లేదు. నువు ఎక్కడున్నా, ఏ పరిస్థితుల్లో ఉన్నా నిన్ను నీవు మార్చుకోవచ్చు.*** దీనిని మొట్టమొదట మీరు జ్యోతిశ్శాస్త్ర అధ్యయనంలో గుర్తుంచుకోండి. సంచితకర్మ, ప్రారబ్ధకర్మ, ఆగామికర్మల్ని గుర్తించడం ఎలా? దాన్ని గుర్తించడానికి మొదటి రాశి ఉపయోగపడుతుంది. దాన్నే అస్ట్రాలజీలో తను భావము అంటాం. దాని తరవాత ఆరవ భావం, రోగాలు భావం. తొమ్మిదవ భావం, పన్నెండో భావం వీటితో మీకు సంచిత ఆగామి కర్మలు గురించి తెలిసిపోతుంది. ప్రారబ్ధ కర్మ గురించి పదవ స్థానం నుంచి తెలుస్తుంది, కర్మస్థానం అని చెప్తాం, దానిలో తెలుస్తుంది. అస్ట్రలాజికల్ పుస్తకాలలో మీకు వీటి గురించి ఇంకా వివరంగా తెలుస్తాయి.

దాని తరవాత ఏం చెప్పాను నేను, విశ్వ ప్రణాళికలోని భాగంగా కొన్ని అద్భుతమైనటువంటి సంఘటనలు ముందే నిర్ణయించబడి ఉంటాయి. శ్వేత వరాహ కల్పే, వరాహ కల్పము నుండి బ్రహ్మ యొక్క సృష్టి ఆది నుంచి బ్రహ్మ యొక్క కల్పం అంతమయ్యేంత వరకూ జరగబోయేడటువంటి సంఘటలన్నీ జ్యోతిశ్శాస్త్రంలో వ్రాయబడి ఉన్నాయి. భవిష్యపురాణంలో, ఫలానా ఫలానా రాశిలో, ఫలానా ఫలానా గ్రహాలు కలిసినప్పుడు, ఫలానా సంఘటన జరుగుతుంది అనేది చెప్పబడివుంది.

నాడీ గ్రంథాల నుండి, మీరు వేలు ముద్రలు ఇస్తే వాటినిబట్టి చాలా అద్భుతంగా చెప్తారు. దాన్ని చెప్పగలిగే వాళ్ళు ఉంటే, కండిషనది. ఎనాలిసిస్ చేయగలగాలి. ఎక్స్‌రే ఉంది, లోపల ఏం ఉందో అద్భుతంగా చెప్తుంది. కాని ఎక్స్‌రే చూడటం రాకపోతే? దర్శించటం రావాలి. జ్యోతిశ్శాస్త్రం అది నేర్పుతుంది. చూడట్ం రావాలి మీకు. ప్రతీ వ్యక్తి యొక్క తల్లి పేరు, తండ్రి పేరు, వాడు ఎందుకొచ్చాడో, ఏ రోజు వచ్చాడో, ఇవంతా సైక్లిక్ ప్రాసెస్‌లో ఆ విశ్వ కళ్యాణ పరిణామక్రమం అనేడటువంటి సంఘటనలో నియమబద్ధమై ఉన్నటువంటి ప్రణాళిక కూడా మీకు గోచరిస్తుంది.

ఆ విశ్వ ప్రణాళికలో భాగంగా ఇప్పటి నుంచి రాబోయే వంద సంవత్సరాల కాలంలో, ప్రకృతి చాలా విశాలమైన నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాలు చేసుకొంటోంది. పరివ్రాజకులుగా ఇవి చెప్పి భయపెట్టడానికి మనం బయలుదేరటం లేదు. జరిగే గందరగోళం ఎలాగూ జరుగుతుంది, దాని గురించి మనం వర్రీ కావటం లేదు.





మన వర్రీ ఏమిటంటే, సృష్టి నిర్మాణ కార్యక్రమంలో, విశ్వము యొక్క ప్రణాళికా కార్యక్రమంలో నిర్మాణాత్మక కార్యక్రమాల్ని చేపడదామనుకొంటున్న మనం ఏ కన్‌స్ట్రక్టివ్ యాక్టివిటీసని చేపట్టాలి?

నువు ఎలక్ట్రీషియన్‌ని తీసుకొచ్చేసి వైరింగు ఇచ్చేస్తాను అంటే, ఇంకా పునాదే వెయ్యలేదు, ఎలక్ట్రీషియను వచ్చి ఏం చేస్తాడు? పెయింటరుని తీసుకొచ్చేసి, అద్భుతమైనటువంటి పెయింటరండి వీడు, ఇంక రెండు రోజులే ఉంటాడు, ముందు పెయింటింగు వేయించేసుకొండి, తరవాత ఇల్లు కట్టేసుకొండి అంటే ఎలా కుదురుతుంది? కుదరదు. ముందు పునాది పడాలి. ఫౌండేషన్సు తరవాత గోడలు లేవాలి. గోడలు లేచాక తలుపులు ఫిక్స్ అవ్వాలి. అప్పుడు కదా పెయింటరు, ఎలక్ట్రీషియను వాళ్లంతా.

అంచేత ఆ విశ్వ నిర్మాణ కార్యక్రమంలో ఈ క్షణం నుంచి రాబోయే మన జీవితంలో ఉన్నటువంటి ఓ 20, 30 సంవత్సరాలలో మనము ఏ విధమైనటువంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే క్రమం కూడా అస్ట్రాలజీయే చెప్తుంది. ఆ అస్ట్రాలజీని బట్టే ఇది యుగసంధి అని, నూతన యుగం రాబోతోంది అని ఈ గురువులు అందరూ చెప్తున్నారు. వాళ్ళేం సొంతంగా చెప్తున్నారా? నోస్ట్రడామస్ మొదలైన వాళ్ళంతా ఈ భవిష్యత్తుని జ్యోతిశ్శాస్త్రపరంగానే దర్శించి చెప్పారు. వీళ్ళందరూ మంచి అస్ట్రాలజర్స్. వాళ్ళు జ్యోతిశ్శాస్త్రపరంగా దర్శించగలిగినప్పుడు మీరెందుకు దర్శించలేరు? ఈ జ్యోతిశ్శాస్త్రం నుండే మీరు ఏం దర్శించాలి, ఏ విధంగా దర్శించాలి, మీ పాత్ర ఏమిటి అనేది కూడా మీరు తెలుసుకోవచ్చును.

జ్యోతిశ్శాస్త్రాన్ని ఉపయోగించుకొంటే భవిష్యత్తు మారుతుంది. మీ యొక్క ప్రారబ్ధకర్మ మీకు తెలుసు. మీ యొక్క ప్రారబ్ధకర్మలో ఆగామికర్మను తెలుసుకొని, మీరు ఏ కార్యక్రమాల్ని చేయగలిగితే బాగుంటుంది అని నిర్ణయించుకోవడానికి జ్యోతిశ్శాస్త్రం ఉపయోగపడుతుంది.

ఇది అంతా కాకుండా జ్యోతిశ్శాస్త్రం ఇంకొక దానికి కూడా ఉపయోగపడుతుంది. ఏదో ఒక పని చేయాలని ఉంది. ముహూర్తబలం అని చెప్పాను కదా, ఆ పనికి ఈ పంచాంగాన్ని ఉపయోగించుకొని ఖచ్చితమైనటువంటి బలాన్ని మనం తెచ్చుకోవచ్చు.. అంటే నిజంగా మనం జాతక చక్రంలో కాని, విశ్వ ప్రణాళికలో కాని అది లేదది. కాని ముహూర్తబలంతో తాత్కాలికంగా దాన్ని సాధించుకోవచ్చు, అవసరమైతే. అదీ కండిషను. రావణాసురుడు వాళ్ళు ఈ ముహూర్తబలాన్ని చాలా ఎక్కువగా ఉపయోగించుకొన్నారు.

దీనంతటిని ఆలోచించుకొంటూ, జ్యోతిశ్శాస్త్రం ఇంకొకటి కూడా చెప్తుంది. ***మన శరీరము సూర్యకిరణాలతో నిర్మించబడి ఉంది.*** జ్యోతిశ్శాస్త్రములో సూర్యుడు, చంద్రుడు చాలా ప్రముఖ పాత్ర వహిస్తారని చెప్పుకొన్నాం కదా! అగ్ని కూడా చాలా ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఏవిధంగా వహిస్తుందంటే, ఏదైనా ఒక వస్తువుని మనం దర్శించాలి అంటే వెలుతురు ఉండాలి. వెలుతురుని మూడు రకాలుగా పొందవచ్చును.

- ఒకటి స్వయం ప్రకాశకమైనటువంటి జ్యోతి, Self illuminious, **సూర్యుడు.**
- రెండవ జ్యోతి, Reflection. సూర్యకిరణాలే **చంద్రుడి** ద్వారా పరావర్తనం చెందుతున్నాయి.
- Friction, ఘర్షణ వల్ల వచ్చేడటువంటి **అగ్ని.**

ఇవంతా గూడా జ్యోతిషమే. జ్యోతిషమే అంటే జ్యోతి, వెలుతురు. ఈ మూడు రకాలైనటువంటి అగ్నులు మన శరీరంలో ఎలా ఉన్నాయో తెలుసుకోవాలి.

అంతే కాకుండా, సూర్యకిరణాలను పరావర్తనం చెందించే చంద్రుడు కాకుండా ఇంకా ఐదు గ్రహాలున్నాయి. బుధుడు, శుక్రుడు, కుజుడు మొదలైన ఏడు గ్రహాలు ఉన్నాయి కదా! అవే ఏడు వారాలుగా మన జీవితంలో చక్రీయ క్రమంలో తిరుగుతూ ఉంటాయి. మన శరీరంలో ఈ గ్రహాలకు ఒక విశేషమైనటువంటి స్థానం ఉంది.

| | |
|---|---|
| **సూర్యుడు** | **అనాహతం** |
| **చంద్రుడు** | **స్వాధిష్ఠానం** |
| **కుజుడు** | **సహస్రారం** |
| **బుధుడు** | **మణిపూరకం** |
| **గురువు** | **ఆజ్ఞ** |
| **శుక్రుడు** | **విశుద్ధి** |
| **శని** | **మూలాధారం** |

పై విధంగా మన శరీరంలో ఆ గ్రహాలకు సంబంధించిన విశేష స్థానాల్లో, మంగళవారం అయితే సహస్రారంలో ఏవైనా మార్పులు వచ్చాయోమో మనకు తెలియాలి. బుధవారం అయితే మణిపూరక చక్రంలో ఏవైనా మార్పులు ఉంటే తెలియాలి. విశేషమైనటువంటి మార్పులు కనిపించాలి. ఆ

మార్పులు కనిపించడానికి కావలసినటువంటి విశేషమైన యోగవిద్యా పద్ధతులు ఉన్నాయి. ఆ యోగవిద్యా పద్ధతుల ద్వారా ఆ గ్రహాల యొక్క సంబంధాన్ని మనం తెలుసుకోవాలి.

*గ్రహాలు అంటే ఏమిటి, సూర్యకిరణాలను గ్రహించేవి.* సూర్యకిరణాలను గ్రహించి, విశాల సౌరకుటుంబంలో వాటి పనులు అవి చేస్తూవుంటాయి. ఆ గ్రహాల యొక్క పనుల్ని మన శరీరం ద్వారా మనం తెలుసుకోవచ్చును.

మన మణిపూరక చక్రం ఏం చేస్తోందో, బుధుడు సౌరకుటుంబంలో ఆ పని చేస్తూవుండి ఉండాలి.

మన స్వాధిష్ఠాన చక్రం ఏ పని చేస్తూవుందో, చంద్రుడు సౌరకుటుంబంలో ఆ పని చేస్తూవుండి ఉండాలి.

విశుద్ధి చక్రంలో శుక్రుడు ఏ పని చేస్తున్నాడో, సౌర కుటుంబంలో శుక్రుడు ఆ విధంగా ప్రవర్తిస్తూ ఉండాలి.

ఈ లింక్, గ్రహాలకి, సౌరకుంటుబాలకి, మన శరీరానికి వాటికి మధ్య ఉన్నటువంటి లింక్ ఎప్పుడయితే ఏర్పడుతుందో, **వాసుదేవస్సర్వమితి**, నేను గూడా ఆ అద్భుతమైనటువంటి, విశాలమైనటువంటి, విరాట్ విశ్వంలో ఒక భాగాన్నే అని ఎప్పుడైతే మీకు తెలుస్తుందో, మీలోనే ఆ విశాలత్వం ప్రతిబింబిస్తుంది. మీరు ఆ విశాల విశ్వరూపుడ్ని, విష్ణువుని చూడగలుగుతారు, దర్శించగలుగుతారు. జ్యోతిశ్శాస్త్రం మీకు ఇక్కడా సహాయపడుతుంది. దాన్నే ఏమని చెప్తారు, విశ్వరూప దర్శనం. అంచేత జ్యోతిశ్శాస్త్రాన్ని ఈ దృష్టితో చదవండి.

ఈ థియరీని మననులో పెట్టుకొని జ్యోతిశ్శాస్త్రాన్ని చదవండి. లెక్కల్లో మీరు చాలా అద్భుతంగా లెక్కలు కట్టవచ్చు, చాలా పనులు చెయ్యొచ్చు అని చెప్తాం. కాని ఎక్కాలు బట్టీ పట్టమన్నపుడు కష్టమే, బోరు కొడుతుంది, జ్యోతిశ్శాస్త్రం కూడా మొదట్లో అలాగే ఉంటుంది. కాని ఇంత విశాలమైనటువంటి జ్ఞానము, జ్యోతిశ్శాస్త్రము ద్వారా తెలుసుకోవచ్చు అన్నది ఎప్పుడైతే మనకి అర్థమవుతుందో జ్యోతిశ్శాస్త్రానికి మన జీవితంలో ఇవ్వవలసినటువంటి విలువను ఇస్తామనేది గుర్తుంచుకొని, జ్యోతిశ్శాస్త్రాన్ని ఈ విధంగా అధ్యయనం చేసుకోండి.

స్వస్తి.

జతపరచి చూద్దాం

| | | | |
|---|---|---|---|
| 1. | తిథి | ( 2 ) | వేదాలకు కన్ను వంటిది |
| 2. | జ్యోతిశ్శాస్త్రం | (  ) | మార్చజాలని సంఘటన |
| 3. | మృత్యువు | (  ) | సూర్యచంద్రుల మధ్యనుండే కోణము |
| 4. | అవతార ప్రాశస్త్యము | (  ) | స్వాధిష్ఠాన చక్రము |
| 5. | విద్య | (  ) | హృదయం |
| 6. | సింహరాశి | (  ) | మార్చుకోకూడని సంఘటన |
| 7. | చంద్రుడు | (  ) | నాలుగవ రాశి |





## పరివ్రాజకులు ప్రపంచానికి అందజేయవలసిన జ్ఞానవాహిని - 3

# శ్వాస విజ్ఞానము

- గాయత్రీ మంత్రంలో 24 తత్వాలుగా చెప్పబడే శ్వాస విజ్ఞానం
- శ్వాస ద్వారా ఏర్పడుతున్న 24 తత్వాలతో కాలజ్ఞానం
- ఆ ఒకే ఒక చేతనత్వం నుండి పంచతత్వాల ఆవిర్భావం
- ఆకాశతత్వం నుండి జీవాత్మ, అంతఃకరణాల ఆవిర్భావం
- వాయుతత్వం నుండి ప్రాణశక్తులైన 5 వాయువుల ఆవిర్భావం
- అగ్నితత్వం నుండి 5 జ్ఞానేంద్రియాల ఆవిర్భావం
- జలతత్వం నుండి 5 తన్మాత్రల ఆవిర్భావం
- పృథ్వీతత్వం నుండి 5 కర్మేంద్రియాల ఆవిర్భావం
- 4 అం. + 5 ప్రా. + 5 జ్ఞా. + 5 త. + 5 క. = 24
- 24 తత్వాలను మార్చగలిగే శ్వాస
- 24 గంటలలో వివిధ చక్రాల వద్ద శ్వాస పరిమాణాలు
- ఉప ప్రాణాలు, దశ నాడులు

పరివ్రాజకుల యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటో మనం నిరంతరం చెప్పుకొంటూనే ఉన్నాం. **నిత్య నూతనమైన, సనాతనమైన, శాశ్వత సత్యాలను అందించాలి. ఆ శాశ్వత సత్యాలలో ఒకటి అయినటు వంటిది శ్వాస.**

మొత్తము ఆధ్యాత్మిక జగత్తుకు మూలకారణం శ్వాసే. ఆ శ్వాస యొక్క అనేక పెర్ముటేషన్, కాంబినేషన్ను, అనేక రకాలయినటువంటి కాంబినేషన్ను ఏ విధంగా ఏర్పడతాయో, వాటిని ఏ విధంగా మనం గమనించుకోవాలో, అవి ప్రకృతిలో ఏ విధమైనటువంటి మార్పులు అది తీసుకొస్తుందో, ఇదంతా కూడా పరివ్రాజకుడికి తెలియడమే కాకుండా వీలైతే అవసరమైన కాంబినేషన్నును వాడు ప్రకృతిలో చేయగలగాలి. సత్యసాయి బాబా వాళ్ళు చేసేది అలాంటి కాంబినేషన్నే. దీనికి ఆధ్యాత్మిక జగత్తులో సాంఖ్యయోగము అని ఇంకొక పేరు కూడా ఉంది. దీన్నే మనం గాయత్రీ మంత్రంలో 24 తత్వాలుగా చెప్పుకొంటూవుంటాం.

**యోగవిద్య ఒకటే.** ఇంగ్లీషులో ఏ నుంచి జెడ్ వరకూ 26 అక్షరాలు ఉన్నాయి. కొన్ని లక్షల పుస్తకాలు ప్రింటయ్యాయి, కొన్ని ప్రింటవుతున్నాయి, కొన్ని లక్షలూ, కోట్లూ ప్రింటు కాబోతున్నాయి. అన్నీ, ప్రతీ పుస్తకమూ వేరు వేరే. కాని అందులో ఉన్న అక్షరాలు ఇరవై ఆరే. అదే విధంగా శ్వాస అనేడటువంటి పేరుతో ఉత్పత్తి అయ్యేటటువంటి 24 తత్వాలను గనక మనం జాగ్రత్తగా గమనించుకొంటే సృష్టిలో మీరు సాధించలేనిది ఏమీ ఉండదు. ప్రతీది మీరు సాధించ గలరు. Every thing is possible.

కాని ఆ ప్రతీది సాధ్యం అనేడటువంటి పాయింటులో, ప్రెసిడెంటు ఆఫ్ ఇండియా ఏదైనా చెయ్యొచ్చు. కాని అన్నీ చేయడు, లా ప్రకారమే చేస్తారు. ఆఖరికి హంతకుడికి క్షమాభిక్ష కూడా ఇవ్వవచ్చు. కాని అతని ఇష్టమొచ్చినట్టు నాకు ఇవాళ మూడ్ కుదిరింది, ఇతడిని క్షమించేస్తాను అనటానికి వీలులేదు. అతను మళ్ళా లాయర్స్‌ని వాళ్ళని సంప్రదించి, అతను చేసినటువంటి అఫెన్సుని పరిశీలించి,

ఎక్కడైనా నిజంగా లోసుగు ఉందా, అతన్ని క్షమించగలిగే పాయింట్ ఉందా అని చూసుకొని ఏ విధంగా అయితే చేస్తాడో, సాంఖ్యయోగము తెలుసుకొన్నటువంటి, శ్వాస మీద ఆధిపత్యము తెలుసుకొన్నటువంటి వ్యక్తి, సర్వ సమర్థుడు అయినప్పటికీ, అన్నీ చెయ్యడు. కాని తన సర్వ సమర్థత్వాన్ని అనేక సార్లు నిరూపిస్తూవుంటాడు, ప్రతీ గురువూ అది నిరూపించాడు.

గురువు అనే పదంతో మనం భారతదేశంలో సంబోధించే డటువంటి ప్రతీ వ్యక్తీ కూడా ఈ సర్వసమర్థతను చాటిస్తూనే ఉన్నారు. వారిని నమ్మనటువంటి మతేతరులు, తినకూడని పదార్థాలను వారి ముందుకు తీసుకొస్తే, ఆ పదార్థాలు సహజంగా తినతగినటువంటి పదార్థాలుగా మారిపోవటం అన్నది చాలా కామన్‌గా జరిగే సంఘటన.

కాని ఆ చాలా కామను సంఘటన ఏం చెప్తోంది మనకు, **పదార్థాల మీద, ప్రకృతి మీద, సాంఖ్యయోగం మీద, శ్వాస మీద... ఇవన్నీ ఒకే భావనకి పర్యాయపదాలు. శ్వాస అనండి, సాంఖ్య యోగం అనండి, ప్రకృతి అనండి, గుణాలు అనండి, మీరేమైనా చెప్పండి, పంచ భూతాలనండి. ఇవన్నీ గూడా ప్రకృతి యొక్కరూపాంతరాలే.** గురువు అనేదటువంటి వ్యక్తి, ప్రకృతి మీద తన విజయాన్ని అనేక రకాలుగా చూపిస్తాడు. కాని ఆ చూపించేది, కేవలం ప్రదర్శన మాత్రమే తప్ప, నిత్యజీవితంలో చేయటానికి వాళ్ళకి కూడా హక్కు లేదు. They can't do it. విభూతి అయితే ఇవ్వగలడు, చాక్లెట్లు అయితే ఇవ్వగలడు కాని, చేయతిప్పి ఓ హోటలే నడిపేయండి అంటే చేయడు. చేయవచ్చు, It is possible, కాని చేయడు. చేయటానికి వీల్లేదు. ప్రకృతి అడ్డు తగులుతుంది అక్కడ.

పై విషయాన్ని మనసులో గుర్తుంచుకొని, కాలజ్ఞానానికి సంబంధించిన ఇంకొక్క విషయం కూడా గుర్తుంచుకోండి. ప్రతీ గురువూ భవిష్యవాణి చెప్తూవుంటాడు, జరగబోయేవి చెప్తూవుంటాడు. దానికి, శ్వాసకి కూడా చాలా దగ్గర సంబంధం ఉంది. శ్వాస ద్వారా ఆ 24 తత్వాలు ఎలా ఏర్పడుతున్నాయి, ఆ 24 తత్వాల ద్వారా కాలజ్ఞానాన్ని మనం ఎలా తెలుసుకో గలం అనేదే ఇప్పుడు మనం తెలుసుకోవటానికి చేస్తున్నటు వంటి ప్రయత్నం.

**ఏకమేవ అగ్రే ఆసీత్,** మొట్టమొదట ఒక్కడే ఆ పురుషుడు ఉన్నాడు. ఒకటే చేతనత్వం అనండి, ఒకటే ఆత్మ అనండి, ఒకడే భగవంతుడు అనండి, ఒకడు ఉన్నాడు ముందు. ఇంక ప్రకృతిలో ఏమీ లేవు. అక్కడ నుంచి అది ఐదు తత్వాలుగా మారింది. అది ఎలా మారిందో గూడా ఈ మహాకాల చక్ర గమనంలో మనకి తెలియదు. అవి ఏమిటంటే,

*ఆకాశము,*
ఆకాశము నుంచి ***వాయువు,***
వాయువు నుంచి ***అగ్ని***
అగ్ని నుంచి ***జలము,***
జలము నుంచి ***పృథ్వి.***

ఇక్కడ మనం శ్వాస గురించి తెలుసుకొంటున్నప్పుడు పంచ మహాభూతాలు అని మనం చెప్పుకొంటూన్నప్పుడు ఈ పృథ్వి గురించి మనం చెప్పటం లేదు, ఈ జలము గురించి మనం చెప్పుకోవటం లేదు, ఈ అగ్ని గురించి మనం చెప్పటం లేదు, ఈ వాయువు గురించి మనం చెప్పటం లేదు. ఈ ఆకాశం గురించి మనం చెప్పటం లేదు. వీటికి కారణాలయినటువంటి తత్వాలు గురించి మనం చెప్తున్నాం.

మనం ఇప్పుడు ఏ స్పేస్‌లో, ఏ ఆకాశంలో కూర్చున్నామో ఈ సేటిలైట్లు, ఈ ఆకాశగంగ, ధృవనక్షత్రాలు, తారకలు నిహారికలు ఇవన్నీ ఏ ఆకాశంలో అయితే తిరుగుతున్నాయో ఆ ఆకాశం గురించి చెప్పటం లేదు. ఇవన్నీ మీరు భౌతికంగా గమనించ గలుగుతున్నారు. ఇది ఇన్ని కోట్ల మైళ్ళ దూరంలో ఉంది, ఇది ప్రక్కనే ఉంది, దగ్గరగా ఉంది అని మీకు తెలుస్తోంది. మీ మనస్సు ద్వారా దాన్ని పట్టుకోగలుగుతున్నారు. ఈ ఆకాశానికి కారణమైన ఆకాశం గురించి మనం మాట్లాడు తున్నాం. ఈ వాయువుకి కారణమైన వాయువు. ఈ అగ్నికి కారణమైన అగ్ని, ఈ జలతత్వానికి కారణమైన జలము మనకి కంటికి కనిపిస్తున్నటువంటి పృథ్వికి కారణమైనట్టు వంటి పృథ్వి గురించి. మనం మాట్లాడుతున్నాం.

## ఆకాశతత్వ పరిణామం


**పంచ మహాభూతాలలో ఆకాశము రెండుగా మారిం** ఒకటి కాస్త రెండుగా మారింది. అదే మన అమీబాలో కూ రెండుగా మారటం అనేదటువంటి ఆ ప్రొసెస్. ఆటోమాటి అది రెండుగా మారుతుంది. ఎవరూ ఏం చేయటం లే దా దానంతట అదే రెండుగా మారుతోంది. దాన్ని మనమే క్వెచ్ఛన్ చేయటం లేదు. ఎందుకు రెండుగా మారావు అడగటంలే దాన్ని. ఏమంటున్నాం, అది దాని స్వభావం అంటున్నాం. It is it's nature. అలాగే ఆకాశం యొ స్వభావం అది. అది రెండుగా మారింది.

ఒకటి ఆ ఆకాశతత్వము, The principle of Akasa





## ఆకాశతత్వము నుండి జీవాత్మ, అంతఃకరణాల ఆవిర్భావం




| | |
|---|---|
| సగం ఆకాశతత్వము | **జీవాత్మ** |
| 1/8 వంతు ఆ. + వాయువు | **మనస్సు** |
| 1/8 వంతు ఆ. + అగ్ని | **బుద్ధి** |
| 1/8 వంతు ఆ. + జలము | **చిత్తము** |
| 1/8 వంతు ఆ. + పృథ్వి | **అహంకారము** |

**ఆకాశం కాదు, ఆకాశం యొక్క ప్రిన్సుపులు.** అది రెండుగా మారినపుడు, రెండు ముక్కలు అవుతుంది కదా అది. ఒక ముక్కని జీవాత్మ అంటాం. రెండవ ముక్క నాలుగు భాగాలుగా మారి, మిగతా నాలుగు తత్వాలతో సంబంధం ఏర్పరచుకొంటుంది.

***ఇది మీరు మనసులో గుర్తుంచుకొంటే, ఆధ్యాత్మిక జగత్తులో గురువులు చేసేడటువంటి అనేక మాజిక్కులు వెనకాతల ఉన్నటువంటి సైన్సు మీకు అర్థమవుతుంది.*** దాన్ని కొంచెం గమనించుకోవటమే. వ్రాసుకోవాలి, వ్రాసుకొన్న తర్వాత మళ్ళా మీరు ఆ కాంబినేషను అండ్ పెర్మ్యుటేషన్సు జ్ఞప్తికి తెంచుకోవాలి.

అంచేత మనలో ప్రతీవాడు గూడా ఒక జీవాత్మని కలిగి ఉన్నాడు. అంటే అర్థం ఏమిటన్నమాట, మనలో ప్రతీవాడు ఒక విశేషమైనటువంటి స్థలాన్ని ఆక్రమించి ఉన్నాడు. ఆ విశేషమైనటువంటి స్థలాన్ని ఆక్రమించి ఉన్నటువంటి జీవాత్మ రెండు భాగాలుగా మారింది. మారి ఏమయింది ది, మిగతా నాలుగుతత్వాలతో సంబంధం పెట్టుకొంది. లింక్ పెట్టుకొంది. దాన్నే **యోగము** అంటాం.

ఒక అర్థభాగము **జీవాత్మ** అయింది. రెండవ అర్థభాగం నాలుగు భాగాలుగా మారింది. ఆ నాలుగు భాగాల్లో 1/4 వంతు వాయుతత్వంతో సంబంధం పెట్టుకొంటే మనస్సు అంటాం. రెండవ 1/4 వంతు అగ్నితో సంబంధం పెట్టుకొంటే బుద్ధి అంటాం. మూడవది జలంతో సంబంధం పెట్టుకొంది, చిత్తము అంటాం. నాలుగవది పృథ్వితో సంబంధం పెట్టుకొంది, అహంకారము అంటాం. ***మనో బుద్ధి చిత్త అహంకారాదు ఈ విధంగా జీవాత్మలో ఏర్పడతాయి.*** అంచేత డైరెక్టుగా ఆకాశతత్వంతో సంబంధం ఉన్నది మన జీవాత్మ. మిగతా సగం 1/4 వంతు, 1/4 వంతు, 1/4 వంతు, 1/4 వంతులు మిగతా నాలుగుతత్వాలతో,


**వాయువుతో సంబంధం పెట్టుకొన్నప్పుడు మనస్సు,**
**అగ్నితో సంబంధం పెట్టుకొన్నప్పుడు బుద్ధి,**
**జలముతో సంబంధం పెట్టుకొన్నప్పుడు చిత్తము,**
**పృథ్వితో సంబంధం పెట్టుకొన్నప్పుడు అహంకారము**

ఏర్పడ్డాయి. అంచేత ఆకాశతత్వం నుండి ఏం ఏర్పడ్డాయి, జీవాత్మ ఏర్పడింది, జీవాత్మకి ఉపయోగపడటానికి నాలుగు అంతఃకరణాలు ఏర్పడ్డాయి.

## వాయుతత్వ పరిణామం

మిగతా నాలుగు తత్వాలలో, వాయుతత్వము రెండు భాగాలుగా మారుతుంది. ఆకాశతత్వం రెండు భాగాలుగా మారినట్టే, ప్రతీ తత్వము రెండు రెండు రెండుగా విభజింప బడుతుంది. వాయుతత్వం రెండుగా విభజింపబడి, ఒక సగము వ్యానవాయువుగా మారుతుంది. **శరీరమంతటా ఏ వాయువు అయితే ఆక్రమించి ఉన్నదో, దాన్ని వ్యానము** అంటాం. మిగతా సగంలో 1/4వంతు, 1/4వంతు, 1/4 వంతు, 1/4 వంతులు మిగతా నాలుగు తత్వాలతో సంబంధం

## వాయుతత్వము నుండి ప్రాణశక్తుల ఆవిర్భావం




| | |
|---|---|
| సగం వాయుతత్వము | **వ్యానము** |
| 1/8 వంతు వా. + ఆకాశము | **సమానము** |
| 1/8 వంతు ఆ. + అగ్ని | **ఉదానము** |
| 1/8 వంతు ఆ. + జలము | **ప్రాణము** |
| 1/8 వంతు ఆ. + పృథ్వి | **అపానము** |

పెట్టుకొంటుంది. వాయుతత్వంలో ఒక నగము, మన జీవాత్మ నాలుగు అంత:కరణాలుగా మారినటువంటి అ పార్టులో, ఆకాశంలో వ్యానవాయువుగా సర్వత్రా వ్యాపిస్తుంది. సర్వత్రా వ్యాపించేసిన తరవాత,

ఆ వాయువులోని 1/4వంతు

- **ఆకాశంతో లింకు అవుతుంది. దాన్ని సమాన వాయువు అంటాం.**
- **అగ్నితో సంబంధం పెట్టుకొంటుంది. వాయువే అగ్నితో సంబంధం పెట్టుకొంటుంది. దాన్ని ఉదాన వాయువు అన్నాం.**
- **జలముతో సంబంధం పెట్టుకొంటుంది. దాన్ని ప్రాణ వాయువు అన్నాం.**
- **పృథ్వితో సంబంధం పెట్టుకొంటుంది, దాన్ని అపాన వాయువు అన్నాం.**

దాన్ని పిక్చరైజ్ చేసుకోండి, పిక్చరైజ్ చేసుకొని మీరు అవగాహన చేసుకొంటే, మీ శరీరంలో ఆ ఆధ్యాత్మిక శక్తులు ఎలాగ ప్రేరేపింపబడతాయో తెలుస్తాయి.

మొట్టమొదట ఒకే ఒక జీవాత్మ ఉన్నది. ఏ విధంగా? ఒకే ఒక పరమాత్మ ఉన్నట్టు. పరమాత్మ గురించి మనమేం ఊహించలేం. వదిలేద్దాం దాన్ని. మన జీవాత్మ గురించి ఆలోచిద్దాం. జీవాత్మ ఎక్కడుంది, స్పేస్‌లో ఉంది. దానికి ఒక పార్టు అపు ద స్పేసు (ఆకాశపు కొంత భాగం) కేటాయించ బడింది అనుకొందాం, ఆకాశము, చోటు. ఆ చోటు రెండు భాగాలుగా కరెక్టుగా విభజింపబడింది, హాఫ్ అయింది.

ఆ సగం అయ్యేడటువంటి ప్రక్రియ మనకి కణ కణాల్లో కనిపిస్తుంది. దాన్ని మైట్రోసిస్ ఏదో అంటారు, ఆ అమీబా నుంచి అది రెండు కణాలుగా మారి, ఆ రెండూ ఈక్వల్ ఐడంటికల్‌గా, రెండు సగభాగాలుగా మారతాయవి. అవి మళ్ళా వేరయి, ఐడెంటికల్‌గానే తయారవుతాయవి.

అలాగే మనకి ఎలాట్ చేయబడినటువంటి జీవాత్మ అనేదటువంటి స్పేసు రెండు భాగాలుగా మారింది. అంత కంటే ముందు ఏమయింది, పంచ మహా భూతాలు ఏర్పడి ఉన్నాయి, ఆల్ రెడీ. అది ఎలా ఏర్పడిందో మనకి తెలీదు. ఉందది. ఏవేం ఉన్నాయి అక్కడ, ఆకాశం ఉంది, వాయువు ఉంది, జలం ఉంది, అగ్ని ఉంది, వృథ్వి ఉంది. అందులోంచి ఈ రెండు సగభాగాలుగా మారినటువంటి ఆకాశము సగము జీవాత్మగానే ఉండిపోయింది. మిగతా సగము నాలుగు భాగాలయింది. అంటే మనం టోటాలిటీ మీద చూసుకొంటే 1/8,1/8,1/8,1/8 గా మారింది. అంతే కదా, సగమే కదా ఒక్కొక్కటి 1/4 వంతు చొప్పున నాలుగు భాగాలుగా మారింది. ఆ తేడా మాత్రం గుర్తుంచుకొండి, అష్టవసువులు అని ఎందుకు వచ్చాయో అర్థమవుతుంది.

అంచేత ఈ ఆకాశతత్వంలో 1/8 వంతు ఏమయింది, అంటే 1/4లో సగం, ఎప్పుడవుతే అది వాయువుతో సంబంధం పెట్టుకొందో దాన్ని మనస్సు అన్నాం. దేని యొక్క మనస్సు, జీవాత్మ యొక్క మనస్సు. అలాగే ఎప్పుడవుతే ఆ 1/8 పార్టు





అగ్నితత్వ మహాభూతంతో సంబంధం పెట్టుకొందో, దాన్ని బుద్ధి అన్నాం మనం. ఆ 1/8 ఆకాశతత్వం, అంటే సగంలో 1/4 వంతు జలతత్వంతో ఎప్పుడైతే సంబంధం పెట్టుకొందో దాన్ని చిత్తము అన్నాం. ఎప్పుడైతే అది పృథ్వీతత్వంతో సంబంధం పెట్టుకొందో దాన్ని అహంకారము అన్నాం. అంటే ఇప్పుడు ఏమయింది, జీవాత్మ నుండి, జీవాత్మ + అంత: కరణాలు ఏర్పడ్డాయి. ఈ అంత:కరణాలు ఎక్కడ ఏర్పడ్డాయి, ఆకాశంలో, ఆకాశతత్వంలో ఏర్పడ్డాయి. ఏ ఆకాశతత్వంలో, ఆ జీవాత్మకి ఎలాట్ అయినటువంటి స్పేసు, స్థలంలో ఏర్పడ్డాయి. ఈ స్థలమే, మళ్ళా ఎక్కడికో వెతుక్కోవక్కరలేదు.

మన ఈ శరీరం ఒక స్థలంలో ఉంది, we are moving it. ఈ స్థలం, మనం ఎక్కడున్నా అంత స్థలం ఆక్రమిస్తూనే ఉంటాం. ఇందులో నాలుగు భాగాలు, నాలుగు అంత: కరణాలుగా ఏర్పడిన తరవాత, మరి వాయుతత్వం కూడా ఉంది కదా, ఇందులోనే పంచ మహాభూతాలు, బాహ్య జగత్తులో ఎలాగవుతే వంచ మహాభూతాలు ఏర్పడి ఉన్నాయో, ఇక్కడ కూడా పంచ మహాభూతాలు ఏర్పడి ఉంటాయి. యాజ్ ఎబౌ సో బిలో ప్రిన్సుపుల్ మర్చిపోకండి,

ఈ వాయుతత్వం మళ్ళా రెండు భాగాలుగా మారింది. ఈ శరీరంలో ఈ జీవాత్మ ఉపయోగించుకో దలుచుకున్నటు వంటి, వాయువు యొక్క ప్రమాణంలో ఆ సగభాగము సంపూర్ణ జీవాత్మ ఆక్రమించినటువంటి స్పేస్‌లో ఆక్రమించు కొంది, దాన్ని వ్యానము అన్నాం.

మళ్ళా 1/8 మిగిలిపోయింది కదా వాయువు, అది ఆకాశంతో సంబంధిస్తే దాన్ని సమానము అన్నాం. బొడ్డు దగ్గరకి చేరిందది. మన మానవ శరీరంలో సమాన వాయువు ఎక్కడుంటుంది అంటే బొడ్డు దగ్గర ఉంటుంది.

అగ్ని తత్వంతో సంబంధం ఏర్పరచుకొంది, 1/8 భాగం, దాన్ని ఉదానము అన్నాం. కంఠం దగ్గర ఉంటుంది.

మళ్ళా 1/8 జలంతో సంబంధం పెట్టుకొంది, ప్రాణము, హార్ట్ దగ్గర ఉంటుంది.

మిగిలిన 1/8 పృథ్వితత్వంతో సంబంధం పెట్టుకొంది, అపాన వాయువు, గుదా ద్వారము, మూలాధారం దగ్గర ఉంటుంది.

ఇప్పుడేం ఏర్పడ్డాయి మీ దగ్గర, అంతఃకరణాలతో పాటు, మిగతా రాబోయే జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలను ఉపయోగించుకోవటానికి కావలసినటువంటి ఇంధనం ఏర్పడింది, పెట్రోలు ఏర్పడింది, ప్రాణ శక్తులు ఏర్పడ్డాయి, వీటిని పంచ ప్రాణాలు అన్నాం. వ్యానము, హాఫ్. మిగతా, 1/8 1/8 1/8 1/8, నాలుగు 1/8లు సగం అవుతాయి కదా, ఈ నాలుగు 1/8లు మారే స్థానాలు -

| | |
|---|---|
| **వ్యానము** | శరీరము మొత్తము |
| **సమానము** | బొడ్డు |
| **ఉదానము** | కంఠము |
| **ప్రాణము** | హృదయము |
| **అపానము** | గుదాద్వారము |

## ప్రాణశక్తులు చేసే పనులు

**వ్యానము:** శరీరము లేక[illegible] జీవాత్మ సంగ్రహించుకొన్న ప్రతీదాన్ని శరీరమంతటా వ్యాపింప చేస్తుంది. ఈక్వల్‌గా డిస్ట్రిబ్యూషను చేస్తుంది. ఇది సెంట్రిఫ్యుగలు. కేంద్రము నుంచి దూరంగా వెళుతుంది.


**సమానము:** ఇది సెంట్రిపెటలు, సెంటరు వరకూ, బొడ్డు వరకూ తీసుకొస్తుంది. సెంట్రి పెటల్ అండ్ సెంట్రిఫ్యుగలు, రెండు రకాలైనటువంటి పవర్సు పనిచేస్తూ ఉంటాయి. ఒకటి కేంద్రాభిముఖము, ఇంకొకటి కేంద్రం నుంచి దూరంగా వెళ్ళేది. వ్యాన వాయువు దూరంగా వెళుతుంది, పెరిఫెరల్. సమాన వాయువు బొడ్డు దగ్గరకు వస్తోంది, లోపలికి వస్తోంది. సమాన వాయువు ఆకాశతత్వానికి సంబంధించినది.

**ఉదానము:** అగ్నితత్వము, వాక్కు. ఉదానము కంఠం దగ్గర ఉంటుంది.

**ప్రాణము:** జలతత్వము, హృదయం దగ్గర ఉంటుంది. రక్తం ఆ జలతత్వాన్నే ఉపయోగించుకొంటుంది. జలతత్వాన్నే అది అక్కడ పంపు చేస్తూవుంటుంది.

**అపానము:** గుదాద్వారం, విసర్జన. అంటే జీవాత్మ యొక్క పరిధిలోకి లేకుండా తోసేస్తుంది. అపానవాయువు అనే శక్తి యొక్క మెయిన్ పని ఏమిటంటే, మన శరీరం లోపల ఉండకూడని దాన్ని ఉండనివ్వదు.

## అగ్నితత్వము నుండి జ్ఞానేంద్రియాల అవిర్భావం




| | |
|---|---|
| సగం అగ్నితత్వము | కన్ను |
| 1/8 వంతు అగ్ని + ఆకాశము | చెవి |
| 1/8 వంతు అగ్ని + వాయువు | చర్మము |
| 1/8 వంతు అగ్ని + జలము | నాలుక |
| 1/8 వంతు అగ్ని + పృథ్వి | ముక్కు |

### అగ్నితత్వ పరిమాణము


అగ్నితత్వం జ్ఞానేంద్రియాలుగా మారుతుంది. సగం అగ్ని కన్నుగా మారుతుంది. మిగతా 1/8 1/8 1/8 1/8 ఉన్నాయి కదా, ఆ 1/8 వంతు అగ్నితత్వం,

| | |
|---|---|
| ఆకాశతత్వంతో కలిసి, | చెవిగా మారుతుంది. |
| వాయువుతో కలసి, | చర్మముగా మారుతుంది. |
| జలముతో కలసి, | నాలుకగా మారుతుంది. |
| పృథ్వితో కలసి, | ముక్కుగా మారుతుంది. |

వీటిని జ్ఞానేంద్రియాలు అంటాం. ఈ జ్ఞానేంద్రియాలు పంచతత్వాలను కొలవగలిగే సామర్థ్యాన్ని కలిగివుంటాయి.

| | |
|---|---|
| కన్ను అగ్నిని, | రూపాన్ని కొలవగలదు. |
| చెవి ఆకాశతత్వాన్ని, | శబ్దాన్ని కొలవగలదు. |
| చర్మము వాయువు, | స్పర్శను కొలవగలదు. |
| నాలుక జలతత్వాన్ని, | రుచిని కొలవగలదు. |
| ముక్కు పృథ్వీతత్వాన్ని, | గంధాన్ని కొలవగలదు. |

## జలతత్వము నుండి తన్మాత్రల అవిర్భావం




| | |
|---|---|
| సగం జలతత్వము | రసము |
| 1/8 వంతు జల. + ఆకాశము | శబ్దము |
| 1/8 వంతు జల. + వాయువు | స్పర్శ |
| 1/8 వంతు జల. + అగ్ని | రూపము |
| 1/8 వంతు జల. + పృథ్వి | గంధము |






### జలతత్వ పరిణామము

జలతత్వము తన్మాత్రలుగా మారుతుంది. జలము అనేదటువంటి సబ్‌స్టెన్సు రెండు భాగాలుగా విడిపోతుంది.

| | |
|---|---|
| సగభాగము జలము ...... | రస తన్మాత్రగా మారుతుంది. |
| అదే జలము ఆకాశతత్వంతో కలసి .. | శబ్ద తన్మాత్రగా మారుతుంది. |
| అదే జలము అగ్నితత్వంతో కలసి ... | రూప తన్మాత్రగా మారుతుంది. |
| అదే జలము పృథ్వీతత్వంతో కలసి .. | గంధముగా మారుతుంది. |
| అదే జలము వాయుతత్వంతో కలసి . | స్పర్శగా మారుతుంది. |

ఇవంతా ఏమిటి, తన్మాత్రలు. ఈ తన్మాత్రలు పంచతత్వాల యొక్క కొలతల పరిమాణమును తెలుపుతాయి.

## పృథ్వీతత్వము నుండి కర్మేంద్రియాల అవిర్భావము




| | |
|---|---|
| సగం పృథ్వీతత్వము | గుదము |
| 1/8 వంతు పృథ్వి + ఆకాశము | వాక్కు |
| 1/8 వంతు పృథ్వి + వాయువు | చేతులు |
| 1/8 వంతు పృథ్వి + అగ్ని | కాళ్ళు |
| 1/8 వంతు పృథ్వి + జలము | జననేంద్రియము |

### ...థ్వీతత్వ పరిణామము

పృథ్వీతత్వం కర్మేంద్రియాలుగా మారుతుంది. సగం పృథ్వీతత్వం గుదాద్వారంగా మారుతుంది, మిగతా సగభాగం, ...గతా నాలుగు తత్వాలతో కలసి కర్మేంద్రియాలుగా మారుతుంది. 1/8వ భాగం పృథ్వి,

| | |
|---|---|
| ఆకాశంతో కలిసి ...... | వాక్కుగా మారుతుంది. |
| వాయువుతో కలిసి ...... | చేతులుగా మారుతుంది. |
| అగ్నితో కలిసి ...... | కాళ్ళుగా మారుతుంది. |
| జలంతో కలిసి ...... | జననేంద్రియంగా మారుతుంది. |

...వాక్పాణి పాద పాయు ఉపస్థలు - కర్మేంద్రియాలు ఈ విధంగా ఏర్పడతాయి.

## సాంఖ్యయోగము

| తత్వము | అంతఃకరణాలు | ప్రాణవాయువులు | జ్ఞానేంద్రియాలు | తన్మాత్రలు | కర్మేంద్రియాలు |
|---|---|---|---|---|---|
| ఆకాశము | | సమానము | చెవి | శబ్దము | వాక్కు |
| వాయువు | మనసు | వ్యానము | చర్మము | స్పర్శ | చేతులు |
| అగ్ని | బుద్ధి | ఉదానము | కన్ను | రూపము | కాళ్ళు |
| జలము | చిత్తము | ప్రాణము | నాలుక | రసము | జననేంద్రియము |
| పృథ్వి | అహంకారము | అపానము | ముక్కు | గంధము | గుదము |

మొత్తం ఎన్నయ్యాయి, **4 అంతఃకరణాలు + 5 ప్రాణవాయువులు + 5 జ్ఞానేంద్రియాలు + 5 తన్మాత్రలు + 5 కర్మేంద్రియా** = **ఇరవైనాలుగు.** ఈ 24 పెర్ముటేషన్సు అండ్ కాంబినేషన్సుని గనక మీరు జాగ్రత్తగా మథించుకొగలుగుతే మొత్తమ ప్రకృతి మీద మీకు కమాండు ఏర్పడుతుంది. ప్రకృతి మీద కమాండు ఏర్పడినపుడు దీన్నే సాంఖ్యవిద్య అన్నాం. దీ సాంఖ్యయోగము అని భగవద్గీతలో కూడా చెప్పాడు. కాని మళ్ళా కండిషను గుర్తుంచుకోండి, స్థితప్రజ్ఞత్వం వస్తే త ఇవేమీ పనిచెయ్యవు. మీకు ఇష్టానుకూలంగా వీటిని పనిచెయ్యమంటే ఇవి పనిచెయ్యవు. సైన్సు దాని ఇష్ట ప్రకార జరుగుతుంది. మీరు ఏం చేయగలగాలి అంటే, సైన్సు ఇష్ట ప్రకారం మిమ్మల్ని మార్చుకోవాలి.

---

ఈ 24 తత్వాలు అర్థం అయ్యాయి కదా, ఈ 24 తత్వాలను మార్చగలిగేడటువంటి శక్తి శ్వాసకి ఉంది. శ్వాస ఈ 24ని మార్చేయగలదు. **ఈ శ్వాస ఎక్కడ్నుంచి వచ్చింది మనకి, వాయుతత్వం యొక్క సగభాగం, వ్యానము.** ఈ వ్యానాన్ని గనక మనం ఉపయోగించుకొంటే, ఎంచేత అది సర్వత్రా వ్యాపించి ఉంది కదా! ***సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి వ్యానవాయువుని మనం సర్వత్రా పంపించగలం.*** సమాన వాయువుని మీరు ఎక్కడి వరకూ పంపించగలరు, బొడ్డు వరకే పంపించగలరు. ప్రాణవాయువుని ఎక్కడి వరకూ పంపించగలరు, హృదయం వరకే పంపించగలరు.

మళ్ళా వ్యానవాయువంటే ఎక్కడో వేరే ఉంటుందనుకోకండి. మీరు పీల్చుకొనే దాంట్లో ఆటోమాటిక్‌గా సగం వ్యానవాయువుగా మారిపోతుంది. మిగతా 1/4, 1/4, 1/4, 1/4 భాగాలు మిగతా వాయువులుగా మారుతూ ఉంటాయి. అంచేతనే ఆ శ్వాసను మీరు పీల్చుకొంటున్నప్పుడు, మీ శరీరంలో ఈ మార్పు ఎలా వస్తోందో అని గమనించుకోమని నేను చెప్పేది.

ఈ శ్వాస కూడా ఆధ్యాత్మిక పథములో ఉన్నటువంటి నిత్యనూతన సనాతన శాశ్వతనమైన సత్యమే. ఎందుకంటే, ఈ గాలిని ఎవరు పీల్చినా అది 5 భాగాలుగానే మారుతుంది. గాలి పీలుస్తున్నపుడు మనం పీల్చినటువంటి గాలిలో సరిగ్గా సగం వ్యానవాయువుగా మారుతుంది. మిగతా 1/4 సమా వాయువుగా మారుతుంది, దేనితో కలిసి, ఆకాశంతో కలి అగ్నితో కలిసి ఉదాన వాయువుగా మారుతుంది. జలము కలిసి ప్రాణవాయువుగా మారుతుంది, పృథ్వీతత్వముతో కలి అపాన వాయువుగా మారటం అన్నది గమనించా ఎంచేతంటే అది జరుగుతోందది. అది జరక్కపోతే,

**అపానవాయువు పనిచెయ్యకపోతే మలవిసర్జన లేదు**
**బొడ్డు దగ్గర ? పనిచెయ్యకపోతే డైజెషను లేదు.**
**హృదయం వద్ద ? పనిచెయ్యకపోతే రక్తసందారం లే**
**కంఠం దగ్గర ? పనిచెయ్యక పోతే వాక్కు లేదు.**

ఇవి జరుగుతున్నాయి మనకి. జరుగుతున్నాయంటే అవి ఉన్నాయనే అర్థం. దీన్ని మీరు శ్వాస ద్వారా గమనించుకొంటూ, Deep slow rhethemic breathing, లోతుగా, నెమ్మదిగా లయబద్ధంగా శ్వాసక్రియ చేసుకోవాలి. మొదటి కండిషను అది. కేంపులోనే కాదు, ఇంటి దగ్గర ఉన్నప్పుడు కూడా దీన్ని మీరు గుర్తుంచు కోవాలి.

Deep slow rhethemic breathing చేస్తున్నప్పుడు ఇది ఫీలవ్వాలి. ఫీలవ్వాల్సిన పని లేదు, అది జరుగుతో మీరు ఫీలవ్వక్కర్లే. It is happening. గమనించుకోవాలి



మనం తీసుకొనే శ్వాస - వ్యానవాయువు, సమానవాయువు, ఉదానవాయువు, ప్రాణవాయువు, అపానవాయువులుగా ఎలా మారుతోందో గమనించుకోవాలి. ఇది బ్రీతింగు యొక్క ఉద్దేశ్యం. ఈ ఉద్దేశ్యం లేకుండా మీరు డీప్ స్లో రిథమిక్ బ్రీతింగు చేస్తే, ఆరోగ్యం బాగుపడుతుంది అందులో అనుమానం లేదు కాని, సాంఖ్యయోగం మీకు అర్థమవదు.

ఇది చేసిన తరవాత మీరు ఇంకొక పని చెయ్యాల్సి వస్తుంది. మనం తీసుకొనే శ్వాస ఉదయం 6 గంటలకు మూలాధారం వద్ద ప్రారంభమై, 24 గంటలలో ఏడు చక్రాల వద్ద వివిధ పరిమాణాల్లో శ్వాసలు జరుగుతాయి. ఉదయం 6 గంటల నుండి,

| | | | | |
|---|---|---|---|---|
| 6-00 | - | 6-40 | మూలాధారం | 600 |
| 6-40 | - | 1-20 | స్వాధిష్టానం | 6000 |
| 1-20 | - | 8-00 | మణిపూరకం | 6000 |
| 8-00 | - | 2-40 | అనాహతం | 6000 |
| 2-40 | - | 3-46 | విశుద్ధి | 1000 |
| 3-46 | - | 6-00 | ఆజ్ఞా | 1000 |
| | | | సహస్రారం | 1000 |

ఇవి ఫిక్సుడు టైమింగ్సు. ఇవి మారవు. సూర్యోదయం, సూర్యాస్తమయం ఎలా కరెక్టు టైముకి అవుతాయో, అలాగే ప్రొద్దున కరెక్టుగా గం. 3-46 నిముషాలకి గనక చూస్తే మీ శ్వాస ఆజ్ఞాచక్రంలోకి ప్రవేశిస్తుంది.

***ఉదయం 3-46 నుంచి 6 గంటలు వరకూ గూడా మన సహస్రారం దగ్గర శ్వాస ఉంటుంది కనక దీన్ని బ్రాహ్మ ముహూర్తం అన్నాం.*** ఆజ్ఞాచక్రము, సహస్రారచక్రాల్ని ఉపయోగించుకొని చేయవలసినటువంటి ధ్యానము, ధారణ, సాధన ఇవంతా గూడా ఆ టైములో చెయ్యాలి. మూలాధారం టైములో చేస్తాం అన్నాం అనుకోండి, అంత ఫలితాలు రావు. అంచేత ఈ టైమింగ్సు మీరు సెట్ చేసుకోవాల్సిందే. దీని ప్రకారము మన శరీరములో ఉన్నటువంటి విభిన్న దేవీ దేవతలు ఏ విదంగా పనిచేస్తాయి అన్నది కూడా మీరు ఈ టైమ్ టేబులు ప్రకారం చూసుకొంటూ,

ఇంకొక విషయాన్ని గుర్తుచేసుకోవాలి మీరు. ఈ అయిదు ప్రాణ వాయువులతో పాటు, అయిదు ఉపప్రాణాలు ఉన్నాయి. వాటి పేర్లు, ***నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనుంజయ*** వాయువులు.

నాగ కూర్మ కృకర దేవదత్త అనేవి ప్రాణము వదిలేస్తూ ఉన్నప్పుడు పంచ ప్రాణాలతో పాటు అవి కూడా బయటకు వెళ్ళిపోతాయి. ధనుంజయ వాయువు మాత్రం ప్రేతంలో ఉండిపోతుంది. ఎందుకుండి పోతుంది, ఏవిధంగా ఉండి పోతుంది అనేది గూడా మనము చాలా డీప్‌గా పరిశీలించాలి. **ఆ ధనుంజయ వాయువు యొక్క ప్రకోపాన్ని మార్చుకోవటానికి అనేక శ్రాద్ధ కర్మలు డెవలప్ చేయబడ్డాయి.**

ఇవి అంతా కాకుండా పది నాడులున్నాయి.

చెవుల దగ్గరికి వెళ్ళే నాడులు - **పూషా, అలంబుష,**

కన్నుల దగ్గరికి వెళ్ళే నాడులు - **గాంధారి, హస్తజిహ్వ**

అపానవాయువు దగ్గరికి వెళ్ళేవి - **సనివాలి, కూహు,**

అనాహతం దగ్గరకి వెళ్ళే నాది,

ఈ నాలుగు రకాలైన, మొత్తం మీద ఉన్నటువంటి ఏడు నాడులే కాకుండా, **ఇడా, పింగళా, సుషుమ్న** అనేదటువంటి మూడు నాడులతో కలిపి మొత్తం పది నాడులు ఉన్నాయి. **రెండు కళ్ళు, రెండు చెవులు, రెండు ముక్కు, ఒక నోరు, ఇడా పింగళా సుషుమ్న - ఇవి పది.**

**ఇది మన ఆధ్యాత్మిక జగత్తుకి, శ్వాసకి ఉన్నటువంటి సంబంధం. దీన్ని ఎంత డీప్‌గా మనం అర్థం చేసుకోగలుగుతే ప్రకృతి మీద మనకి అంతగా కమాండు ఏర్పడుతుంది.**

స్వస్తి.



## పరివ్రాజకులు ప్రపంచానికి అందజేయవలసిన జ్ఞానవాహిని - 4

# యజ్ఞవిద్య

- యజ్ఞము యొక్క మూడు విభాగాలు

దేవపూజనం - శ్రేష్ఠమైన ఆలోచనలు
సంగతీకరణం - ఆర్గనైజేషన్
దానము - డిస్ట్రిబ్యూషన్

- శ్రేష్ఠమైన ఆలోచనలకు ఆధారమైన ప్రేమతత్వము
- సూర్యకిరణాల ద్వారా వచ్చే, విలక్షణమైన ఏడు గుణాలు

ఇచ్ఛాశక్తి - సంకల్పము, లక్ష్యాన్ని స్పష్టంగా దర్శించడం
జ్ఞానశక్తి - లక్ష్యంపై ఉన్న ప్రేమతో జ్ఞాన సముపార్జన
క్రియాశక్తి - జ్ఞానంతో లక్ష్యాన్ని అభివ్యక్తపరచే క్రియాశక్తి
సంతులన - ఇచ్ఛా, జ్ఞాన, క్రియాశక్తుల బేలన్స్
విజ్ఞానం - టెక్నాలజీ
భక్తి - లక్ష్యము కొరకు సర్వస్వాన్ని ఇవ్వడం
ఆర్గనైజేషన్ - వ్యవస్థాపకశక్తి

- యజ్ఞము ద్వారా ఒకేసారి లభించే ఏడు సూర్యకిరణాలు
- యజ్ఞీయ కార్యాలలో ఆర్గనైజేషను యొక్క ఆవశ్యకత
- యజ్ఞవిధానంలో మానవేతర శక్తుల్ని ఉపయోగించుకోవడం
- యజ్ఞఫలితాన్ని దానం చేసే బాధ్యతని అగ్నికి అప్ప చెప్పడం
- అగ్నికి సంబంధించిన 5 మానసిక లక్షణాలు

ఈ అధ్యాయంలో పరివ్రాజక వృత్తిలో యజ్ఞము గురించి తెలుసుకొందాం. పరివ్రాజకుడు అంటే *నిత్యనూతన, శాశ్వత, సనాతన ధర్మాలను మానవాళికి అందజేసే బాధ్యతను స్వయముగా స్వీకరించినటు వంటి వ్యక్తి.* అతనికి ఎవరూ ఆ బాధ్యతని ఇవ్వలేదు. అతనంతట అతనే ఆ బాధ్యతని స్వీకరించాడు. అటువంటి వ్యక్తి యజ్ఞాన్ని ఎలా ఉపయోగించుకోవాలి అనేది తెలుసుకొందాం.

ఒక రచయితకి పెన్ను ఎంత ముఖ్యమో, ఆధ్యా సాధనలో యజ్ఞం అంత ముఖ్యమైనది. అది ఎ ఇంపార్టెంట్ అంటే ఏ ధార్మికమైనటువంటి పనిని మ చేయదలుచుకొన్నా, ఏ విశాలమైనటువంటి పనిని మ చేయదలుచుకొన్నా, ఒక జ్యోతిని, ఒక ఊదుక వెలిగించడం మనకి అలవాటు. ఇది కూడా యజ్ఞమే. ఇ హవనసామాగ్రి బదులు ఊదుకడ్డీ ఉంది, యజ్ఞాగ్ని బద దీపం ఉంది. ఎంత కరెంటు లైట్లు ఉన్నా ఆ దీ





వెలిగించకుండా మనం చెయ్యం. దీన్ని మనసులో ఉంచుకొని అసలు యజ్ఞాగ్ని అంటే ఏమిటో, మన జీవితమే యజ్ఞమయంగా ఎలా మారాలో అనే దాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేద్దాం.

యజ్ఞము అనే పదానికి మూడు అర్థాలు ఉన్నాయి. ***దేవపూజనం, సంగతీకరణం, దానము.*** ఈ మూడు అర్థాలు కంబైన్డ్‌గా ఉంటాయి. వీటిని మనం అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాం గాని, ఆ మూడూ వేరు వేరు కావు, త్రీ ఇన్ ఒన్. మూడూ కలిస్తేనే యజ్ఞం అవుతుంది.

## దేవపూజనం

యజ్ఞము చేసేవాడి యొక్క మొదటి లక్షణం ఏం అవ్వాలి అంటే శ్రేష్ఠత్వము. శ్రేష్ఠత్వము అంటే ప్రక్కవాడి కంటే నేను గొప్ప వాడ్ని అనే భావన కాదు, మంచి గుణాలు, మంచి లక్షణాలను ఆపాదించుకొనుట.

ఈ మంచి గుణాల యొక్క లక్షణాలు మనకు ఎక్కడ కనిపిస్తాయి? దేవతలలో కనిపిస్తాయి. ***ఒక్కొక్క దేవత, ఒక్కొక్క మంచి గుణానికి ప్రతీక.*** అంచేత యజ్ఞానికి ఒక అర్థం ఏమిటంటే దేవపూజనం.

దేవపూజనం అంటే ఆ దేవతల శక్తి నాలో ఆవిర్భవించాలి అనే భావన.

- **గాయత్రి ఉపాసకుడు అయితే వాడిలో గాయత్రి శక్తి ఆవిర్భవించాలి.**
- **దుర్గా ఉపాసకుడు అయితే దుర్గ యొక్క శక్తి వాడిలో ఆవిర్భవించాలి.**

వాస్తవానికి ఉపాసన యొక్క లక్షణం అది. యజ్ఞంలో మొదవవంతు ఈ దేవపూజనం. మీలో ఉన్నటువంటి ప్రస్తుత ఆలోచనలకు స్వస్తి చెప్పి, తక్షణమే మీరు శ్రేష్ఠమైనటువంటి ఆలోచనలకు మార్గం ఏర్పరచుకోవాలి. మళ్ళా ఎప్పుడో కాకుండా ఈ క్షణంలోనే మీలో ఆ మార్గం ఏర్పడాలి. కాని అది ప్రేమ వల్ల మాత్రమే ఏర్పడుతుంది.

మీకు ఏ వ్యక్తి మీద ప్రేమ ఉన్నదో, ఆ వ్యక్తి యొక్క మేలు కోసం మీ ప్రాణాలు ఇవ్వటానికి అయినా సిద్ధపడతారు. ప్రేమంటే అంతే కదా!

ఆధునిక సినిమాలలో చూపించేడటువంటి ప్రేమ కిందుల ప్రేమ, శీర్షాసనం వేసినటువంటి ప్రేమ. దీనంటే, తనకేం కావాలో ప్రేమించినవాడు చెయ్యాలి అంటున్నారు. కాని ప్రేమ ఏం కోరుతుంది, ప్రేమించేవారికి ఏం కావాలో, అది ఇవ్వడాన్ని కోరుతుంది. ప్రేమతత్వానికి మొట్టమొదటి ఆధారం అది. **అది రాధాకృష్ణతత్వము.**

రాధాకృష్ణుల ప్రేమతత్వంలో, శ్రీకృష్ణుడికి రాధ ఎప్పుడూ అడ్డుపడలేదు. మిగతా వాళ్ళందరూ శ్రీకృష్ణుడితో ఉండాలని ఎంతో కొంత అడ్డుపడ్డారు కాని, రాధ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుతగల్లేదు. అడ్డు తగలదు కూడా. అడ్డు తగిలితే అసలు అది ప్రేమే కాదు.

ప్రేమతత్వం యొక్క ప్రాముఖ్యతని శ్రీకృష్ణుడు ఒక చిన్న లీల ద్వారా చూపిస్తాడు.

శ్రీకృష్ణుడికి తలనొప్పి వచ్చింది. భక్తుడి యొక్క పాదరజము తీసుకొచ్చి పూస్తేనే అది తగ్గుతుంది. కాని శ్రీకృష్ణుడికి పాదరజం ఇవ్వడానికి అందరూ భయపడ్డారు. ఎంచేతంటే, పాపం వస్తుందని. ***శ్రీకృష్ణుడికి తలనొప్పి ఉంటే ఉండుగాక, తమ ఆరాధ్య దైవానికి తలనొప్పి వస్తే వచ్చుగాక!*** తమ ఆరాధ్య దైవానికి పాదధూళి ఇస్తే పాపం వస్తుందని ఎవ్వరూ ఇవ్వలేదు. చివరకి అర్జునుడు కూడా ఇవ్వలేదు.

చివరకి ఉద్ధవుడ్ని గోపికల దగ్గరకి పంపిస్తాడు. నేనూ శ్రీకృష్ణుడి భక్తుడ్నే కదా, నా చరణరజం ఇవ్వచ్చుకదా అని అతనికి కూడా తట్టలేదు. చివరకి గోపికల దగ్గరకి వెళితే, వాళ్ళు టన్నులు టన్నులు ఇస్తాం తీసుకుపొమ్మన్నారు. ప్రతీ వాళ్ళు పాదరజం ఇవ్వడానికి పోటీపడ్డారు. ప్రేమ యొక్క పరాకాష్ఠ అది. మీకు పాపం వస్తుందో, మీకేం గతి పడుతుందో మీరు ఆలోచించరు.

అలాగే ఈ భగవంతుడి యొక్క సృష్టిని నందనవనంగా మార్చడానికి కావలసిన ఆలోచనలు మనలో పెరగాలి. ***కాని నందనవనం అనేది,***

**ఒకడికి బార్ ఓపెన్ చేస్తే వస్తుంది.**
**ఇంకొకడికి సినిమాహాల్సు కట్టిస్తే వస్తుంది.**
**ఇంకొకడికి ఇంకొటేదో చేస్తే వస్తుంది.**

ఆ నందనవనం కాదు. ప్రణాళిక, విశ్వ ప్రణాళిక! బృహత్తరమైన ఆ విశ్వ ప్రణాళిక ఏమిటో తెలుసుకొని, దానికి తగిన శ్రేష్ఠమైనటువంటి ఆలోచనల యొక్క పెంపుదల నా ద్వారా జరగాలి అనేది యజ్ఞములోని మూడవ భాగం. అది ప్రేమతత్వం ద్వారా వస్తుంది.

✣ ***ఈ ప్రేమతత్వం ఏ పరివ్రాజకుడిలో పూర్తిగా వికసించ లేదో అతను మిగతా కార్యక్రమాలు అద్భుతంగా చేయలేడు.*** అందుకే ప్రేమతత్వం కావాలి. అంచేత ప్రేమతత్వం వచ్చేంత వరకూ ఏ పనీ చేయను అంటే, ఈ జన్మలో ఇంక ఏ పనులూ జరగవు, ఎప్పటికీ జరగవసలు. **పనులు చేయడం, ప్రేమతత్వం పెంచుకోవడం అనేది ఒకేసారి జరగాలి.**

ఈ ప్రేమతత్వాన్ని అర్థం చేసుకొంటే మిగతా శ్రేష్ఠమైనటువంటి చింతనలన్నీ ఆటోమాటిక్‌గా వాటంతట అవే దాని దగ్గరకి వచ్చేస్తాయి. త్యాగము, సహనము, క్షమ, ఓర్పు, దయ అన్నీ గూడా ప్రేమ వల్ల ఆటోమాటిక్‌గా, సహజంగా ఏర్పడతాయి.

అనేక దేవతా మూర్తుల యొక్క లక్షణాలన్నీ గూడా ఒక చోటచేర్చి, వాటిని గాయత్రీ మంత్రంలో కూర్చి, శ్రేష్ఠమైనటువంటి చింతన ఎలా చెయ్యాలో ఋషులు మనకు **గాయత్రీ మంత్రం** ద్వారా అందించారు.

మనం ఇంకాస్త వైజ్ఞానికంగా వెళితే, సూర్యకిరణాల ద్వారా వచ్చేటటువంటి విలక్షణమైనటువంటి శక్తులు ఏడు ఉన్నాయి. ప్రపంచంలో ఉండేటటువంటి శక్తులు గాని, గుణాలు గాని అ ఏడే. ఆ ఏడు రకరకాల గుణాలు వివిధ పరస్పర కలయికలతో (Mutual combinations and permutations) అవి అనంతమైనటువంటి గుణాలుగా మారుతూ వుంటాయి.

## 1. ఇచ్ఛాశక్తి

ఆ ఏడు గుణాలలో మొట్టమొదటి దానిని ఇచ్ఛాశక్తి అంటాం. మీకు ముందు కోరిక అనేది ఉండాలి. నేను మారాలి అనే కోరిక మీకు లేకపోతే, నేను ఇది సాధించాలి అనే కోరిక లేకపోతే మిగతావేం జరగవు. ఆ కోరికని ఇచ్ఛాశక్తి అంటాం. ఇంగ్లీషులో దాన్ని Will అంటాం. ఈ ఇచ్ఛాశక్తి అనే పదాన్ని సంకల్పం అని గూడా అనుకోవచ్చును. అది సూర్యుడు నుంచి వచ్చే మొట్టమొదటి కిరణం. దేవత్వ లక్షణాలలో మనం అర్థం చేసుకోవలసినటువంటి మొదటి లక్షణం - ఇచ్ఛ, సంకల్పం.

ఇచ్ఛ అనే పదం కంటే నేను సంకల్పం అనే పదానికి ఎందుకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తానంటే, సంకల్పం అంటే అర్థమేమిటి, అది తప్ప మేం ఇంక ఏం ఆలోచించం, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంక అదే లక్ష్యంతో ఉంటాం. సంకల్పం అంటే బాగుగా ఊహించుకొన్నది, దర్శించుకొన్నది అని అర్థం మీ లక్ష్యం ఏమిటి, మంచి జరగాలి అని. కాని అలా అంత ఏం జరగదు. *స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం* అన్నాం అనుకోండి. ఎవడికి స్వస్తి, ఏం స్వస్తి?

**తాగుడు తాగాలనుకొనే వాడికి బారు షాపులు పెడితే స్వస్తి. పేకాట ఆడాలనుకొనే వాడికి పేకముక్కలు దొరికితే స్వస్తి. యజ్ఞం చేయాలనుకొనేవాడికి హవనసామాగ్రి దొరికితే స్వస్తి.**

*అంచేత పరివ్రాజకులు స్వస్తి అనేదాన్ని*, సం - కల్పము *బాగుగా విజువలైజ్ (దర్శనం) చెయ్యండి.* పరివ్రాజకులు మంచిని విజువలైజ్ చేయగలగాలి. ఎలాంటి మంచిని, **విశ్వ కళ్యాణహేతవ:** ప్రపంచానికంతటికీ గూడా మంచి చేయగలిగేది ఏమిటి అనేది మీరు ఆలోచించగలగాలి. అంతకంటే తక్కువ స్థాయిలో ఉన్నటువంటిది ఆధ్యాత్మికతకి పనికిరాదు.

## 2. జ్ఞానశక్తి, ప్రేమ

సంకల్పము మొదటి కిరణం. సంకల్పం అయితే ఉంది కాని దాన్ని ఎలా పూర్తిచెయ్యాలి? మనిషి బాధ పదుతున్నాడు వాడికి బాధ నివారణ చెయ్యాలి అనేడటువంటి సంకల్పం మీకు రాగానే ఇమ్మీడియేట్‌గా మీరు ఏం చెయ్యాలి వస్తుంది, వైద్యవృత్తి నేర్చుకోవాలి. How to cure it? బాధ ఎలా తీర్చాలి అనే జ్ఞానము కావాలి. ఆ బాధని ఎలా తీర్చాలి అనేసరికల్లా జ్ఞానశక్తి వస్తుంది.

ఇచ్ఛాశక్తి - జ్ఞానశక్తి. ఈ జ్ఞానశక్తి రెండవ కిరణం. దాన్ని ప్రేమశక్తి అని గూడా అన్నారు. ఎంచేతంటే ప్రేమ వచ్చేస్తే ఆటోమాటిక్‌గా జ్ఞానం వస్తుందని. అయితే ప్రేమధ్యానం కేసెట్ మేం వింటూ కూర్చుంటాం, జ్ఞానం వస్తుందనుకొంటే రాదు. ప్రేమధ్యానం కేసెట్ వల్ల జ్ఞానము సంపాదించుకోవాలి అనే తపన వస్తుంది. తలిదండ్రులకి పిల్లల మీద ప్రేమ ఉంటుంది కనుక వాడు ఏం చేస్తాడు, చచ్చినట్టు ఏ పార్టైమ్ జాబ్ ఏదో చూసుకొని, వాళ్ళకి లోటు రాకుండా చూసుకొంటాడు. ఆ జాబ్ చేసే జ్ఞానం అతనికి ఎందుకు వచ్చింది, పిల్లల మీద ఉన్న ప్రేమ వల్ల వచ్చింది. అంచేత అన్నిటికి ప్రేమే మూలం.

## 3. క్రియాశక్తి

ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తుల తర్వాత మూడవదాన్ని పరిశీలిద్దాం సంకల్పంతో ఎలాగో ఒక మంచి డాక్టరు అయ్యాడు. పేషెంటు వచ్చి డబ్బు ఇస్తే కాని, అతనిలోని జ్ఞానం యాక్టివేట్ (క్రియాశీలం) అవదు. అటు సంకల్పశక్తి గాని ఇటు జ్ఞానశక్తి గాని ఆ డాక్టర్ని యాక్టివేట్ చేయటం లేదు. ప్రస్తుతం ధనశక్తి యాక్టివేట్ చేస్తోంది. అంటే ఇక్కడ మూడు ఉంటాయి. సంకల్పము, ప్రేమ. ఆ ప్రేమతో వచ్చిన జ్ఞానము ఆ ప్రేమను చూపించడానికి అభివ్యక్తీకరణ చెందాలి. ఇది ఒక ట్రినిటీ (త్రిపుటి). ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి. ఇది ...గా చెప్పుకొనే ఒక త్రిభుజం.

| | | |
|---|---|---|
| 6-40 | మూలాధారం | |
| 1-20 | స్వాధిష్ఠానం | 600 |
| 8-00 | మణిపూరకం | 6000 |
| 2-40 | అనాహతం | 6000 |
| 3-46 | విశుద్ధి | 6000 |
| 6-00 | ఆజ్ఞా | 1000 |
| | సహస్రారం | 1000 |
| | | 1000 |

6-00, 6-40, ...20, ...00, ...0 (గుటర్ వద్ద)

...ధానంలోని సమన్వయ ...స్వరూపం. ఇవి సూర్య... ...ు రంగుల కిరణాలుగా దిగుతాయి. ఆ మూడు రంగులు ఏమిటంటే,

**వైలెట్ ఇండిగో బ్లూ.**

## 4. సంతులన

కాని పై మూడింటి మధ్య సరియైన సమన్వయం, ...లన్సు లేదనుకోండి, ఉదాహరణకు ప్రేమ ఎక్కువయి ...యిందనుకొందాం, కొడుకుకి అమెరికాలోనో ఎక్కడో సీటు ...చ్చినా వెళ్ళడానికి వీళ్ళేదు అంటారు. ఆ ప్రేమ వల్ల ఏం ...భం? ఆ ప్రేమ, జ్ఞానము అనేది క్రియ ద్వారా బేలెన్స్ ...వ్వాలి, సంతులన, హార్మొని అవ్వాలి. అంచేత 4వ కిరణం, ...ూర్యుడు నుంచి వచ్చే అద్భుతమైనటువంటి కిరణం, ...ప్పుడు పనిచేస్తోన్నటువంటి కిరణం ఏమిటంటే ఆ నాలుగవ ...ణం అయినటువంటి బేలన్సు, సమతాస్థితి, హార్మొని.

## 5. విజ్ఞానము

దీని తర్వాత, సూర్యుడు నుంచి వచ్చేడటువంటి ఇంకొక ...ణం ఉంది, 5వ కిరణం. దానినే విజ్ఞానము అంటాం. ...ప్పుడు ఆ కిరణం గూడా చాలా ఎక్కువగా పనిచేస్తోంది. ...్ఞానము, సైన్సు. ప్రతీది సైన్సు అనేస్తాం. ద సైన్స్ అఫ్ ...టిక్స్, ద సైన్సు అఫ్ ఇంజనీరింగ్... ప్రతీ దానికి సైన్స్ మాట చెప్పేసరికి దానికి చాలా విలువ పెరిగిపోతోంది. ...దుకే ఋషులేం తక్కువా మనకంటే, అంచేత సైంటిఫిక్ ...లిజియన్ అన్నారు. ఆ సైంటిఫిక్ రెలిజియన్ అనటంలో ...ం ఏమిటంటే ఈ 5వ కిరణం.





## 6. భక్తి

సూర్యుడు నుంచి వచ్చేడటువంటి 5వ కిరణము విజ్ఞానాన్ని పట్టుకొన్న తర్వాత, సూర్యుడు నుంచి వచ్చేడటువంటి 6వ కిరణం ఏమిటంటే భక్తి. ఇప్పుడు అదే మెల్లిగా వస్తోంది. దాన్నే 6th root race, ఆరవ మూలజాతి అని థియాసఫిస్టులు అందించారు.

భక్తి, డివోషను. Devotion to cause. భక్తి అంటే గుడ్డి భక్తి కాదు. ***ఒక విశేషమైనటువంటి లక్ష్యము కొరకు సర్వస్వాన్ని ఇచ్చివేయగలిగేడటువంటి భక్తి.***

## 7. ఆర్గనైజేషన్

దీని తర్వాత ఇంకొక కిరణము రాబోవుతోంది, కాని సూర్యుని కిరణాలలో అది ప్రతిరోజూ వస్తూనే వుంటుంది. దాన్నే మనం ఆర్గనైజేషన్ అంటాం. వ్యవస్థ. ఆ వ్యవస్థాపక శక్తే యజ్ఞములో ప్రాదుర్భవిస్తుంది.

యజ్ఞము యొక్క గొప్పదనం ఏమిటంటే సూర్యుడులోంచి వచ్చే ఏడు కిరణాలు యజ్ఞంలో మనకు ఒకేసారి లభిస్తాయి. అందువల్ల యజ్ఞము, **భువనస్య నాభిః** యజ్ఞము ఈ సంపూర్ణ సృష్టికి నాభి.

యజ్ఞం చేయడానికి ఎలాగయితే మనకి ఒక యజ్ఞకుండం అవసరమో, మనకి కూడా ఒక నాభి ఉన్నది. అది కూడా యజ్ఞకుండమే. అందులోనూ కరెక్టుగా దళాలు ఉంటాయి. దాన్నే మీరు మణిపూరక చక్రము అనుకోవచ్చు. కాని డైరెక్టుగా మణిపూరక చక్రము కాదు. కాని దాన్ని మనం ఫిజియాలజీ గురించి మాట్లాడుకొన్నప్పుడు చూద్దాం. కాని మీకు ఆసక్తి ఉంటే ***భువనస్య నాభిః*** అని ఎప్పుదయితే చెప్పామో, మనం గూడా యజ్ఞకర్మ చేయడానికి నాభి కేంద్రం వరకూ వెళ్ళాలి అనే ఒక పాయింట్ గుర్తుంచుకోండి.

అంచేత యజ్ఞంలో ఈ ఏడు లక్షణాలను పెంపొందించుకొనేడటువంటి సామర్థ్యము ఉన్నటువంటి ఒక స్థితి, యజ్ఞంలో మూడవ భాగం ఏమిటంటే,

| | | |
|---|---|---|
| **సంకల్పము** | **జ్ఞానము** | **క్రియ** |
| | **సంతులన** | |
| | **విజ్ఞానము** | |
| | **భక్తి** | |
| | **వ్యవస్థ** | |

ఈ ఏడు కిరణాలను సాధకుడు నాలో నేను పెంచుకొంటాను అనేడటువంటి దీక్ష తీసుకోవడం.

## సంగతీకరణ

దేవపూజనం తర్వాత, సంఘటన. ఒక ఇల్లు కట్టాలి అనుకొంటే కూడా అనేక మంది సహకారం కావాలి. ఇంజనీర్ దగ్గరనుంచి శారీరక శ్రమపడేవాళ్ళ వరకూ, కార్పెంటర్స్ దగ్గర నుంచి ఎలక్ట్రీషియన్ వరకూ, రకరకాలైనటువంటి జ్ఞానం ఉన్నటువంటి వాళ్ళ సహకారం కావాలి. ఆ పనులకు కావలసిన వస్తువులు తెచ్చుకునేందుకు ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థల గురించి, ఆ వ్యవస్థని మానేజ్ చేసేడటువంటి మున్సిపాలిటీ వరకూ మీరు ఆలోచించుకోకపోతే కుదరదు.

ప్రతీ మంచి పని వెనకాతల ఒక విశాలమైనటువంటి సంఘటన, Structure, ఆర్గనైజేషను ఉండాలి. నేను ఒక మంచి పని చేస్తున్నాను అంటే సరిపోదు. నువ్వు ఒక్కడివి చేస్తే ఏం లాభం? ఆ మంచి పని చుట్టు ప్రక్కల వాళ్ళు చెయ్యనివ్వక పోతే మీరు ఆ మంచి పనిని చేయలేరు. అంచేత సంగతీకరణ, కో - ఆపరేషన్, ఆ టెక్నిక్ యజ్ఞం చేస్తున్నవాడికి తెలియాలి. 10 మంది చేత కలసి మెలసి పనిచేయలేకపోతే నువు ఎంత గొప్ప పని చేసినా అది యజ్ఞం అనిపించుకోదు. అంచేత ఎక్కడ ఎక్కడ యజ్ఞం ఉంటుందో, అది కామధుక్ అంటాం. భగవద్గీతలో,

*సహ యజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః*
*అనేన ప్రసవిష్యధ్వ మేషవో ஽స్త్విష్ట కామధుక్.* (భ.గీ. 3-10)

అంచేత ఈ కోరికల్ని తీర్చేడటువంటి కో - ఆపరేషను వ్యవస్థని మనం ఏర్పాటు చేసుకోవాలి. అందుకే ఈ కాలంలో ఒక ఆర్గనైజేషను లేకుండా మీకు ఏ కోరికా తీరదు. కోరిక తీరాలి అంటే ఆర్గనైజేషను కావాలి. అంచేత ఏది చెయ్యాల్సినా ముందు ఓ అసోషియేషను ఫార్మయిపోతుంది. కనీసం కాయితం మీద అయినా గ్యారంటీగా ఫార్మ్ అయిపోతుంది. అంటే వాళ్ళు యజ్ఞంలోని మూడవవంతు భాగాన్ని, పట్టుకొన్నారు. మీరు ఒక లెటర్ పెట్టాలన్నా, ఓ అసోషియేషను ఉండాలి.

ఆ అసోషియేషను ఉన్నాక, దానికి మళ్ళా ముగ్గురు కావాలి. ఒకడు జ్ఞానశక్తి ఉన్నటువంటి వాడు, ఇంకొకడు సంకల్పశక్తి ఉన్నటువంటి వాడు, ఇంకోడు అర్థశక్తి, ఆర్గనైజ్ చేయగలిగేవాడు, ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరరీ. అంచేత ఋషులు మనకి అందజేసిన ఆ యజ్ఞవిధానము ఎంత వైజ్ఞానికంగా ఉందో చూడండి. అంచేత పరివ్రాజకుడు పదిమంది చేతా పనులు చేయించుకునేడటువంటి విధానాన్ని, అసోషియేషన్‌ను తెలుసుకోవాలి.

కాని యజ్ఞవిధానంలో కేవలం మనుష్యుల చేత మాత్రమే కాదు, మానవేతర శక్తులతో గూడా చేయించుకొనేడటువంటి ఒక విచిత్రమైనటువంటి, విలక్షణమైనటువంటి విధానము పొందుపర్చి ఉన్నది. వాటినే దేవతాశక్తులు, ప్రాకృతిక శక్తులు అని చెప్తూవుంటాం. వాటిని గూడా మనం ఉపయోగించుకుంటూ ఉంటాం. మంత్రాలు అయితే చదివేస్తాం, ఏ మంత్రాలు చదువుతాం,

***వనస్పతయో దేవతా, రుద్రోదేవతా, చంద్రమాదేవతా సూర్యోదేవతా...*** ఇవన్నీ శక్తులు. దేవతలు అంటే ప్రకృతిలో ఉన్నటువంటి శక్తులు అని చెప్పుకున్నాం కదా! **ఈ ప్రకృతిలో ఉన్న శక్తులన్నిటిని నేను ఈ యజ్ఞంలో ఉపయోగించుకుంటున్నాను** అని ఆ మంత్రానికి అర్థం. మంత్రం అయితే చదివేస్తున్నాం గాని, అందులో ఉన్నటువంటి ప్రాకృతిక శక్తుల్ని ఎలా ఉపయోగించుకోవాలి అనేది మనకు తెలియదు. అది కూడా, ఆ సంఘటనాత్మకమైనటువంటి శక్తి కూడా యజ్ఞవిధానం చేస్తున్నటువంటి పరివ్రాజకుడికి తెలియాలి.

ఎక్కడ తెలుస్తుంది? యజ్ఞవిధానంలోనే చెప్పబడివుం మీరు ఎక్కడికో పారిపోయి వెతుక్కోవక్కర్లేదు. ఋషుల యొక్క ఆ ప్రేమ, ఆ ఋషుల యొక్క అనుగ్రహం ఎం లాగ ఉంటుంది అంటే వాళ్ళు ఏమీ దాచుకోలేరు. రహస్య రహస్యం అని చెప్పి, అన్నీ చెప్పేస్తూ ఉంటారు. మీరు పుస్తకం అయినా తీసిచూడండి, ఇది అద్భుతమైనటువం రహస్యం, ఈ రహస్యం ఇంక ఎవడికీ ఇవ్వకూడదు,

***ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచనా***
***న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యో భ్యసూయతి.***

ఒక వైపు రహస్యం అని చెప్తూనే ఉంటాడు, అ అన్నీ చెప్పేస్తాడు. ఎందుకు చెప్తాడు, ఎంచేతంటే నువ్వు న చాలా ఇష్టం అయిన వాడివి కనక, నువు నాకు చాలా పాత్రుడివి కనుక చెప్తున్నాను అంటాడు.

ఎక్కడా రహస్యం లేదు. రహస్యం ఏమిటం రహస్యాన్ని విప్పిచెప్పుకొనే మానసిక స్థితి మన లేదు. ఆ మానసిక స్థితి మన దగ్గర లేకపోతే ఎ గుండా ఉన్నా అది కనిపించదు. ప్రతివాడికి చెట్టు పండు క్రింద పడటం తెలుస్తూనే ఉంది. కాని దాన్ని చెప్పుకొనే మానసిక స్థితి, ఋషి స్థితి. న్యూటన్ మానసిక స్థితి ఉంది కనుకనే గ్రావిటేషను అనే శక్తి దర్శనం ఇచ్చింది.



యజ్ఞవిధానంలో ఈ ప్రపంచంలో ఉన్నటువంటి దేవతాశక్తులన్నిటిని ఏడు రకాలుగా క్రోడీకరించి, ఆ ఏడు రకాల శక్తుల్ని మళ్ళా మనకి How to associate, how to organise అనేది చెప్తాడు. అంచేత ఆ యజ్ఞం చేస్తున్నప్పుడు వాటిని మీరు ఆర్గనైజ్ చెయ్యకపోతే అవి పనిచెయ్యవు.

ఎంచేతంటే, ప్రాకృతిక శక్తులకి బ్రెయిన్ ఉండదు. నువ్వు స్విచ్ నొక్కితేనే కరెంటు వస్తుంది. అలాకాకుండా నేను లెక్చరు ఇవ్వటానికి మొదలు పెడుతున్నాను. ఓం అన్నాను నువు ఆటోమాటిగ్గా ఆన్ అయిపో అని ఆన చేసి నువ్వు కూర్చుంటే అది ఆన్ అవదు. నువు లెక్చరు ఇవ్వడం మానేసినా దానికి ఆఫ్ అయిపోవాలి అని తెలీదు.

ఎంచేత, దేవతా శక్తులకి బుద్ధి ఉండదు. దేవతలు అంత పరమ మూర్ఖులు ఉండరు. అంచేత రాక్షసుల చేతిలో ఎప్పుడూ ఓడిపోతూ ఉంటారు. మళ్ళా దాన్ని సంతులనం చేసి, ఆర్గనైజ్ చేయగలిగేటటువంటి విష్ణువు వస్తే తప్ప, దేవతలకి మోక్షం లేదు. పాపం వాళ్ళు ఇరుక్కుపోతూ ఉంటారు. ఇది రెండవ స్టెప్.

## దానము

దేవతా శక్తులు అంటే ఏమిటో, విలక్షణమైనటువంటి శక్తులు అంటే ఏమిటో తెలియాలి. వాటిని ఆర్గనైజ్ చేసిన తర్వాత మూడవ లక్ష్యం గూడా లేకపోతే యజ్ఞం అనిపించు కోదు. దాన్ని మనం **దానము** అన్నాం.

ఆర్గనైజ్ చేయటం వలన నీకు లభించినటువంటి శక్తుల్ని నీ కోసమే ఉపయోగించుకొంటున్నావనుకో అసోషియేషను వాళ్ళు ఒప్పుకోరుగా! నేను ప్రెసిడెంటుని, అసోషియేషను వాళ్ళు ఇచ్చింది అంతా నాకే అంటే, నువు ఎంత ప్రెసిడెంటువి అయినా వాళ్ళు ఒప్పుకోరు.

అంచేత ఏం చెయ్యాలి వాడు? ఆ లభించినటువంటి వాటన్నిటినీ ఈక్వల్‌గా డిస్ట్రిబ్యూట్ చెయ్యాలి. కాని, ఎంత గొప్పవాడయినా వ్యక్తి తనంతట తను ఈ పని చేయలేడు అని ఋషులకి గూడా తెలుసు. ఎంత గొప్ప వ్యక్తి అయినా ఎప్పుడో అప్పుడు, ఎక్కడో అక్కడ కొంచెం మనస్సు అతన్ని ప్రక్కకు తీసుకెళ్ళచ్చు. ఒక్కొక్కసారి నిజంగా అతనికి ఏమీ చెయ్యాలని లేకపోయినా అలసిపోయి గూడా మానేయవచ్చు. అంచేత ఈ యజ్ఞమయ మానసిక స్థితి ఉన్నటువంటి, భౌతిక జగత్తులో ఉన్న ఒక విశేషమైన శక్తికి ఈ యజ్ఞమయ కర్మల ప్రాతిపాదికను, అంటే ఆ బర్తెను అప్పచెప్పారు, అగ్నికి అప్పచెప్పారు. మీరు చేయకండి. దాన్ని మీరు చేయలేరు.

డిస్ట్రిబ్యూషను కంప్యూటరే చేసేస్తే, మనకి గొడవ రాదు. కంప్యూటరు చేసినప్పుడు మనకి ఏం గొడవ రాదు కదా, కంప్యూటరైజ్ చేసేస్తే. వ్యక్తి చేస్తే, కావాలని చెయ్యకపోయినా ఆ అలసటతో అయినా తప్పు చేస్తాడు. అంచేత మనం చెప్పుకున్నటువంటి ఈ విశేషమైనటువంటి గుణాలు, ఈ విశేషమైనటువంటి ఆర్గనైజేషను, ఈ విశేషమైనటువంటి అనుదానాలు ప్రపంచానికి అందజేయాలి అంటే మీరు దయచేసి ఆ బాధ్యత తీసుకోకండి, అగ్నికి ఇచ్చేయ్యండి. ఆ అగ్నికి ఇచ్చేయండి. ఆ అగ్నికి ఇస్తేనే ఆ వేదవిజ్ఞానము కరెక్టుగా ఉంటుంది.

ఎందుకంటే, ***అగ్నిమీళే పురోహితం*** - పురోహితము, ప్రపంచానికంతటికీ గూడా మేలు చేయగలిగేడటువంటి శక్తి ఆ అగ్నికే ఉంది, Give it to him. ఎందుకు అగ్నికే ఉంది,

అగ్నిలో 5 ముఖ్యమైనటువంటి లక్షణాలు ఉన్నాయి. యజ్ఞము చేస్తున్నటువంటి వ్యక్తి, ఆ 5 లక్షణాలు తనలో తాను డెవలప్ చేసుకోవటానికి ప్రయత్నం చేస్తాడు కాని, కంప్యూటర్‌లాగ నా బ్రెయిన్ అవ్వాలని కోరుకుంటాడు గాని, చచ్చినా కంప్యూటర్‌లాంటి బ్రెయిన్ రాదు. వస్తే వీడు మనిషవడు కదా! కాని తన జీవితాన్ని యజ్ఞమయంగా చేసు కోవాలనుకొనే పరివ్రాజకుడు అగ్ని యొక్క 5 లక్షణాలను తనలో అభివృద్ధి చేసుకోవాలి.

**కాలపురుషుడు నవ సృజన కార్యక్రమాలను రూపొందిస్తున్నాడు. వీటికి తగిన సాధన, సంపత్తి ఖచ్చితంగా ...భించి తీరుతుంది. ఈ గోవర్ధన పర్వతాన్ని అందరూ కలిసి ఎత్తవలసి ఉంటుంది. ఈ యోజనలో పాలుపంచుకొన్న ...జ్ఞా పరిజనులు వాళ్ళు ఇచ్చిన దానికంటే అనేకరెట్లు పొందుతారు. ఈ కార్యక్రమంలో పాలు పంచుకొనే అవకాశం ...ంచిన వాళ్ళు సునిశ్చితంగా యశస్సును, వైభవాన్ని పొందుతారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోకుండా ...గొట్టుకున్నవాళ్ళు, వాళ్ళ జీవితాలలో లభించే ఒక మహత్తర అవకాశాన్ని కోల్పోయినట్లే!**

**- పండిత శ్రీరామశర్మ ఆచార్య.**

## పరివ్రాజకుడు తనలో పెంచుకోవాల్సిన 5 అగ్ని సంబంధిత లక్షణాలు

**మొదటి లక్షణం:** అగ్ని విపరీతమైనటువంటి పరిస్థితుల్లో గూడా అది పై వేపుకే వెళుతుంది. అగ్గిపుల్ల గీచి పుల్లని క్రిందకు పెట్టేసినా, అగ్నిజ్వాల పైకి లేస్తుంది. సాధకుడు కాని, పరివ్రాజకులు కాని ఏ పనినయితే చేయాలని అనుకొంటున్నారో, ఆ పనిని చేస్తున్నటువంటి వ్యక్తులకు ఎవరూ సహాయపడరు. అన్నీ విపరీతమైనటువంటి పరిస్థితులే ఉంటాయి. <u>అలాంటి విపరీతమైనటువంటి పరిస్థితుల్లో కూడా నిలద్రొక్కుకోగలగాలి.</u>

**రెండవ లక్షణం:** తన దగ్గరకి ఎవరైనా వస్తే, తన దగ్గరకి వచ్చిన వాడ్ని తనలాగ మార్చాలి కాని, వీడు వాడులాగ మారిపోతే కష్టం. యజ్ఞం చేస్తోన్నప్పుడు భోజనాలు పెట్టొద్దు అన్నాం అనుకో, వాళ్ళందరు భోజనాలుపెట్టించాలి అన్నారనుకో, నువ్వు పెడితే నువ్వు అగ్నివయ్యావా, వాళ్ళు అగ్ని అయ్యారా! ఒక చిన్న ఉదాహరణగా చెప్తున్నాను తప్ప మిమ్మల్ని పెట్టమని, పెట్టొద్దని అనటంలేదు. మీకు అగ్ని యొక్క, యజ్ఞము యొక్క ఆ విశేషణత తెలుస్తే, <u>మారాల్సింది మీరు కాదు, వాడు మారాలి.</u>

**మూడవ లక్షణం:** హవనంలో, యజ్ఞంలో ఏదైనా వేస్తే, ఏదీ తన దగ్గర ఉంచుకోదు. తిరిగి అది సూక్ష్మ జగత్తులోకి పంపించేస్తుంది, కారణ జగత్తులోకి పంపించేస్తుంది. <u>పరివ్రాజకుడు తనకు లభించిన ప్రతి దాన్ని తిరిగి ప్రపంచానికి అందజేయాలి.</u>

**నాల్గవ లక్షణం:** అగ్ని యొక్క విశిష్టమైనటువంటి లక్షణం ఏమిటంటే, <u>తనకంటే తక్కువ అయినటువంటి వస్తువులు ఏవి వచ్చినా తనలాగ మార్చేస్తుంది. పవిత్రం చేస్తుంది. ప్యూరిఫై చేస్తుంది.</u> మాలిన్యం ఉన్నటువంటి పదార్థాలు అగ్నిలో వేసినా గూడా, అందుకే చెత్తా చెదారం అంతా ఏం చేస్తాం. అగ్నిలో పడేస్తాం.

**ఐదవ లక్షణం:** కాని అగ్ని యొక్క అంతిమమైన, అద్భుతమైనటువంటి లక్షణం ఏమిటంటే, మిగిలేది బూడిద. భస్మం మాత్రమే మిగిలిపోతుంది. అంచేత నువు ఎంత గొప్పవాడివయినా, ఎంత గొప్ప పనులు చేసినా రాముడు, కృష్ణుడు, దేవతలు, శంభరాసురుడు, రాక్షసులు గొప్ప గొప్ప వాళ్ళు అందరూ వచ్చారు ఆవిర్భవించారు. వాళ్ళ కథలు మాత్రమే మనం చెప్పుకుంటాం. మిగిలేది మాత్రం భస్మమే. కాని ఆ భస్మం ఏ క్వాలిటీది? ఆ భస్మాన్ని విభూతిగా మార్చుకోగలగాలి. అంటే <u>మన పేర్లు, మన చేతలు విభూతిగా చెప్పుకోవటానికి వీలుగా మన జీవితాలను మలచుకోవాలి.</u> హరిశ్చంద్రుడు అంటే సత్యము అని చెప్పుకొంటున్నాం మనం.

ఈ విధంగా యజ్ఞానికి కావలసినటువంటి దేవపూజనం, సంగతీకరణ, దానము, ఐదు మానసిక లక్షణాలు కలసి మనం చేసుకొనేది ఏ పని అయినా సరే కూడా అది యజ్ఞమే అవుతుంది.



## గురువులు రగిల్చిన యజ్ఞాగ్ని మనకిస్తోన్న

(పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య ఆత్మకథ నుండి)

"మేము మా సూక్ష్మదృష్టితో దేశకాల పరిస్థితులనుబట్టి లోకకళ్యాణం నిమిత్తం భౌతికజగత్తులో పనిచేయగలిగే వ్యక్తులను వెదుకుతూ ఉంటాము. మేము సూక్ష్మశరీరధారులం కనుక సూక్ష్మశరీరముతో స్థూలజగత్తులో పనిచేయలేము. అందువల్లనే స్థూలశరీరము ధరించిన వ్యక్తిని శస్త్రమువలే ఉపయోగించెదము."

* * *

సిద్ధపురుషుల అనుగ్రహము లోకకళ్యాణార్థము, సత్ప్రవృత్తుల అభివృద్ధి కొరకు మాత్రమే లభిస్తుంది. వాళ్ళకు ఆత్మీయులు లేరు, విరోధులును లేరు. ఒకే ఒక వ్యక్తికి కీర్తిసంపదలు ఇవ్వడానికి వాళ్ళ అనుగ్రహాన్ని ఉపయోగించరు. సంపూర్ణ విశ్వమానవోన్నతి కొరకు మాత్రమే వాళ్ళ ప్రయత్నాలన్నీ ఉంటాయి. వారు స్వజనులు అనేవాళ్ళని విశ్వకళ్యాణార్థమే ఉపయోగించుకొంటారు.

* * *

నిజమైన సిద్ధపురుషుడు - శిష్యుడు ప్రాచీన ఋషి సంప్రదాయము ప్రకారము లోకకళ్యాణార్థము తమ జీవితాలను ధారపోస్తారు. భగవంతుడు తనపేరును జపము చేస్తేనే ప్రసన్నుడు కాడు. ఆయనకు పూజలు అవసరములేదు. భగవంతుడు సృష్టించిన ఈ విశ్వోద్యానములోగల ముళ్ళను పీకివేసి, దానిని వికసింపజేసే ప్రయత్నాలు చేయగలిగేవారి జపమే సార్థకమైనది.

* * *

కాలము సరిపోవుటలేదు అనేవారికి నేను ఇచ్చే సలహా ఏమిటంటే, నా దినచర్యలాగానే రోజును అనేక భాగాలుగా విభజించుకొని, చేయవలసిన కార్యాలను వివేకముతో పద్ధతి ప్రకారం పాటిస్తే 24 గంటలలో ఎంతో సాధించవచ్చును. కాని ఏమరుపాటుతో ఆలసిస్తే, సాధించలేము.

* * *

పెద్ద పెద్ద కార్యక్రమముల బరువు తీసుకున్నప్పుడు చాలా సార్లు అనేక రకాల కష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది. నా జీవితంలో కూడా అలాగే జరిగింది. ప్రతిసారి గురుదేవులు పరుగుపరుగున వచ్చి నన్ను ఆదుకొన్నారు. నా స్వల్ప సామర్థ్యానికి తన అనంత సామర్థ్యాన్ని కలిపి కష్టాలను నివారిస్తూ, తడబడుతూ ఉన్న నా అడుగులను స్థిరపరిచారు.

* * *

సాధకులకు సిద్ధపురుషులను దర్శించడానికి ఎంత ఉత్సాహంగా ఉంటుందో, దానికి ఎన్నోరెట్లు తపన, కోరిక మహాత్ములకు పాత్రులైన సాధకులకొరకు ఉంటుంది. తన ఆలోచనా సరళి, తన వ్యవహారమును, తన నడవడికను పూర్తిగా పరిష్కరించుకున్నవాడే నిజమైన సాధకుడు. వీరు గురువుల కొరకు వెతుకనవసరం లేదు. మహాత్ములే వీరి వద్దకు పరుగు పరుగున వచ్చి మార్గమును సూచించుటయే గాక, వ్రేలుపట్టుకొని నడిపిస్తారు. అడుగులు తడబడితే తమ భుజముల మీద మోసుకొని ముందుకు తీసుకొని వెళ్తారు.

పై పుస్తక వివరాలు :
పండిత శ్రీరామశర్మ ఆచార్య
**ఆత్మకథ**
వెల: రూ. 15-00.

ప్రతులకు:
ఎమ్. సదాశివరావు,
స్మర్తుగామి పబ్లికేషన్స్,
గీతానివాస్, జ.టి. రోడ్,
గుంటూరు - 3.

# పృథ్వీగ్రహానికి రక్షణాకవచం

1972 సంవత్సరం పృథ్వీగ్రహానికి చాలా ఆనందకరమైనటువంటి సంవత్సరం. ఇప్పుడు నేను చెప్పబోయే విషయాన్ని మీరు చాలా జాగ్రత్తగా మననం చేయాలి. ఎంచేతంటే నేను హింట్ మాత్రమే ఇచ్చి వదిలేస్తున్నాను.

60 వేల సంవత్సరాల క్రిందట ఒక అద్భుతమైన సంఘటన జరిగింది. ఇది మీకు అర్థమయితే ఋషులు చేస్తున్నటువంటి ప్రయత్నాలు మీకు అర్థమవుతాయి. ఆ సంఘటన ఏమిటంటే, మీరు ఊహించలేని ఈ విశాల, విరాట్ విశ్వంలోని ప్రతి గ్రహం నుండి వచ్చిన ప్రతినిధులతో ఒక మీటింగు జరిగింది. ఆ మీటింగుకు 99.9 శాతం ప్రతినిధులు *"పృథ్వీగ్రహం నాశనమయిపోతుంది, దాన్ని రక్షించలేం. మీరు దాన్ని రక్షించడానికి టైమ్ వేస్ట్ చేసుకోకండి, అది అసంభవం"* అన్నారు.

అప్పుడు పృథ్వీగ్రహానికి చెందినటువంటి ఏడుగురు ఋషులు లేచారు. వాళ్ళు లేచి, *"అది అసంభవమేం కాదు. గెలాక్సీలో ఇంకెక్కడో ఇంకొక క్రొత్త భూమిని మనం సృష్టించక్కర్లేదు. ఈ భూమినే మనం రక్షించుకోవచ్చు. దానికి కావలసినటువంటి కొన్ని ప్రయత్నాలు మనం చేద్దాం"* అన్నారు.

అప్పుడు ఆ పరబ్రహ్మ అనుకోండి, పరమాత్మ అనుకోండి, ఇంటర్ గెలాక్టిక్ లీడరు అనుకోండి, ఆయన ఏడుగురు ఋషుల్ని ఒక ప్రశ్న వేశాడు, *"ఒకవేళ పృథ్వీగ్రహాన్ని మీరు మీ తపఃశ్శక్తితో రక్షించగలుగుతే, ఎంతమంది బ్రతుకుతారు? దాన్ని బట్టి నేను నిర్ణయిస్తాను."* ఆ ఏడుగురు ఋషులు *"ఒకటి నుంచి పదిమంది వరకు బ్రతికితే గొప్పే!"* అన్నారు.

వీరబ్రహ్మంగారి దగ్గర్నుంచి నోస్ట్రడామస్ వరకూ "మూడవ ప్రపంచయుద్ధం వచ్చేస్తుంది, ఒక్కడూ మిగలడు, సర్వనాశనం అయిపోతుంది" అని ఈ గందరగోళాన్నే చెప్పారు. 1972 వరకూ నోస్ట్రడామస్ వాళ్ళు చెప్పింది కరెక్టే. కాని 1972లో ఒక అద్భుతం జరిగింది.

1972లో జరిగిన అద్భుతమైన మార్పు ఏమిటంటే, భూమిని సర్వనాశనం అవకుండా కాపాడటానికి అనేక ఇతర గ్రహాల నుండి భూమి మీద అవతరించిన మహానుభావులు, ఋషులు కలిసి భూమి చుట్టూ ఒక అద్భుతమైనటువంటి రక్షణాకవచాన్ని ఏర్పాటు చేశారు. అది ఎంత అద్భుతమైనదంటే, మనకంటే కొన్ని కోట్ల సంవత్సరాలు పరిణామక్రమంలో ముందు ఉన్నటువంటి వ్యక్తులు కూడా వచ్చి, దాన్ని చూసి వెళ్తున్నారు.

ఆ రక్షణాకవచం వల్ల మానవుడు తను చేసుకొన్న కర్మవల్ల నాశనం అవ్వాలేమో గాని, పృథ్వీగ్రహం వల్ల మాత్రం వాడు నాశనం కాడు. 1972లో జరిగిన ఆ అద్భుతమైనటువంటి ప్రక్రియలు మీకు అర్థంకావాలి అంటే రోజుకు కనీసం 4 గంటలు చొప్పున నేను చెప్పిన కండిషన్సుని మీరు గమనించుకొని అధ్యయనం చేయాలి. అప్పుడు మనమందరం ఆ ఋషుల యొక్క విశాల కార్యక్రమాలకు వారసత్వమే కాదు, భాగం కూడా అవుతాం.

- డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ

Printed & Published by Editor, P. SITA RAMUDU, Gayatri Building Constructions,
Sri Ram Chits Complex, Near: Nataraj Theatre, BHIMAVARAM, W.G. Dist. Pin - 534 202.

# స్వర్ణయుగము

వైజ్ఞానిక
ఆధ్యాత్మిక
మాసపత్రిక

భూమిపై స్వర్గావతరణ!

వేద సంస్కృతి పునర్జాగరణ!!

శాంతి, సుఖము, సంపద అందరికీ!!!

రూ. 10/-

సంపుటి - 1  నవంబరు 2000  సంచిక - 5



డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc. Ph.D.

ఈ సంచికలో తెలియజేస్తున్న విషయాలు

పరివ్రాజకులకు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు జనవరి 1999లో ఇచ్చిన సందేశాలు.

ఎడిటర్.

విషయ సూచిక :


| | | |
|---|---|---|
| 1. | గురువులు ఏర్పరచిన మార్గాలు | 3 |
| 2. | సమయదానము, అంశదానము | 15 |
| 3. | మంత్రజపము - ద్రాం మంత్ర సాధన | 18 |


**స్వర్ణయుగము చందా**

| | | |
|---|---|---|
| విడి ప్రతి | : | రూ. 10.00 |
| 3 నెలలకు | : | రూ. 30.00 |
| 6 నెలలకు | : | రూ. 60.00 |
| సంవత్సర చందా | : | రూ. 120.00 |

చందా పంపించవలసిన చిరునామా


పి. సీతారాముడు,
ఇంద్రా కంప్యూటర్స్,
శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 002, ప.గో. జిల్లా.
ఫోన్: 35911 (రెసిడెన్స్)

Printed, Published and Owned by P. Sita Ramudu and Printed at Bhavana Offset Printers, Vijayawada and Published at 50, Venugopal Nagar, Guntur - 4, A.P. Editor: P. SITA RAMUDU

Administrative Office: SWARNAYUGAMU, Indra Computers, Sriram Chits Complex, Near: Nataraj Theatre, Bhimavaram - 534 002, W.G. Dt. Ph. 35911 (R).






**ఓ అమృత పుత్రులారా!**

Choose the path!

# గురువులు ఏర్పరచిన మార్గాలు

ఈ పరివ్రాజక మానసిక స్థితి ( స్థిత ప్రజ్ఞత్వం, గుణత్రయాతీత స్థితులు), అంటే శాశ్వతమైన, నిత్యనూతనమైన, సనాతనమైన, ఇది మీరు నిరంతరం గమనంలో ఉంచుకోవాలి. అది తప్ప మిగతా విషయాలు మనం ప్రచారం చెయ్యం. కెమిస్ట్రీ, ఫిజిక్స్, కామర్స్, వైద్యవిధానం - వీటిని మనం ప్రచారం చెయ్యం. మనం ఏది చెప్పినా అది శాశ్వతమైనటువంటి, సనాతన మైనటువంటి సత్యాలు అయివుండాలి, నిత్యనూతనమై ఉండాలి.

దానిని చెప్పుకోవటానికి శ్వాస గురించి చెప్పుకొంటూ చెప్పుకున్నటువంటి కొన్ని విషయాలు మళ్ళీ మనం ఎప్పుడూ పునరావలోకనం చేసుకోవాల్సి వస్తుంది. ఎందుకు చేసుకోవాల్సి వస్తుంది? మనం ఏ కార్యక్రమం చేపట్టాలి, ఏ బాధ్యతలు చేపట్టాలి అన్నది ఎప్పుడూ సమస్యగానే ఉంటుంది. ఏం చేయాలి? ఇన్ని పనులు ఉన్నాయి. ఇన్ని పనుల్లో నేను ఏ పని చేయాలి?

శ్వాస, యజ్ఞవిధానం గనక మనం జాగ్రత్తగా అర్థం చేసుకొనివుంటే, తక్షణమే ఎవర్ని అడగాలో మనకి తెలుస్తుంది. అగ్నిని అడగాలి.

***ఎందుకు అగ్నిని అడగాలి?***

మన అంతఃకరణాలలో ఉద్భవించేటటువంటి కోరికలు నాలుగు స్థితుల్లో ఉద్భవిస్తూవుంటాయి.

**మనస్సులో ఏర్పడినటువంటి కోరికలు,**

**బుద్ధిలో ఏర్పడినటువంటి కోరికలు,**

**చిత్తములో ఏర్పడినటువంటి కోరికలు,**

**అహంకారములో ఏర్పడినటువంటి కోరికలు.**

***మనో, బుద్ధి, చిత్త, అహంకారాలు.***

ఇందులో మనసులో ఉద్భవించేటటువంటి కోరికలకు నిలకడ ఉండదు. ఎందుకు నిలకడ ఉండదు? శ్వాస గురించి మనం చదువుకుంటూ మనం తెలుసుకున్నాం, **అది (మనస్సు) వాయువుతో కలసినటువంటి ఆకాశతత్వం.** వాయువు యొక్క లక్షణం ఏమిటి? చంచలం.

అంచేత మనస్సులో ఉద్భవించినటువంటి కోరికలకు మనం ప్రాముఖ్యత ఇవ్వకూడదు.

***ఎంచేత?***

ఇవాళ ఒక మంచి సినిమా యాక్టర్‌ని చూస్తే, మనం గూడా యాక్టర్లం అయిపోవాలనిపిస్తుంది. చాలా బాగా ఒక పొలిటికల్ ఉపన్యాసం ఇచ్చి, ప్రజల్ని ఆకర్షించుకునేటట్టు ఎవడైనా ఒక పొలిటీషియన్ ఉపన్యాసం ఇస్తే, మనకీ పొలిటిక్స్‌లోకి వెళ్ళిపోవాలనిపిస్తుంది. ఒక సక్సెస్‌ఫుల్ మేన్‌ని చూశాం అనుకోండి, మన మనస్సు గూడా అలా అవ్వాలి అనిపిస్తుంది. అంచేత మనస్సుకి ప్రాముఖ్యత కాదు, ఇవ్వాల్సింది.

పోనీ చిత్తానికి ప్రాముఖ్యత ఇచ్చాం అనుకోండి, అది జలతత్వం. అది క్రిందివేపుకి లాగుతుంది మిమ్మల్ని ఎప్పుడూ. జలం యొక్క మామూలు లక్షణం ఏమిటంటే, క్రిందవేపుకి వెళ్తూవుంటుంది. జలానికి సంబంధించినటువంటి అంతఃకరణంలో ఉన్నటువంటి ఉపకరణం ఏమిటి? చిత్తము. చిత్తము కూడా మంచిది కాదు. దాన్ని వాలి యొక్క లక్షణం అని కూడా చెప్పుకున్నాం కదా, అదీ మంచిది కాదు.

***ఇంక ఋషులు దేనికి ఓటు వేశారు?***

అహంకారానికి కూడా ఓటు వేయలేదు వాళ్ళు. బుద్ధికి ఓటు వేశారు. గాయత్రీ మంత్రం అంతా గూడా సద్బుద్ధిదాయకమైనటువంటి మంత్రం.

***అంచేత సద్బుద్ధిదాయకమైనటువంటి మంత్రం ఎలా ఏర్పడుతుంది?***

జీవాత్మ యొక్క అంశ, ఆకాశము యొక్క అంశ, అగ్నితో సంపర్కం పెట్టుకొంటే బుద్ధి ఏర్పడుతుంది కనుక ధునిని వెలిగించుకొని కూర్చుంటారు. కాని వాళ్ళ ధునికీ, మనం వెలిగించే ధునికి తేడా ఉంటుంది. మనం వెలిగించుకొనే ధునితో చలి మాత్రమే మనం కాచుకోగలిగితే, వాళ్ళు వెలిగించినటువంటి ధుని, స్పిరిచ్యువల్ లెవెల్‌లో, ఆధ్యాత్మిక స్థాయిల్లో కూడా జ్ఞానాన్ని పంచగలుగుతుంది.

అంచేత బుద్ధిని ఉపయోగించి మనం మన బాధ్యతల్ని స్వీకరించేటట్టు చేయాలి.

***మరి మన బుద్ధి నిజంగా కరెక్టుగా ఉందా, లేదా, ఎలా తెలుస్తుంది మనకి?***

తెలీదు. అంచేత అందరూ గ్యారంటీగా ఏ విధమైనటువంటి తప్పులు లేకుండా నిర్ణయించు కోగలిగేటటువంటి ఒక సాధనని ప్రకృతే మనకు ఇస్తూవుంటుంది. వాళ్ళనే మహాపురుషులు అంటాం మనం. ఆ దేశ కాల పరిస్థితుల్లో పుట్టినటువంటి మహా పురుషులు.

***వాళ్ళు మహాపురుషులు అవునా, కాదా?***

**వాళ్ళ యొక్క ఆచరణే మనకి తెలుపుతుంది. మీ యొక్క బుద్ధి ద్వారా, మీ బుద్ధి ఆ మాత్రం చేయగలదు. వాళ్ళు మహాపురుషులు అవునా కాదా అనేటటువంటి నిర్ణయం మీరు చేసుకోగలరు.**

ఆ మహాపురుషులు అందించినటువంటి కార్యక్రమాలలో మీక్కు నచ్చినటువంటి కార్యక్రమాలు ఎన్నుకోండి. మీకు నచ్చినటువంటి కార్యక్రమాలు అంటే ఆ క్షణములో మీకు ఉన్నటువంటి సామర్థ్యాను సారము, మీరు చేయగలిగే కార్యక్రమాలు. మనకు నచ్చినటువంటి కార్యక్రమాలకు తగినటువంటి శక్తిగాని, తగినటువంటి జ్ఞానముగాని, తగినటువంటి సంపదగాని మనకి ఉరిదకపోవచ్చు. కాని ఆ మహాపురుషులు మనకి అందించేటటువంటి కార్యక్రమాలు కొన్ని మనం ఖచ్చితంగా తక్షణమే ఆచరణలో పెట్టేయగలం. ఆ కార్యక్రమాలను ఆ రోజు నుంచి ఆచరణలో పెట్టాలి, కండిషనది.

*అగ్ని ఎప్పుడో కాల్చదు. సరేలే, ఇప్పుడే కదా నీ మీద పడ్డాను, కాస్త నాకు టైము రానీ, ఆ టైము వచ్చినప్పుడు నేను కాలుస్తాను అనదది. తక్షణమే కాల్చేస్తుందది.*





అలాగే మీరు మహాపురుషులు మనకు అందించినటువంటి, అనేక బాధ్యతలు రకరకాలుగా అందించారు.

***మరి ఆ మహాపురుషుల్లో ఎంతమందిని ఎన్నుకోగలం? ఎవర్ని ఎన్నుకోగలం?***

దానిని గూడా మనం సాల్వ్ చేసుకొందాం.

*భక్తి రహిత తారక రాజయోగ ప్రవర్తక*
**సి. వి. వి.**

*గుప్తవిద్య ఆవిష్కర్త*
**మేడమ్ బ్లావెట్స్కీ**



***ఈ (సి.వి.వి.) విధానాన్ని అవలంభించి పరివ్రాజకుడు ఏం చేసుకోవాలి?***

ప్రతీరోజూ ఉదయమూ, సాయంత్రమూ తన యొక్క శరీరాన్ని ఆ సి.వి.వి. అనేటటువంటి నామానికి అందజేసేసి, శరీరంలో ఉన్నటువంటి రుగ్మతల్ని పోగొట్టుకొంటూ, శరీరంలో పోగొట్టుకునేటటువంటి రుగ్మతలు వాడు ఒక్కడు మాత్రమే పోగొట్టుకోకుండా అనేక మందికి ఈ మార్గంలో దీక్షలు ఇవ్వవచ్చు, లేకపోత వాళ్ళకి మార్గదర్శనం చేస్తూ, కలసికట్టుగా ముందుకు సాగవచ్చు. సంగతీకరణమే యజ్ఞం అని చెప్పుకొన్నాం కదా, అంచేత ఒక గ్రూపు.

కాని ఈ సి.వి.వి. ప్రార్థన చేస్తే, నా రోగాలు నయమైపోతాయి అనుకొనే వాళ్ళకి, నయమౌతాయో, నయమవ్వవో నాకు తెలీదు కాని, మన ఉద్దేశ్యం ఏమిటీ అంటే ఈ ఆధ్యాత్మిక పథములో ప్రయాణిస్తున్నటు వంటి వ్యక్తులు ఆరోగ్యంగా ఉండాలి కనక, ముందు వీళ్ళు కలసి కరెక్టుగా ఉదయం, సాయంత్రం 6 గంటలకి ఆ ప్రేయరు చేసుకుంటూ,

**మేడమ్ బ్లావెట్స్కీ ఇచ్చినటువంటి పార్లమెంట్ ఆఫ్ ద మాస్టర్స్!**

హిమాలయాలలో ఒక ఋషికూటమి ఉన్నది. ఆ ఋషికూటమి ప్రపంచ చరిత్రను కంట్రోల్ చేస్తోంది. హిట్లర్ దగ్గర్నుంచి, ఎప్పుడు ఎప్పుడు నెగెటివ్ ఫోర్సెస్ ఆవిర్భవించాయో, ఆఖరికి అరవిందో, అరవిందో గురించి చాలామందికి ఒక అవగాహన ఏమిటీ అంటే, యుద్ధం చేస్తూ, స్వాతంత్ర్య సమరం చేస్తూ, స్వాతంత్ర్యసమరాన్ని మధ్యలో వదిలేసి యోగసాధనకి వెళ్ళిపోయాడు అనే ఒక నింద ఉంది ఆయన మీద. ఆఖరికి చాలా మంది ఆయనతో పనిచేసిన వాళ్ళు కూడా అదే అనుకొంటారు.

*కాని అరవిందో తన అద్భుతమైనటువంటి తపఃశ్శక్తి ద్వారా మొదటి యుద్ధము, రెండవ (ప్రపంచ) యుద్ధములో కూడా తన పాత్రను నిర్వహించాడో చాలా తక్కువ మందికి తెలుసు, ఆయన పుస్తకాలు చదివితే తప్ప*

అంచేత బ్లావెట్స్కీ, ఇదంతా చెప్పింది చాలా స్పష్టంగా **సీక్రెట్ డాక్ట్రిన్**, రహస్యమయవిద్య అని.

**గుప్తవిద్య** అని అంతా వ్రాసేసింది.

అందుకే నేను మీకు చెప్తూ ఉంటాను గదా, గుప్తవిద్యలో గుప్తం ఏమీ లేదు. గుప్తం ఏముంది అంటే, మనం తలుపులు మూసుకొనుండటమే, మన మానసిక తలుపులు.

ఆ బాధ్యత స్వీకరించండి. అదొక గ్రూపు.

హంసయోగ అనుగ్రహకారక
**లాహిరీ మహాశయ**

క్రియాయోగ ప్రచారక
**పరమహంస యోగానంద**



**ఇది కాదు, శ్వాస!**

శ్వాస ద్వారా మన శరీరాలలో ఉన్నటువంటి ఆరుచక్రాలను జాగరణ చేసుకొని దానికి కావలసినటువంటి ఐదు విశేషమైనటువంటి సాధనా పద్ధతులు లాహిరీ మహాశయ మనకి అందించాడు. పరమహంస యోగానంద దానిని కంటిన్యూ చేశాడు.

భగవద్గీతలో శ్వాస విజ్ఞానము. 700 శ్లోకాలు గూడా శ్వాస విజ్ఞానాన్ని, కుండలినీ జాగరణకే ఉపయోగపడతాయి. పరివ్రాజకులుగా అదొక సంస్థగా మీరు డెవలప్ చేసుకోవచ్చు. దానిని గురించి విషయ విజ్ఞానము గాని, దానిని గురించి విషయసేకరణ గాని, క్లాసులో మనం నోడ్స్ అవి ఎలా ప్రిపేర్ చేసుకొని ఫస్ట్ స్టెప్, సెకండ్ స్టెప్, థర్డ్‌స్టెప్ వెళ్తామో, అలాగ ఈ శ్వాస విజ్ఞానము, లాహిరీ మహాశయ వాటి యొక్క విజ్ఞానము ద్వారాలో కూడా.

మొట్టమొదట ఎప్పుడూ కూడా అనాహత చక్రజాగరణకి మీరు ప్రాముఖ్యతను ఇవ్వాలి.
తరవాత ఆజ్ఞాచక్రము.
ఆ తరవాత విశుద్ధి చక్రము,
ఆ తరవాత మూలాధార చక్రము,
ఆ తరవాత మణిపూరక చక్రము,
ఆ తరవాత స్వాధిష్ఠాన చక్రము,

ఒక క్రమం ఉందిది. మనం ఇష్టమొచ్చినట్టు సాధన చేసుకోవడానికి వీలు లేదు. ఆ క్రమం ఎందుకు అలా ఉంది? అది వాళ్ళ పుస్తకాలలో మనకి అర్థం అవుతుంది. అలాగే ఎందుకు చెయ్యాలి అనేది ఆలోచించుకొంటూ, అదొక గ్రూపు తయారవవచ్చు.





ఒకే వ్యక్తి ఈ గ్రూప్పు అన్నిటినీ గూడా కంట్రోలు చేసుకోవచ్చు. స్టెప్‌వైజ్‌గా మీరు ఏ ఏ బాధ్యతలు స్వీకరించాలి, ఏమి చెయ్యాలి అనేదానికి చెప్తున్నాను. పరివ్రాజకా శిబిరం అయిపోగానే మొట్టమొదట ఆరోగ్యానికి కావలసినటువంటి సి.వి.వి. మెడిటేషన్‌లో అనేక విధానాలు మీరు కలుపుకోవచ్చు. ఒకటి, రెండు, మూడు అనే కాదు. దాన్ని డెవలప్ చేసుకోవటానికి డిస్కస్ చేసుకోవచ్చు. మేడమ్ బ్లావెట్స్కీ అందజేసినటువంటి ఋషి ప్రణాళికను అర్థం చేసుకోవచ్చు. లేకపోతే కుండలినీ సాధన, శ్వాస సాధన, సోహం సాధన!

నిన్న మనం చెప్పుకున్నటువంటి ఏడు చక్రాలు కూడా, 24 గంటలలో,
మూలాధారంలో 600 సార్లు,
తరవాత ఉన్న 3 చక్రాలలో 6000 సార్లు చొప్పున,
ఆ పైన ఉన్న రెండు చక్రాలలో వెయ్యి, వెయ్యి సార్లు
21,600 సార్లు శ్వాస ఎలా వెళ్తోందో గమనించుకొనేటటువంటి గ్రూపుని మీరు తయారు చేసుకోవచ్చు, బాధ్యత.

సకల దేవతా అనుగ్రహ ప్రదాయక
**శ్రీరామకృష్ణ పరమహంస**

శిష్యసముదాయ కర్మ విచ్ఛినకర్త్రి
**శారదామాత**



**ఇదీ కాదు, మాకు ఇవంతా అక్కర్లేదు, దేవతా శక్తుల్ని ఆరాధించేస్తాం!,**

**రామకృష్ణ పరమహంస సాధన!**

ప్రకృతిలో ఉన్నటువంటి అనేక దేవతా శక్తులు ఉన్నాయి. ఆ దేవతా శక్తులలో 24 దేవతా శక్తుల్ని గాయత్రీపరంగా అందజేశారు గురుదేవులు (పండిత శ్రీరామశర్మ ఆచార్య). ఎంచేతంటే అనేక రూపాలు పెడితే కన్‌ఫ్యూజవుతామని.

గాయత్రికి అనేక రూపాలు. అదే ఎలక్ట్రిసిటీ ఫ్రిజ్‌గాను పనిచేస్తుంది, టి.వీ. గాను పనిచేస్తుంది. టి.వీ. బాక్సు రూపం వేరు, ఫ్రిజ్ బాక్సు రూపం వేరు. కాని గురుదేవులు ఏం చేశారు, గాయత్రీగానే ఉంచారు ఆ రూపాన్ని. పెద్దగా మార్చలేదు. కొంచెం కొంచెం ఆయుధాల్ని మార్చారు. ఆ 24 శక్తుల్ని మీరు చూసుకుని, ఆ ఆయుధాలే దేవతా శక్తుల యొక్క ప్రతీకలు అని చెప్పాను. రామకృష్ణ పరమహంస సాధన అది. దేవతా శక్తుల్ని ఆయన భూమి మీదకి దింపివేశారు. They are available (అవి మనకు అందుబాటులో ఉన్నాయి).

ప్రైమ్ మినిస్టరు వాళ్ళ దగ్గరకి ఢిల్లీకి వెళ్ళి అపాయింట్‌మెంటు తీసుకోవాలి అంటే చాలా కష్టం. కాని మీ ఊరికి వస్తే, మీ ఊరి ఎమ్మెల్యే కాస్త చెప్తే చాలు. కలుసుకోవచ్చు. పెద్ద కష్టం ఏం కాదు. అలాగే ఓవర్‌మైండ్ లెవెల్‌లో ఎక్కడో ఉన్నటువంటి ఆ దేవతా శక్తుల్ని మనం డైరెక్టుగా పట్టుకోలేము. కాని ఆ దేవతాశక్తుల్ని రామకృష్ణ పరమహంసగా, ఆ తరవాత అరవిందో రూపంలో, ఓవర్‌మైండ్ రూపంలో అన్ని దేవతాశక్తుల్ని క్రిందకి దింపినా, ఆ 24 దేవతాశక్తుల యొక్క స్వరూపాన్ని మీరు స్పష్టంగా అవగాహన చేసుకొంటూ, ఆ దేవతాశక్తి స్వరూపాలను మీరు ప్రపంచానికి వీలుగా మలచగలిగేటటువంటి సాధనలు చెయ్యవచ్చు. మీ కోసం కాదు, మీ కోరికలు తీర్చుకోవడం కోసం కాదు ఇవంతా చేయడం. గురువులు ఎలాగు చేశారో, అలాగ మీకు నచ్చినటువంటి ఆ దేవతా స్వరూపము. ప్రారబ్ధ పరివర్తన కాని, అరిష్టముల నివారణ కాని, రకరకాలైన దేవతా శక్తులు మీ చుట్టూరా ఉన్నాయి కదా, గాయత్రీ చిత్రావళిలో. అది రామకృష్ణ పరమహంస సాధన.

ఏ దేవతాశక్తినైనా మీరు క్రిందకి దింపుకోవచ్చు. రామకృష్ణ పరమహంస ఒక దేవతని మాత్రమే డైరెక్టుగా ముందు దింపాడు, కాళికాదేవిని. దింపేసిన తరవాత మిగతా అన్ని దేవతలను రెండున్నర రోజులు, మూడు రోజులలో లాక్కొచ్చేశాడు. మీకు అంత టైమ్ కూడా పట్టదు.

ఎందుకు పట్టదు అంటే, మనం రామకృష్ణ పరమహంస కంటే గొప్ప సాధకులం అని కాదు. ఐన్‌స్టీన్‌కి చాలా కాలం పట్టింది తన థీరి చెప్పటానికి, $E = MC^2$ అని. ఈవాడు రెండు నిమిషాల్లో ఆ క్లాస్ తీసుకుంటాం మేము. ఆ తరవాత క్లాసులో ఉన్నటువంటి ప్రతీ స్టూడెంటూ $E = MC^2$ అని చెప్పేస్తాడు. Mass Energy Equivalence. అంటే మేం ఐన్‌స్టీన్ కంటే గొప్పవాళ్ళం అనా?

ఆ శక్తులు క్రిందకి దిగి ఉన్నాయి. మీరు ఉపయోగించుకోండి వాటిని. అదొక సాధన. మీ ఇంట్రస్టు బట్టి నిర్ణయించుకోండి. మీ యొక్క సామర్థ్యాన్ని బట్టి నిర్ణయించుకోండి, ఏం చెయ్యాలి అన్నది.

*చంద్ర, సూర్య అగ్ని తత్వ ప్రచోదనా*
*సిద్ధ దత్తస్వరూపమైన*
**షిర్డీ - సత్య - ప్రేమసాయి**



**ఇది కాదు. శిరిడీసాయి, సత్యసాయి. అగ్నివిద్య!**

అగ్ని యొక్క, యజ్ఞవిద్య యొక్క ప్రాముఖ్యత మనకందరికీ తెలుసు. అగ్నినే పురోహితుడు అని చెప్పుకొన్నాం మనం. ఆ అగ్ని ఏమిటంటే మన బుద్ధి. ఆ బుద్ధిని మార్చేటటువంటి ప్రక్రియ. అంటే ఏం చేస్తాం మనం? అగ్ని దగ్గరే మనం ఉపాసన చేస్తాం, అగ్ని దగ్గరే కూర్చుంటాం, ధుని దగ్గరే కూర్చుంటాం.



పరివ్రాజకుల ప్రత్యేక సంచిక - 3

ఆ ధుని దగ్గరే మీరు కూర్చోవక్కర్లే. మనస్సెక్కడుంటే మీరు అక్కడున్నట్లే. అంచేత ఆ అగ్ని యొక్క లక్షణాలను మనలో మనం పుణికిపుచ్చుకుంటే నిష్ఠ, సబూరి - ఓర్పు, సహనము. ఇంకా సింపులుగా చెప్పుకోవాలంటే Nature is always right, ప్రకృతి నన్ను ఎక్కడ ఉంచుతుందో నేను అక్కడే ఉంటాను. నేను అక్కడ ఉన్నాను గనక, అక్కడ నేను ఏం చేయగలుగుతే అది చేస్తాను. వాళ్ళు ఇంకేం ప్లాన్ చేసుకోరు షిర్డీసాయి, సత్యసాయి వాళ్ళు. ఆ క్షణంలో ఏమి చేయగలరో వాళ్ళకున్న కెపాసిటీస్‌ని బట్టి, దాన్ని బట్టి వాళ్ళు చేసుకొంటూవుంటారు. Nature is always right.

కాని ఏ నేచరు, అగ్ని యొక్క నేచరు (స్వభావం). అంటే అగ్ని యొక్క నేచర్‌లో మొట్టమొదట మనం చెప్పుకున్నాం,

**ఇచ్చేయటమే, దానం చేసేయడమే.**

**ఎవరైనా తన దగ్గరకొస్తే, తన లాగ మార్చేసేయటమే.**

**ఎప్పుడూ కూడా విపరీతమైనటువంటి పరిస్థితులు ఉన్నాగూడా శిరస్సును పైకెట్టుకొని నించోవటమే.**

జీవితము యొక్క క్షణభంగురత్వము గుర్తుంచుకొని, పనికిరానటువంటి కోరికలు మనలో పెంపొందుతూ ఉంటే కూడా నేను అగ్ని విద్యా ఉపాసకుడిని అంటే కుదరదు. క్షణభంగురం అని తెలిశాక ఇంక దాని వెంపర్లాట ఎందుకు అనేటటువంటి మానసికస్థితిని డెవలప్ చేసే సమూహాన్ని మీరు డెవలప్ చేసుకోవచ్చు.

ఈ షిర్డీసాయి, సత్యసాయి ఏం చెప్తున్నారు అని చాలా మంది ప్రశ్న వేస్తారు. అసలు వాళ్ళు ఏదైనా చెప్తే కదా! వాళ్ళు చెప్పదలుచుకొన్నదేమిటంటే, ఈ ప్రపంచమంతా క్షణభంగురం అని. ఇంక వాళ్ళు చెప్పేదేముంది?

నువు భజన చేసుకుంటావా, ఎందుకు భజన? కోరికలు తీరటానికే కదా!

అందుకే షిర్డీసాయి, వెంకయ్యస్వామి వీళ్ళందరూ కూడా మొత్తుకొనేది ఏమిటీ అంటే, ***మేము ఏది ఇవ్వాలని వచ్చామో, అది మీరు తీసుకోవటం లేదు.***

***ఏమిటి వాళ్ళు ఇవ్వాలని వచ్చింది!***

క్షణభంగురం అయినటువంటి ఈ జీవితంలో మీరు దేనికీ పాటు పడక్కర్లేదు. మీకు కావలసినటువంటి ఆ సింపులు థింగ్సు ప్రకృతి ముందే రెడీ చేసి ఉంచింది.

*పిల్లవాడు పుట్టగానే వాడికి ఆహారం తల్లి పాల ద్వారా రెడీగా ఉంది అక్కడ.*

మీకు ఆ మాత్రం కామన్‌సెన్సు ఉంటే నిత్యజీవితంలో మీకు అవసరమైనటువంటిది, మీకు కావలసినటువంటిది మాత్రమే, మీరు కోరుకునేటటువంటివి అన్నీ కాదు. మీకు కావలసినదేమిటీ అంటే శరీరం నిలవాలి. దానికి కావలసినటువంటి ఆహారం గ్యారంటీగా మీకు లభిస్తుంది. ***నేను ఇదే తినాలి అంటే మాత్రం గ్యారంటీ లేదు.*** ప్రకృతి అది ఇస్తుంది అని గ్యారంటీ ఇవ్వటం లేదు. షిర్డీసాయి యొక్క, సత్యసాయి యొక్క, దత్తప్రభువు యొక్క కాన్సెప్ట్! దీన్ని మీరు ఆచరణలో చేస్తూ, దీన్ని ఆచరించేటటువంటి సమూహాన్ని డెవలప్ చేయవచ్చు.



**ఋషి ప్రజ్ఞా ఆలోక విస్తారక**
**యోగి అరవిందులు**

**మాతృసత్తా అనుగ్రహాభిషేక మాతృమూర్తి**
**శ్రీమాతా మిర్రా**

**ఇదంతా కాకుండా అరవిందో**

నూతన యుగము రాబోవుచున్నది! ఏమిటీ అ నూతన యుగము?

మెల్లిమెల్లిగా మనిషి మనసు యొక్క ప్రాముఖ్యతను ఈనాడు తెలుసుకొంటున్నాడు, సైకోసమాటిక్ మెడిసిను అని, మనసు మారితే యుగము మారుతుందని గురుదేవులు చెప్తున్నదీ, ఇదంతా కాకుండా, అమెరికాలో ప్రింటవుతోన్న పుస్తకాలు చూస్తే, మైండ్ అండ్ ఇట్స్ పవర్ అనే హెడ్డింగ్, రకరకాల హెడ్డింగ్స్‌తో ఏ పుస్తకం అచ్చువేసినా, అచ్చువేసిన రెండవరోజు కొన్ని లక్షల కాపీలు అమ్ముడవుతోందది. రెండవరోజే. All million sold.

**కారణం ఏమిటీ?**

మనస్సు యొక్క లక్షణాలలో,
It is a bad master, but a good servant.

మనస్సుని మనం మన యొక్క అధికారంగా చేసుకొంటే, అంటే మనస్సు యొక్క కంట్రోల్‌లోకి మనం వెళ్ళిపోతే, నాశనం అయిపోతాం. మనస్సుని మనం కంట్రోల్‌లో ఉంచుకొంటే, ఏదైనా మేజిక్కులు చెయ్యొచ్చు అని చెప్పటమే కాకుండా అరవిందో, మనస్సు యొక్క ఒక విశేషమైనటువంటి ధరాతలానికి వెళ్ళాడు.

దానికి **సూపర్‌మైండ్** అని పేరు పెట్టాడు.

ఇంకో పేరు పెట్టటం చేతకాక. ఇప్పుడున్నటువంటి ఏ పేర్లు కూడా అ మనస్సు యొక్క స్థాయిని చెప్పలేవు. దాన్ని **ఇంట్యూటివ్ మైండ్** అనుకోండి, **ఓవర్‌మైండ్** అనుకోండి, **సూపర్‌మైండ్** అనుకోండి, రకరకాలైనటువంటి పేర్లతో ఆ విశేషమైనటువంటి మానసిక స్థితులను వివరించి చెప్పాడు. ఆ మానసిక స్థితులను పట్టుకునేటటువంటిది, చాలా అద్భుతమైనటువంటి, ప్రస్తుతం మానవాళికి కావలసినటువంటి విజ్ఞానము. అది ఎవడూ పట్టుకోవడం లేదు. ఆ విశేషమైనటువంటి రీసెర్చి, ప్రక్రియ అంటే మనస్సుని మనస్సుని ఏడు భాగాలుగా మార్చి, దాన్ని మళ్ళా రెండు భాగాలుగా ముందు మారుస్తాడు. ఒకటేమిటీ అంటే **కాంక్రీటు మైండ్**. దాన్నే **సరూపా మనస్సు** అని మనం చెప్పుకొంటున్నాం. మనం ఇచ్చుకొన్నటువంటి పేరు అది. స్టాండర్డ్ పేరు కాదు. మిగిలిపోతే రేపు ఆ పేరే మిగిలిపోవచ్చు.





ఇంకోటేమిటి మనస్సుకున్నది, **అరూపా మనస్సు**

అంటే మనస్సు,

**రూపముతోనూ ఆలోచించుకోగలదు,**

**రూపరహితమైనటువంటి పరిస్థితులతోనూ ఆలోచించుకోగలదు.**

ఇరవై, ముప్పై, ఎరుపు, నలుపు, ఇంత బరువుంది - ఇవేంటి, **రూపము.**
ప్రేమ, దయ, కరుణ - వీటికి రూపాలేమున్నాయి? వీటి గురించి **ఆలోచించగలదు.**

రూపరహితమైనటువంటి వాటి దాని గురించి ఆలోచించగలదు, రూపసహితమైనటువంటి వాటి దాని గురించి ఆలోచించుకోగలదు.

వీటిని మళ్ళా ఏడు భాగాలుగా మనం చేసుకోవాల్సి వస్తుంది.

రూపములో మూడు భాగాలు,
రూపరహితమైనటువంటిలో నాలుగు భాగాలు.

ఈ 4+3 = 7 మానసిక స్థితులని అరవిందో అందించాడు మానవాళికి.
ఈ మనస్సు యొక్క విశ్లేషణ! మనస్సు యొక్క ఏడుతలాలు ఉపయోగించుకోవచ్చు.

**ఋతుంభర ప్రజ్ఞ అవతరణకారక**
**శ్రీరామశర్మ ఆచార్య**

**మూర్తీభవించిన సజలశ్రద్ధా స్వరూపిణీ**
**మాతా భగవతీదేవి**



ఆ ఏడు తలాలని ఉపయోగించుకొని యజ్ఞవిద్యకి ఒక నూతన రూపకల్పన శ్రీరామశర్మ ఆచార్యగారు చేశారు. గురుదేవులు! మనం చేసేటటువంటి యజ్ఞము, ఇతరులు చేసేటటువంటి యజ్ఞానికి తేడా ఉంది. కాని ఆ తేడా అర్థం చేయాలి అంటే ఈ ఏడు రకాలైనటువంటి బాధ్యతలలో పరివ్రాజకుల మైనటువంటి మనకు ఈ ఏడూ తెలియాలి. ఈ ఏడింటి గురించి కొంచెం, కొంచెం అయినా తెలియాలి మనకి.

*కొంచెం కొంచెం అయినా తెలుసుకొన్న తరవాత ఏదో ఒక దాని మీద మీరు విశేషమైనటువంటి కేంద్రీకరణ చేయాలి. అన్నీ మేమే చేసేస్తామంటే కుదరదు. చాలా స్పష్టమైనటువంటి రూపకల్పన చేసుకొని ఇంక ఇవాళ నుంచి నేనిది చేస్తాను, ఈ పరివ్రాజకా శిబిరం అయిపోయేసరికి మీరు కాగితాలు మీద వ్రాసి ఇచ్చేయాలి, వీటిని మేము డెవలప్ చేసుకొంటాం అని. ఈ డెవలప్ చేసుకున్న తరవాత బాధ్యత స్వీకరించటం.*

*"మాష్టారూ, మీరు చెప్తే చేస్తాం!"*

నేను చెప్తేనే భోంచేస్తున్నారా?

నేను చెప్తేనే సినిమాకి వెళ్తున్నారా?

నేను చెప్తేనే మీ పిల్లలకి వస్తువులు కొంటున్నారా ఏమిటి?

అలాగే ఈ బాధ్యతలు మీ అంతట మీరు స్వీకరించాలి.

### బాధ్యతలు స్వీకరించటం అంటే ఏమిటి?

హాబీస్ ఉంటాయి చాలామందికి. ఎంతెంత డబ్బు ఖర్చు పెట్టేస్తారో ఆ హాబీ మీద వాళ్ళు. స్టాంపు కలెక్షను ఉంది, ఎక్కడో పిచ్చి స్టాంపు ఉంటుంది, మన దృష్టిలో. వాళ్ళ దృష్టిలో ఆ పిచ్చి స్టాంపు చాలా వాల్యూ. ఏమిటంటే, ప్రింటింగ్ మిస్టేక్ అయిందట ఆ స్టాంపు మీద. కొట్టవలసిన చోట కొట్టకుండా, డబుల్ అయిపోయింది. పావలా ఆ స్టాంపు ఖరీదు, ఇరవై వేల రూపాయలు పెట్టి కొంటాడు వాడు. కొనేసి దాన్నక్కడ కలెక్ట్ చేసి అందరికీ చూపిస్తాడు.

<u>దానికి ఇరవై వేల రూపాయలు ఖర్చు పెట్టగలిగిన వాడు ఒక మంచి</u>

<u>పని చేయటానికి ఓ నయాపైసా ఖర్చు పెట్టలేడు.</u>

### అంచేత ఈ ఖర్చు పెట్టటం అనేది దేని మీద ఆధారపడి ఉంటుంది?

మీరు దేని మీద ఇంట్రస్ట్ చూపిస్తున్నారు!

అంచేత, ఇంజనీరింగ్ కాలేజీలో వాటిల్లో వాళ్ళ పిల్లల్ని జేరుస్తూవుంటారు పేరెంట్సు. జేర్చేక నా దగ్గరకి వచ్చి ఎనభై రూపాయల పుస్తకం ఒకటి ఎవరి దగ్గరయినా ఇప్పించండి అంటారు.

<u>నలభై వేలేమో నువ్వు డొనేషను కట్టేవాయే! నలభై వేలు డొనేషను</u>

<u>కట్టావు, ఎనభై రూపాయల పుస్తకం మాత్రం కొనవు.</u>

**మీ హాబీ అలాంటి హాబీయేనా? కబుర్లు చెప్పే హాబీయేనా చూసుకోండి. అంచేత అలాంటి హాబీ అయితే ఎక్కడా ఎదగరు మీరు.**

కాని నిజంగా హాబీ అయితే, పావలా స్టాంపుకి ఇరవై వేల రూపాయలు ఖర్చు పెట్టగలిగే దమ్మున్నటువంటి హాబీ అయితే, ఉన్నైరు అలాంటి వ్యక్తులు హాబీల్లో, ఖచ్చితంగా మీరు చాలా ఉన్నతమైనటువంటి స్థితికి ఎదుగుతారు.

ఎంచేతంటే అది బాధ్యత అవదు ఇంక అది. ఏమవుతుందది, మీకదే ఆనందం. అసలు ఎప్పుడైనా, అదే వెంపర్లాట. మీరు ఉద్యోగాలు చేసుకొంటోన్నా, మీ పనులు చేసుకొంటోన్నా మనస్సు ఎక్కడుంటుంది? మీరు స్వీకరించినటువంటి బాధ్యత మీద ఉంచుకొంటారు.

### ఇంతేనా ఉన్నాయి, ఇప్పుడు మనం చెప్పుకొంటోన్నటు వంటివేనా?

ఇంకా చాలా ఉన్నాయి.





జ్యోతిర్విద్య ఒకటుంది,

హోమియోపతి ఒకటుంది,

ఆయుర్వేద వైద్యవిధానం ఒకటుంది.

ఇవన్నీ గూడా మనం స్వంతంగా స్వీకరించుకొని, మనంతట మనం చేసుకొని, ఎప్పుడు టైము దొరికితే మీరు విశేషముగా నిర్ణయించు కొన్నటువంటి దాని మీద మీరు స్వంతంగా నిర్ణయించుకొని ప్లాన్డ్‌గా ముందుకెళ్ళాలి. అంచేత ఈ ప్లాన్డ్‌గా ముందుకు వెళ్ళేటటువంటి విషయాన్ని మీరు మూడు రకాలుగా డీటైల్డుగా వ్రాసుకోండి. ముందు లక్ష్యం!

**జ్యోతిర్విద్య పూర్తిగా నేర్చుకొంటాను.**

**ఆయుర్వేదం పూర్తిగా నేర్చుకొంటాను.**

**రామకృష్ణ పరమహంస యొక్క సాధనారహస్యాలు పూర్తిగా నేర్చుకొంటాను.**

అనుకుందాం, ఇలా మూడూ హెడ్డింగు పెట్టుకొన్నాం. ఇంక

**ఆయుర్వేదం యొక్క ఫండమెంటల్సు ఏమిటి?**

**జ్యోతిర్విద్య యొక్క ఫండమెంటల్సు ఏమిటి?**

**రామకృష్ణ పరమహంస తన జీవితంలో సాధన ఎలా మొదలెట్టాడు?**

పట్టుకోవాలి మీరు. ఇంక ఫండమెంటల్సు వచ్చేస్తే, ఎ బి సి డీ లు వచ్చేస్తే ఇంక మీరే అల్లుకుపోతారు. అదే మిగతా అన్ని లక్ష్యాలకి కూడా. ఈ పాయింటు అర్థం చేసుకోండి, బాధ్యతలు స్వీకరించటం అంటే, స్వీకరించేశారు, యజ్ఞవిద్య నేర్చుకొని ప్రపంచానికి అందజేయాలనుంది మాష్టారు!

### యజ్ఞవిద్య అంటే ఏం చెప్పాం?

**మూడు ఫండమెంటల్సు చెప్పాన్నేను.**

**దేవపూజనం,**

**సంగతీకరణము,**

**దానము.**

### ఇందులో మీరు ఇమ్మీడియేట్‌గా ఆచరణలో పెట్టగలిగేది ఏమిటి?

దానము. <u>ముందు మీ దగ్గర ఉన్నది ఇవ్వటం నేర్చుకోండి. లేకపోతే యజ్ఞవిద్య మీకు రాదు.</u>

ఏది? పాచిపోయినది, రాత్రి ఫ్రిజ్‌లో పెట్టినది, ప్రొద్దున్న పూట వాడికిస్తాం. రాత్రే మనం తినేశాక మిగిలిపోతే ఒక్కసారి బయటకి దాన్ని తీసుకొచ్చి ఇస్తే, తిన్న వాడికి ఇంకా ఒక మంచి ఫుడ్ అందజేశాం కదా. ఆ పని చేయం. అంచేత, దానం చేయటంలో గూడా మీకు, మీ మనస్సు అక్కడ ప్రతిబింబిస్తుంది.

ఆ మనస్సు వల్లే ఈనాడు మన పరిస్థితి ఎలా ఏర్పడివుంది, మార్కెట్టుకెళ్తారు, ఫ్రెష్ కూరలు తీసుకొస్తారు, ఫ్రిజ్‌లో పడేస్తారు. ఫ్రిజ్‌లో క్రిందటి వారం తెచ్చినటువంటి కూర ఎండిపోతూవుంటుంది. అంచేత ఏం చేస్తాడు, ఈ ఫ్రెష్ కూరలు ప్రక్కన పెడతాడు, ఎండిపోయిన కూర ముందు వండుతాడు.

చివరకి ఏమిటి వాడి కర్మ, *ఫ్రెష్ కూరలు తెచ్చినా రోజా ఎండిపోయినటువంటి కూరలే తింటాడు.*

దానము! అంచేత మీ దగ్గర దానమయ గుణం ఉంటే మొట్టమొదట మీరు ఏం చేయాలి, మీ దగ్గర ఎండిపోతోంది అనిపించక ముందే దాన్ని దానం చేసేస్తే, మీరు తెచ్చినటువంటి ఫ్రెష్ కూరలు మీరు తింటారు. లేకపోతే **చెత్త బాక్సు**లోకి వెళ్ళిపోతూఉంటాయి. అంచేత మొట్టమొదట ఈ మూడు ఫండమెంటల్సు లో దానము నేర్చుకోండి.

**దానం తరవాత నేర్చుకోవాల్సింది, కలిసి మెలిసి పనిచేయటం, సంగతీకరణము.**

సంగతీకరణం వచ్చాక దేవతా శక్తుల్ని పిలవండి, అవి వస్తాయి తప్ప, ముందు మేం దేవతల్ని ఆరాధిస్తాం అంటే రావు అవి. ఈ రెండు లక్షణాలు ఉండాలి, వీడు ఇవ్వగలడు అనేది తెలుసుకొంటేనే ముందు దేవతలు మీ దగ్గరకి వస్తారు. *లేకపోతే వాళ్ళకి అనుమానం.*

గవర్నమెంటు అయినా మీకు ఏదైనా శాంక్షను చేయాలి అంటే మొత్తం హోల్ బడ్జెట్ శాంక్షను చేయదు ముందు. ముందు ఒక పార్టు చేస్తారు. అది ఖర్చు పెట్టాక, అంతే కదా. ఇక్కడా అంతే ప్రకృతిలో గూడా. మీకు ఉన్నటువంటి శక్తులను దానం చేయటం నేర్చుకోండి. దానం చేశాక సంగతీకరణం చేయటం నేర్చుకోండి.

*సంగతీకరణం చేసిన తరవాత ఆటోమాటిక్‌గా దేవతా శక్తులు మీ దగ్గరకి వచ్చి అడుగుతాయి,*

*మీరు నన్ను ఉపయోగించుకోండి, మీరు నన్ను ఉపయోగించుకోండి అని.*

అంచేత, బాధ్యతల్ని ఎలా స్వీకరించాలి! ఇంట్రస్టు ఉన్నవాటిని మాత్రమే ఎన్నుకోండి అది, చాలా ముఖ్యం. దీన్ని కనక మనం మనసులో ఉంచుకొని,

**దేనినయినా మీరు తీసుకొన్న తరవాత ఇంక మార్చుకోకండి.**

ఇంక అవి అలా వస్తూనే ఉంటాయి, దీని కంటే మంచివి, దీని కంటే మంచివి, మనకి అవి అలా కనిపిస్తూనే ఉంటాయి.

మనస్సుని మార్చుకోకుండా, పరివ్రాజకా శిబిరంలోనే మీరు మీ మనస్సులో నిర్ణయం చేసుకుని, ఖచ్చితంగా మేము ఈ కార్యక్రమాలను మొదలెడతాము, ఫండమెంటల్స్ దగ్గర్నుంచి మొదలెడతాము అన్నది నేర్చుకుంటూ, చేసుకుంటే, తరవాత మళ్ళా టైము కూడా పెట్టుకొండి. 5 నెలలు, 6 నెలల లోపల మీరు ఒక స్థాయికి వచ్చేయాలి.

**మీరు, ఎప్పుడో పదేళ్ళకి వస్తామంటే మాకేం లాభం, గురువులకేం లాభం?**

అంచేత కాలాన్ని, లక్ష్యాన్ని నిర్ణయించుకోండి.





# సమయదానము, అంశదానము

రోజుకు 4 గంటలు సమయదానము,
నెలకు కనీసము రూ. 200/- అంశదానము.

**ఈ పరివ్రాజకా శిబిరంలో ముఖ్యంగా మనం గుర్తుంచుకోవలసింది,**
**మన కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ సంబంధమైన బాధ్యతలు తప్ప,**
**మిగతావంతా కూడా దీనికే మనం వినియోగించాలి.**
**ఎక్కడ నుంచో అక్కడ నుంచి కనీసం రోజుకి ఒక 4 గంటలు మనం ఈ**
**పరివ్రాజకా కార్యక్రమాలకి వినియోగించటం మస్ట్ (తప్పనిసరి).**
**అలాగే మన సంపాదనలో మాగ్జిమమ్ ఎమౌంట్ దీనికి**
**ఏదో విధంగా ఖర్చుపెట్టటానికి ప్రయత్నం చేయాలి.**
**మాగ్జిమమ్ ఎమౌంట్, మినిమమ్ కాదు.**
**రూపాయి రోజుకి, రోజుకి పావలా కాదు.**
*ఆ మానసిక స్థితి. తన, మన, ధన.*

గురుదేవులు (శ్రీరామశర్మ ఆచార్య) చెప్పారు. *"నేను అంత గొప్పవాడిని ఎందుకు అయ్యాను అంటే నా సర్వస్వము మా గురుదేవులకి (దాదా గురుదేవులు) అర్పించాను".* *సర్వస్వము అర్పించమని చెప్పటంలే ఇక్కడ. ఏమని చెప్తున్నాము,*

మహాకాలుడు కొన్ని విశేషమైనటువంటి కారణాల వల్ల, మిమ్మల్ని ఒక కుటుంబంలో పుట్టించాడు. ఒక కుటుంబంలో ఫలానా వాళ్ళకి పిల్లలుగా పుట్టటం వలన ఉండేటటువంటి సంబంధ, బాంధవ్యాలు మీకు ఉంటాయి. దాన్ని మీరు ఖచ్చితంగా పాటించవలసినదే. అది మహాకాలుడి యొక్క ఆజ్ఞ. అంతేగాకుండా దేశ, కాల పరిస్థితులలో, సమాజం యొక్క పరిస్థితుల్లో మీకు కొన్ని ఉద్యోగ ధర్మాలు ఉన్నాయి. ఆ ఉద్యోగ ధర్మాల నుంచి వచ్చేటటువంటి కొన్ని మిగతా ఫ్రెండ్‌షిప్స్‌వల్ల గాని, దానివల్ల గాని మీరు నిర్వర్తించవలసినటువంటి బాధ్యతలు ఉంటాయి.

- **ఈ బాధ్యతలు అన్నిటిని పాటించుకొంటూ ఖచ్చితంగా 4 గంటల కాలాన్ని మీరు ప్రక్కన పెట్టగలగాలి.**
- **కనీసం రెండు మూడు వందల రూపాయలు మీరు ప్రక్కన పెట్టగలగాలి.**

*అప్పుడుకాని పరివ్రాజక వృత్తికి రూపకల్పనేం రాదు. మిమ్మల్ని మీరు మోసగించుకోవటం, గురువులని మోసగించడం అవుతుంది అంతే అది. చేతకాదు అంటే చేతకాదు అంతే అది. చేతొచ్చును అంటే చేతొస్తుంది. ఇది మాత్రము మీరు ఖచ్చితంగా నిర్వర్తించుకుంటూ,*

### దాన్ని ఎలా ఉపయోగించు కోవాలి, 4 గంటల కాలము, ధనము?

దీన్ని ఉపయోగించుకోవటానికి మూడు విశేషమైనటువంటి లక్ష్యాలు గురుదేవులు యజ్ఞవిద్యలోనే మనకు అందించారు. ఆ లక్ష్యాలుకంటే పెద్ద లక్ష్యం ఈ యుగంలో, ఈ క్షణంలో మీరు చేయవలసినటువంటి పని లేదు.

**మొట్టమొదటిది సద్బుద్ధి ప్రవర్ధనార్థము.**

ఎంచేతంటే, సద్బుద్ధి లేకుండా మీరు ఏమి చేసినా కూడా అదేం పెద్దగా ఉపయోగపడదు. రెండవది,

**వాతావరణ కాలుష్య నివారణార్థం.**

ఇవి రెండూ జరుగుతే, మూడవదయినది దానంతట అదే జరిగిపోతుంది.

**విశ్వ కళ్యాణార్థం.**

ఎంచేతంటే వాతావరణం కలుషితమైవుంటే మీరు ఎంత పని చేపట్టినా ఆ పనికి విలువ ఉండదు. సద్బుద్ధి లేకుండా ఏ పని చేసినా మిగతా పనులు జరగవు. అంచేత స్వాధ్యాయము. స్వాధ్యాయానికి మించి 4 గంటల టైములో మీరు ఇంకొక పనికి వినియోగించాల్సినటువంటి పని లేదు.

మొదటి సంవత్సరము పరివ్రాజకులుగా 4 గంటల కాలంలో కనీసం 3 గంటల కాలము మీరు ఖచ్చితంగా గడియారం పెట్టుకొని స్వాధ్యాయానికి వినియోగించాల్సిందే.

### స్వాధ్యాయము అంటే ఏమిటి?

సద్బుద్ధి ప్రవర్ధనార్థము. సద్బుద్ధి ఎక్కడ నుండి వస్తుంది మనకు, అసలు ఏమి చేయాలో ఎలా తెలుస్తుంది?

**మహామనుష్యులు, మహాత్ములు ఆలోచించినటువంటి విధానము నుండి.**

మహాత్ములు అందరూ ఆలోచించిన విధానం ఇప్పుడు మనం కూర్చొని చదువుకోవటానికి టైము లేదు. అంత కాలమూ లేదు. అంత విశేషమైనటువంటి సామర్థ్యమూ మన దగ్గర లేదు. కాని గురుపరంపర మన వద్ద ఉన్నది. గురుపరంపర చాలా స్పష్టంగా మీరు ఏమి చేయాలో చెప్పింది. ఆ స్వాధ్యాయం చేసుకోండి. ఆ పుస్తకాలు చదవండి మీరు. ఇంకొకళ్ళ నడిగి కాదు. ఆ పుస్తకాలు మీ దగ్గర ఉండాలి. అందుకు రెండు, మూడు వందల రూపాయలు నెలకు మీరు ఖర్చుపెట్టాలి అని చెప్పేది.

మీ పిల్లవాడిని వాడిని ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పించాలి అంటే నలభై వేలు ఎక్కడ నుండి వచ్చేస్తున్నాయి? కూతురికి కట్నం ఇవ్వాలి అంటే లక్షలు ఎక్కడ నుండి వస్తున్నాయి?
**అదే విధంగా ఇది కూడా. మీరు పరివ్రాజకులుగా మారాలి అంటే తప్పదు అది.**

ఆ గురువుకి సంబంధించినటువంటి పుస్తకాలు కొనుక్కుని, ఆ పుస్తకాలలో స్వాధ్యాయం మీరు చేసుకోండి. స్వ + అధ్యాయము అంటే, మిమ్మల్ని మీరు అధ్యయనం చేసుకోండి.





### ఏవిధంగా అధ్యయనం చేసుకోవాలి?

### గురువు చెప్పినటువంటి, గురువులు చెప్పినటువంటి ఆ పనులలో మీరు ఏ పనులు చేయగలరు?

అన్నీ మనం, అన్నీ చేయలేం. బ్రాడ్ స్పెక్ట్రమ్‌గా, పూర్తి వివరణతో చదువుకోవటానికి ప్రయత్నం చేయండి. చదువుకొన్న తరవాత మీ సామర్థ్యాన్ని అంచనా వేసుకొని మీరు ఏ విధమైనటువంటి కార్యక్రమాలు చేపట్టగలరో ఆ కార్యక్రమాలకి కావలసినటువంటి పునాదులు వేసుకోండి.

మొదటి స్టెప్ నుంచి లాస్ట్ స్టెప్‌కి వెళ్ళటమే ఎప్పుడూ. ఫస్ట్ పేజీ నుండి లాస్ట్ స్టెప్‌కి వెళ్ళడమే. పుస్తకాలు చదవటం కూడా మొదటి అక్షరం నుంచి చివరి అక్షరం వరకూ చదవటమే. ఈ విధమైనటువంటి అవగాహనను స్వాధ్యాయంలో గనుక మనం చేసుకొంటూ ఉంటే, గురుదేవుల యొక్క జీవిత చరిత్రను అందుకే అనుసరణీయము అంటాం మనం.

రోజుకి 80 పేజీలు చదివేవాడ్ని అనే వారు ఆయన, స్వాధ్యాయం.

ఆయనలాగా రోజుకి మనం ఎనభై పేజీలు చదవలేక పోయినా కనీసం రోజుకి తగు పరిమాణంలో, 3 గంటల పాటు కనీసము నేను చదువుకుంటాను, 3 గంటల కంటే తక్కువ చదివితే మీరు చదవరు.

* ఒకే సెట్టింగులో చదవటం అలవాటు చేసుకోండి.
* 3 గంటల పాటు కూర్చొని చదవటం అలవాటు చేసుకోండి.
* నడుము నిటారుగా పెట్టుకొని కూర్చుని చదవటం అలవాటు చేసుకోండి.
* చదివింది గుర్తుంచుకోవటం అలవాటు చేసుకోండి.

చదివే దానికి విధానాలు ఉన్నాయి. మీరు ఎదగాలి, మేం కూడా ఆ మహాపురుషుల శ్రేణిలో, ఆ మహాపురుషులకు తగినటువంటి శిష్యులుగా మేం మారాలి అంటే ఈ కండిషన్స్ మీరు పాటించవలసినదే. దాంట్లో నేను తగ్గించగలిగేది ఏమీ లేదు. పెంచగలిగేదే ఏదైనా ఉంది.

**గురువుగారు ఎప్పుడూ చెప్తూవుండేవారు కదా, మీరు సాధన చేయదల్చుకుంటే రోజుకి 24 గంటలు చేసుకోండి, తర్వాత మిగులుతే ఎక్స్‌ట్రా చేసుకోండి అనేవారు. అంత కంటే తక్కువ మీరు సాధకులు కానే కాదు.** All the 24 hours **సాధనాత్మకమైనటువంటి మూడ్‌లోనే ఉండాలి.**

స్వాధ్యాయానికి వేరుగా కాలము కేటాయించవలసిన అవసరము రాలేదు. కాంగ్రెసు కార్యక్రమాలలో చాలా దూరము నడిచి వెళ్ళవలసి వచ్చేది. కార్యక్రమాల సమయంలో గానీ, లే పరామర్శ కాలములో కానీ చదువును ఆపేవాణ్ణి. సాధారణంగా గంటకు 40 పేజీలు చదివేవాణ్ణి. మామూలుగా ప్రతిరోజు 2 గంటలు చదువుటకు వీలయ్యేది. ఒక్కొక్కసారి ఇంకా ఎక్కువ కాలము వీలయ్యేది. ఈ విధంగా 2 గంటల్లో 80 పేజీలు, నెలకు 2400 పేజీలు, సంవత్సరములో 29,000 పేజీలు, ఈ విధంగా 60 సంవత్సరములలో నేను అభిరుచికి అనుగుణంగా ఉండే 1,75,000 పేజీలు చదివాను. విహంగ దృష్టిలో (Bird's eye view) రోజుకు 13,000 పేజీలు చదువుట చాలా సులభంగా ఉండేది. ఈ విధంగా 60 సంవత్సరములలో నాకు అవసరమనిపించే అనేక పుస్తకాలను, అనేక విషయాల మీద చదివాను.

**- పండిత శ్రీరామశర్మ ఆచార్య**

# మంత్రజపము - డ్రాం మంత్ర సాధన

## దయ, దానము, దమనము



ఏ విధమైనటువంటి ఆలోచనలు మన మనస్సులో ఉద్భవిస్తూవుంటాయో, ఆ విధమైనటు వంటి ఆచరణనే, మన పనులు, చేతలు జరుగుతూ ఉంటాయి.

పిల్లవాడు సినిమాకి వెళ్తానంటాడు. ముందు తండ్రి ఒప్పుకోడు. రెండోసారి అంటాడు, మూడోసారి అంటాడు, నాలుగోసారి అంటాడు, అయిదవసారి అంటాడు, పదోసారి అంటాడు, విసిగిస్తాడు. మంత్రజపం. సినిమాకి వెళ్తాను, సినిమాకి వెళ్తాను, సినిమాకి వెళ్తాను, సినిమాకి వెళ్తాను. ఏమయింది ఆ మంత్రజపం వల్ల, ఒప్పుకోను అన్నటువంటి తండ్రి ఒప్పుకోవటమే కాకుండా తను కూడా వస్తాడు.

శబ్దశక్తి యొక్క ప్రాముఖ్యత అర్థం చేసుకోండి. ఈ శబ్దశక్తి ఏమిటి, ఆలోచనలే కదా! ఈ ఆలోచనలు ఎక్కడనుండి వస్తున్నాయి, గురువుల వద్దనుండి వస్తున్నాయి. అందుచేత,

**గురువుల యొక్క భౌతికశరీరం మీకు అనవసరం.**

**గురువుల యొక్క పేర్లు మీకు అనవసరం.**

**గురువుల యొక్క సామర్థ్యం మీకు అనవసరం.**

**గురువుల యొక్క జ్ఞానము మీకు చాలా అవసరం.**

* **మీ యొక్క ఆలోచనలు, గురువుల యొక్క ఆలోచనలకి అనుగుణ్యంగా నడవాలి.**
* **గురువు ఆ పరిస్థితులలో ఎలా ఆలోచిస్తాడో మీకు తెలియాలి.**

*ఎలా తెలుస్తుంది?*

*ఎందుకు తెలియదు?*

మీ స్నేహితుడు ఒక విశేషమైనటువంటి పరిస్థితులలో ఏ డైలాగ్ కొడతాడో మీకు తెలియదా ఏమిటి? ఏమి తింటాడో మీకు తెలియదా ఏమిటి?

అలాగే గురువుల యొక్క రచనలు మీరు చదువుతూవుంటే, ఖచ్చితంగా గురువు యొక్క ఆలోచనా సరళి మీకు వచ్చేస్తుంది. ఆ గురువు యొక్క ఆలోచనా సరళి మీ వరకు రానంతవరకూ స్వాధ్యాయం చేసుకొంటూ ఉండాల్సిందే.





అది ఎంతలాగా మీకు వంటబట్టాలి అంటే గురువు యొక్క ఆలోచనా సరళి, ప్రతి గురువులోనూ ఆ ఆలోచనల యొక్క ప్రతిస్పందన మీకు కనిపించాలి. ఖచ్చితంగా కనిపిస్తుంది.

డాక్టరు ఎలాంటి డాక్టరు అయినా, వాడి వేషభాషలు ఎలా ఉన్నా, వాడి ఉచ్చారణ ఎలా ఉన్నా, వాడి శారీరపు రంగు ఎలా ఉన్నా మెడిసిన్ యొక్క రివెబ్రేషన్స్, వాడితో మాట్లాడితే ఒకే విధంగా రిఫ్లెక్ట్ అవుతాయి. వాడు నీగ్రో కావచ్చు డాక్టరు, వాడు మహామేధావి కావచ్చు డాక్టరు, లేకపోతే ఒక పురోహితుడు కావచ్చు ఆ డాక్టరు, మంత్రాలు చేసుకునే డాక్టరు కావచ్చు, కాని డాక్టరీ విద్య వరకూ వచ్చేసరికి అందరు డాక్టర్లు, ఒకేలాగ ప్రతిస్పందన ఉంటుంది.

అలాగే మీరు స్వాధ్యాయాన్ని కనక క్రమక్రమంగా చేయగల్గితే, చివరికి మీరు ఏ స్థితికి వస్తారు అంటే మీరు ఏ గురువు యొక్క పుస్తకం చదివినా, మిగతా గురువులు అందరూ అందులో ప్రత్యక్షం అవుతారు. అవ్వకపోతే మీలో అయినా దోషం ఉంది, గురువులలో అయినా దోషం ఉండాలి.

చాలా సులభంగా మనం తప్పించేసుకోవచ్చు గురువులలోనే దోషం ఉందని. అందుకని మళ్ళా కండిషను ఏం చెప్తాడు,

The king can do no wrong.

అలాగే రోటరీ క్లబ్‌లో ఒక చోట నేను ఒక కొటేషన్ చదివాను. వాళ్ళు రెండే ఫార్ములాలు చెప్పారు వాళ్ళు, మూడో ఫార్ములా చెప్పలేదు వాళ్ళు.

The boss is always right. ఫస్ట్ పాయింట్.

దాని క్రిందనే ఇమ్మీడియేట్‌గా ఇంకొక పాయింట్ ఉంది, When in doubt, refer to the first law.

అంచేత ఎప్పుడూ బాస్ కరెక్టే. నీకు అనుమానం వచ్చిందనుకో, రెండో పాయింట్ వ్రాస్తాడు. అనుమానం వస్తే ఏం చేయాలి అని, ఫస్ట్‌పాయింట్‌ని రిఫర్ చేసుకో, బాస్ ఈజ్ ఆల్‌వేస్ రైట్.

అంచేత గురువులు తప్పు చెప్పరు. కాని అవగాహనా లోపం తప్పు అవుతుంది. అంచేత ప్రతీ గురువు యొక్క రచనలోను మనం చదువుకుంటూ ఉంటాం, చూస్తారు కదా,

**గాయత్రీలో అరవిందో కనిపిస్తాడు.**

**అరవిందోలో గాయత్రి కనిపిస్తుంది, బ్లావెట్స్కీ కనిపిస్తుంది.**

**భగవద్గీతలో బ్లావెట్స్కీ కనిపిస్తూవుంటుంది.**

**భగవద్గీతలో గురుదేవులు కనిపిస్తూవుంటారు.**

ఎందుకు అలా కనిపిస్తారు అంటే మనం సమన్వయం చేసుకోవడం యొక్క గొప్పతనం కాదు. మీరు స్వాధ్యాయం పరిపూర్ణంగా ఉంటే ఒక గురువు చెప్పినటువంటి విషయం మీకు పరిపూర్ణమైనటు వంటి అవగాహనకి వస్తే అందరు గురువులూ అదే చెప్పారు అనేటటువంటిది స్పష్టంగా అర్థం అవుతుంది. మరి అదే చెప్తే మీరు ఏం చెయ్యాలి, గురువులు చెప్పింది చెయ్యాలి కదా! చేస్తేనే మనకి సద్బుద్ధి ఉంది అని అర్థం. నాకు ముసలితనం వచ్చాక, నేను రిటైర్ అయ్యాక నా బాధ్యతలు తీరిపోయాక నేను పనిచేస్తాను! చచ్చినా బాధ్యతలు తీరవు. చచ్చిపోయాక కూడా బాధ్యతలు వెంటాడుతూనే ఉంటాయి. మీరు ఖచ్చితంగా 4 అవర్స్ వీలు చేసుకోవాల్సిందే మీ జీవితంలోంచి.

ఇప్పుడు గబుక్కుని జన్మభూమి కార్యక్రమాలు అని చెప్తే మీకు ఎక్కడ్నుంచి టైమ్ వచ్చేసింది? వెళ్తున్నారా లేదా? కర్రపట్టుకొన్నాడు కనక. మీకు మీరే కర్ర పట్టుకోండి.

**ఆ జన్మభూమి కార్యక్రమాలు కూడా గురువుల కార్యక్రమాలే అవేటటువంటి అవగాహన మీకు వచ్చేస్తే అసలు దాని వెనకాతల పరిగెడతారు మీరు, దాన్ని సక్సెస్ చేయటానికి. ఎంచేత, అసలు అదే లోపం మనలో.**

దేశం కోసం మనం ఏం చేయదల్చుకోలేదు. కాని దేశం మన కోసం చెయ్యాలి అనేటటువంటి ఒక అతి పిచ్చి భ్రాంతి! గవర్నమెంటు నాకేం చేసింది అంటావు.

**నువ్వేం చేశావు గవర్నమెంట్‌కి?**

WHAT WE HAVE DONE TO THE COUNTRY?

4 అవర్స్ (గంటలు) ఖచ్చితంగా మీరు, 3 గంటలు స్వాధ్యాయానికి, ఒక గంట స్వాధ్యాయంలో మీరు నేర్చుకొన్నది ఆచరణలో పెట్టుకోవటానికి.

ఈ స్వాధ్యాయంలో పుస్తకాలు కావల్సినన్ని ఉన్నాయి. మరి కావల్సినటువంటి పుస్తకాలలో మనం దేని గురించి ఎక్కువ కాన్సన్‌ట్రేట్ చెయ్యాలి?

మనస్సు యొక్క శక్తిని చెప్పేటటువంటి పుస్తకాలు,

మంత్రం యొక్క శక్తిని తెలిపేటటువంటి పుస్తకాలు,

యజ్ఞవిధానాన్ని తెలిపేటటువంటి పుస్తకాలు,

ఆరోగ్యాన్ని గురించి తెలిపేటటువంటి పుస్తకాలు స్వాధ్యాయంలో ఎక్కువ మీరు జేర్చుకోండి.

ఉత్తినే థీరీలు వద్దు. ఆత్మ ఉందా లేదా, ఆత్మ ఉంటే ఆత్మ ఏ రూపంలో ఉంటుంది? ఇలాంటి చెత్త పుస్తకాలు మీరు చదవకండి. మనకు అనవసరం. ఆత్మ ఉందో లేదో గూడా మనకు అనవసరం. మనకి అవసరం ఏమిటో, అలాంటి పుస్తకాలనే. ఆరోగ్యానికి సంబంధించిన పుస్తకాలు ఎందుకు అంటే అవి చాలా ఇంపార్టెంట్ గనక.

**రెండోది ఏమిటి?**

మంత్రవిజ్ఞానానికి సంబంధించినటువంటి పుస్తకాలు. ఎంచేతంటే మంత్రశక్తి మీద మనకి కావలసినటువంటి అవగాహన ఉంటే తప్ప మంత్రాన్ని మనం ఉపయోగించుకోలేం.

**ఎందుకు మనం మంత్రాన్ని ఉపయోగించుకోవాలి?**

భౌతికజగత్తులో ఏదైనా ఒక పదార్థాన్ని మార్చాలి అంటే వేడిని ఉపయోగిస్తాం మనం. వంట వండుకోవాలి, వేడి కావాలి, సిగరెట్ కాల్చాలి, వేడి కావాలి. అగ్గిపెట్టె లేనిదే సిగరెట్ ఉన్నా లాభంలేదు మనకి.

**అగ్ని లేకుండా ఒక పదార్థం నుంచి ఇంకొక పదార్థంలోకి మనం మార్చుకోలేం.**





అలాగే శబ్దం లేకుండా చేతనత్వాన్ని మార్చలేము.

**పదార్థవిజ్ఞానంలో ఏవిధంగా అయితే వేడి ఇంపార్టెంటో, చేతనత్వ విజ్ఞానంలో శబ్దము ఇంపార్టెంట్. రెండూ ఈక్వలే.**

అందుకే వాక్‌శక్తినే అగ్ని గూడా అంటాం మనం. అంటే తాపము, వేడి. మన శరీరములో ఒక నిర్ణీతమైనటువంటి వేడి లేకపోతే శరీరం పనిచెయ్యదు. ఎక్కువైనా ప్రమాదమే తక్కువైనా ప్రమాదమే. అలాగే ఐరన్‌ని మౌల్డ్ చెయ్యాలి అంటే మీకు దానికి కావలసినటువంటిఉష్ణోగ్రత రావాలి. అంతకంటే తక్కువ ఉష్ణోగ్రత ఉంటే లాభం లేదు. ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే అది గూడా ఆవిరైపోతుంది. మళ్ళా మనకి విలువ ఉండదు. ఇదేంటి పదార్థ విజ్ఞానములో వేడి యొక్క ప్రాముఖ్యత. చేతనత్వ విజ్ఞానములో శబ్దానికి, భౌతికవిజ్ఞానములో వేడికి ఎంత ప్రాముఖ్యత ఉన్నదో, (చేతనత్వ విజ్ఞానంలో) శబ్దానికి గూడా అంత ప్రాముఖ్యతా ఉన్నది, దానిని మీరు అర్థం చేసుకోండి.

దానిమీద కావలసినటువంటి పుస్తకాలు కాని, దానిమీద కావలసినటువంటి విషయసేకరణ కాని, దాని గురించి చర్చ మాత్రమే చేసుకోండి తప్ప మీరు ఉత్తినే కూర్చుని కబుర్లు చెప్పుకోకండి. పరివ్రాజకులుగా మారదల్చుకున్నటువంటి మీరు ఒక స్పష్టమైనటువంటి అవగాహనతో మీరు ముందుకెళ్ళాలి.

చేతనత్వాన్ని మారుస్తే రత్నాకరుడు అనేటటువంటి ఒక నరరూప రాక్షసుడు సీతాదేవికి ఆశ్రయము ఇవ్వగలిగేటటువంటి అద్భుతమైనటువంటి మహామనీషిగా మారాడు, వాల్మీకి. చేతనత్వవిజ్ఞానం. రా మ అనేటటువంటి రెండు శబ్దములు, రెండు అక్షరముల యొక్క కలయిక చేతనత్వాన్ని మార్చేసింది. ఈ చేతనత్వాన్ని మార్చేసినటువంటి విజ్ఞానము ఎక్కడ నుంచి వస్తుంది, ఎలా వస్తుంది అనేదాని గురించి చెప్తానే ధ్రాం సాధన మీకు అందివ్వబడుతోంది. ప్రతీ క్లాసు మొదట్లో గూడా మీరు ఈ ధ్రాం సాధన, చేతనత్వాన్ని మార్చేటటువంటి విజ్ఞానంగా ఉపయోగించుకోవాలి. మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను, అది అర్థం చేసుకోండి. అన్నం ఉంది, బియ్యం ఉంది, నీరు ఉంది, స్టవ్ ఉంది, అంతా ఉంది. గ్యాస్ లేదు. ఏం లాభంలేదు. ఉడకాలి కదా, అన్నం రావాలంటే మీకు. అలాగే మీ పరివ్రాజకా శిబిరము మీకు కావలసినటువంటి ఫలితాలు ఇవ్వాలి అంటే అగ్ని ఉండాలి మీలో, వేడి ఉండాలి మీలో, మీ చేతనత్వం మారాలి.

| | |
|---|---|
| **మీకు ఏది ముఖ్యం అనిపిస్తోంది ఇప్పుడు?** | డబ్బు ముఖ్యం అనిపిస్తోంది. |
| **మీకు ఏది ముఖ్యం అనిపిస్తోంది?** | భౌతిక సుఖాలు ముఖ్యం అనిపిస్తున్నాయి. |
| **మీకు ఏది చాలా ఇంపార్టెంట్ అనిపిస్తోంది?** | ప్రజలు ఏమనుకుంటున్నారో చాలా ముఖ్యం అనిపిస్తోంది. |
| **మీకు చాలా ఏం ఇంపార్టెంట్ అనిపిస్తోంది?** | కుటుంబంలో మిగతా సభ్యులు మీ గురించి ఏమనుకుంటున్నారో, అది ఇంపార్టెంట్ అనిపిస్తోంది. |

అది మన యొక్క ఆధునిక చేతనత్వము, వ్యక్తిగత చేతనత్వము, యావరేజ్ సామాజిక చేతనత్వము. అది మారాలి!

***అది సరే, మరి ఏ విధమైనటువంటి చేతనత్వం రావాలి?***

3 లక్షణాలు కలిగినటువంటి విశేష చేతనత్వము పరివ్రాజకులకి,

ఆధునిక యుగస్రైనికులకి ఉండాలి.

**రామ చేతనత్వము!**

***ఈ రామ చేతనత్వము ఏమిటి?***

సర్వవ్యాపి అయినటువంటి చేతనత్వము. సర్వుల యొక్క అంతరంగములో ఉన్నటువంటి చేతనత్వము. అందరిలోనూ ఆ చేతనత్వము ఉంది అనేటటువంటి భావన. సియారామమయ సబ్ జగ్‌మాహీ. ఈ ప్రపంచం అంతటా గూడా ఆ రాముడు యొక్క చేతనత్వము యొక్క అలలే.

కాని రామ ఒక్కటే ఇప్పుడు సరిపోవటంలే. కలియుగం కాలుష్యము అది చాలా ఎక్కువై పోవటం వల్ల

ఇంకొక 3 లక్షణాలను మనం కలిపాం దానికి. 3 ద కారాలు దానము, దమము, దయ, ఇవి

మూడూ. ఈ 3 కలిగినటువంటి చేతనత్వాన్ని డ్రాం అంటున్నాం మనం.

శబ్దాన్ని ఉపయోగిస్తున్నాం. మరి డ్రాం అంటే చేతనత్వం మారాలి కదా! అంచేత ఎలాంటి చేతనత్వం మనం మార్చుకుంటున్నాం? వాల్మీకి స్థాయిలో ఉన్నటువంటి చేతనత్వము, త్యాగరాజు స్థాయిలో ఉన్నటువంటి చేతనత్వము, ఒక మీరాభాయి స్థాయిలో ఉన్నటువంటి చేతనత్వము, శ్రీరామశర్మ ఆచార్య స్థాయిలో ఉన్నటువంటి చేతనత్వము, సి.వి.వి స్థాయిలో ఉన్నటువంటి చేతనత్వం నాకు రావాలి. రావాలి అంటే ఈ చేతనత్వం మారాలి. ఈ చేతనత్వం మారాలీ అంటే చేతనత్వం మార్చటానికి శబ్దాన్ని ఉపయోగించాలి మీరు.

***ఏ శబ్దాన్ని ఉపయోగిస్తున్నాం మనం?***

రామ అనే శబ్దానికి 'ద' కారాలు కలిపాం మనం. <u>దానము, దయ, దమనము.</u> అంచేత కళ్ళు మూసుకుని మీరు డ్రాం, అనటం చాలా సులభమే. ఈ డ్రాం అంటోన్నప్పుడు మీ అంతరాళాల లోకి ఒక అల అలా లేచి ఎలా క్రింద పడుతుందో చాలా స్పష్టంగా ఒక అల లేచింది శబ్దము యొక్క అల డ్రాం... పడెయ్యండి ఆ అలని.

మళ్ళీ జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఆ ట్రిక్ కనక మీరు పట్టుకుంటే ఈ శబ్దము మీకు అద్భుతమైనటువంటి ఫలితాలను సాధించిపెడుతుంది. అంతేకాకుండా స్మర్తుగామి అనేటటువంటి పేరు కలిగినటువంటి ఒక అద్భుత గురు చేతనత్వానికి దగ్గరికి కూడా మిమ్మల్ని తీసుకెళుతుంది. దత్త బీజ మంత్రం అంటాం అందుకే దీన్ని. స్మర్తుగామి, మీరు పిలవగానే పలుకుతాడు. డ్రాం అనగానే ఆయన వచ్చేస్తాడు. ఆయన్ని మనం అనుభవంలోకి తెచ్చుకోగలగాలి.

ఐన్‌స్టీన్‌ని పిలవగానే, "ఐన్‌స్టీన్ ఎక్కడున్నాడు, ఐన్‌స్టీన్ ఎక్కడున్నాడు" అంటే వచ్చేశాడు. థీరీ అఫ్ రెల్టివిటీ ఆయన చెప్పటం మొదలెడతాడు, మనకేం అర్థమవుతుంది? అలాగే ఆ గురువు యొక్క, ఆ దత్తుని యొక్క చేతనత్వం మనకు అర్థం అవ్వాలి అంటే మొట్టమొదట మనకు ఇచ్చే గుణం ఉండాలి.





జాగ్రత్తగా ఆలోచించుకోండి, దానము. మొట్టమొదట అది నేర్చుకోండి. ఇవ్వటం నేర్చుకోండి.

దానికి నేను చెప్పినటువంటి కథలు గూడా నేర్చుకోండి. ఏమిటా కథ? కర్ణుడు అర్జునుడు దానము. అర్జునుడు నేను దానం చేస్తాను అన్నాడు. పాత్రత ఎరిగి దానం చేస్తానని కూర్చున్నాడు, దానం చెయలేకపోతాడు. కర్ణుడుకి అదే బంగారపు రాశి దానం చెయ్యమంటే అసలు ముట్టుకోను గూడా ముట్టుకోడుజ దారిలో పోతోన్నటువంటి ఓ పిల్లవాణ్ణి పిలుస్తాడు, ఇది నీది అన్నాడు. అసలు వాడు ఎత్తగలడా లేదా, వాడు తీసుకోగలడా కూడా పట్టించుకోలేదు వెళ్ళిపోయాడు. దానము ఆ మానసిక స్థితి. మనస్ఫూర్తిగా ఏవిధమైనటువంటి లిమిటేషన్సు లేకుండా ఇచ్చేయగలిగేటటువంటి దానము.

దయ, కంపేషన్, కరుణ. ఆ కరుణ యొక్క ఇంకొక రూపమే ప్రేమ.

ప్రేమ ఎక్కడుంటుందో కరుణ, దయ ఇవంతాగూడా సహజంగా వాటంతట అవే వచ్చేస్తాయి.

ఇది అంతా కాకుండా ఇంద్రియనిగ్రహము, దమము. కోరికల యొక్క కంట్రోలు.

అసలు ఏ స్థితికి వెళ్ళాలి? సర్వారంభ పరిత్యాగీ యోమద్భక్తస్సమే ప్రియః

***అసలు ఏమీ నేను మొదలెట్టను. మరి ఏమీ మొదలెట్టకపోతే పనులెట్టా చేస్తాం?***

గురువుల యొక్క ప్రచండ సంవేదనా తరంగాలు ఊపిపారేస్తూవుంటే, మీరు ఆ తరంగాలలో కలిసిపోతే అసలు పని ఆపలేరు మీరు. ఝంఝామారుతంలాగా సృష్టించిపారేశారు గురువులు.

**ఒక గురువా? ఒక గురువు తరవాత ఒక గురువు. ఒక గురువు తరవాత ఒక గురువు ఒక ప్రచండ తూఫాన్‌ని ఆలోచనా, చేతనత్వ తరంగంలో తయారుచేశారు. ఆ చేతనత్వ తరంగాలలో మిమ్మల్ని మీరు కలిపేసుకోండి. కలిపేశాక మీరు పని చెయ్యలేకపోయారూ అంటే అర్థం ఏమిటన్నమాట కబుర్లు చెప్తున్నారు, మీరు ఏమీ కలిసిపోలేదు.**

రాత్రుల్లో నా తలగడా తడిసిపోతూనే ఉండేది అనేవారు గురువుగారు. ఎందుకు అంటే మానవాళి ఇంతలాగ బాధపడుతోందే, ఈ మానవులకు నేనేమీ చెయ్యలేనా అని ఏడుస్తూ కూర్చునేవాణ్ని రాత్రుల్లో అన్నాడు. పగలల్లా పనిచేస్తూ ఉండేవాడు, రాత్రుల్లో ఏడుస్తూ ఉండేవాడు ఆయన.

ఆయన ఆత్మకథలో వ్రాసుకుంటాడు ఆయన. అంచేత ఆ ఆవేదన, ఆ దయ కనక మీకు వస్తే ఇంక ఆగలేరు మీరు. కాని ఇప్పుడేమిటి? నేను చెప్పాను కదా, ఒక మీటింగ్‌కు వెళ్ళానని. కెమెరా రాలేదు కనక ఆకలిగొన్నవారికి వాళ్ళారోజు ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ చెయలేదు. నిజంగా జరిగిన సంఘటనే ఇది. అంచేత ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ అక్కడ ఇంపార్టెంట్ కాదు. కెమెరావాడు రాలేదు, వీళ్ళకి ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ లేదు. అది మన దయ. అంచేత అలాంటి దయ ఎందుకుపయోగపడుతుంది? అంచేత దయ.

ఈ దయ కాకుండా దమనము. సర్వ సంకల్ప పరిత్యాగి. మీరు ఏమీ కోరికలు పెట్టుకోకండి. గురువుల యొక్క ఆలోచనాతరంగాలలో మిమ్మల్ని మీరు కనక అలా వదిలేసుకోగలిగితే మీరు దాంట్లో భాగమైపోతారు. అది డ్రాం సాధన.

R.N.I. No. APTEL 06225 / 1 / 1 / 99 - TC

15 నిమిషాలు ప్రతీ క్లాసు ముందూ మనం చేసుకునేటటువంటి ఈ ద్రాం సాధన కళ్ళు మూసుకుని నిటారుగా కూర్చుంటాం. నిటారుగా కూర్చుని మూలాధారం దగ్గర్నుంచి ద్రాం.... సహస్రారం వరకూ ఒక ఉత్తుంగ తరంగము ఏర్పడింది.

**ఈ ద్రాం అనేది ఏవిం బీజ మంత్రము?**

గురువు యొక్క, దత్తాత్రేయుని యొక్క బీజమంత్రము. బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపుడైనటువంటి బీజమంత్రము. ఆ బీజమంత్రము నాకు దానము దయ దమము శక్తుల్ని ఇస్తోంది. శబ్దాలు, మీ చేతనత్వాన్ని మార్చగలదు అని కదా ఇప్పుడు చెప్తున్నాం.

ద్రాం అనే బీజమంత్రం ఖచ్ఛితంగా మీ చేతనత్వాన్ని మారుస్తుంది, మీరు మారటానికి ఒప్పుకుంటే. కండిషన్ అది. మీరు మారటానికి ఒప్పుకోవాలి. లేకపోతే ఏ గురువూ ఏం చెయలేడు. క్లాసులో కూర్చుని చెప్పేది వినకపోతే గురువేంచేస్తాడు?

ఈ భావనతో ద్రాం సాధన! కళ్ళు మూసుకుని చెప్తొన్నది వింటానికి ట్రైచెయ్యండి. చేసి, మిమ్మల్ని మీరు ఆ మంత్రతరంగాలలో లీనం అయిపోండి. ద్రాం.. ద్రాం.. ద్రాం.. ద్రాం ద్రాం శబ్దం వచ్చింది, చేతనత్వంలో పడిపోయింది. శబ్దం వచ్చింది, చేతనత్వంలో పడిపోయింది. మెల్లిమెల్లిగా ఏమైపోతారు మీరు, ఆ అనంత చేతనత్వ అనుభూతిలోకి దిగజారతారు. మునిగిపోతారు అందులోకి. అది 15 నిమిషాలపాటు మానసికంగానే చేసుకుంటారు. పైకేం అనరు. క్లాస్‌లో మాత్రం పైకి అంటాం. ఎంచేతంటే కళ్ళ మూసుకుని కూర్చొని ఇక్కడ నేనేం చేస్తున్నానో మీకు ఎలా తెలుస్తుంది? కాని కండిషను ఏమిటీ అంటే అక్కడ, ఆ ద్రాం సాధన మీ చేతనత్వాన్ని మార్చాలి. మీ చేతనత్వంలో రాముడు యొక్క చేతనత్వంతో పాటు దానము దయ దమనము ఈ మూడింటినీ ఏకాకారము చేసి మిమ్మల్ని ఆ సంపూర్ణ గురు చేతనత్వంలో లీనమౌతోంది. ద్రాం ద్రాం ద్రాం ద్రాం ద్రాం ద్రాం ద్రాం ద్రాం. మనసులోనే అనుకుంటున్నారు ఈ సౌండ్‌ని. నేను చెప్తొన్నప్పుడు వింటున్నప్పుడు ఎలా ఉందో అంతే. ఇంకా మెల్లిగా చేసుకోవచ్చు, ఇంకా ఫాస్ట్‌గా చేసుకోవచ్చు.

మీ ఇష్టమే అది. అలలు ఒకొక్కసారి సముద్రంలో గబగబ వస్తాయి, ఓసారి మెల్లిగా వస్తాయి. అంచేత ఎలాగ అన్నది ముఖ్యం కాదు. ఆ శబ్దము వేడి ఎలాగవుతే పదార్థాలను మారుస్తుందో మీ చేతనత్వాన్ని ఇది ఆ దత్తాత్రేయ చేతనత్వంతో హుకప్ చేస్తోంది అనేటటువంటి అనుభూతితోపాటు చేసుకుందాం.

ద్రాం........... ద్రాం............

ఇది చేసుకుంటూ బయటకొచ్చిన తరవాత క్లాసంతా పూర్తయిపోయాక 24 గంటలు మీ జీవితంలో స్వాధ్యాయం! మీరు ఇలా మారగలిగారా లేదా, ఆ రామ చేతనత్వము, దానము, దయ, దమనము మీకు వస్తోందో లేదో చూసుకుంటూవుండండి.

స్వస్తి.

From:
Swarnayugamu, Near: Nataraj Theatre, Bhimavaram - 534 002, W.G. Dt. Ph. 35911 (R).

# స్వర్ణయుగము

వైజ్ఞానిక
ఆధ్యాత్మిక
మాసపత్రిక

భూమిపై స్వర్గావతరణ!

వేద సంస్కృతి పునర్జాగరణ!!

శాంతి, సుఖము, సంపద అందరికీ!!!

రూ. 10/-

సంపుటి - 1 డిశంబరు 2000 సంచిక - 6



డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc. Ph.D.

ఈ సంచికలో తెలియజేస్తున్న విషయాలు

పరివ్రాజకులకు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు డిశంబరు 1998లో ఇచ్చిన సందేశాలు.

ఎడిటర్.

## విషయ సూచిక


1. వాతావరణ కాలుష్య నివారణ 3
2. విశ్వ కళ్యాణము 14
3. హోమియోపతి 16



### స్వర్ణయుగము చందా

| | | |
|---|---|---|
| విడి ప్రతి | : | రూ. 10.00 |
| 3 నెలలకు | : | రూ. 30.00 |
| 6 నెలలకు | : | రూ. 60.00 |
| సంవత్సర చందా | : | రూ. 120.00 |

చందా పంపించవలసిన చిరునామా

పి. సీతారాముడు,
ఇంద్రా కంప్యూటర్స్,
శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 002. ప.గో. జిల్లా.
ఫోన్: 35911 (రెసిడెన్స్)

Printed, Published and Owned by
P. Sita Ramudu and Printed at Bhavana Offset
Printers, Vijayawada and Published
at 50, Venugopal Nagar, Guntur - 4, A.P.
Editor: P. SITA RAMUDU

Administrative Office:
SWARNAYUGAMU,
Indra Computers, Sriram Chits Complex,
Near: Nataraj Theatre, Bhimavaram - 534 002,
W.G. Dt. Ph. 35911 (R).






# వాతావరణ కాలుష్య నివారణ

- ఆలోచనల కాలుష్య నివారణ - పంచపూజా విధానము
- యజ్ఞ విధానము

ఓం...... ఓం ..... ఓం.....

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవేనమః

అయాతు వరదాదేవి అక్షరేబ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్

స్వాధ్యాయము ద్వారా సద్బుద్ధి ప్రవర్తనం అర్థం చేసుకున్నాం. దానికి ద్రాం అనేటటువంటి బీజాన్ని ఉపయోగించుకున్నాం. సద్బుద్ధిలోనే ఇంకొక పార్ట్ ఏమిటి? స్వాధ్యాయము, స్టడీ. గురువులు వ్రాసినటువంటి పుస్తకాలను విరివిగా చదవటం, బాగా చదవటం, చదివింది అర్థం చేసుకోవటం. కాని ఈ విధమైనటువంటి స్వాధ్యాయము ద్వారా లభించినటువంటి సద్బుద్ధిని రెండు అతి ముఖ్యమైనటువంటి పనులకి కూడా ఈ యుగధర్మంలో వాడాల్సినటువంటి అవసరం ఉంది. వాటినే,

**వాతావరణ కాలుష్యనివారణార్థం,**

**విశ్వ కళ్యాణార్థం.**

సద్బుద్ధి ప్రవర్తనార్థం, ద్రాం. అయిపోయిందది. ఇంక ఇవి రెండు.

వాతావరణ కాలుష్య నివారణం. ఇది అర్థం అవ్వాలి అంటే అసలు వాతావరణం ఎలా ఏర్పడుతుంది అన్నది ఒక సింపుల్ ఉదాహరణతో మనం అర్థం చేసుకోగలుగుతే, ఆ ఉదాహరణనే మీరు ఎంత బాగా ఎన్ని రకాలుగా మీరు మార్చుకోగలుగుతే అన్ని రకాలుగా వాతావరణ కాలుష్యాన్ని మీరు తీసెయ్యొచ్చు.

నలుగురు స్నేహితులు, లేకపోతే ఓ పదిమంది స్నేహితులు పార్టీ చేసుకుంటున్నారు. అందరూ ఆనందంగా కేరింతలు కొడుతూ ఉన్నారు. ఇంతలో ఓ స్నేహితుడు కాస్త బైటకు వెళ్ళాడు. ఓ 5 నిముషాల తరవాత వచ్చాడు. వాడి మూడ్ మారిపోయింది. కాని వాడు బయటికి వెళ్ళాడు, వచ్చాడు అని ఎవరూ చూడలేదు. పార్టీ కంటిన్యూ అవుతోంది, మెల్లిమెల్లిగా ఒకొక్కళ్ళ దృష్టి ఆ బయటికి వెళ్ళి వచ్చినవాడి మీద పడింది. మెల్లిమెల్లిగా వీళ్ళకు ఉత్సాహం తగ్గిపోవటం మొదలెట్టింది. చివరికి అందరూ కూడా వాడి చుట్టూ చేరి, "ఏమైందిరా, నీకు ఎందుకు అలా అయిపోయావ్?...."

***ఏం జరిగిందక్కడ! వాతావరణంలో మార్పు ఎందుకు వచ్చింది?***

ఒక వ్యక్తి యొక్క ఆలోచనలలో మార్పు వచ్చింది.

ఆ వ్యక్తి యొక్క ఆలోచనలలో మార్పు వచ్చింది అని కూడా మీకు తెలియదు. మీరు పార్టీ చేసుకుంటూనే ఉన్నారు. మీకు తెలుసా వాడిలో మార్పు వచ్చిందని. వాడేదో బయటికి వెళ్ళాడు ఏదో పని మీద. ఆ మార్పు ఏం చేసింది? వాడి యొక్క జీవిత విధానాన్ని ఆ క్షణంలో ప్రవర్తించేటటువంటి విధానాన్ని మార్చేసింది.

***వాడిని మాత్రమే మార్చిందా!***

అంతవరకూ కేరింతలు కొడుతోన్నటువంటి ఆ మొత్తం సమూహము మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా ఏమైపోయింది? సీరియస్ అయిపోయింది. ఎందువల్ల అయ్యింది? ఆలోచనలలో మార్పు.

అంచేత వాతావరణ కాలుష్య నివారణార్థం అనేది ఆలోచనలలో మార్పు తీసుకువస్తే చాలు
ఖచ్చితంగా మారిపోతుంది అనేది చిన్న ఈ ఉదాహరణ ద్వారా మనకు అర్థమవుతుంది.

నిత్యజీవితంలో గూడా చాలాసార్లు చూస్తూ ఉంటాం. మామూలుగా ఉన్నటువంటి వ్యక్తి మామూలుగా లేకపోయేసరికల్లా అందరూ వాడివెంట పడతారు ముందు. "ఎందుకు అలా ఉన్నావ్ నువ్వు?" వాడేం చెప్తున్నాడా మీ దగ్గరకు వచ్చి, నాకు బాధగా ఉంది, నేను మూడ్ బాగాలేదని. వాడేం చెప్పడు. మీకు అర్థమైపోతుంది.

ఈ ఆలోచనల విధానంలోని మార్పు తీసుకురావటానికి కావలసినటువంటి ప్రయత్నాలే వాతావరణాన్ని క్రియేట్ చేస్తాయి. అంచేత వాతావరణ కాలుష్య నివారణం కోసం మీరు ఎక్కడికో పారిపోవక్కర్లేదు. ముందు అది అర్థం చేసుకోండి. చెట్లవీ నాటక్కర్లేదు. అంటే చెట్లవీ నాటటం మానమని కాదు. దాని వల్ల కూడా వాతావరణం కాలుష్య నివారణ అవుతుంది. కాని చెట్లు నాటాలి అన్నా మీరు ఇతరుల యొక్క సహాయ సహకారాలు కావాలి మీకు. విత్తనాలు లభించాలి. కాని ఆలోచనలు మార్చటానికి? మీరేం చెయ్యక్కర్లేదు.





ప్లస్, ఇతరుల ఆలోచన గూడా మీరు మార్చక్కర్లేదు. మీ యొక్క ఆలోచనలు మార్చుకుని, ఆ ఆలోచనల యొక్క తరంగాలను అదే విధంగా మీరు నిరంతరము ఉంచుకోగలుగుతే క్రమక్రమంగా క్రమక్రమంగా ఆ ఆలోచనాతరంగాలు మీ చుట్టుపక్కల ఉన్నటువంటి వాతావరణాన్ని మార్చేస్తాయి.

> అంచేత వాతావరణ కాలుష్య నివారణార్థం, వాతావరణ కాలుష్యం నివారణ చెయ్యటానికి మీరు చెయ్యవలసింది ఏమిటి? ఉత్సాహకరమైనటువంటి, ఆనందదాయకమైనటువంటి వాతావరణాన్ని తయారుచెయ్యటం.
>
> **ఇంత ఆనందదాయకమైనటువంటి వాతావరణం తయారు చెయ్యటానికి మీ మనస్సు ఎలా ఉన్నది ఇంపార్టెంటేం కాదు.**

సినిమాలలో గూడా మనం చూస్తాం. యాక్టర్స్ అందరూ కలిసి ఒక సీన్ క్రియేట్ చేస్తారు. చాలా ఆనందపూర్ణమైనటువంటి వాతావరణం తయారుచేస్తారు. ఆ ఆనందంలో ఎవడికీ అందులో భాగం లేదు, అంతా నటనే. కాని కరెక్ట్‌గా ఆర్గనైజ్ చేస్తారు. వాళ్ళు అక్కడ ఉత్సాహంతో తూలుతూ, గెంతుతూ ఉంటే మనమేం చేస్తాం ఇక్కడ? మనకి తెలియకుండా మనం గూడా ఆ ఉత్సాహ సముద్రంలోకి వెళ్ళిపోతాం.

అంచేత వాతావరణ కాలుష్య నివారణానికి ఉత్సాహపూరితమైనటువంటి మానసిక స్థితిని మనం నిరంతరంగా ఉంచుకోగలిగేటటువంటి టెక్నిక్ అలవాటు చేసుకుంటే చాలు.

***మీరున్నారా లేదా లోపల!***

ఇదంతా ఎవడికీ అక్కర్లే. చెప్పాను కదా, ఆ ఆలోచనా తరంగాలు ఉంటే చాలు. వాతావరణం అక్కడ ఆటోమాటిగ్గా నిర్మితమైపోతుంటుంది. అంచేత,

వాతావరణ కాలుష్యంలో ఈనాడున్నటువంటి వాతావరణ కాలుష్యం ఏమిటీ అంటే
మంచి పని చేయటానికి మనుష్యులు సిగ్గుపడుతున్నారు.

దాన్ని మనం ముందు బ్రేక్ చెయ్యాలి. "రామ" అనుకుంటూ రోడ్డు మీద నడవమంటే నేను నడవలేను. కాని సినిమా పాట పాడుకుంటూ నడవమంటే నాకేం బాధా లేదు. గుండు గీసేసుకుని కాషాయ బట్టలు వేసుకుని హరేరామ హరేకృష్ణ అని డాన్స్ చెయ్యమంటే నేను చేయలేను.

అమెరికాలో కోటీశ్వరులు చేస్తూ ఉండచ్చుగాక
అమెరికా తిగుడు నేర్చుకోవాలి గాని,
అమెరికాలో ఉన్నటువంటి మిగతా పనికిరాని ఆలోచనావిధానాలు, అలవాట్లు నేర్చుకోవాలి కాని,
వాళ్ళు గుండు గీయించుకుని హరేరామ హరేకృష్ణ చేస్తున్నారంటే వాళ్ళు పిచ్చివాళ్ళు మళ్ళీ.
మనకు తగినటువంటి పనులు చేస్తేనే వాళ్ళు మంచివాళ్ళు.

అంచేత ఈ కాలుష్యం ముందు, విపరీతమైనటువంటి పిచ్చిపిచ్చి ఆలోచనల కాలుష్యం.

**ఏ ఆలోచనల వల్ల సిగ్గు పడకూడదో ఆ ఆలోచనలు ఆలోచించుకోవటానికి,**
**చెప్పటానికి సిగ్గుపడతారు.**

అనేకమంది నా దగ్గరకు వచ్చి ఏం చెప్తారూ అంటే, "ముస్లిమ్స్ ఎంత మంచివాళ్ళో, ఎక్కడున్నాసరే వాళ్ళు వాళ్ళ టైమయిపోయేసరికల్లా వాళ్ళు నమాజు చేసేసుకుంటారు. రైల్వే స్టేషన్లో కావచ్చు, రైల్లో కావచ్చు." మీరు అలా చెయ్యమంటే సిగ్గు పడతారు. మీరే మెచ్చుకుంటారు మళ్ళా వాళ్ళని.

***కాని వాళ్ళకీ మనకీ తేడా ఏమిటి? వాళ్ళకీ మనకి ఎక్కడ తేడా?***

వాళ్ళు నమ్మినటువంటి దాన్ని అక్షరాలా నమ్ముతున్నారు. అక్షరాలా చేస్తున్నారు. మనకి నమ్మకంలేదు. మన యొక్క గురువు మీద కాని, మన యొక్క వాటి మీద కాని, మన యొక్క ఆచారవిచారాల మీద కాని నమ్మకం లేదు. దానిని సవరించవలసినటువంటి టైమ్ వచ్చింది. అంటే మన యొక్క ఆలోచనలలో, మన యొక్క విచారాలలో వచ్చినటువంటి ఆ నీరసాన్ని,

***ఏమిటి మనం ముఖ్యంగా నేర్పవలసింది?***

పంచోపచార పూజ అనేది వ్యక్తులకి మనం చేయటం లేదు, దేవతలకి మనం చేయటం లేదు.
ఇది వాతావరణ కాలుష్యాన్ని ఆటోమాటిగ్గా సవరిస్తుంది.

ఎలా సవరిస్తుందో, ఏదో చూసుకుంటూ ఆ యొక్క ఆలోచనా తరంగాలను, ఆ విధమైనటువంటి పూజ, వర్షిప్ఫుల్ ఆటిట్యూడ్, నివేదనాత్మకమైనటువంటి దృష్టికోణాన్ని మనం ఉంచుకోవాలి.

***ఏమిటి పంచపూజావిధానంలో మనం మొట్టమొదట చేసేది?***

జలం. మొట్టమొదట నీరు ఇస్తాం.

***ఏమిటి నీరు చేసేటటువంటి పని?***

**క్లీన్ చేస్తుంది, శుద్ధి చేస్తుంది.**
**స్నానం చేస్తే మనం ఏ విధంగా అవుతే క్లీన్ అవుతామో, మన ఆలోచనలు కూడా మనం**
**కడుక్కోవటం నేర్చుకోవాలి.**

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా
యః స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శుచిః

పుండరీకాక్షుణ్ణి ఎవడు స్మరిస్తాడో, శబ్దము యొక్క ఉపయోగం. వాడు లోపల, బయట కూడా క్లీన్ అయిపోతాడు. పుండరీకాక్షుణ్ణి ఎవడైతే స్మరిస్తాడో, కండిషన్ అది. పుండరీకాక్షుడు అంటే కమలముల వంటి కన్నులు గలవాడు.





***కమలము యొక్క లక్షణం ఏమిటి?***

పద్మము యొక్క లక్షణం ఏమిటీ అంటే సూర్యుడు కనిపిస్తే కాని వికసించదు అది. ఫస్ట్ పాయింట్. సూర్యుడు అంటే జ్ఞానము.

అంటే జ్ఞానముతో పరిపూర్ణమైనటువంటి అవగాహనతోనే ఏదైనా ఒక పనిని చేపట్టేటటువంటి
లక్ష్యం ఉంటే.

అంతేకాకుండా కమలము యొక్క విత్తనాలకి ఓ విచిత్రమైనటువంటి బాహ్య లక్షణం గూడా ఉంది. కమలం వికసించిన తరవాత దానికి అనేక పెటల్స్ ఉంటాయి కదా, దళాలు. ఆ దళాలు ఎక్కడ ముడతపడి ఉంటాయో, ఏ రకంగా ఉంటాయో, పెద్ద దళం ఎక్కడ ఉంటుందో, చిన్న దళం ఎక్కడ ఉంటుందో మీరు మాగ్నిఫ్లయింగ్ గ్లాస్ పెట్టి కనక చూస్తే విత్తనం మీద అంకితం అయి ఉంటుంది.

అంటే బ్లూ ప్రింట్. మీరు చేస్తోన్నటువంటి పని ఇవాళ ఎంతవరకూ చేశారో, రేపు ఎంత చేశారో,
భవిష్యత్‌లో ఎంత చెయబోతున్నారో, దీనికి ఒక స్పష్టమైనటువంటి అవగాహన ఉంటే ఆ పని
మధ్యలో మీరు మానెయ్యరు. గందరగోళం ఉండదు. ఆ పనికి దాని నేచురల్ ఎండ్ పాయింటు
ఎంత వరకూ వస్తుందో అంత వరకూ తీసుకెళ్తాం.

ఇది ఫస్ట్ పాయింట్ జాగ్రత్తగా గుర్తుంచుకోండి. జలము. దాని తర్వాత,

***జలం యొక్క ఇంకొక లక్షణం ఏమిటి?***

అంకురింప చేస్తుంది. ప్రతీరోజూ ప్రతీరోజూ అది ఎదుగుతూ ఉంటుంది. అలాగ కాకుండా మన పూజల్లో ఏమిటంటే,

**మొదటిరోజు చేసిన దానికి రెండవరోజు ఇంకాస్త తక్కువ చేస్తాం.**
**మూడవరోజు ఇంకాస్త తక్కువ చేస్తాం.**
**5వ రోజు మానేస్తాం.**

దీనిని రివర్స్ చేసుకోవాలి. అంకురింపబడినటువంటి విత్తనం ఎలాగవుతే పెరిగి పెరిగి పెరిగి
మహావృక్షంగా మారుతుందో, మన పూజావిధానాలు కాని,
మనం చేసేటటువంటి కార్యక్రమాలు కాని పెరగాలి.

రివర్స్ గేర్‌లో పడుతున్నాయి. ఎంచేతంటే జలతత్వం లేక.

***జలతత్వం అంటే ఏమిటి?***

ఆత్మీయత, ప్రేమ, సౌహార్ద్రము, పరస్పరము ఒకళ్ళనొకళ్ళు అవగాహన చేసుకోవటం.
అంచేత ఇది ఫస్ట్ పాయింట్.

*రెండోది ఏమిటి జలం తర్వాత?*

**ధూపమాఘ్రాపయామి.**

సువాసనలు. సువాసనలు మీరు ఆఘ్రాణించటం నేర్చుకోవాలి. అంటే ఏమిటి?

ఒక మంచి ఆలోచనలు, మీరు తలపెట్టినటువంటి కార్యక్రమాలకు తగినటువంటి ఆలోచనలు ఇంకోళ్ళ దగ్గర ఎవరి దగ్గరైనా ఉంటే మీరు వాసన పీల్చి వాణ్ణి పట్టుకోవాలి పాపం. లేకపోతే మిమ్మల్ని వాడు పట్టుకోవాలి.

*వాసనలు ఏం చెప్తాయి?*

*సమానమైనటువంటి సంస్కారాలు. ఒకే రకమైనటువంటి లక్ష్యాలు కలిగినటువంటి వ్యక్తుల్ని*
*మనము పట్టుకోగలగాలి.*

**మూడవది అగ్ని.**

**దీపం. లక్ష్యశుద్ధి.**

*అందరికీ ఒకే రకమైనటువంటి ఆలోచన ఉండొచ్చు*
*కాని ఏం చెయ్యాలి అనేదెంట్లో కొట్టుకు ఛస్తారు, పని పూర్తికాదు. దీపం.*

**మన దగ్గరున్నటువంటి వనరులు ఏమిటి?**

**మన కార్యక్రమాల చేపట్టగలిగేటటువంటి సామర్థ్యం ఎంత?**

**ఎంత పనిని మనము సక్రమంగా నిర్వర్తించుకోగలము అనేటటువంటి దీపము, జ్ఞానము.**

**దీపం తర్వాత, అక్షతలు - వనరులు.**

(అక్షతలు) ఖండము కాకుండా ఉన్నటువంటివి.

మన దగ్గరున్నటువంటి వనరులు ఏమిటి?
అదేకాకుండా కొంచెం ట్రైచేస్తే మనం ఏ వనరుల్ని ఇంక సమీకరించుకోగలము?

*నిజంగా మనఃస్ఫూర్తిగా ట్రైచేస్తే చాలా వనరులు ఇప్పుడు లేనివి మనం ఖచ్చితంగా*
*సమకూర్చుకోగలం. ఆ ప్రోగ్రామ్.*

**దాని తర్వాత నివేదన.**

*ఇదంతా నాకోసం చేసుకోకుండా మహాకాలుని యొక్క*
*ఆ గురువు యొక్క చరణాలకి*
*నేను అంకితం చేస్తున్నాం అనేది ఈ పంచపూజ.*





ఈ పంచపూజ అనేక వాతావరణ కాలుష్యాలను నివారణ చేస్తుంది. అందులోనే పుష్పాలు కూడా సమర్పిస్తూ ఉంటాం మనం.

*పుష్పాలు అంటే ఏమిటి?*

**మంచి ఆలోచనలు. మంచి మనస్సులు.**

దీన్ని అర్థం చేసుకోండి, పంచోపచార. పూజని దీని డీటైల్స్ మీరు మెల్లిమెల్లిగా డెవలప్ చేసుకోవచ్చు. ఇంకాస్త మీరు డెవలప్ అయి, షోడశోపచార పూజని కూడా చెయగలిగేటటువంటి మానసిక స్థితి మీకు వస్తే, ఆ మానసిక స్థితిని మీరు అలాగే పెట్టుకోగలిగితే వాతావరణ కాలుష్యము దానంతట అదే నివారణ అయిపోతుంది.

**ఇది కాకుండా వాతావరణ కాలుష్యానికి యజ్ఞవిధానం కూడా చాలా బాగా ఉపయోగపడుతుంది.**

ఆ వాతావరణ కాలుష్యాన్ని నివారించటానికి ఈ యజ్ఞవిధానం ఎలా ఉపయోగపడుతుందో అనేది ఒక చిన్న సంఘటన ద్వారా మనం తెలుసుకోగలుగుతాం.

మనం ఏదైనా ఒక చిన్న వస్తువును ముట్టుకుంటే మన సంస్కారాలు దానిమీద పడతాయి అనేది కొంచెం అనుభవమున్నటువంటి యోగశాస్త్రజ్ఞుడికి తెలుస్తాయి. ఇప్పుడు ఈ పుస్తకం నేను ముట్టుకుని పక్కన పెట్టాను. ఒక యోగి కనక వస్తే, ఈ పుస్తకాన్ని కనక ముట్టుకుంటే నా గురించి అంతా చెప్పేయగలడు. అలాగే మనం ఎక్కడ కూర్చున్నామో, మనం ఏ ఏ వస్తువుల్ని స్పృశించామో, వాటి మీద మన సంస్కారాల యొక్క ప్రభావం పడుతుంది.

*కాని సంస్కారాలను మార్చేటటువంటి శక్తి దేనికి ఉందని చెప్పుకున్నాం మనం?*

శబ్దానికి ఉంది అని చెప్పుకున్నాం. ఈ సంస్కారాలు కాని, ఈ శబ్దము కాని, ఈ పరిస్థితులు కాని 5 తత్వాలతో ఏర్పడుతూవుంటాయి. ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృథ్వి. ఇవి ఈ (మన) 5 వేళ్ళు. అంచేత ఆ మహాభూతాలలో ఉన్నటువంటి ఈ పంచతత్వాలను - ఆకాశతత్వాన్ని మిగతా నాలుగు, వాయువు, అగ్ని, జలము, పృథ్వితో- కలిపి సద్బుద్ధిదాయకమైనటువంటి మంత్రాన్ని ఉచ్ఛారణ చేశాం అనుకోండి, ఏమౌతుంది? ఈ పంచతత్వాలలో గాయత్రీ మంత్రం యొక్క ఆ శబ్దతరంగాలు యొక్క బీజాలు పడతాయి.

*దాన్ని మనం తీసుకెళ్ళి ఎందులో పడేస్తున్నాం?*

అగ్నిలో వేస్తున్నాం. అగ్ని యొక్క లక్షణాలు ప్రొద్దున్న చెప్పుకున్నాం కదా యజ్ఞవిద్యలో! ఏం చేస్తుందది? దానిని ఎక్స్పాండ్ చేస్తుంది. అంచేత మీరు ఏం చేశారు?

ఈ అద్భుతమైనటువంటి సాంఖ్యయోగాన్ని, ఈ అద్భుతమైనటువంటి పంచతత్వవిజ్ఞానాన్ని, ఇంకా మాట్లాడితే అద్భుతమైనటువంటి ఈ 24 శక్తులను, అంటే 4 అంతఃకరణాలు, 5 ప్రాణవాయువులు, 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, 5 తన్మాత్రలు. వీటన్నిటి యొక్క, బీజరూపంలో మీరు అగ్నిలో వేసి ప్రపంచానికి అందివ్వగలిగారు.

అంటే ఒక విశాలమైనటువంటి జ్ఞానసాగరాన్ని, జ్ఞాన చేతనత్వాన్ని ఈ యజ్ఞవిద్య ద్వారా మీరు ప్రపంచానికి అందిస్తున్నారు. వాతావరణ కాలుష్యం తగ్గక ఏమవుతుంది?

అంచేత వాతావరణ కాలుష్యానికి మనం రెండు విధానాలు ఉపయోగిస్తున్నాం. 1 పంచోపచార పూజ కాని, షోడశోపచార పూజ కాని నిజమైన అంతరార్థాన్ని తెలుసుకుని ప్రాక్టీస్ చేసుకోవటం.

పూజ చేయటం కాదు, భగవంతుడుకేమీ అక్కర్లే నువ్విచ్చేది. అక్కడ భగవంతుడు లేడు కూడా పాపం. ఒక కాగితం ముక్కో, ఒక విగ్రహమో ఉందక్కడ. నువ్వంటున్నావు భగవంతుడని. కాని ఈ మానసిక స్థితి ఉందే, ఏ మానసిక స్థితితో అయితే పంచోపచార పూజలు కాని, షోడశోపచార పూజలు కాని నువ చేస్తున్నావో, ఆ మానసిక స్థితిని మీరు నిరంతరము ఉంచుకోగలుగుతే ఒక మనిషి యొక్క మూడ్ వాతావరణాన్ని ఎలా మార్చేస్తోందో, మీ యొక్క ఉనికి వాతావరణాన్ని మార్చేస్తుంది. వాతావరణ కాలుష్యం.

వాతావరణ కాలుష్యం నివారించటానికి రెండవ ఉపాయం ఏమిటి? యజ్ఞము.

గాయత్రీ మంత్రాన్ని ప్రస్తుతం ఉపయోగించుకుంటున్నాం. కాని ఇప్పటికే గాయత్రీ మంత్రం యొక్క చేతనత్వ ధారలు విపరీతంగా ఉన్నాయి. ఇంక అది కంటిన్యూ చెయ్యక్కర్లే మనం. దాన్ని మనం కొంచెం మారుస్తున్నాం ఇక్కడ.

ఒకటి గీతను, ఇంకొకటి దుర్గా సప్తశతిని ఉపయోగించుకుంటూ, అనుగ్రహమాలామంత్రాన్ని మధ్యలో ఉపయోగించుకుంటున్నాం మనం.

### గీతనే ఎందుకు ఉపయోగించుకుంటున్నాం మనం?

ఏ మానసిక స్థితిలో ఈ గురువుల యొక్క కార్యక్రమాన్ని మనం చెయ్యాలి? ఏ మానసిక స్థితిలో చెయ్యాలి? స్థితప్రజ్ఞత్వము, గుణాతీత స్థితి. దీని గురించి కూడా ఈ శిబిరంలోనే మనం మాట్లాడుకున్నాం. కాని అది వాతావరణ కాలుష్యాన్ని కూడా నివారిస్తుంది.

ఎంచేతంటే మీ వల్ల వాతావరణం ఇంక ఖరాబ్ కాదు. అది చాలు కదా! మీ వల్ల ఎడిషినల్ బర్డెన్ ప్రకృతికి రాకుండా ఉంటే చాలు. కాని అంతేకాకుండా ఎప్పుడవుతే మీరు ఆ సాంఖ్యయోగంలో చెప్పినటు వంటి, గుణత్రయ విభాగయోగంలో చెప్పినటువంటి మానసికస్థితిని మీరు తెచ్చుకోగలుగుతారో ఇందాక నేను చెప్పాను కదా, అదే మానసికస్థితి మీరు పక్కవాళ్ళకంటిస్తారు, పక్కవాళ్ళకంటిస్తారు పక్కవాళ్ళకంటిస్తారు. ఈ సైకిలిక్ ప్రాసెస్ ఎక్కడ ఎండవుతుందో తెలియదు. కాని దాని వల్ల ఖచ్చితంగా జరిగేదేమిటి? వాతావరణ కాలుష్యనివారణ తప్పనిసరిగా జరుగుతుంది.

గీతాయోగస్థితిలో, కేవలము ఆ మానసికస్థితిలోనే పరివ్రాజకుడి యొక్క నిత్యకార్యక్రమాలు, దైనందిన కార్యక్రమాలు జరుగుతూ ఉండాలి. కండిషన్ అది.





ఆ మానసికస్థితి, తస్మాత్ యోగీభవార్జున. ఆ యోగస్థితిలోనే నువ్వు మహాభారత యుద్ధం కూడా చెయ్యి అన్నాడు. మనం చేసేటటువంటి పనులకేం ఉంది? ఈ యోగస్థితిలో, మానసికస్థితిలో ఉంటూ రెండవ పని వాతావరణ కాలుష్యనివారణానికి మనం ఏం చెయ్యదల్చుకున్నాం అంటే రాత్రి పడుకునేటప్పుడు, మధ్యాహ్నం భోజనకాలంలో రెండు విశేషమైనటువంటి ప్రక్రియలు చేపడుతున్నాం.

**ఒకటి అనుగ్రహ మాలామంత్రము.**

గాయత్రీమంత్రం చెప్పుకున్నాం కదా! 24 భౌతికమైనటువంటి తత్వాలు. షోడశీమంత్రాన్ని కలిపాం దానికి. షోడశీమంత్రం ఏం చెప్తుంది? 16 మానసిక స్థితులు. ఏమిటా 16 మానసిక స్థితులు? జాగృత స్వప్న సుషుప్త తురీయ. ఈ 4 స్థితులు మళ్ళీ ఒకొక్కటి నాలుగు నాలుగులుగా మారతాయి. జాగ్రతావస్థలో 4, స్వప్నావస్థలో 4, అలాగ నాలుగు నాలుగులు 16. అంచేత ఈ నాలుగు నాలుగులు 16 యొక్క మానసికస్థితిని కూడా మధ్యాహ్నం పూట ఈ సాంఖ్యయోగంతో పాటు కలుపుతున్నాం. ప్రొద్దున్న మానసికస్థితిని ఉంచుకున్నాం, ఆ మానసికస్థితిని తీసుకొన్నూ తీసుకొన్నూ ఆ మానసికస్థితికి తగినటువంటి సాంఖ్యయోగము అంటే భౌతికోపచారాలు 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, 5 తన్మాత్రలు, పంచతత్వాలు, మన మనో బుద్ధి చిత్తాలు ఎలా ఉంచుకోవాలో చూస్తున్నాం.

అలాకాకుండా ప్రపంచంలోనే ఒక విశాలమైనటువంటి కాస్మిక్ మైండ్ ఉంది. ప్రపంచం యొక్క మనోమయకోశం అనుకోండి. మనకు మనోమయకోశం ఎలా ఉందో, ఆ సంపూర్ణవిశ్వానికి సంబంధించినటువంటి మనోమయకోశం యొక్క 16 స్థితులలోను ఈ యోగవిద్యను ప్రవేశపెట్టటానికి. గాయత్రీవిద్యను ప్రవేశపెట్టటానికి, గాయత్రీమంత్రంతో పాటు ఏం చేశాం మనం? షోడశీవిద్యను కలుపుకుని యజ్ఞం చేసుకుంటున్నాం. వాతావరణ కాలుష్యం నివారణం అవ్వక ఏమవుతుంది అది? అంతటితో ఊరుకోవటంలేదు మనం. ఇంకొక స్టెప్ ముందుకు తీసుకెళ్ళాం యజ్ఞవిద్యను.

**దుర్గాసప్తశతి**

దుర్గా సప్తశతి ద్వారా ఇప్పుడున్నటువంటి వైవస్వత మన్వంతరం కాకుండా రాబోయేటటువంటి మన్వంతరంలో కావలసినటువంటి ప్రవేశమార్గాన్ని ఈనాడు దృష్టి ఉన్నటువంటి ఆత్మలకు సులభతరం చేస్తున్నాం.

ప్రకృతి నియమానుసారం అది ఎలాగూ జరుగుతుంది. దాంట్లో మనకేం తేడాలేదు. కాని మనం చేసేటటువంటి ప్రయత్నంలో, ఆ మహాకాలుడు యొక్క సంకల్పమే అది.

### ఏమిటా మహాకాలుడు యొక్క సంకల్పము?

3 విశేషమైనటువంటి ప్రకృతిక శక్తులు - **మహాకాళీ శక్తి, మహాలక్ష్మీ శక్తి, మహాసరస్వతి శక్తి.** "మహా" అనే పదం కలిపాం, అది అర్థం చేసుకోండి ఏం చేస్తున్నామో! అంచేత ఇది మానవులకు మాత్రమే సంబంధించినటువంటిది కాదు.

సృష్టి ఆదిలో సత్వరజస్తమో గుణాల యొక్క సంకేతముగా మహాకాల స్థితి.

***మహాకాళీ స్థితి అంటే ఏమిటి?***

**వనరులు ఉన్నాయి. కాని ఉపయోగించుకోవటం రాదు.**

ఇప్పుడు కంప్యూటర్ ఉంది. కంప్యూటర్‌లో ఎన్నో చెయ్యొచ్చు. కాని మనకు ఎంత వరకూ వచ్చు? ఓ డి.టి.పి చెయ్యగలం, ఓ ప్రింటవుట్ తియ్యగలం. అంతేనా కంప్యూటర్ చెయ్యగలిగేది? ఇంకా దాంట్లో చాలా రహస్యాలు ఇమిడి ఉన్నాయి. అసలు ఆ రహస్యాలు ఏవున్నాయో గూడా మనకు తెలీదు కంప్యూటర్‌లో. ఇది మహాకాళీ స్థితి. అంటే ఏమిటి?

*ఉన్నటువంటి వనరుల్ని, ఎన్నున్నాయో వనరులు మనం తెలుసుకోగలగటం.*

***రెండవది మహాలక్ష్మి స్థితి.***

**వనరులు ఉన్నాయి పరిపూర్ణంగా ఆ వనరుల్ని ఉపయోగించుకోవటం.**

**ఉన్నది ప్రతిదాన్నీ ఉపయోగించుకోగలగటం. మహాలక్ష్మీ స్థితి.**

***మహాసరస్వతీ స్థితి.***

అసలు వనరులే లేవు. బ్రహ్మ సృష్టి ఆదిలో, బ్రహ్మయొక్క గందరగోళం మీకు తెలీదు.

*"ఏం లేదు మాష్టారు మేము ఎక్కువ చెయ్యటం, మామాట ఎవడూ వినటం లేదు, ఎవడూ నన్ను*

*కలవటం లేదు, మేం ఏదేదో చేసేద్దాం అనుకుంటున్నాం, ఊడబొడిచేద్దాం అనుకుంటున్నాం.*

*అసలు గురువు గారికి ఏం చేతకాలేదు. నాకే అంతా చేతొచ్చు కానీ ..."*

ఏమిటి కాని? వనరులు లేవు. ఈ వనరులు లేని స్థితిలోనే బ్రహ్మ మొట్టమొదట అవస్థ పడతాడు. విష్ణువు యొక్క నాభినుంచి ఈయన గారు బయటికి వచ్చాడు, కళ్ళు తెరిచాడు. ఏముంది ఎదురుగుండా? ఏమీ లేదు. సృష్టి చెయ్యి అన్నారట. ఎక్కడ నుంచి చేస్తాడు సృష్టి? అప్పుడు మహాసరస్వతి. బ్రహ్మ యొక్క భార్య సరస్వతి అని చెప్తాం కదా! ఆ మహాసరస్వతి ఏం చేసింది, వనరులు లేకపోతే వనరులు సృష్టించుకుని సృష్టి చెయ్యాల్సివచ్చింది. సృష్టికి ముందు వనరులు!

అలాంటిది మనకు ఎన్ని వనరులు ఉన్నాయో! అంచేత బ్రహ్మకంటే మనమే చాలా అదృష్టవంతుం అసలు. మీకు తెలీటంలే అసలు. ఎంత అదృష్టవంతులమో అసలు. ఆయనకు వనరులే లేవు, మనకు కాస్తయినా వనరులు ఉన్నాయి.

*అంచేత ఈ మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతీ ద్వారా నూతన యుగమే కాదసలు*

*నూతన మనువుని కూడా మనం ఆహ్వానిస్తున్నాం.*

*నూతన మన్వంతరాన్ని కూడా మనం ఆహ్వానిస్తున్నాం.*





***దానికి ఎప్పుడు చేస్తున్నాం మనం ప్రయోగాలు?***

**రాత్రి చేస్తున్నాం.**

ఎంచేతంటే మన్వంతరం ఎప్పుడూ కూడా లయం అయిపోయిన తరవాత స్థితిలో వస్తుంది. దుర్గాసప్తశతి. అంచేత కాజువల్‌గా ఏదో నోటికొచ్చిన మంత్రాలు, చేతికందిన పుస్తకాలతో మనం చేయటంలేదు. వాతావరణ కాలుష్య నివారణానికి ఇంతకంటే అద్భుతమైనటువంటి ప్రణాళిక రాదు.

***ఎంచేత ఈ అద్భుతమైనటువంటి ప్రణాళిక వచ్చింది?***

గురువుల యొక్క అనుగ్రహం ఉంది కనక. అంచేత ఈ 3 పూట్లా మనం చేసేటటువంటి యజ్ఞాన్ని ఈ భావనతో, ఏదో ఆహుతులు వేసేస్తూ ఉంటాం, అక్కడ ఏదో ఇంత పొగ వస్తూ ఉంటుంది, చేసేస్తూ వుంటాం, తప్పేం లేదు. అది చేసినా శబ్దము దాని పని అది చేస్తుంది. ఎంచేతంటే శబ్దము యొక్క లక్షణమే చేతనత్వాన్ని మార్చటం. కాని తెలిసి చేస్తే ఇంకా చాలా బాగా వస్తుంది. ఇది వాతావరణ కాలుష్య నివారణ.

అంచేత వాతావరణ కాలుష్య నివారణకి రెండు విశేషమైన ప్రయత్నాలు చేస్తున్నాం మనం, పరివ్రాజకులుగా. గురువులు అనేక ప్రయత్నాలు చెప్పారు.

***మొదటి ప్రయత్నం ఏమిటి?***

పంచోపచార పూజ, షోడశోపచార పూజ యొక్క మానసిక స్థితిని 24 గంటలూ ఉంచుకోవటం. పూజా టైమప్పుడే కాదు. పూజ టైమప్పుడే కాదు ఆ స్థితిని ఉంచుకోవటం. అదేమిటి, మనకు గుర్తుచేస్తోంది.

**పుష్పాన్ని ఎప్పుడైతే భగవంతుడు చరణానికి ఇచ్చామో, నా యొక్క మంచి ఆలోచనలు మాత్రమే నీకు అర్పిస్తాను.**

**జలాన్ని ఎప్పుడైతే ఇచ్చామో ఎప్పుడైనా పవిత్రమైనటువంటి ఆలోచనలే నేను ఉంచుకుంటాను.**

ఈ భావన మీరు పూజ అయిపోయాక చేసుకుంటే లాభం లేదు. అంచేత పూజ చేశాను నాకు ఏం లాభం అంటారు. అసలు ఈ భావన ఏది? ఇది నిరంతరం ఉంచుకుంటూ షోడశోపచార స్థితికి ఎదిగేటటువంటి ఈ సాహసం మనం చూపించగలిగి, గీత, అనుగ్రహ మాలామంత్రము, దుర్గాసప్తశతి మంత్రాలు మనం ఉపయోగించుకోగలిగితే వాతావరణ కాలుష్యము నివారణ అవుతుంది.

---

*అనుగ్రహ మాలామంత్రము*

*ఓం భూర్భువః స్వః హ్రీం శ్రీం క్లీం తత్సవితుర్వరేణ్యం*

*భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్*

*హ్రీం శ్రీం క్లీం ఓం క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం స క ల హ్రీం శ్రీం*

---

# విశ్వకళ్యాణము

- సామూహిక మంత్రజపము
- భగవద్గీతా ఉపాసన
- సహస్ర నామాల పఠనం

సద్బుద్ధి కలిగినటువంటి వ్యక్తులు వాతావరణములో ఏవిధమైన కాలుష్యము లేకుండా ఉంటేనే విశ్వకళ్యాణం కోసం మీరు ఏదైనా చెయ్యగలరు.

అ లక్షా గృహంలో దారి తవ్వారు. తవ్వాక కుంతీదేవి, పంచ పాండవులు బయట పడ్డారు. ఓ చెట్టు క్రింద కూర్చుని ఉంది. మిగతావాళ్ళు వస్తున్నారు, భీముడు కాస్త బలవంతుడు కదా అమ్మను ఎత్తుకుని గబగబ ముందుకి వచ్చేశాడు. మన కేంప్‌లో లాగా ముందుకు వెళ్ళిపోయిన వాళ్ళు వెనక్కి చూసుకోకపోతే ప్రమాదం. కాస్త భీముడు ఎంతైనా పరవాలే. అంచేత వాళ్ళు వెనకపడిపోతారేమో అని భీముడు కాస్త ఆపాడు. పాపం కుంతీదేవిని ఓ చోట కూర్చోపెట్టాడు.

కూర్చోపెట్టగానే తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టటం మొదలెట్టింది కుంతీదేవి. "నాకేం ఖర్మ పట్టింది అసలు మీతోపాటు అడవిల్లోకి అక్కడికీ రావటానికి? నేను వెళ్ళిపోతాను రాజగృహంలోకి. గాంధారి నన్ను బాగానే చూసుకుంటుంది. మీతో పాటు నేను ఎందుకు రావాలి? అయినా అసలు నేను ఇంకో పెళ్ళి ఎందుకు చేసుకోకూడదు?" మన రాజరికపు వ్యవస్థలో, ద్వాపరయుగంలో చాలా సహజమే కదా! భీముడు నిర్ఘాంతపోతున్నాడు. ఈ లోపల పాపం యుధిష్ఠరుడు వచ్చాడు. నువ్వు ముందు అమ్మని నీమీద పెట్టుకుని గబగబ గబగబ రెండు కిలోమీటర్లు పరిగెట్టవయ్యా, పరిగెట్టాక ఓ చోట దింపు అన్నాడు. దించాక వీళ్ళందరూ మెల్లిగా వచ్చాక అప్పుడు కుంతి మళ్ళా మామూలు అయిపోయింది. అయ్యో ఇంత అవస్థ పడుతున్నావా అంటే ఆశ్చర్యపోతాడు భీముడు, ఎలా మారింది ఈవిడ మనస్సు అని. **కారణం ఏమిటట?**

**కుంతీదేవిని ఎక్కడ కూర్చోపెట్టాడో అక్కడ ఒక రాక్షసుడు వాళ్ళ తల్లితండ్రుల్ని చంపేశాడు. ఆ సంస్కారాలు కుంతీదేవి మీదకు కూడా ఎక్కాయి. వాతావరణ కాలుష్య నివారణ.**

అంచేత విశ్వ కళ్యాణార్థం చేసేటటువంటి పనులు వాతావరణ కాలుష్యాన్ని నివారణ చేయకుండా మీరు చేస్తే ఇప్పుడు ఇలాంటి పనులులాగే ఉంటాయి.

"వాళ్ళు సహకరించటంలేదు, వీళ్ళు సహకరించటం లేదు, వాడు లేడు, వీడు లేడు, ఒకడు గాలి ఎక్కిస్తూ ఉంటే, ఒకడు గాలి తీసేశాడంటారు. గాలి ఎక్కించటాలు, గాలి తీసెయ్యటాలు!"





గురువుగారి మీద ఎందుకు గాలి ఎక్కించటం, గాలి తీసెయ్యటం జరగలేదు?

మనలో ఉన్నటువంటి కాలుష్య నివారణ ఇంకా జరగటంలేదు.

అది జరగటానికి ఈ విధానాన్ని ఉపయోగించుకోండి. మొత్తం రవీంద్రనాథ్ ఠాగూర్ ఒక పద్యం వ్రాశాడు. చీకటి పడుతోంది సూర్యుడు అస్తమిస్తున్నాడు. నేను అస్తమిస్తున్నానే, ప్రపంచం అంతా చీకట్లోకి వెళ్ళిపోతోందే ఎలా అనుకుంటున్నాట్ట! నా బాధ్యత ఎవడు తీసుకుంటాడు? సూర్యుడు బాధ్యత ఎవడు తీసుకుంటాడు, ఇంకో సూర్యుడు తీసుకోవాలి. ఇంకో సూర్యుడు ఆ సౌర మండలంలో ఉండడు. అద్వైతం. నిజమైన అద్వైతం అది. ఇంకో సూర్యుడు ఉండడుగా ఆ సౌర కుటుంబంలో.

అప్పుడు ఒక చిన్న చిరాగ్‌బత్తి నేను చేస్తానులే అంది. తనవంతు తను చేస్తానే ఉంది.

ఆ అజ్ఞానాంధకారము, వాతావరణ కాలుష్యము ఎంతున్నా మీరు దీపంలాగా వెలుగుతూ ఉంటే మీ చుట్టుప్రక్కలకి రానివ్వకుండా ఉంటే, మీలో ఆ జ్యోతి ఆరిపోకుండా ఆపుకుంటే చాలు. అలాంటి జ్యోతులన్నీ ఓ పది చోట్లకి జేరితే ఆటోమాటిగ్గా విశ్వకళ్యాణానికి కావలసినటువంటి ప్రయత్నాలు మనం వెయ్యవచ్చు. కాని ఈ విశ్వ కళ్యాణానికి చేసేటటువంటి ప్రయత్నాలలో 3 సాధనలు మాత్రం గుర్తుంచుకోండి, దాన్ని ఎలాగ మీరు ఆచరణ చేస్తారు అన్నది.

**ఒకటి ఏమిటి అంటే శబ్దతరంగాల యొక్క సృష్టి ద్వారా సూక్ష్మ జగత్తులో ఒక మహా సముద్రాన్ని సృష్టించటం. దాన్నే సామూహిక మంత్రజపం అంటాం. అది ఒకటి కార్యక్రమం.**

**రెండవది, భగవద్గీత యొక్క ఉపాసనా పద్ధతి.**

**మూడవది సహస్రనామాల యొక్క పఠనము, దానిని పఠింప చేయటము.**

వాటి పేర్లలోనే మీకు తెలుస్తుంది కదా అది విశ్వకళ్యాణం కొరకు ఎలా ఉపయోగపడుతోందో అని. అంచేత ఈ మూడు కార్యక్రమాలు మంత్రశక్తిని సూక్ష్మ జగత్తులో ప్రవహింప చేయుట, సామూహికంగా. రెండు, గీత యొక్క భావన, ఉపాసన ఎక్కువగా ప్రచారంలోకి తీసుకురావటం. మూడవది సహస్రనామాలు. ఏ దేవతదైనా సరే. ఆ సహస్రనామాల యొక్క పారాయణ విపరీతంగా చేయించటం. ఇది సామూహిక కార్యక్రమాలుగా విశ్వకళ్యాణం కోసం మనం ప్రస్తుతం పరివ్రాజకులుగా ప్రతీవాళ్ళూ టేకప్ చేయవచ్చు.

దాని గురించి ఆలోచిస్తూ ఈ పరివ్రాజకా శిబిరాన్ని ఇక్కడతో ముగించం మనం. ప్రతీ నెలా మీరు ఎక్కడెక్కడికి వెళతారో అక్కడ మీరు పరివ్రాజకుల్ని తయారు చేసుకుంటూ ఉండాలి. స్వాధ్యాయాన్ని చేసుకుంటూ ఉండాలి. ప్రతీ టేప్‌ని మీరు వింటూ, ఇతరులకి వినియోగిస్తూ పరివ్రాజకా సమూహాలని తయారు చేస్తారని ఆశిస్తూ, ఆ గురువుల అనుగ్రహము మనమీద ఉంది కనకే ఇక్కడకు వచ్చాం.

అంచేత లభించాలని మనం ఆశించం. గురువుల అనుగ్రహం ఉంది. దాన్ని ఉపయోగించుకోగలం అని ఆశిస్తూ,

స్వస్తి

# హోమియోపతి

*పరివ్రాజకా శిబిరములో నేర్చుకునేటటువంటి కొన్ని ముఖ్యమైనటువంటి పాయింట్స్‌తో పాటు వైద్యవిధానం కూడా చాలా ముఖ్యమైనటువంటి పాత్ర వహిస్తుంది.*

ఆ వైద్య విధానానికి నేడు ప్రచారంలో ఉన్నటువంటి వైద్యవిధానం - అల్లోపతి వైద్యవిధానం సర్జరీలో చాలా అద్భుతమైనటువంటి ఘనతలు సాధించినా డ్రగ్స్ దగ్గరికి వచ్చేసరికి, మందుల దగ్గరికి వచ్చేసరికి అది వేసే మందుల వల్ల ఆ కొత్త రోగాలు ఎక్కువవుతాయి అన్నది ఆ మందుల పేకెట్ మీద వ్రాసినటువంటి సైడ్ ఎఫెక్ట్స్ చూస్తే తెలుస్తుంది మనకి. ప్రతీ దానికీ ఏ లిస్ట్ ఆఫ్ సైడ్ ఎఫెక్ట్స్ ఉంటుంది. అంచేత అది వేసుకుంటాం మనం, బాధ తగ్గుతుంది, మిగతా బాధలు వస్తూవుంటాయి.

అంటే మందులు వాడొద్దు, చెయ్యొద్దు అని కాదు కాని, ఒక సేఫ్ సిస్టమ్ ఇంకా ఎవాల్వ్ కాలేదు. అది ఎవాల్వ్ చెయ్యటానికి కావలసినటువంటి ప్రయత్నాలు సూక్ష్మ జగత్తులో చాలా విరివిగా జరుగుతున్నాయి.వ్యాధుల నివారణకి కావలసినటువంటి విశేషమైనటువంటి ప్రక్రియ కూడా పరివ్రాజకులు ఇది ఉద్దేశ్యంలో ఉంచుకుని మనసులో చెయ్యాలి.

*ఏమిటి?*

*ఒక ఆల్టర్ నేటివ్ సిస్టమ్, ఇప్పుడున్నటువంటి వైద్యవిధానానికి సతకాలిగా, వీలవుతే ఇప్పుడున్నటువంటి వైద్య విధానాన్ని డిస్‌ప్లేస్ చేసేటటువంటిగా ఉండేటటువంటి వైద్య విధానాన్ని మనం వెతుక్కుంటే రెండు వైద్య విధానాలు చాలా స్పష్టంగా మనకి ఎదురుగుండా కనిపిస్తూ ఉంటాయి. ఒకటి హోమియోపతి. ఇంకోటి ఆయుర్వేద.*

వాటిలో ఆయుర్వేద మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా ఎక్కువ ప్రచారాన్ని పొందుతున్నట్టు అనిపిస్తుంది మనకి. ఆయుర్వేద గురించి ఇప్పుడిప్పుడే హెర్బల్, ఏది మాట్లాడినా కూడా మన టి.వి ఎడ్వర్టయిజ్‌మెంట్ చూస్తో ఉంటే సూక్ష్మ జగత్తులోని మార్పులు మీరు అక్కడ చాలా స్పష్టంగా పట్టుకోవచ్చు. ప్రతీ ఎడ్వర్టయిజ్‌మెంట్‌లోనూ హెర్బల్ అనేమాట లేకుండా ఉండటంలే.

*అంటే అర్థం ఏమిటి?*

**మన చేతనత్వము హెర్బల్, వనౌషధులు వేపుకి షిఫ్ట్ అవుతున్నాయి.**

షిఫ్ట్ అయ్యేదేదో, జరుగుతున్నదేదో సవ్యంగా జరుగుతే మంచిది కదా అనేటటువంటి ఉద్దేశ్యంతో ఈ పరివ్రాజకా శిబిరంలో ఈ రెండు కోర్సుల్ని ఇంట్రడ్యూస్ చేస్తున్నాం మనం.





కాని ఇవి ఇంట్రడక్షన్ మాత్రమే అన్నది గుర్తుంచుకోండి. ఒక అథారిటీ ఉన్నటువంటి వ్యక్తి చెప్తోన్నటువంటి మాటలు కావు. అటు హోమియోపతి, ఇటు ఆయుర్వేదా రెండూ నాకు తెలియవు. అల్లోపతి అంతకంటే తెలియదు.

*కాని నాకు తెలిసింది ఏమిటీ అంటే ప్రజాభిప్రాయము, ప్రకృతి, గురువులు వైద్యవిధానంలో మార్పులు కావాలి అని కోరుకుంటున్నారు. అంచేత మనం మార్పటానికి తగిన మానసిక స్థితిని కనక తెచ్చుకుని ఉంటే, వాళ్ళ అనుగ్రహంతో దిగవలసినదేదో దిగుతుంది క్రిందకి.*

ఇది మనస్సులో ఉంచుకుని, ఇప్పుడు చెప్పబడుతోన్నటువంటి మాటలను ఒక ఎక్స్‌పర్ట్ యొక్క మాటలుగా కాకుండా యుగసంధి కాలంలో జరుగుతోన్నటువంటి మార్పులను పరిశీలించగలిగి, ఆ మార్పులు యొక్క దిశను ఇంగితం చేయగలిగేటటువంటి వ్యక్తిగా మాత్రమే తీసుకోండి వాటిని. అథారిటేటివ్ స్టేట్‌మెంట్స్ మాత్రము కావు.

మొదట హోమియో వైద్యవిధానాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేద్దాం. ఎందుకు మొదట హోమియో వైద్యవిధానాన్ని తీసుకోమని చెప్తున్నాను అంటే, ఎగ్జాట్ అపోజిట్ చాలా సులభంగా అర్థమవుతుంది. తెలుపు బాగా అర్థం అవ్వాలీ అంటే నలుపు ఉండాలి. నలుపు బాగా అర్థం అవ్వాలీ అంటే తెలుపు ఉండాలి. ఒకదానికొకటి బ్యాగ్రౌండ్. అంచేత ఎగ్జాట్ అపోజిట్.

అల్లోపతీ ఏం ట్రై చేస్తుంది, యాసిడ్ ఫార్మ్ అవుతోంది, ఆల్కలీ కలుపుతాం. చేదుగా ఉంది, తీపి కలుపుతాం. యాంటీపతి. విపరీతమైనటువంటి ప్రోసెస్. మంటగా ఉందా, నీళ్ళు చల్లెయ్! డైల్యూట్ చేసెయ్! ఈ విధమైనటువంటి పరిస్థితులు మనం చేసుకుంటూ ఉంటాం.

**హోమియోపతిలో లైక్ క్యూర్స్ లైక్.**

*మీకు ఏ విధమైనటువంటి బాధ ఉన్నదో అదే బాధ కలగజేసేటటువంటి పదార్థాన్ని వాడతాం.*

అ తేడా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఈ తేడా అర్థం అవుతే మీరు చాలా సులభంగా చాలామంది హోమియోపతిస్టు కంటే బెటర్ హోమియోపతిస్టు అవుతారు. ఒకొక్కసారి ఏమవుతుందంటే వాక్ జాలములో పడిపోయి, రోగుల సమూహములో పడిపోయి సిస్టమ్ యొక్క బేసిక్ ఆలోచనా విధానాన్ని మనం మర్చిపోతాం.

**అల్లోపతిలో మనం ఏం చేస్తున్నాం? యాంటీ, అపోజిట్. యాసిడ్ ఫార్మేషన్ ఉంటే దాన్ని న్యూట్రలైజ్ చెయ్యటానికి కావలసినటువంటి మందు వేస్తాం మనం.**

**హోమియోపతిలో యాసిడ్ ఫార్మేషన్ జరుగుతే యాసిడ్ ఫార్మింగ్ డ్రగ్సే వేస్తాం. ఇది ఫండమెంటల్‌గా తేడా అది.**

ఈ తేడాను అర్థం చేసుకోవటానికి హోమియోపతీ కనిపెట్టినటువంటి వ్యక్తి యొక్క జీవితచరిత్ర తెలుసుకోవటం చాలా ముఖ్యం మనం.

***అంటే మళ్ళా మనం ఎక్కడికెళ్తున్నాం?***

ఒక శాశ్వతమైనటువంటి, సనాతనమైనటువంటి, నిత్యనూతనమైనటువంటి విషయము.

***ఏమిటి నిత్యనూతనము, శాశ్వతము, సనాతనము?***

**రోగ నివారణ.**

ఏ మందులైనా వాడండి, ఏ విధానాన్నైనా మీరు ఉపయోగించుకోవటానికి ప్రయత్నం చేయండి. మన ఉద్దేశ్యం ఏమిటి? రోగ నివారణ. అప్పుడూ రోగ నివారణ జరిగేది, ఇప్పుడూ రోగ నివారణ జరుగుతోంది, తరవాత కాలంలో కూడా రోగ నివారణ జరుగుతుంది. అంచేత రోగ నివారణ అనేది కూడా ఒక వేదిక సత్యమే. ఆ వేదిక అనేటటువంటి అడ్జెక్టివ్ మనం ఎక్కడెక్కడ వేస్తామో తెలియకపోతే చాలా కన్ఫ్యూజను.

మహేష్ యోగి స్పీచెస్ అవీ చూస్తూ ఉంటే చాలా మందికి ప్రతీ దానికి, మన తెలుగు గంగ ప్రాజెక్ట్, తెలుగు విజ్ఞానపీఠము అలా ప్రతీ దానికి తెలుగు కలపటం ఒక ఆనవాయితీ మనకు అయినట్టే, ఇప్పుడు అదొక ఫ్యాషన్ అయిపోయిందేమో, ప్రతీ దానికి వేదిక వేదిక అని కలపాలి. ప్రతీ దానికి వేదిక అని మనం కలపటంలే. ఆ వైదిక అనేటటువంటి పదం ఎప్పుడు వాడబడినా ఈ మూడూ ఉంటాయి అందులో కామన్‌గా. నిత్య నూతనము, రోగ నివారణ ఎప్పుడూ కావలసిందే. శాశ్వతమైనది రోగ నివారణ అనేటటువంటి పదం ఉందే అది ఎప్పటికీ ఉండాల్సిందే. మనిషి ఉన్నంత వరకూ ఏదో ఒక వైద్య, రోగ నివారణా సిస్టమ్ ఉండాల్సిందే. అది పురాతనముగా వస్తూవుంటుంది. శాశ్వత, సనాతన, నిత్యనూతన సత్యాలు ఎప్పుడైతే మన దగ్గరకు వస్తాయో దానిని వైదిక సత్యాలు అంటాం.

అంచేత రోగ నివారణకి ఉన్నటువంటి సత్యాలలో అల్లోపతి నుంచి అసలు హోమియోపతి వేపుకి, హోమియోపతి వేపు నుంచి ఆయుర్వేదం వేపుకి అసలు ఎందుకు మన ప్రయాణం జరుగుతోందో అన్నది ఫండమెంటల్‌గా అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తే హోమియోపతి యొక్క ముఖ్య లక్షణం చూడండి, ఏం చెప్పుకున్నామో మనం. హానిమాన్, డాక్టరీ విద్య చదివాడు.

***ఎందుకు హానిమాన్ గురించి నేను మళ్ళా చెప్పాల్సి వచ్చింది?***

వైదిక అనేసరికల్లా 3 పదాలు గుర్తు వస్తాయి. ఋషి. దేవత. ఛందస్సు. ఇవి లేకుండా వైదిక అనే పదం మనం వాడలేము. వైదిక అనే పదం వాడితే ఖచ్చితంగా ఒక ఋషి ఉండాలి, ఆ ఋషికి సంబంధించినటువంటి దేవత ఒకటి ఉండాలి, ఆ దేవతకి సంబంధించినటువంటి ఛందస్సు ఒకటి ఉండాలి.

*మరి ఇక్కడ ఋషి ఎవరు హోమియోపతికి అంటే "హానిమాన్". హానిమన్ మొట్టమొదట దీనిని దర్శించాడు. అసలు హోమియోపతి వైద్య విధానాన్ని మనకి అందుబాటులోకి తెచ్చినటువంటి వ్యక్తి*

*శామ్యూల్ హానిమాన్. జర్మన్.*

దేవత - ఏ దేవతను దర్శించాడు? రోగ నివారణ చెయ్యటానికి కావలసినటువంటి దేవత. ఆ దేవత యొక్క స్వరూపం ఎలా ఉంటుంది, ఆ దేవత యొక్క అయుధాలు ఎలా ఉంటాయి? ఆ దేవత





సాధించేటటువంటి పనులు ఎలా ఉంటాయి అనేటటువంటిది ధన్వంతరి అనేటటువంటి పేరుతో, అశ్వనీ దేవతలు అనేటటువంటి పేరుతో మన వేద విజ్ఞానంలో మనం చదువుకుంటూ ఉంటాం. కాని దాని గురించి ఇప్పుడు ప్రస్తుతం మనం మాట్లాడుకోవద్దు.

ఛందస్సు - ఛందస్సు అంటే ఏం చెప్పాను నేను? ఆ జ్ఞానాన్ని ఆవరించుకుని ఉండేది. బి కాంప్లెక్స్ మాత్ర వేసుకోవాలి, బి కాంప్లెక్స్ పౌడర్ డైరెక్ట్‌గా వేసుకోం. ఏం చేస్తాం, ఓ కాప్స్యూల్ ఉంటుంది. ఆ కాప్స్యూలు ఛందస్సు. ఆవరించి ఉంటుంది ఆ జ్ఞానాన్ని. ఆ దేవతని ఆవరించి ఉంటుంది. అంచేత ఆ ఛందస్సు అనేది ఏ పదం మనకి చెప్తుంది అంటే అది గాయత్రీ ఛందస్సు, ఏ ....... లో ఉంది, అందులో ఎన్ని అక్షరాలు ఉన్నాయి, ఇది ఛందస్సు కాదు.

***ఏమిటా ఛందస్సు?***

**ఆ విశేషమైనటువంటి దేవతాశక్తిని మన వరకూ తీసుకు రావటానికి ఒక కంటైనర్ కావాలి. ఆ కంటైనర్‌ని మనం ఛందస్సు అంటాం.**

ఇది గుర్తుంచుకుని హానిమన్ చేసినటువంటి ఒక ప్రయోగాన్ని చూడండి మీరు.

*ప్రపంచంలో ఏ అద్భుతమైనటువంటి మార్పు వచ్చినా అది అనుకుని చేసినది కాదు. ఇది గూడా గుర్తుంచుకోండి మీరు. ఎంచేతంటే మీ ద్వారనే ప్రపంచానికి ఒక అద్భుతమైనటువంటి వైద్యవిధానం అందివ్వబడుతుందేమో. చాలా త్వరలో ఆ నూతన వైద్యవిధానము యొక్క స్వరూపము బయటికి రావచ్చు అది అందివ్వబడాలి అంటే దానికి తగిన ప్రిపరేషన్స్ మీలో ఉండాలి. దానికి మీకు ముందు వస్తే మీ ముందు ఆ సంఘటనలు జరుగుతే, దాన్ని గుర్తించగలగాలి మీరు.*

అంచేత దాన్ని గుర్తించటానికి ఈ విషయం ఎప్పుడూ గుర్తుంచుకోండి. నిజంగా తెలివైనవాడు, కావాలని చూసేవాడికి కనిపించదు. ఇంకోడెవడికో కనిపిస్తూ ఉంటుంది. ఆ ఇంకోడు ఎవడో అవుదాం మనం. ఒక నూతన యుగంలో కావలసినటువంటి వైద్య విద్యను దర్శించగలిగేటటువంటి ఋషి, ఆ వైద్య విధానానికి కావలసినటువంటి శక్తి - దేవతను దర్శించే వ్యక్తులుగా మీరు రూపొందాలీ అంటే హానిమాన్ యొక్క జీవితములో జరిగిన సంఘటన గమనించుకుందాం.

మంచి డాక్టరు అతను. అల్లోపతీ వైద్య విధానాన్నే బాగా చదువుకున్నాడు. ఒక అంటువ్యాధి బాగా ప్రబలింది. బాగా అంటువ్యాధి ప్రబలితే దానికి ఏం మందు ఇవ్వాలో ఎలాగ మందివ్వాలో తెలియనటువంటి పరిస్థితుల్లో చాలామంది వ్యక్తులు చచ్చిపోయారు. అంటువ్యాధి అంటే అంతేకదా, పూర్వకాలంలో వచ్చే అంటువ్యాధి ఏం చెయ్యాలో తెలియలేదు అతనికి. నిరాశ చెందాడు. నేనేం డాక్టర్ని, నేనేం చెయలేకపోయానే అని. నిరాశ చెంది, తను గూడా కొంచెం అనారోగ్యంగా ఉండటం వల్ల ఒక పల్లెటూరికి వెళ్ళిపోయాడు. ఒక పల్లెటూరికి వెళ్ళిపోయాక, ఆ పల్లెటూర్లో యాక్సిడెంటల్‌గా,

*కాని ఈనాడు మనం వెనక్కి తిరిగి చూస్తే ఆ యాక్సిడెంటే జరిగి ఉండకపోతే అసలు హోమియో వైద్యవిధానమే ప్రపంచంలోకి వచ్చివుండేది కాదు.*

యాక్సిడెంటల్‌గా సింకోనాబార్క్ అని ఒక చెట్టు యొక్క పై బెరడు కషాయం త్రాగాడు. యాక్సిడెంటల్‌గా. కషాయం త్రాగటం చాలామందికి అలవాటే కదా, మిరియాలు కషాయాలూ అవీ త్రాగుతోన్నట్టే ఆ పల్లెటూర్లో ఆ కషాయాన్ని ఇస్తారు కాబోలు. ఎందుకు త్రాగాడో, ఎలా త్రాగాడో మాత్రం ఏ పుస్తకంలోనూ వ్రాయలేదు. యాక్సిడెంటల్‌గా ఆ కషాయాన్ని త్రాగాడు. తాగ్రితే ఏం జరిగింది? నెక్స్ డే మలేరియా జ్వరం అతనికి వచ్చింది. అంచేత ఈ మలేరియా జ్వరం వచ్చినప్పుడు, మామూలుగా అవుతే జ్వరం వచ్చింది అనుకుంటాం, సరిపోతుంది.

*వైద్యవిధానాన్ని ఆవిష్కరింపబడినటువంటి సమయం ఆసన్నమయింది కనక అతని మనసులోకి దూరిందేమో, "ఎందువల్ల నాకు ఈ చలి జ్వరం వచ్చింది? పొద్దున్నే కషాయం త్రాగాను కదా, దీనివల్ల వచ్చిందేమో!"*

"మరి ఎలా తెలుస్తుంది నాకు దానివల్ల వచ్చిందో లేదో?" తన అటెండర్ ఉన్నాడు అక్కడ. వాడ్ని పట్టుకుని త్రాగించాడు. వాడికీ వచ్చింది చలి జ్వరం. ఇంకోడికి ఎవడికో త్రాగించాడు, వాడికీ చలి జ్వరం వచ్చింది. మరి చలి జ్వరం వచ్చాక ఏం చెయ్యాలి? పల్లెటూర్లో ఉన్నాడు. ఏం చెయ్యాలో తెలియలేదు.

**ఒళ్ళు మండి ఆ కషాయాన్నే మళ్ళా త్రాగాడు. పోయింది.**

*యాక్సిడెంట్. కాని యాక్సిడెంట్‌లో ఉన్నటువంటి ఇన్సిడెంట్స్, సంఘటన! మన జీవితంలో కూడా ఆ నూతన వైద్య విధానానికి కావలసినటువంటి ఇన్సిడెంట్స్ చాలా జరుగుతున్నాయి.*

దాన్ని కనక మనం జాగ్రత్తగా గమనించుకోగలుగుతే ఆ కొత్త వైద్య విధానాన్ని మనం పట్టుకో గలుగుతామేమో. అందుకు ఈ ఉదాహరణలు ఇచ్చేది. ప్రతీదీ అంతే.

డయాబెటిక్ పేషెంట్స్‌కి తీపి కావాలి అనేటటువంటి దానికోసం ఎవడూ ప్రయత్నం చెయలేదు. ఒకడు కోల్తారు మీద ఎక్స్పరిమెంట్స్ చేస్తున్నాడు. కోల్తార్ మీద ఎక్స్పరిమెంట్స్ చేస్తూ ఉంటే చేతికి అంటుకుంటుంది కదా, అవంతా కడుక్కుని ఇంటికొచ్చాడు రాత్రి ఏ 11 గంటలకో. ఇంటికొచ్చిన తర్వాత తినటం మొదలెడితే అంతా తీపి తీపి తీపి. ఇంక ఒళ్ళు మండింది ఆయనకి భార్యగారి మీద, అన్నిట్లోనూ ఇంత పంచదార పోశావేంటని. ఆవిడగారి అదృష్టం ఆ రోజు ఎందులోనూ పంచదార వెయ్యలేదు. అదే చెప్పింది ఆవిడ. "నేను నమ్మను" అన్నాడు. "నమ్మక పోవటం ఏమిటి? నేనసలు ఎందులోనూ పంచదార వెయ్యలేదు." "మరి ఇంత తీపిగా ఉందేమిటి?" గుర్తు చేసుకున్నాడు చివర ఏం చేశాడో లేబరేటరీలో. నేను చెయ్యి కడుక్కున్నాను, అని ఉత్తి వేళ్ళు నాక్కున్నాడు. ఉత్తివేళ్ళు నాక్కుంటే తియ్యగా ఉంది. పిచ్చి . తీపిగా ఉంది. శాకరిన్! ఆ కోల్‌తార్ డిస్టిలేషన్ యూనిట్‌లో శాకరిన్ అలా బయటికొచ్చింది. ఆ రోజు ఆయన బాగా కడుక్కుని ఉంటే?

అంచేత మీరు చాలా జాగ్రత్తగా చేతులు శుభ్రంగా కడుక్కోకండి. ఏమో ఏం మిస్సయిపోతామో! అంచేత తెలియదు, ఎప్పుడు ఏం వస్తుందో మనకి, అంచేత అనేక, ఈ దివ్యమైనటువంటి ఔషధ ప్రక్రియ కాని, మానవ జాతికి ఉపయోగ పడేవి కాని ఇలా యాక్సిడెంట్స్‌గానే వస్తూవుంటాయి.





సరే ఆ సింకోనాబార్క్, ఆ చైనాబార్క్ త్రాగటం వల్ల మలేరియా జ్వరం వస్తుంది, మళ్ళీ దాన్ని త్రాగటం వల్ల మలేరియా జ్వరము పోతుంది అనేటటువంటి విషయాన్ని చూసుకున్న తరవాత ఇంకా ఏం ఉంది? పద్ధతి తెలిశాక ఇంక చేసేదేం లేదుకదా, రకరకాలైనటువంటి పదార్థాల్ని కషాయాలు చేసుకుని త్రాగెయ్యటం, త్రాగేసిన తర్వాత దానివల్ల మన శరీరంలో వచ్చినటువంటి మార్పుల్ని గమనించుకోవటం. గమనించుకుని దాన్ని లిస్ట్ తయారు చెయ్యటం. లిస్ట్ తయారు చేసిన తరవాత ఆ లక్షణాలు కలిగిన రోగి ఎవడైనా వస్తే ముక్కు మూసేసి ఆ కషాయాన్ని వాడి నోట్లో పోసెయ్యటం. తగ్గిపోవటం మొదలెట్టాయి. మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా ఈ సిస్టమ్‌ని ఆయన చాలా స్పెషలైజ్ చేశాడు, కషాయాల సిస్టమ్.

*కషాయాల సిస్టమ్ అయిన తర్వాత హానిమన్ అందచేసినటువంటి ఇంకొక విచిత్రమైనటువంటి వరం - పొటెన్సీ అంటే పదార్థము యొక్క రోగ నివారణా శక్తిని పెంచటం.*

హోమియోపతి మందులు వాడే వాళ్ళకి పొటెన్సీస్ గురించి కొంచెం తెలుసు. ఎక్స్ పొటెన్సీస్ ఒకటి, సెంటిసిమెన్ పొటెన్సీస్ ఒకటి, రెండు రకాలైనటువంటి పొటెన్సీలు వాడతాం. ఆ పొటెన్సీలు ఎలా వాడినా సిస్టమ్ ఏమిటీ అంటే కషాయాన్ని మనం తయారు చేసుకున్నాం. ఏ కషాయాన్ని తయారు చేసుకున్నాం? ఏదో ఒక పదార్థం యొక్క కషాయాన్ని తయారు చేసుకున్నాం. ఆ పదార్థం యొక్క కషాయాన్ని ఒక చుక్క ఒక బాటిల్‌లో వేసుకుని, 9 చుక్కలు అల్కహాల్ వేసుకుని దాన్ని 10 సార్లు టపా టపా టపా అని బాదాం, ఓ పుస్తకం మీద. వన్ ఎక్స్ అంటాం దాన్ని. ఎక్స్ అంటే పది అని. అందులోంచి ఒక చుక్క తీసుకున్నాం మళ్ళీ 9 చుక్కలు అల్కహాల్ వేశాం మళ్ళా 10 సార్లు బాదాం. 2 ఎక్స్ (2X). సాధారణంగా ఇక్కడ మనం ఇచ్చేటటువంటి మందులు ఎక్కువగా 6 ఎక్స్‌లో ఉంటాయి. అంటే ఏం చేశామో అర్థం అయ్యింది కదా, 6 సార్లు ఒకొక్క చుక్కా తీసుకుని టపా టపా టపా అని 60 సార్లు బాదాం అన్నమాట.

***బాదితే ఏమవుతుందట?***

*ఔషధం యొక్క రోగ నివారణ శక్తి పెరుగుతుంది,*
*ఔషధం యొక్క భౌతిక స్వరూపం పోతుంది అని తేల్చాడు హానిమన్.*

అంచేత అన్నీ ఒకలాగే ఉంటాయి. చేదుగా ఉండేటటువంటి కషాయం అయినా, తీయగా ఉండేటటువంటి పదార్థం అయినా, ఒకొక్క చుక్క తీసుకుని దాంట్లో 9 చుక్కలు ఆల్కహాల్ కలుపుతూ ఉంటే ఏమవుతుంది? దాని యొక్క భౌతిక స్వరూపము పోతుంది. కాని ఏం పెరుగుతుంది? దాని యొక్క రోగ నివారణా సామర్థ్యము పెరుగుతుంది. ఇంక ఓపికే.

***తరవాత ఏం చేశాడు?***

ఒక చుక్క తీసుకుని 99 చుక్కల ఆల్కహాల్ కలపటం మొదలెట్టాడు. వందసార్లు బాదాడు. ఒకటి, అందులోంచి ఒక చుక్క తీసుకున్నాడు, మళ్ళీ వంద సార్లు బాదాడు. బాదటం అంటే అర్థమైంది కదా, ఒకే షేక్ చేసి కొడతాడన్నమాట. అలాగ 30 సార్లు చేస్తే మనం వాడుకునేటటువంటి 30 పొటెన్సీ వస్తుంది. అంటే పాపం ఆ డాక్టర్‌కి ఇదివరకు చేతులు ఎలా పడిపోయాయో ఊహించుకోండి, ఇప్పుడైతే మెషిన్స్‌తో చేస్తున్నారు కాని.

ఇది కాకుండా వన్ థౌజండ్ పొటెన్సీ అంటే వెయ్యిసార్లు బాదాలి. ఒకొక్కసారి వంద వంద సార్లు చొప్పున ప్రతీసారి ఒక చుక్క తీసుకుంటూ ఉండటం 99 ఆల్కహాల్ కలుపుతూ ఉండటం. అప్పుడు మామూలు అంకెలు వేస్తామే మనం 6, 30, 200 ఆ పొటెన్సీస్ వస్తాయి. దీనిని గుర్తుంచుకోండి మీరు.

దీనియొక్క విశేషమైనటువంటి ప్రభావం ఎలా చూపిస్తుంది మన శరీరం మీద అనేది ఈ క్లాస్‌లో మనం డైరెక్ట్‌గా చెప్పలేం కాని, హనిమాన్ 3 కారణాలు చెప్పాడు. ఆ 3 కారణాలు హనిమన్, పూర్తిగా భారతీయ యోగవిధానం మీద ఏ మాత్రము జ్ఞానం లేనటువంటి వాడు డెవలప్ చేశాడు దాన్ని.

**ప్రతీ రోగానికీ గూడా మూడే కారణాలు ఉంటాయి అన్నాడు.**

*అతను వాడినటువంటి పేర్లు ఏమిటి అంటే సోరా, సిఫిలిస్, సైకోసిస్.*

మనం కాస్త జాగ్రత్తగా గమనిస్తే సత్వ రజ స్తమో గుణాల ద్వారా ఈ ప్రకృతి ఏర్పడుతోంది అని, అసలు ప్రకృతిలో జన్మించటమే ఒక పెద్ద రోగం అని, భవ రోగం అని చెప్పుకుంటూ ఉంటాం కదా. అసలు ఇదే పెద్ద రోగం మనకు అసలు. ఈ జన్మించటమే. ఈ రోగాన్ని పోగొట్టటానికి హోమియోపతి ఖచ్చితంగా ఉపయోగపడుతుంది అని చెప్పి అతను ఒక దర్శనము చేశాడు.

*7 తరాలపాటు మానవజాతి చరిత్ర, మొత్తం మానవులందరూ గూడా కేవలం హోమియో వైద్యవిధానాన్ని అర్థం చేసుకుని వాడితే ఇంక రోగం ఉండదు. అసలు ప్రపంచ చరిత్రలోంచే రోగ నివారణ మనం చేసెయ్యగలం అని అతను ఘంటాపథంగా చెప్తాడు.*

కాని పాయింట్ అర్థం చేసుకోండి అతను ఎలా చెప్పాడో దాన్ని. అతను చెప్పటానికి ఏమిటి కారణం? సోరా. సోరా అంటే రజోగుణం. అతను రజోగుణం అని పేరు చెప్పలేదు దురదలు అన్నాడు.

ఏ దురదయినా ఉండొచ్చు. రజోగుణం అంటే అంతేకదా దురద, డబ్బు కోసం దురద ఉండొచ్చు, పిల్లల కోసం దురద ఉండొచ్చు, పెళ్ళి కావటం లేదని దురద ఉండొచ్చు, రకరకాల దురదలు. ఆ జనరలైజ్డ్ స్టేట్‌మెంట్ సోరా. అంచేత అతను ఏం చెప్తాడు, సోరా లేకుండా అసలు రోగమే లేదు అన్నాడు.

*మన యొక్క యోగవిజ్ఞానం కూడా రోగనివారణకి డైరెక్ట్‌గా ఒక ఫార్ములా ఇస్తుంది. సర్వారంభ పరిత్యాగి, అసలు ఏ కోరికలు లేని స్థితిలో కనక మీ మనస్సుని ప్రతీరోజు మీరు అరగంట సేపు ఉంచుకోగలిగితే అసలు ఏ రోగమూ రాదు.*

ఇది కరెక్టే అని మహేష్ యోగి చేసినటువంటి ప్రయోగాలు చాలా స్పష్టంగా మనకు తెలుపుతూ ఉంటాయి. మహర్షి ఎఫెక్ట్ అని న్యూజిలాండ్‌లో, ఏమిటి దాని కేపిటల్, నాకు గుర్తు రావటం లేదు. న్యూజిలాండ్ కేపిటల్ .. అక్కడ ఒక స్థూపం కట్టారు మహర్షి యోగిది. ఎక్కడ కట్టారు తీసుకెళ్ళి? ఒక స్లమ్ ఏరియాలో అద్భుతమైనటువంటి హంతకులు అంటే మన స్టువర్ట్‌పురం టైప్ ఏరియాలో తీసుకొచ్చికట్టారు. అక్కడేం చేశారు? నాలుగు దిశలల నార్త్, వెస్ట్, ఈస్ట్, సౌత్, క్రియేటివ్ ఇంటిలిజెన్స్ మెడిటేషను! పేరు రకరకాలుగా పెడుతూ ఉంటారు.





**కాని అన్ని మెడిటేషన్స్ యొక్క ఉద్దేశ్యం ఏమిటీ అంటే**

**ఆలోచనారహిత స్థితిలో మీరు చేరుకోగలగటం.**

ఆ స్లమ్ ఏరియాకి చుట్టూరా వీళ్ళు నలుగురూ కూర్చుని ప్రొద్దున్న ఓ అరగంట సేపు, సాయంత్రం ఓ అరగంట సేపు ధ్యానం చేసుకుని వచ్చేసేవారంతే. ఇంకేం చేసేవాళ్ళు కాదు, వాళ్ళకి లెక్చర్లు ఇచ్చేవాళ్ళు కాదు, మీరు మంచిగా మారాలి, మీరు మారకపోతే ఎట్లా అనిగూడా ఏం చెప్పలే. అసలు అది జరుగుతోందని గూడా తెలీదు అక్కడున్నవాళ్ళకి. వీళ్ళు ఎవరో వచ్చేవారు, గది అద్దెకు తీసుకున్నారు, ప్రొద్దున్నా సాయంత్రం వచ్చి ధ్యానం చేసుకుని వెళ్ళిపోతూ ఉండేవారు.

మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా ఒక రెండు మూడు సంవత్సరాలలో ఆ మొత్తం ఏరియాలో అపరాధ ప్రవృత్తి మాయమైపోయి రివర్స్ గ్రాఫ్ వచ్చిందట. అపరాధం చేయటం మానేసి ఇంక వాళ్ళు ఇతరులకి సహాయపడటం మొదలెట్టారు. మళ్ళీ అనుమానం వచ్చింది, వాళ్ళంతట వాళ్ళే మారిపోయారేమోనని. వీళ్ళు మెడిటేషన్ మానేశారు. మళ్ళా మొదలు.

> *అంచేత రోగనివారణకి మీరేదో ఈ హోమియోపతి, ఈ ఆయుర్వేద అని వెంపర్లాడకండి.*
>
> *నా భయం నాది.*

అంచేత మీ (రోగాలకి) సోరా, దురదలు కారణం అన్నాడు.

### *దురద ఏమిటి, పెద్ద దురద?*

కోరికలు ఉండటమే. కోరిక అనేటటువంటి దురదే లేకపోతే రోగమే ఉండదు. దాన్ని **"సోరా"** అనేటటువంటి పేరు ఆయన చెప్పాడు, మన భారతీయ సంస్కృతి <u>రజోగుణము</u> అని చెప్పింది దాన్ని.

ఈ రజోగుణం నుంచి ఇంకొక రోగ విధానం బేసిస్ ఉంది అన్నాడు. సిఫిలిస్. సిఫిలిస్ అనేటటువంటి రోగం గురించి ఆయన చెప్పలేదు. **"సిఫిలిస్"** అనేటటువంటిది ఒక ఘనమైనటువంటి రోగ లక్షణం. ఘనం అంటే నా ఉద్దేశ్యం బరువైనటువంటి రోగ లక్షణం. మానవ శరీరములో బరువును తెచ్చేటటువంటి రోగ లక్షణం. *బరువుని తెచ్చేటటువంటి రోగలక్షణాన్ని మన భారతీయ సంస్కృతిలో ఏ లక్షణాలతో చూపిస్తారో తెలుసా మీకు?*

బరువు, కదలడు, జాడ్యము. <u>తమోగుణము.</u> తమోగుణం వల్ల వచ్చేటటువంటి లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి కొన్ని అని చెప్పాడు.

ఇవి రెండూ కాకుండా **"సైకోటిక్,"** <u>సత్వగుణం</u> వల్ల వచ్చేటటువంటి రోగాలు.

3 రకాలైనటువంటి రోగాలను అతను చాలా డీటైల్డ్‌గా వివరించి ఆర్గనాన్ అనేటటువంటి ఒక ఎఫొరిజమ్, యోగ సూత్రాలు లాగా వ్రాశాడు, 246 ఎన్నో ఉన్నాయి అందులో. ఈ 246 ఎఫొరిజమ్స్ హోమియోపతి వైద్య విధానాన్ని అర్థం చేసుకునేటటువంటి వాడు మొట్టమొదట చదువుకోవాలి.

R.N.I. No. APTEL 06225 / 1 / 1 / 99 - TC

అంచేత హోమియోపతీ వైద్య విధానం యొక్క 3 లక్షణాలు అర్థమయ్యాయి కదా, 3 సూత్రాలు.

మొట్టమొదటిది లైక్ క్యూర్స్ లైక్. ఏ విధమైనటువంటి రోగం మీకు వచ్చిందో అదే రోగాన్ని క్రియేట్ చేసేటటువంటి పదార్థాన్ని మీరు లోపలికి తీసుకోవాలి.

రెండవది ఏమిటి? ఆ రోగం రావటానికి 3 రకాలైనటువంటి కారణాలు ఉన్నాయి. సోరా, సిఫిలిస్, సైకోసిస్.

మూడవది ఏం చెప్తున్నాడు, ఇవంతా రావటానికి కారణం భౌతిక శరీరం కాదు. వైటల్ ఫోర్స్ అని మన శరీరంలో ఒక విశేషమైనటువంటి శక్తి ఉంటుంది. ఆ వైటల్ ఫోర్స్‌నే మనం కోరికలు అంటాం. కోరికల యొక్క ప్రేరణ వల్లే రోగాలు ఏర్పడుతూ ఉంటాయి. ఆ కోరికల మధ్య మనం సంతులన సాధించ గలుగుతే, ఏవిధంగా మనం సంతులన సాధిస్తాం?

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్, నేచర్ ఈజ్ అవర్ టీచర్ అనేటటువంటిది పెడితే మనకు ఏ
మందులూ అక్కర్లే. అసలు. అంచేత దాన్ని మళ్ళీ గుర్తుంచుకుని, హోమియో వైద్య విధానం
మొదలెట్టేసి మీరు డాక్టర్లు అయిపోతే అయిపోవచ్చుగాక, కాని మీరు మాత్రం హోమియోపతీ
మందులు, అల్లోపతీ మందులు, ఆయుర్వేదిక్ మందులు తీసుకోరు. మీకు మాత్రము అంతకంటే
ఒక అద్భుతమైనటువంటి రక్షణాకవచం ఉన్నది. దాన్ని మాత్రం మీరు మర్చిపోకండి.

ఇది గుర్తుంచుకుంటూ హోమియో వైద్య విధానంలోని సూత్రాలు నేర్చుకోటానికి "ఆర్గనాన్" అనేటటువంటి హానిమాన్ వ్రాసినటువంటి ఒక బుక్ ఉంది. 246 ఎఫొరిజమ్స్ ఉన్నాయి అందులో. ఎఫొరిజమ్స్ అంటే సూత్రాలు. దాన్ని మీరు రోజుకి 5 సూత్రాలు చొప్పున చదువుకుంటూ మెల్లిమెల్లిగా ఆ 246 ఎన్నిసార్లలో పూర్తి చేస్తారో, ముందు అది పూర్తవుతే కాని హోమియో వైద్య విధానం గురించి క్లాసులు తీసుకున్నా మీకేం అర్థం కావు. బేసిస్ అది. అంచేత ఇది గుర్తుంచుకోండి.

హోమియో క్లాసులు ఇక్కడ పెడదామని నా కోరిక. ఒక విధంగా కళ్యాణిగారు వస్తున్నారు కనుక చెప్తారు, ఆవిడ క్లాసులు తీసుకుంటారు ఇక్కడ. కాని ఆ క్లాసులు తీసుకునేముందు 246 ఎఫొరిజమ్స్ ఉన్నాయి. మూడు మూడు లైన్లు, నాలుగు నాలుగు లైన్లు, రోజుకి నేను 5 చదవమన్నానని ఆరోది చదవాలనున్నా ఆగిపోతారేమో, మీరు చెయ్యగలుగుతే చదవగలుగుతే ఒకే రోజులో చదివెయ్యండి 246. ఏం ప్రమాదం ఏం జరిగిపోదు, అంతా ఒకేసారి చదివేస్తే.

ఇది బేసిస్‌లో పెట్టుకుని "ఆర్గనాన్" అనేటటువంటి ఆయుధాన్ని మీరు పట్టుకుని హోమియో
వైద్యవిధానంలోని లోతుపాతులు తెలుసుకుని అద్భుతమైనటువంటి
హోమియో వైద్యులుగా ఘనతకెక్కుతారని ఆశిస్తూ

స్వస్తి.

From:
Swarnayugamu, Near: Nataraj Theatre, Bhimavaram - 534 002, W.G. Dt. Ph. 35911 (R).

# స్వర్ణయుగము

వైజ్ఞానిక
ఆధ్యాత్మిక
మాసపత్రిక

భూమిపై స్వర్గావతరణ!

వేద సంస్కృతి పునర్జాగరణ!!

శాంతి, సుఖము, సంపద అందరికీ!!!

రూ. 10/-

సంపుటి - 1 జనవరి 2001 సంచిక - 7



ఈ సంచికలోని ఆయుర్వేదానికి సంబంధించిన ఉపన్యాసము 1999 జనవరిలో
నిర్వహించదలచిన పరివ్రాజకా శిబిరము కొరకు 1998 డిశంబరు నెలలో
డా॥ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన ఉపన్యాసములలోని చివరి ఉపన్యాసము.

పరివ్రాజకా శిబిరమునకు సంబంధించిన మొత్తము ఉపన్యాసములు
నవంబరు 98, డిశంబరు 98, నవంబరు 2000, డిశంబరు 2000, జనవరి 2001
స్వర్ణయుగము మాసపత్రిక సంచికలలో ఇవ్వబడ్డాయి. పాఠకుల సౌకర్యార్థము
ఈ 5 నెలల స్వర్ణయుగము సంచికలు "పరివ్రాజకా శిబిర ఉపన్యాసములు"
అనే పేరుతో ఒకే పుస్తకముగా బైండింగ్ చేయించబడ్డాయి.

**పుస్తకము వెల: రూ. 50.00.**

పుస్తకమును ఈ దిగువనున్న అడ్రసునుండి పొందవచ్చును.

ఎడిటర్.

## స్వర్ణయుగము చందా

| | | |
|---|---|---|
| 6 నెలలకు | : | రూ. 60.00 |
| సంవత్సర చందా | : | రూ. 120.00 |

చందా పంపించవలసిన చిరునామా

పి. సీతారాముడు,
ఇంద్రా కంప్యూటర్స్,
శ్రీరామ చిట్స్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 002,
ప.గో. జిల్లా. ఫోన్: 35911 (రెసిడెన్స్)

## విషయ సూచిక


1. ఆయుర్వేదము 3
2. విశ్వకర్మ సూక్తము 14
3. సమర్థ సద్గురు స్పర్శ ధ్యానము 18
4. యజ్ఞీయ ప్రక్రియగా ఆహార స్వీకరణ 20
5. సంక్షిప్త త్రికాల సంధ్యావందనము 21



Printed, Published and Owned by
P. Sita Ramudu and Printed at Bhavana Offset
Printers, Vijayawada and Published
at 50, *Venugopal Nagar, Guntur* - 4, A.P.
Editor: P. SITA RAMUDU

Administrative Office:
SWARNAYUGAMU,
Indra Computers, Sriram Chits Complex,
Near: *Nataraj Theatre, Bhimavaram* - 534 002,
W.G. Dt. Ph. 35911 (R).




# ఆయుర్వేదము

ఓం...... ఓం ..... ఓం.....

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవేనమః

అయాతు వరదాదేవి అక్షరేబ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఆయుర్వేదం అనేది అసలు అనాదిగా వస్తోన్నటువంటి విద్య చివరికి అన్ని వైద్యవిధానాలూ కూడా ఆయుర్వేదంలో కలిసిపోతాయి. ఈ కలిసిపోయేటప్పుడు ఆయుర్వేదం యొక్క గొప్పతనం ఎంత తీవ్రంగా ఉండేది, ఎంత గొప్పగా ఉండేది అంటే యుద్ధభూమిలో క్షతగాత్రులైపోయి, ఎముకలు విరగ్గొట్టేసుకుని, ప్రాణం పోకుండా ఉంటే, శరీరం ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా కూడా నెక్స్ట్ డే వాళ్ళు యుద్ధానికి రెడీ చేసేసేవాళ్ళు అంత డెవలప్ అయివుండేది అది. ఓవర్ నైట్, విత్ ఇన్ సిక్స్ ఆర్ సెవెన్ అవర్స్ ఎముకలు అతుక్కుపోవటం జరిగిపోవాలి, రక్తనాళాలు కరెక్ట్ అయిపోవటం జరిగిపోవాలి, అంతా జరిగిపోవాలి. ఆ స్థితికి తీసుకు వెళ్ళగలిగేటటువంటి సిస్టమ్ ఇది.

*ఆ సిస్టమ్ ఇప్పుడా స్థితిలో ఉందా లేదా?*

లేదు ఆ స్థితిలో ఇప్పుడు. ఆ స్థితిలో లేకపోవటానికి కారణం ఏమిటి అంటే ఆయుర్వేద వైద్యవిధానము ఫండమెంటల్‌గా యోగవిద్యతో దూరం అయిపోవటం కారణం.

అంచేత యోగవిద్య గురించి మనం నిరంతరం చెప్పుకుంటూనే ఉంటాం మనం. ఆ 24 ఎలిమెంట్స్. జీవుడు అది కాకుండా మనో,బుద్ధి,చిత్త, అహంకారాలు, 5 కర్మేంద్రియాలు, 5 జ్ఞానేంద్రియాలు, 5 తన్మాత్రలు, పంచమహాభూతాలు. వీటిని ఉపయోగించి తయారైన వైద్యవిధానం కనక, ఈ వైద్యవిధానాన్ని ఇంక మీరు దాటలేరు. ఏదున్నా కూడా వీటి లోపలికే రావాలి.

ఈ వైద్యవిధానాన్ని మనం అర్థం చేసుకోవటానికి 5 తత్వాల గురించి స్పష్టమైనటువంటి మనకి
అవగాహన ఉంటే ఆయుర్వేద వైద్యవిధానం అంత పెద్ద కష్టం కాదు. అన్నిటికంటే సులభం.

నేను మీకు చెప్తో ఉంటాను కదా, ఐన్‌స్టీన్‌ని అడిగారు, చాలా గొప్పది మేం కనిపెట్టాం అనేదానికి మాకు ఎలా తెలుస్తుంది అని. ఇఫ్ ఇట్ ఈజ్ సింపుల్ ఇట్ ఈజ్ ది గ్రేటెస్ట్ అన్నాడు. సింపులెస్ట్ అవుతే గ్రేటెస్ట్ అవుతుంది, సింపుల్ అవుతే గ్రేట్ అవుతుంది, సింపులర్ అవుతే గ్రేటర్ అవుతుంది. అంచేత ఎంత సింపుల్ విధానం ఉంటుందో అంత అద్భుతమైనటువంటి విధానం అయ్యుంటుంది.

ఆయుర్వేద వైద్యవిధానం అర్థం చేసుకోవటానికి 5 తత్వాల గురించి మీకు అర్థమైపోతే మీరందరూ కూడా ఈ క్షణమే ఆయుర్వేదిక్ డాక్టర్లు, ఆయుర్వేదాచార్యులు, వాళ్ళకు ఇంకొక పేరుంది. భిషగాచార్యులు అని. కాశీలో నేను గంగ ఒడ్డు నుంచి వెళుతూవుంటే నేమ్‌ప్లేట్స్ కన్పిస్తూండేవి, వాళ్ళ పేర్లు భిషగాచార్యులు. భిషగాచార్యులు అంటే ఎక్స్‌పర్ట్ ఇన్ రోగనివారణ అని. అంతకంటే ఇంకేంలేదు. శాన్‌స్క్రీట్‌లో పేరు అది.

**పంచతత్వాలు -**

ఆకాశము,
ఆకాశము నుంచి వాయువు,
వాయువు నుంచి అగ్ని,
అగ్ని నుంచి జలము,
జలము నుంచి పృథ్వి.

ఈ పంచతత్వాల యొక్క రూపకల్పన కనక మీరు జాగ్రత్తగా గమనిస్తే
ఈ 5 తత్వాల యొక్క లింకింగ్ ఫాక్టర్ అగ్ని అని తెలుస్తుంది మీకు.

పృథ్వీతత్వాన్ని వేడిచేస్తే జలతత్వము వస్తుంది, జలతత్వాన్ని వేడి చేస్తే వాయుతత్వం అవుతుంది. వాయుతత్వాన్ని వేడి చేస్తే ఆకాశం వస్తుంది. ఎలా వస్తుంది? వాయుతత్వం అంటే గ్యాస్ మోలిక్యూల్స్ కదా, గ్యాస్ మోలిక్యూల్స్ మధ్యన ఏం ఉంది? ఆకాశం ఉంది. వేడిచేస్తోన్న కొద్దీ గ్యాస్ మోలిక్యూల్స్ ఇంకా ఇంకా దూరం అయిపోతాయి. మీరు బాగా వేడి చేసెయ్యగలుగుతే అవి ఎక్కడకో పోతాయి, మిగిలింది ఏమిటి? ఆకాశము.

అంచేత ఆకాశము, వాయువు ఒకవేపు. జలము, పృథ్వి ఇంకోవేపు. మధ్యన ఆకాశము, అగ్ని. ఇది మీరు గుర్తుంచుకోండి. ఇది మీరు గుర్తుంచుకున్నాక, ఇంకొక చిన్న విషయాన్ని కనక మీరు గుర్తుంచుకుంటే ఆయుర్వేద ఔషధము మీరు తీసుకున్నా తీసుకోకపోయినా ఈ తత్వాలను మీరు మీ శరీరానికి కావలసినట్టు ఉపయోగించుకోవటానికి ముద్రలు అని ఒక విశేషమైనటువంటి ఆధ్యాత్మిక సాధన ఋషులు మనకి




అందచేసారు. కాని అంత సింపుల్‌గా ఉండటం వల్లే మనకి నచ్చదు. వచ్చిన గొడవ అది. అంత సింపుల్‌గా అయిపోతుందా?

నాకు చాలా బాగా గుర్తు అనంతపూర్‌లో నేను హోమియోపతీ డిస్పెన్సరీ రన్ చేస్తూవుంటే చుట్టూరా కొంతమంది జేరేవారు. పేషెంట్స్ వచ్చేవాళ్ళు మందు తీసుకుంటూ ఉంటారు అది వేరేవిషయం. "తీపి మాత్రలతో ఏం తగ్గుతుంది, సూదిమందు ఇవ్వకపోతే? చేదుమందు ఇవ్వకపోతే, ఉత్తినే మాత్రలు ఇస్తే తగ్గుతుందా? రెండు రూపాయిలకిట నెలకు సరిపడే మందు వస్తుంది. ఇంక అదేం మందు?" ఓ 50 రూపాయిలకి ఓ మాత్ర వస్తే అది మందు. మన ఆలోచనా దృష్టికోణం అది. దానికి వాళ్ళేం చేస్తారు?

అంచేత ఈ 5 తత్వాలు మన చేతిలోనే ఉన్నాయి. ఎవ్విరిథింగ్ ఈజ్ ఇన్ యువర్ హేండ్స్
అనేటువంటి స్టేట్‌మెంట్ అతిశయోక్తి కాదు. అక్షరాలా కరెక్ట్

| | | |
|---|---|---|
| **బొటనవ్రేలు** | : | **అగ్ని** |
| **తర్జని** | : | **వాయువు** |
| **మధ్యమము** | : | **ఆకాశము** |
| **అనామిక** | : | **పృథివి** |
| **చిటికెనవ్రేలు** | : | **జలము** |

ఇది బ్రెయిన్ - ఆకాశతత్వం. ఇది వాయుతత్వం - లంగ్స్‌కి సంబంధించినటువంటిది. ఈ మధ్యది నేచురల్‌గా అగ్ని, ఇది జలతత్వం - కిడ్నీస్ అక్కడికి పనిచేసేది, ఇది మధ్యన అగ్నితత్వము - ఇంటర్స్టయిన్స్ మీద పనిచేసేది. ఇది కాకుండా పృథ్వీతత్వము. ఈ అయిదు, బ్రెయిన్ మీద ఈ అయిదింటి యొక్క ఎఫెక్ట్ ఇలా కలుపుతే వస్తూ ఉంటుంది, బ్రెయిన్ మీద మీరు (చేతి వేళ్ళతో) నొక్కుకుంటూ ఉంటే.



అంచేత సింపుల్‌గా మీరు పెద్ద వైద్య విధానం గురించి తెలియకపోయినా ఆయుర్వేదం మీకు డైరెక్ట్‌గా మొట్టమొదట ఇచ్చేటటువంటి అద్భుతమైనటువంటి సాధన ఏమిటీ అంటే ఎయిర్‌కి (గాలికి) సంబంధించినటువంటి ప్రాబ్లమ్ ఉందనుకోండి మీకు, ఎయిర్‌కి సంబంధించినటువంటి ప్రాబ్లమ్ అస్మా, ఊపిరాడటం లేదు, శ్వాస ఆడటం లేదు గాబరాగా ఉంది ఆర్ (లేదా) ఎయిర్‌కి సంబంధించి నటువంటి మెనీ అథర్ నేచురల్ ప్రాబ్లమ్స్ అవీ ఉన్నాయనుకోండి ఇవి (తర్జని, బొటనవ్రేలు) రెండూ కలుపుకుంటే చాలు. అంచేత యోగులందరూ కూడా ఇవి రెండూ కలుపుకుని ఉంటారు. "చిన్ముద్ర" అని పేరు దీనికి.

***కాని ఇవి రెండూ కలుపుకుని ఉంటే ఏమవుతుంది?***

లంగ్స్ బాగా పని చేస్తాయి. ఎంతసేపు పెట్టుకోవాలి, ఎలా పెట్టుకోవాలి మాష్టారు? మీ ఇష్టం ఎన్నిసార్లు పెట్టుకోవటం. కలుపుకుని ఉంచుకోటానికి మీ బాధ కాని. కాని మీరు పెట్టుకు చూడండి మూడో నిముషం మీరు పెట్టుకోగలుగుతే మీరు గొప్పవాళ్ళే. చెప్పింది చెయ్యకుండా ఉండటం గొప్ప అది. మామూలుగా అవుతే మీరు చేసేస్తారు అది వేరే విషయం. చెప్పాం గదా ఇక చచ్చినా చెయ్యరు మీరు అది. సిగరెట్ కాల్చుకునే వాళ్లు ఏం రెండూ కలుపుతూ ఉంటారన్నమాట, ఇటు అగ్ని, ఇటు వాయువు.

అంచేత ఈ విధానాన్ని అర్థం చేసుకోండి మీరు.

ఆయుర్వేద విధానము బేసికల్‌గా ఎందుకు అంత గొప్పది అంటే డైరెక్ట్ ఇట్ ఈజ్ రిలేటెడ్ విత్ అవర్ బాడీ. డైరెక్ట్ శరీరమే. ఇంక మళ్ళీ ఆ మందులు ఈ మందులు మళ్ళీ ఏం చెయలేదు.

మీరు దీన్ని ఇలా (...?...) పట్టుకున్నారు, లంగ్స్, బ్రెయిను. అంచేత మీ బ్రెయిన్‌లో ఆ కాఫ్ సిరఫ్స్‌కి వాటికీ వేస్తాడు, ఇట్ డైరెక్ట్‌లీ యాక్ట్స్ ఆన్ ద బ్రెయిన్ అని. దగ్గుతూ ఉంటే బ్రెయినని నాకు ఎప్పుడూ కన్‌ఫ్యూజనే ఇప్పటికీ. అది తరవాత ఆలోచిస్తాను నేను. కాని బ్రెయిన్‌లో కనక కాఫ్‌సెంటర్ మీద మీకు ఆ స్మూతింగ్ రిలాక్స్ వెళితే, మీకు దగ్గు తగ్గిపోతుంది. మరి ఇక్కడ మీరు నొక్కితే సేమ్ రిజల్ట్. ఇది ( ? ) బ్రెయిన్‌కి సంబంధించినటువంటి ఫింగరు. మీరు కనక ఇక్కడ ప్రెషర్ ఇస్తే, యాక్టివ్ ప్రెషర్ అని ఇప్పుడు చాలా ఫేమస్ అవుతోంది మెల్లిమెల్లిగా. ఆక్యుప్రెషర్ టెక్నిక్స్ ఇదిగూడా.

ఇంకా మీరు కాస్త డీటైల్స్‌గా వెళితే సత్వ రజస్తమో గుణాలని 3 గుణాలు ఈ 3 ఫేలంజస్‌లో మీకు కనిపిస్తూ ఉంటాయి. కాని అది ఇప్పుడు మనం ఈ క్లాస్‌లో వద్దు. లేకపోతే ఈయన (మాష్టారి ఉపన్యాసం రికార్డ్ చేసే కార్యకర్త) అప్పుడే పది నిముషాలు అయ్యిందని వేలు చూపించేస్తాడు. అంచేత నేను ఇప్పుడు మీకు 98 అయిపోయే లోపల నేను ఇది చెప్పేశాననుకోండి ఒక సంవత్సరంపాటు మీరు నేర్చుకున్నట్టన్నమాట మీరు. అందుకని అంత తొందరగా చెప్పేస్తున్నా ఈ క్లాసులు. అసలు చెప్పవల్సినవాళ్ళు లేరు. అందుకే నేను చెప్పా. ఎక్స్‌పర్ట్‌ని ఏం కాను నేను, అసలయినవాళ్ళు వచ్చి మీకు నేర్పుతారు.

కాని ఇది... ఇన్‌డైజేషను, కాన్స్‌టిపేషను, ఇది మీరు పెట్టుకుంటే చాలు. చేసి చూసుకోండి. ఏముందందులో మీకేం నష్టపోయేదేం లేదుకదా! ఇలా చెయ్యి పట్టుకుని ఉండటమే ఇలాగ. ఇన్‌డైజేషను డైరెక్ట్ ఇంటర్‌స్టయిన్స్ మీద, మీమీద పనిచేస్తుంది. అన్నిటికంటే ముఖ్యం ఏమిటీ అంటే ఈ ముద్రలో, అందుకే దీన్ని సర్వ రోగ హర ముద్ర అని పేరు పెట్టాలి అని నాకు ఎందుకో ఒక ముచ్చట అది. పేరు పెట్టటం ఈజీ అది నిజంగా అవునో కాదో నాకు తెలీదు. కాని అగ్నికి సంబంధించినటువంటి వేలు కనక ఇది, ఇంటర్‌స్టయిన్స్‌కి సంబంధించిన వేలు కనక మనకొచ్చేటటువంటి రోగాలన్నీ కూడా 99.9% బొజ్జమీదే ఆధారపడి ఉంటాయి కనక ఇవి రెండూ ఇలా కలుపుకున్నాం అనుకోండి, అగ్నివిద్య. చాలా మంచిది ఈ ముద్ర. సాధ్యమైనంతవరకూ ఇలా కలుపుకుని ఉండండి ఏముంది అందులో. సింపుల్ కదా అది వచ్చిన గొడవ. కాని ఇలా కలుపుకోవటానికి మీరు ఎవరికీ చెప్పకండి!

ఒక కథ నేను చిన్నప్పుడు చదివాను నేను. ముక్కు కోసేసేవారట భగవంతుణ్ణి చూపిస్తానని. ముక్కు కోసిన వాళ్ళందరికీ భగవంతుడు కనిపించాడు. ఓ చిన్న కుర్రాడికి ముక్కు కోశాడు. వాడు చేసిన తప్పు పని అది. బయటకొచ్చాడు నాకు భగవంతుడు కనిపించలేదే అన్నాడు. వాడు అన్నాక మిగతావాళ్ళందరూ ఒప్పుకున్నారు, మాకూ కనిపించలేదని.

అలాగ చెప్పేశాక ఏం అయింది? ఏమీ అవదు, జాగ్రత్తగా అర్థం చేసుకుని విశేషమైనటువంటి కష్టం పడకుండా జస్ట్ ఆ కాంటాక్ట్ ఉంటే చాలు. అగ్నివిద్య, ఇంటర్‌స్టయినల్ డిజార్డర్స్, జి.ఐ. ట్రాక్ట్ అని చెప్తూవుంటారు, అర్థంకాని భాష అది. మన కడుపులో ఉన్నటువంటి బాధలన్నీ పోతాయి అంటే అర్థమయ్యే టటువంటి బాష. తగ్గుతుందో లేదో చూద్దాం మనం ఏముంది.



దీని తరవాత కిడ్నీస్‌కున్నటువంటి ప్రాబ్లమ్స్. జలతత్వానికి సంబంధించినటువంటి ప్రాబ్లమ్స్ ఇవి. ఇవంతా కాకుండా పృథ్వీతత్వానికి సంబంధించినటువంటి కఫము, కాఫ్‌లో ఏమంటారు దాన్ని? ఫ్లెమ్ అక్కడ జేరిపోయి, బయటకి రావటం లేదు, మీరు చెప్పిచూడండి బయటికొస్తుందేమో ఇలా (?) పెట్టుకుంటే.

ఇవి ఆయుర్వేదంలో ఉన్నటువంటి ఫండమెంటల్ ప్రిన్సిపుల్స్. చాలా సింపుల్ ప్రిన్సిపుల్స్. ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృథ్వి. ఈ 5 తత్వాలతో ఏర్పడినటువంటి దాంట్లో ఆకాశంలో ఏం లేదు. మనం చూసేది, మనం చెయ్యగలిగేది అంతా ఖాళీయే. పృథ్వీతత్వము క్రిందన ఉంటుంది. ఒక సోలిడ్, దాన్ని అంత ఈజీగా మనం మార్చలేం. అది అలాగే ఉంటుంది. అంచేత ఇవి రెండూ రెండు కంటైనర్స్ అనుకుంటే, రెండు మూతలు, రెండు రేపర్స్ అనుకుంటే దీని మధ్య ఉన్నటువంటి మానవశరీరము 3 రకాలైనటువంటి దోషానికి పాజిబులిటీ ఉంది.

*జలతత్వానికి సంబంధించినటువంటివి,*
*లేకపోతే అగ్నితత్వానికి సంబంధించినటువంటివి,*
*లేకపోతే వాయుతత్వానికి సంబంధించినటువంటివి.*

సైన్స్ అంటే మా స్టూడెంట్స్‌కి నేను ఎప్పుడూ చెప్తూవుంటాను.

**అందరికీ తెలిసిన దానిని ఎవరికీ తెలియని భాషలో చెప్పటం సైన్స్. అంతకంటే సైన్స్ ఏం లేదు.**

ఉదాహరణకి, సైన్స్ చదువుతున్నటువంటి ఒక స్టూడెంట్, సైన్స్ ఏమీ తెలీనటువంటి వాళ్ళ పేరెంట్స్ దగ్గరకు వెళ్ళి నేట్రంమూర్ కావాలి అమ్మా అన్నాడనుకోండి, చాలా కష్టపడిపోతుంది అమ్మ. ఎక్కడ్నుంచి తెస్తుంది నేట్రంమూర్? మనలో గూడా కొంచెం సైంటిఫిక్ బ్యాగ్రౌండ్ లేనివాళ్ళకి ఇప్పటిక్కూడా నేట్రంమూర్ అంటే ఏంటో అర్థమైవుండదు. కాని ఉప్పు తెండి అంటే అందరికీ అర్థమైపోతూ ఉంటుంది. అంతే తేడా సైన్స్‌కి ...... అంచేత ఆయుర్వేదములో వాయుతత్వము, అగ్నితత్వము, జలతత్వము అంటే అందరికీ అర్థమైపోయి మా యొక్క గొప్పతనం పోతుందేమో అని చెప్పి వాళ్ళు భాష మార్చేసారు.

***ఏమని భాష మార్చారు?***

*వాయుతత్వానికి "వాతము" అన్నారు.*

మన అదృష్టం బావుండి మొదటి అక్షరం మార్చలేకపోయారేమో వాళ్ళు, మార్చలేదు. ఎందుకు మార్చలేదో చూద్దాం అది, వాతము.

*రెండవది "పిత్తము." అగ్నితత్వానికి సంబంధించినటువంటి లక్షణాలు.*
*మూడవది "కఫము." జలతత్వానికి సంబంధించినటువంటి లక్షణాలు.*

***వాతలక్షణాలు కలిగినటువంటి రోగాలు ఎలా ఉంటాయి?***

వాయుతత్వానికి సంబంధించినవి. వాయువుని మీరు పట్టుకోలేరు కదా, ఫికిల్ కదా, అంచేత ఒకచోట బావుందంటాడు, ఒకచోట బాలేదంటాడు. ఇప్పుడేమో ఇదంటాడు, అప్పుడేమో అదంటాడు.

ఒకటీ స్థిరంగా ఏం చెప్పడు. ఇలా ఉందా నీకు? "అవున్సార్ ఇలా కూడా ఉందేమో" అంటాడు. నువ్వు కళ్ళు మూసుకుంటే పెద్దపులి కనిపిస్తుందా? "కనిపిస్తోంది" అంటాడు. కాదే కనిపించటం లేదే, "అబ్బే కనిపించటం లేదు."

*ఫికిల్ మైండెడ్‌నెస్. ఎయిర్ యొక్క లక్షణాలు కనకాసురు పట్టుకుంటే వాతము యొక్క లక్షణాలు మీకు అర్థమైపోతాయి.*

అనేక ట్రబుల్స్ మన హోమియోపతీలో కూడా వెదర్‌కాక్ రెమెడీస్ అంటాం. వెదర్‌కాక్ రెమెడీస్ అంటే, అది అంతే అది. ఒకసారి ఇక్కడ నెప్పి అంటాడు, ఒకసారి అక్కడ నెప్పి అంటాడు, ఫ్లోటింగ్ పెయిన్స్ అంటాం దాన్ని ఇంకో భాషలో. అలాంటివన్నీకూడా వాత ప్రకృతి అని. తొందరగా నిర్ణయం చేసేసుకుంటాడు, తొందరగా నిర్ణయం లోంచి దిగిపోతాడు. అలాగే డబ్బు బాగా సంపాదిస్తాడు, డబ్బు బాగా ఖర్చుపెడతాడు. చివరికి డబ్బు ఉందా లేదా వాడి దగ్గర అంటే ఏం ఉండదు. వాత లక్షణాన్ని చాలా అద్భుతంగా వివరిస్తారు వాళ్ళు.

**ఇది కాకుండా అగ్ని లక్షణం.**

పేరే తెలుస్తోంది కదా అగ్ని. అగ్ని, మండిపడుతూ ఉంటాడు వాడు. కడుపులోనూ మంట ఉంటుంది, బయటా మంట ఉంటుంది. గ్యాస్ట్రిక్ ట్రబుల్స్ అగ్ని మాంద్యము అంటాం కదా, గ్యాస్ట్రిక్‌ట్రబుల్ పేరే మనం అంటాం కదా, అగ్ని మందగించింది అని. అంచేత దీనికి మన ఆయుర్వేద భాషలో మనం ఏం చెప్పుకుంటాం? పిత్తం అంటాం.

పేరులో మార్పులే తప్ప టెక్నాలజీలో ఏం మార్పులూ ఉండవు. ఎవడైనా అంతే చెప్పాలి వాడు.

*అందుకే హోమియోపతిలో సత్వరజస్తమ అనకుండా ఏం చెప్పాడని చెప్పాను నేను, సోరా, సిఫిలిస్, సైకోసిస్ అన్నాడు.*

దెబ్బకి మనం గందరగోళం పడిపోతాం. అలాకాకుండా డైరెక్ట్‌గా సత్వరజస్తమో గుణాలని ఎందుకు అనకూడదు? మనం ఆ ప్రయత్నం చేద్దాం. అప్పుడు గొడవలేం ఉండవు.

**పిత్తము అగ్ని, అగ్ని యొక్క లక్షణం ఏమిటి?**

గబుక్కుని కోపం వచ్చేస్తుంది. కాస్త నీళ్ళు అలా చల్లేసరికి శాంతించిపోతాడు. తేడా, వాతము ఫికిల్ మైండెడ్. అగ్ని ఏమిటి? ఓవర్ యాన్‌క్షైస్, ఎక్సైటబిలిటీ, ఇరిటబిలిటీ. నిప్పు ముట్టుకుంటే మీకు ఏం లక్షణాలు వస్తాయో చూసుకోండి అంతే. చేతిలో కాస్త నిప్పు పట్టుకున్నాం అనుకోండి మీరు మీకు ఏ లక్షణాలు వస్తాయో ఆ లక్షణాలన్నీ. బోయిల్స్, బొబ్బలెక్కటం అవి కూడా అగ్ని లక్షణాలే.

*అంచేత పెద్ద డీటైల్డ్‌గా మనం ఏం స్టడీ చేసేసి పుస్తకాలని కంఠతా పట్టక్కర్లే. అక్కడ మన హిందూ ఆయుర్వేదిక్ ఫిలాసఫీలో ఉన్నటువంటి గొప్పతనం. ఇంక మీ ఇంటెలిజెన్సే అది. మీరు దాన్ని ఎలా అల్లుకుపోతారు అనేది మీ ఇష్టం. పిత్తము.*



కఫము.

జలతత్వానికి సంబంధించినటువంటి బాధలు. జలతత్వం ఏమిటి చల్లగా ఉంటుంది. వాడ్ని నువు తిడుతూవుంటావు, నువు తిడుతున్నావు కదా నీలో అగ్ని ఎక్కువుంది. వాడు కదలటంలేదు. నీకేం అవుతుంది ఇంక? మంటెక్కిపోతూ ఉంటుంది. వాడిది కఫము. చేయగలిగేది ఏం లేదు. అది వాడి లక్షణం అది. కఫ లక్షణ రోగం, పృధ్వీతత్వ లక్షణ రోగం.

*ఈనాడు భౌతికజగత్తులో ప్రతీ సక్సెస్‌ఫుల్ మేన్‌కి కఫలక్షణ రోగం లక్షణాలు ఉంటాయంటాడు. అంచేత కఫం అంటే రోగం అనే అనుకోకండి. పృథ్వీతత్వము, జలతత్వము యొక్క కాంబినేషను.*

పృథ్వీ జలము కలుస్తే వచ్చేటటువంటిది కమలము. రెండు కమలాలు చేతిలో పెట్టుకునేది లక్ష్మీదేవి. అంచేత జనరల్‌గా కఫరోగం ఉన్నవాళ్ళు డబ్బున్నవాళ్ళు అవుతారు. మరి మీరు చూసుకోండి మీకు. వాతరోగం ఉంటే వాడికి పెద్ద డబ్బు ఉండదు. కఫ రోగాలు ఉంటే బాగా డబ్బు ఉంటాయి.

*అంటే మన ఆయుర్వేదము ఎంత స్వీపింగ్‌గా చెప్తుందో, ఆ తేడా మీకు అర్థమవటానికి చెప్తున్నాను. అల్లోపతీలో అసలు ఈ డైలీ లైఫ్‌లో మీ కేరెక్టర్స్‌కి రోగానికి అసలు లింకే లేదు. హోమియోపతికి వచ్చేసరికల్లా మీ వైటల్ ఫోర్సెస్‌కి దానికి లింక్ ఉంది. ఆయుర్వేదం వచ్చేసరికల్లా స్వీపింగే*

మీ మొత్తము జీవితము, ఆఖరికి మీ గోళ్ళు ఎండిపోయి, త్వరగా ఊడిపోయి దాన్ని బ్రిటిల్ అంటాం కదా, ఎండిపోయిన గోళ్ళు అంటే బావుండదేమో అలాంటి గోళ్ళు. అలాంటి గోళ్ళు, ఎలాంటి గోళ్ళని చెప్తున్నాను నేను, వాతమా, పిత్తమా, కఫమా?

***ఈ గోళ్ళు ఏమైపుంటాయి? ఎండిపోయి?***

"వాతం". అంచేత మీరేం పెద్ద ఎక్స్‌పర్ట్ అయిపోవక్కర్లే.

***అందంగా ఢిగఢిగఢిగ మెరుస్తూ గోళ్ళున్నాయి!***

కఫము. మీరు ఉమ్మేశాక చూస్తే కఫము అని తెలుస్తే మీకు నచ్చదు కాని లేకపోతే అదీ మెరుస్తూనే ఉంటుంది అది. కదా! ఆ జలతత్వము, పృథ్వీతత్వము.

అంచేత గోళ్ళ దగ్గరనుంచి, జుట్టు దగ్గర నుంచి, కన్నుల దగ్గరనుంచి, మీ పెదిమలు ఎండిపోయి ఉంటే, మీ పెదిమలు మెరుస్తూ ఉంటే మీ యొక్క లక్షణాన్ని ఆయుర్వేదం పట్టేసుకుంటుంది.

*కాని ఆయుర్వేదంలో వీటన్నిటికంటే కూడా ఇంకొక విశేషమైనటువంటి లక్షణాన్ని మనం పట్టుకుంటాం. దానిని నాడి అంటాం. నాడి తెలుస్తే ఏదైనా ఎనాలసిస్ చేసెయ్యొచ్చు అని.*


ఏ వ్యక్తి నాడి అయినా మీరు పట్టుకోగలుగుతే ఆ వ్యక్తి మీ కంట్రోల్‌లోకి వచ్చినట్టే. ఎవర్నీ మీ నాడి పట్టుకోనివ్వకండి మరి. కాని ఏం చేస్తాం, డాక్టర్‌కి మన నాడి అందిస్తాం మనం.

3 రకాలైనటువంటి నాడులు ఉంటాయి అన్నాడు.

**వాతానికి సంబంధించినటువంటి నాడి,**

**పిత్తానికి సంబంధించినటువంటి నాడి.**

**కఫానికి సంబంధించినటువంటి నాడి.**




మనకి ఆయుర్వేదం గురించి ఏమీ తెలియదు. మనకి తెలుసున్నది ఆకాశం ఎలా ఉంటుంది, పృథ్వి ఎలా ఉంటుంది, జలము ఎలా ఉంటుంది ఇవే కదా మనకి తెలుసు.

వాతసంబంధమైనటువంటి నాడి. ఖచ్చితంగా వాత సంబంధమైనటువంటి నాడి ఏ వేలుతో మీరు టెస్ట్ చెయ్యాలి? వాతం అంటే ఎయిర్ అని చెప్పుకున్నాం కదా! ఎయిర్‌కి సంబంధించినటువంటి వేలు మన శరీరంలో ఎక్కడైనా ఉందా, మనం ఇందాక చెప్పుకున్నాం కదా, అంచేత దీనితో వాతానికి సంబంధించినటువంటి నాడిని గమనిస్తాం.

పిత్తము దేనికి సంబంధించింది అది? అగ్నికి సంబంధించింది. మరి ఏనాడి, ఈ వేలుతో చూస్తాం.

జలతత్వము, కఫము.

అంచేత రోగనివారణకి ఈ మూడింటితో (మూడు వేళ్ళతో) చూస్తాం మనం. ఇలా (?). మరి ఇలా పెట్టుకుంటామా, ఇలా పెట్టుకుంటామా? మళ్ళా అనుమానం. అన్నీ అనుమానాలే. రావటం మొదలెట్ట కూడదు కాని అనుమానం వచ్చాక మరి ఇలా చూడాలా, ఇలా చూడాలా నాడిని అంటే ఇది ఆకాశం అన్నాం. కదా! ఇందాకనే చెప్పాను కదా ఆకాశం అనుకోండి, బ్రెయిన్ అనుకోండి మీ ఇష్టం.



ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృథ్వి కదా. అంచేత ఆకాశంలోంచి ఏం వస్తుంది? మొట్టమొదట ఆకాశంలోంచి పృథ్వీతత్వం వస్తుందా, వాయువు వస్తుంది కదా. అంచేత ఇటువేపు వాయువుకు సంబంధించిన వేలు పెట్టాలి. దాని తరవాత అగ్నికి సంబంధించినది. పెట్టుకుని చూడండి ఏమవుతుందో, మీకు ఏమైనా తెలుస్తుంది ఏమో, ఇప్పుడే తెలుస్తుంది మీకు తేడా. అది మర్చిపోకండి.

ఇలా పట్టుకోవాలా, ఇలా పట్టుకోవాలా, ఇలా పట్టుకోవాలా, మీ ఇష్టం ఎలాగయినా పట్టుకోండి, మీరు కావాలంటే శీర్షాసనం వేసి పట్టుకోండి, నాకేం అభ్యంతరం లేదు, కాని కండిషన్ ఏమిటి? బొటకనవేలు దగ్గర చూపుడువేలు రావాలి. దానితర్వాత దానితర్వాత ఇది ఆర్డరు. అంటే మనం ఇలాగ కనక పెట్టుకుంటే బయటివేపుకి వాయుతత్వము వాతము మధ్యనున్నది కఫము, పిత్తము చివర మన చేతులు వేపుకి వచ్చేది కఫము, జలతత్వము. చూస్కోండి మీకేమైనా తేడా తెలుస్తోందా మీ నాడిలో, ప్రతీవాళ్ళకీ మీ తత్వం ఇప్పుడే తెలిసిపోతుంది. దానికి పెద్ద ఆయుర్వేదం పుస్తకాలు ఏమీ చదవక్కర్లే మీరు.

**దటీజ్ వై ఆయుర్వేద ఈజ్ సో గ్రేట్. ఒకసారి మీరు ఆ ప్రిన్సిపుల్స్ పట్టుకోగలుగుతే ఇంక దాని ఇంటర్‌ప్లేయే. ఇంటర్‌ప్లే, ఇంక మీరు కలుపుకోవటమే.**

**మంచినీళ్ళు ఒక గ్లాసుడు తీసుకున్నాం, నిమ్మకాయ రసం ఒక చెక్క పిండాం, ఒకే ఒక పంచదార కణిక వేశాం. రుచి ఎలా ఉంటుంది? త్రాగక్కర్లే, మీరు చెప్పెయ్యొచ్చు. రెండు స్పూన్లు పంచదార వేశాను, ఊహించగలరు కదా!**

**అలాగే ఈ వాత, పిత్త, కఫము కలుపుకుని ఎన్ని రకాలైనటువంటి పాజిబులిటీస్ ఉంటాయో మీ శరీరంలో మీరు ప్రతీ గంటగంటకీ కనక చూసుకుంటూ ఉంటే మీకే ఆ తేడాలు తెలుస్తూ ఉంటాయి.**

బాగా భోజనం చేసేశారు. మీకు నచ్చినటువంటి భోజనం చేసేశారు నాడి చూసుకున్నారు. అప్పుడు వాతం ఎక్కువగా కనిపిస్తుందా, పిత్తం ఎక్కువగా కనిపిస్తుందా, కఫం ఎక్కువగా కనిపిస్తుందా? బాగా భోజనం చేసేశారు మీరు కళ్ళు మూతలు పడిపోతున్నాయి. (కఫం). అంతేగా।

నాడి చాలా మందంగా కొట్టుకుంటుంది. ఆకలి వేసేస్తోంది. ఎప్పుడు భోజనం పెడతాడా అని కూర్చున్నారు. పిత్తం।

అర్థమైంది కదా, అంచేత ఆయుర్వేద ప్రణాళికలో ఒకసారి మీరు ఆ ఫండమెంటల్స్ కనక పట్టేసుకుంటే అసలు మీకు పుస్తకాలు అక్కర్లే ఇంక.

***ఏం చెప్తుంది మీకు?***

ప్రకృతే చెప్తుంది. అంచేత ఏది ఎలా కొట్టుకుంటుందో దాన్ని బట్టి మీరు చెప్పేసుకోవచ్చు అసలు మీ ఆరోగ్యం యొక్క పరిస్థితి ఎలా ఉందో.

ఆరోగ్యపరిస్థితి గురించి ఋషులు ఏం చెప్తారూ అంటే ఈ 3 నాడులు కూడా ఒక యూనిఫామ్‌గా, ఒక సహజమైనటువంటి లయబద్ధతలో కొట్టుకుంటూ ఉంటే,

*వాతము ఎక్కువ స్పీడ్‌గా కొట్టుకోవాలి, పిత్తము అంతకంటే తక్కువ స్పీడ్‌లో కొట్టుకోవాలి.*
*కఫము అంతకంటే తక్కువ కొట్టుకోవాలి.*

ఆ రేషియో ఏమిటి అనేది నోటితో ఏం చెప్పలేం మనం ఆ రేషియో. ఎలా పట్టుకుంటాం అంటే మీరు పెట్టుకుని చూడండి. మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా మీరు చాలా హాపీ మూడ్‌లో ఉన్నప్పుడు, సుఖంగా ఉన్నప్పుడు మీరు నాడి చూసుకోండి. మీరు చాలా ఇరిటబుల్‌గా ఉన్నప్పుడు మీ నాడి చూసుకోండి.

***చాలా శాంతంగా, హాయిగా ఉన్నప్పుడు నాడి ఎక్కడ కొట్టుకుంటుంది?***

ఈ వేలు దగ్గరా, ఈ వేలు దగ్గరా, ఈ వేలు దగ్గరా? మూడు వేళ్ళూ పెట్టి చూసుకుంటాం అని చెప్పాను కదా, ఏ వేలు దగ్గర మీ నాడి కొట్టుకుంటుంది మీరు చాలా హాయిగా ఉన్నారు, కఫం మత్తు. జాడ్యం పృథ్వీతత్వం, జలతత్వం కదా!

***పరీక్ష రిజల్ట్స్ రాబోతున్నాయి మీకు అప్పుడేం కొట్టుకుంటుంది?***

ఓవర్ ఏన్గ్జయిటీ, వాయువు. మోస్ట్ అన్‌స్టడీ.

***జరిగేదేదో జరుగుతుంది మధ్యన నాకేంటి అనుకునే స్టూడెంట్ ఉన్నాడనుకో వాడి నాడి ఎలా కొట్టుకుంటుంది?***

కఫం.

అంచేత ఎందుకు ఇంక ఎందుకు ఇదంతా నేను మీకు చెప్తున్నాను అంటే ఆయుర్వేదంలో ఈ ఫండమెంటల్ తెలుస్తే ఇంక మీరు దేనికీ వెళ్ళక్కర్లే. కాని ఒక చిన్న విషయం మాత్రం గుర్తుంచుకోండి.

*ఆహారంలో ప్రతీ పదార్థంలో ఈ మూడే ఉంటాయి. వాతాన్ని పెంచేవి కాని, కఫాన్ని పెంచేవి కాని,*
*లేకపోతే పిత్తాన్ని పెంచేవి కాని.*

మీ నాడిని చూసుకుని ఆ రోజు, ఇంటిలిజెన్స్ మదర్స్ కాని ఎవరైనా ఉంటే వారి పిల్లల నాడి చూసుకుని ఏ నాడి తక్కువగా ఉందనిపిస్తుందో బేలన్స్ అని చెప్పాం, కాని బేలన్స్ అంటే మూడూ ఈక్వల్‌గా ఉండవు అది గుర్తుంచుకోండి. అది బై ప్రాక్టీస్ మీకు తెలుస్తుంది. ఇంక ప్రతీదీ మనం లెక్చర్లో చెప్పలేం. ఆ ఫుడ్ ఐటమ్స్ కనక ఆ రోజు పెడితే గ్యారంటీగా పిల్లలకు ఏ రోగమూ రాదు. కాని ఆ విద్య నేర్చుకోవటానికి మీరేం కష్టపడక్కర్లేదు. కాస్త ఏమిటంటే నాడి చూసుకోవటం అలవాటు పడాలి. ***ఎలా చూసుకోవటం?***

బెస్ట్ మీరే. మీరు తిని చూడండి ఏమవుతోందో. తిన్న తరవాత ఏ విధమైనటువంటి నాడిలో మార్పులు వస్తున్నాయో చూసుకోండి ఒక గంటన్నర తరవాత. మీకు తేడా తెలిసిపోతుంది.



*ఆహారాన్ని మార్చుకోగలుగుతే మొత్తం కోర్సెస్ని మార్చెయ్యొచ్చు*

అంచేత హానిమాన్ దగ్గర్నుంచి ఆయుర్వేదం దగ్గరకొచ్చేసరికల్లా ఈ కొట్టుకోవటం తగ్గుతుంది మనకి. అంటే ఏమిటి కొట్టుకోవటం? పొటెన్సీ. ఇంక ఇదేం అక్కర్లే మీకు. డైరెక్ట్‌గా ఆహారపదార్థాల్ని మీరు చూసుకోండి. ఆ ఆహారపదార్థాలలో ఈ మూడు దోషాలు వాత, పిత్త, కఫాల్ని రైజ్ చేసేవి. ఆ రైజ్ చేసేటటువంటిది, లేకపోతే మార్చేది. అంటే నేను చెప్పిన భావము అర్థమైంది కదా, ఏ పదార్థము ఏ విధమైనటువంటి ఫలితాలు మీకు ఇస్తుంది? దాన్ని కనక మీరు గమనించుకుని ఆ రకాలైనటువంటి అహారాన్ని ఆ నాడి కొట్టుకుంటోన్నప్పుడు కనక మీరు తీసుకుంటే సరిపోతుంది.

ఇంక ఇంతకంటే ఇంకా మంచి ఒక ఆయుర్వేదం మనకు ఇచ్చేటటువంటి చిట్కా ఏమిటి అంటే, ఈ స్పైసెస్, యాలకులు, లవంగాలు ఈ వాత, పిత్త, కఫాల మీద అద్భుతంగా పనిచేస్తాయి. కాని ఆ డోసేజీ చాలా ఇంపార్టెంట్. అనుపానం చాలా ఇంపార్టెంట్. అవి రెండూ లేకపోవటం వల్ల ఆయుర్వేదం ఇప్పుడు పనిచెయ్యదు. అంత ఈజీగా అదేదో మనకి పనిచేస్తుంది అనుకోవద్దు. దానికి కావలసినటువంటి మిక్చర్స్ కావాలి మనకి. కషాయాలు మరగబెట్టగలిగేటటువంటి వ్యక్తులు కావాలి మనకి. కాని స్పైసెస్‌కి ఆ గొడవ లేదు. ఓ లవంగాను నాలికక్రింద పెట్టుకున్నాం అనుకోండి, ఓ యాలక ముక్క, మొత్తం యాలక్కాయ కాదు. నాలికక్రింద పెట్టుకున్నాం అనుకోండి, మీరు చూసుకోండి మీ నాడిలో ఏం మార్పు వస్తోందో. మీరే చెప్పకోవచ్చు అది ఏం పని చేస్తుందో. పుస్తకాలు జోలికి కూడా వెళ్ళక్కర్లేదు. అంచేత పుస్తకాలు చదవవద్దు అనికాదు. ఆయుర్వేదంలో ఉన్నటువంటి నేచురాలిటీ, ఎందుకు ఆయుర్వేదము మొత్తము అన్ని వైద్య విధానాలకి ఉపయోగపడుతుంది!

చెమటలు బాగా కారుతున్నాయి, జిడ్డోడుతోంది చెమట, వాడొక టైపు.
ఇంకోడికి అసలు చెమట పట్టటంలేదు, వాడొక టైపు.

ఇవి రెండూ ఎక్స్‌ట్రీమ్ టైప్స్ ఏమిటో చెప్పగలరా?

అస్సలు చెమట పట్టటంలేదు, చెమట పట్టే కాలంలో కూడా గాలి వస్తే వాయుతత్వమే కదా! వాతతత్వం అన్నమాట. చెమటలు పట్టవు వాడికి. చెమటలు కారిపోతూ ఉంటాయి, మెరిసిపోతూ ఉంటాడు దగదగదగ ఎంతో అందంగా. అంచేత ఈసారి అందంగా కనిపించేవాళ్ళనేసరికల్లా కఫం గుర్తొస్తుందేమో, నేనేం చెయ్యలేను దానికి. గుర్తొస్తే ఏమయ్యింది, అంత అందగాడుగా కనిపించడు వాడు. భావం అర్థమైంది కదా!

*అంచేత ఆయుర్వేదంలో ఉన్నటువంటి ఈ 3 దోషాలను,*
*మన శరీరంలో ఉన్నటువంటి ఈ 5 తత్వాలను, చేతులలో ఉన్నటువంటి 5 తత్వాలను, నాడుల్ని*
*కనక మనం జాగ్రత్తగా గమనించుకోగలుగుతే ఖచ్చితంగా ఆయుర్వేదం మనకి*
*ఒక అద్భుతమైనటువంటి వైద్యవిద్యగా మారుతుంది అని ఆశిస్తూ*

స్వస్తి.

# విశ్వకర్మ సూక్తము

**ఋగ్వేదము 4-10-81**

*(యావత్ప్రపంచ నిర్మాణము విశ్వకర్మ సూక్తముతో జరిగింది. అటువంటి ఈ విశ్వకర్మ సూక్తమును ప్రతి పనికి ముందు, తర్వాత పఠించిన యెడల ఆ మంత్రతరంగాల ప్రభావము వలన ప్రకృతికి అనుగుణ్యమైన మానసిక లక్షణాలు కలిగి ఆ పని సఫలమై, జీవితము సుఖ, సంతోషభరితమౌతుంది.)*

---

**విశ్వకర్మా భౌవనః ఋషిః। విశ్వకర్మాదేవతా త్రిష్టుప్ ఛందః**

**య ఇమా విశ్వభువనాని జుహ్వదృషిర్హోతా న్యసీదత్ పితా నః।**
**స ఆశిషా ద్రవిణమిచ్ఛమానః ప్రథమచ్ఛదవరాఀ ఆ వివేశ॥ 1**

ఈ ఋషి విశ్వకర్మ తండ్రివలె స్థితమై సమస్త లోకముల కొరకు ఆహుతులు సమర్పించుచున్నారు. వీరు సంకల్ప మాత్రముతో వివిధ సంపదలకు అనుకొన్న రూపము ఇస్తూ, మొదట ఉత్పన్నమైన జగత్తును ఆవరించుకొని అన్య నవసృజిత లోకాలలో కూడ ప్రవేశిస్తున్నారు.

*(సృజన క్రమములో పరమాత్మని యొక్క చేతన విశ్వకర్మ రూపమును ధరిస్తుంది. అదే పోషణ కొరకు విష్ణు అయిపోతుంది. ఉత్పత్తి లయము అనే రెండు క్రమములు జరుగుతూ ఉంటాయి. మొదటి దానిని ఆహుతి చేస్తూ, దానిని లయము చేస్తూ దివ్య చేతన నవీన లోకములలో ప్రవేశిస్తుంది.)*

**కిం స్వి దాసీ దధిష్ఠానమారంభణం కతమత్స్విత్కథాసీత్।**
**యతో భూమిం జనయన్విశ్వకర్మా వి ద్యామౌర్ణోన్మహినా విశ్వచక్షాః॥ 2**

సృష్టి నిర్మాణమునకు ముందు పరమాత్మ ఏ ఆశ్రయము మీద అధిష్ఠితులు అయివున్నారు? సృష్టి నిర్మాణము కొరకు ఉపయోగించబడిన మూలద్రవ్యము ఏది? ఎలా ఉన్నది? లక్షణాలు ఏవి? సర్వద్రష్ట అయిన ఆ విశ్వకర్మ పరమాత్మ ఈ సువిస్తృత పృథ్విని మరియు మహత్తరమైన ద్యులోకమును తన యొక్క మహాసామర్థ్యముతో ఎక్కడ ఉండి సృజించెను?

**విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖో విశ్వతో బాహురుత విశ్వతస్పాత్।**
**సం బాహుభ్యాం ధమతి సం పతత్రై ర్ద్యావా భూమీ జనయన్ దేవ ఏకః॥ 3**

అన్ని చోట్లా కళ్ళు ఉన్నవాడు, సర్వత్రా ముఖములు కలవాడు, సర్వత్రా భుజములు కలవాడు, అన్ని వైపులా చరణములుకల ఆ అద్వితీయుడైన పరమాత్మ తన భుజములతో (సామర్థ్యముతో) గతిశీలమైన



పృథ్విని మరియు ద్యులోకమును ఏ విధమైన ఆశ్రయము లేకుండా నిర్మించెను. వీటిని సమ్యక్ సంచాలనము అతను ఒంటరిగానే చేస్తున్నాడు.

**కిం స్విద్వనం క ఉ స వృక్ష ఆస యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః।**
**మనీషిణో మనసా పృచ్ఛతేదు తద్యదధ్యతిష్ఠద్ భువనాని ధారయన్॥ 4**

ఆ వనము ఎటువంటిది? ఆ వృక్షము ఎటువంటిది? వేటి నుండి (నిర్మాణ సామగ్రి తీసుకొని) విశ్వకర్మా ఈశ్వరుడు ద్యులోకము మరియు పృథ్వీలోకమును సృజించెను? హే వివేకముగల పురుషులారా! మీ మనఃశక్తితో ఇది ప్రశ్నించండి. (తెలుసుకొనుటకు ప్రయత్నించండి.) సమస్త భువనములను ధారణ చేసిన విశ్వకర్మా దేవత ఏ స్థానము మీద అధిష్ఠించియున్నారు?

**యా తే ధామాని పరమాణి యావమా యా మధ్యమా విశ్వకర్మన్నుతేమా।**
**శిక్షా సఖిభ్యో హవిషి స్వధావః స్వయం యజస్వ తన్వం వృధానః॥ 5**

విశ్వమును రచించిన ఓ పరమాత్మా! అందరినీ ధారణచేసి పోషిస్తున్నటువంటి ఈశ్వరా! నీ యొక్క ఉచ్ఛతమ, మధ్య మరియు క్రిందనున్న ధామమును గురించి (లోకములు లేక శరీరములు) మీరు మాకు మిత్రభావముతో శిక్షణ యివ్వండి. మీరు మా ప్రాణులందరికీ వృద్ధిని ప్రదానము చేస్తూ, స్వయముగా ఉత్తమ హవిష్యాన్నము ద్వారా యజనము చేయండి.

*(విశ్వకర్త పరమాత్మ అన్ని భువనములలో ఉన్న సమస్త ప్రాణుల పోషణ కొరకు స్వయంగా మహాప్రకృతి యజ్ఞ చక్రమును నడిపించుచున్నారు.)*

**విశ్వకర్మన్ హవిషా వావృధానః స్వయం యజస్వ పృథివీముతద్యామ్।**
**ముహ్యన్ త్వన్యే అభితో జనాస ఇహాస్మాకం మఘవా సూరిరస్తు॥ 6**

విశ్వకర్త అయిన ఓ పరమాత్మా! మా ద్వారా ప్రదత్తమైన హవిష్యాన్నము ద్వారా ప్రసన్నులై మీరు మా యొక్క యజ్ఞములో పృథ్వీ మీద ఆశ్రితులైన అందరి హితార్థము కొరకు స్వయముగా యజనము చేయండి, మీరు శత్రువులందరినీ మీ యొక్క బలంతో మోహగ్రస్తులను చేయండి. ఈ (మహాప్రకృతి) యజ్ఞములో ఐశ్వర్య సంపన్నులైన దేవత మా కొరకు శ్రేష్ఠ ఫల ప్రదాత అగుగాక!

**వాచస్పతిం విశ్వకర్మాణమూతయే మనోజువం వాజే అద్యాహువేమ।**
**స నో విశ్వాని హవనాని జోషద్విశ్వశంభూ రవసే సాధుకర్మా॥ 7**

నేడు మేము మా జీవనయజ్ఞములో మా యొక్క రక్షణ కొరకు జ్ఞానము యొక్క అధిపతి అయిన సృష్టిని రచించిన పరమేశ్వరుని అవాహన చేస్తున్నాము. సత్కర్మలు చేయు ఆ విశ్వకర్మ మా ద్వారా ప్రదత్తమైన హవిష్యాన్నమును మా రక్షణ నిమిత్తమై ప్రేమగా స్వీకరించుగాక!

# విశ్వకర్మ సూక్తము

**ఋగ్వేదము 4-10-82**

**విశ్వకర్మా భౌవనః ఋషిః॥ విశ్వకర్మాదేవతా త్రిష్టుప్ ఛందః**

**చక్షుషః పితా మనసా హి ధీరో ఘృతమేనే అజనన్ నమ్నమానే**
**యదేదంతా అదదృహన్త పూర్వ ఆదిద్ ద్యావాపృథివీ అప్రథేతాం** 1

పూర్వకాలంలో ద్యావా - పృథివీ విస్తరించినప్పుడు లోపలా బయట భాగములు దృఢమై ప్రతిష్టితమైయ్యాయి. అప్పుడు చక్షు సంపన్న (సర్వద్రష్ట) తంత్రి (విశ్వకర్మా ప్రభువు) ఆ నమనశీలమైన (నిర్దేశములను లేక అనుశాసనములను స్వీకరించే) ఘృతము (మూలద్రవము, ప్రాణము లేక ఓజస్సు) సృజించెను.

(ద్యావా - పృథివీ స్థిరపడినప్పుడు జీవతత్వము యొక్క సంచారము విశ్వకర్మ ద్వారా చేయబడినది.)

**విశ్వకర్మా విమన ఆద్విహాయా ధాతా విధాతా పరమోతా సందృక్**
**తేషామిష్టాని సమిషా మదంతి యత్రా సప్తఋషీన్‌పర ఏకమాహుః** 2

ఆ విశ్వకర్మా దేవత విశిష్ట మహాశక్తి సంపన్న వ్యాపక విశ్వ నిర్మాత, ధారణకర్త, మహాన్ మరియు సర్వద్రష్ట. ఆయనను సప్తఋషుల కంటే లేక ప్రాణము యొక్క సప్త ధారలకంటే భిన్నముగా చెప్పున్నారు. ఆయన యొక్క అభీష్టము యొక్క పూర్తి ఆయన పోషణశక్తి వల్లే జరుగుచున్నది. ఆయన ఒకడే - అద్వితీయుడే.

**యో నః పితా జనితా యో విధాతా, ధామాని వేద భువనాని విశ్వా**
**యో దేవానాం నామధా ఏక ఏవ తం సంప్రశ్నమ్ భువనా యన్త్యన్యా** 3

ఏ పరమేశ్వరుడైతే మనందరినీ పాలన చేసేవాడో మరియు ఉత్పన్నము చేసేవాడో, ఎవరైతే అందరి ధారణకర్తయో, ఎవరికైతే సంపూర్ణ స్థానములు మరియు లోకములు తెలుసుకొనగలడో, అతను ఒక్కరే అయినప్పటికీ వివిధ దేవతల యొక్క వివిధ నామములను ధారణ చేయుచున్నాడు. అన్ని లోకముల ప్రాణులు చివరకి ఆయననే పొందుచున్నవి.

**త ఆయజన్త ద్రవిణం సమస్మా ఋషయః పూర్వే జరితారో న భూనా**
**అసూర్తే సూర్తే రజసి నిషత్తే ఏ భూతాని సమకృణ్వన్నిమాని** 4



అంతరిక్షములో ప్రత్యక్షముగా లేక పరోక్షముగా నివసించే ఏ పరమేశ్వరుడు సమస్త ప్రాణులను రచించెనో ఆ స్రష్ట కొరకు మా పూర్వజులైన ఋషిగణములు స్తుతి చేయుచూ యజ్ఞములో మహా వైభవమును సమర్పించుచున్నారు.

**పరో దివా పర ఏనా పృథివ్యా పరో దేవేభిరసురైర్యదస్తి**
**కం స్విద్గర్భమ్ ప్రథమం దధ్ర ఆపో యత్ర దేవాః సమపశ్యంత విశ్వే** 5

హృదయస్థమైన ఆ ఈశ్వరీయ తత్వము, ద్యులోకము నుంచి దూరముగా, ఈ పృథ్వి నుంచి దూరముగా ఉన్నది. దేవతలు, అసురులు నుంచి కూడ భిన్నముగా ఉన్నది. అప్ తత్వము (సృజనము యొక్క మూలపదార్థము లేక జలము) సర్వ ప్రథమమున ఏ గర్భమును ధారణ చేసినది? ఆ గర్భము ఎంత విలక్షణమైనది? అక్కడ పూర్వకాలీన దేవగణములు (ఋషి గణములు) ఆ పరమతత్వము యొక్క సమ్యక్ దర్శనము పొంది, దేవత్వము యొక్క పరమపదమును పొందేవారు.

**తమిద్‌గర్భం ప్రథమం దధ్ర ఆపో యత్ర దేవాః సమగచ్ఛంత విశ్వే**
**అజస్య నాభావధ్యేకమర్పితమ్ యస్మిన్‌విశ్వాని భువనాని తస్థుః** 6

సృష్టి ఆది నుంచి ఉన్నటువంటి ఆ పరమ తత్వము అప్‌తత్వము యొక్క గర్భమును ధారణ చేసినది. అక్కడ సంపూర్ణ దేవశక్తుల యొక్క ఆశ్రయము స్థలము ఉన్నది. ఈ అజన్మ ఈశ్వరుని యొక్క నాభికేంద్రములోనే ఒకే ఒక పరమతత్వము అధిష్ఠితమైయున్నది. దానిలోనే సమస్త భువనములు రక్షింపబడుతూ స్థిరముగా యున్నవి.

**న తం విదాథ య ఇమా జజానాన్యద్యుష్మాకమంతరం బభూవ**
**నీహారేణా ప్రావృత జల్ప్యా చాసుతృప ఉక్థశాసశ్చరంతి** 7

హే మనుష్యులారా! ఏ పరమేశ్వరుడు ఈ సంపూర్ణ బ్రహ్మాండమును రచించెనో ఆయన మీకు తెలియదు. ఆ పరమతత్వము అన్నిటికంటే భిన్నముగా ఉన్నప్పటికీ అందరి లోపల ప్రతిష్టితమైయున్నాడు. అజ్ఞానము యొక్క వ్యాపక అంధకారములో కప్పబడి కేవలము వార్త లేక వివాదములో ఉండి, కేవలము ప్రాణరక్షణ కొరకు లేక పోషణ గురించి చింతించే సంతప్తమైన మనుష్యులు ఆ పరమేశ్వరుని సంబంధములో వ్యర్థముగా వివాదము చేయుచూ విచారణ చేయుచున్నారు. ఆయన సాక్షాత్కారము పొందరు.

**విశ్వకర్మ సూక్తము**
**ఆడియో కేసెట్**

**వెల : రూ. 40.00 (పోస్టేజితో)**
**2వ పేజిలో ఉన్న పత్రిక అడ్రసుకు వ్రాసి**
**కేసెట్‌ను పొందగలరు.**

# సమర్థ సద్గురు స్పర్శ ధ్యానము

ధ్యానవిధానము

1. సూర్యోదయ, సూర్యాస్తమయ వేళల్లో వేయవలసిన రెండు ఆహుతులు వేయాలి. (విధానము దిగువన ఇవ్వబడినది).
2. స్థిర ఆసనంలో (వీలైతే పద్మాసనం) వెన్ను, మెడ, శిరస్సు నిటారుగా ఉంచుకుని హాయిగా కూర్చోవాలి..
3. ఆ పరమే వ్యోమన్ యొక్క మహిమను తెలియజేసే ఈ 4 పతంజలి యోగసూత్రాలను ఉచ్ఛరించాలి.

    క్లేశ, కర్మ విపాక ఆశయైః అపరామృష్టః పురుష విశేషః ఈశ్వరః
    తత్ర నిరతిశయం సార్వజ్ఞబీజమ్
    సహాపూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్
    తస్య వాచకః ప్రణవః

4. ప్రక్క పేజిలో ఇచ్చిన పటములో చూపబడిన విధానంలో 21 సార్లు ఓంకారమును ఉచ్ఛరించాలి.
5. 21వ ఓంకార బిందువు వద్ద గురువు యొక్క స్పర్శకై 10 నుండి 20 నిముషాల పాటు తపించటం.
6. పటము దిగువన ఇవ్వబడిన శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ ... మంత్రమును ఉచ్ఛరించి నెమ్మదిగా కళ్ళు తెరవాలి.


## సూర్యోదయ, సూర్యాస్తమయ సమయంలో వేయవలసిన రెండు ప్రత్యేక ఆహుతులు

రాగి ప్లేటులో చిన్న ఆవు పిడకతో అగ్నిని రాజేసి అందులో ఆవునేతిలో ముంచిన క్షతముకాని (ముక్కలు కానటువంటి) రెండేసి బియ్యపు గింజలతో ఈ క్రింది మంత్రాలతో ఆహుతులు వేయాలి.

సూర్యోదయం: ఓం సూర్యాయ స్వాహా । ఇదం సూర్యాయ ఇదం నమమ ॥
ఓం ప్రజాపతయే స్వాహా । ఇదం ప్రజాపతయే ఇదం నమమ ॥

సూర్యాస్తమయం: ఓం అగ్నయే స్వాహా । ఇదం అగ్నయే ఇదం నమమ ॥
ఓం ప్రజాపతయే స్వాహా । ఇదం ప్రజాపతయే ఇదం నమమ ॥





# యజ్ఞీయ ప్రక్రియగా సామూహిక భోజనం

## సామూహిక భోజనం సంపదలకు మూలం

శ్రీమహాలక్ష్మి ధ్యానము

తతశ్చావిరభూత్సాక్షాత్ శ్రీ రమా భగవత్పరా
రంజయంతీదిశః కాంత్యా విద్యుత్ సౌదామినీ యథా
మహాభాగవతం 8-8-8. (స్కం॥ అ॥ శ్లో॥)

అచ్యుతానంత గోవింద నామోచ్చారణ భేషజాత్
నశ్యంతి సకలారోగాః సత్యం సత్యం వదామ్యహం
- అగ్ని పురాణం

**యజ్ఞీయ ప్రక్రియగా భోజనం చేసే విధానం:**

1. భోజనం చేయటానికి 15 నిముషాల ముందు అచ్యుతానంత గోవిందా..... మరియు శ్రీమహాలక్ష్మి ధ్యాన శ్లోకాల ఉచ్చారణ చేయాలి.
2. ఆ రోజుకు సంబంధించిన (24వ పేజీలో) యంత్రమును, కేంద్రములో ఉన్న సంఖ్యతో మొదలుపెట్టి పటములో చూపిన విధంగా అనామిక (ఉంగరం వేలు)తో నీళ్ళతో విస్తరిలో వేసుకోవాలి.
3. విశ్వకర్మ సూక్తమును కళ్ళు మూసుకుని వింటూ ఆ మంత్రతరంగాలలో లీనమవ్వాలి. (ఈ సమయంలో వడ్డన చేయాలి.)
4. అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్

ఈ భగవద్గీతా శ్లోకము ఒకసారి మరియు గాయత్రీ మంత్రమును 3 సార్లు చెప్పుకుని, ప్రతీ ముద్దను శరీరమనే ధునిలో ఒక ఆహుతిగా ఈ క్రింది క్రమంలో ఆయా ప్రాణవాయువుల మంత్రాలతో ఆహారం తీసుకోవాలి.

ఓం ప్రాణాయ స్వాహా।
ఓం అపానాయ స్వాహా।
ఓం సమానాయ స్వాహా।
ఓం ఉదానయ స్వాహా।
ఓం వ్యానాయ స్వాహా।

**భోజన సమయంలో పరిపూర్ణ మౌనమును పాటించవలెను.**
**ఆహారమునుబట్టే మనస్సు ఏర్పడుతుంది.**

భోజనానంతరము వజ్రాసనం వేసుకుని, కళ్ళు మూసుకుని "మాస్టర్ సి.వి.వి. నమస్కారమ్స్" అని 3 సార్లు ఉచ్చరించి, "ప్రపంచములో ఆకలిగా ఉన్న ప్రతీ ప్రాణికి కూడా మనము తీసుకున్న ఆహారము చెందునుగాక, అవి సంతృప్తి చెందుగాక" అనే భావనతో 10 నిముషాలు సమానవాయువును గమనించాలి. "నమస్కారమ్స్ మాస్టర్స్ సి.వి.వి. టూ యువర్ లోటస్ ఫీట్" అని మరల ఉచ్చరించి ధ్యానాన్ని ముగించాలి.



# సంక్షిప్త త్రికాల సంధ్యావందనము

**సంకల్పము**

ఓం మమ ఉపాత్త దురిత క్షయ ద్వారా శ్రీమహాకాల చక్రవర్తి ప్రీత్యర్థం, శ్రీమహాకాల స్వరూప శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య, అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, కలి చతుర్థ చరణే, జంబూద్వీపే, భరత వర్షే భరత ఖండే, మేరోః దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య పూర్వభాగే కృష్ణా కావేర్యోర్మధ్య ప్రదేశే ఆలయ ప్రాంగణే, సమస్త దేవతా గో బ్రాహ్మణ హరిహర గురుసత్తా సన్నిధౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాన్ద్ర మానేన ......... సంవత్సరే ......... ఆయనే ......... ఋతౌ ......... మాసే ......... పక్షౌ ......... తిథౌ ........ వాసరే ......... నక్షత్రే ......... యోగే ......... కరణే, ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ శ్రీమాన్ ......... గోత్రస్య ............ నామధేయస్య, మమ ఉపాత్త దురిత క్షయ ద్వారా జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీ దేవి సహిత ఏకైక అఖండ గురుసత్తా ప్రీత్యర్థం అస్మిన్ భూమౌ, సమస్త, జన, స్వ - ఆత్మ - రాజ్య స్థాపనార్థమ్ ప్రాతః / మాధ్యాహ్నిక / సాయం సంధ్యాం ఉపాస్మహే (కుడిచేతి ద్వారా పళ్ళెంలో నీరు వదలాలి.)

**ప్రథమ మార్జనమ్.**

ఆపోహిష్ఠేతి మంత్రస్య, సింధు ద్వీప ఋషిః (శిరస్సు పై భాగాన్ని స్పృశించాలి.)
గాయత్రీ ఛందః (ముఖము) ఆపోదేవతా (హృదయము)
మార్జనే వినియోగః (శిరస్సు నుండి పాదముల వరకు రెండు చేతులతోనూ రెండు వైపులా స్పృశించవలెను.)

(కుడిచేతి బొటనవేలితో శరీరములోని వివిధ భాగములపై చల్లుకొనుచూ)

ఓం ఆపోహిష్ఠా మయోభువః।
ఓం తానఊర్జే దధాతన ।
ఓం మహేరణాయ చక్షసే ।
ఓం యోవశ్శివ తమోరసః ।
ఓం తస్య భాజయతేహనః ।
ఓం ఉశతీరవ మాతరః ।
ఓం తస్మా అరంగ మామవః । (ఇంత వరకు ఉదకమును శిరస్సుపై చల్లుకొనవలెను.)
ఓం యస్యక్షయాయ జన్వథ (నేలపై గాని, పాదములపై గాని)
ఓం ఆపోజన యథాచనః (శిరస్సు మీద చల్లుకొనవలెను.)

## ప్రాతఃకాల మంత్ర ఆచమనము

**వినియోగము**

సూర్యశ్చ ఇతి మంత్రస్య అగ్నిర్ ఋషిః (శిరస్సు) గాయత్రీ ఛందః (నోరు)
సూర్యో దేవతా (హృదయము) అభ్యంతర శుద్ధ్యర్థం ఉదక ప్రాశనే వినియోగః(శిరస్సు నుండి
పాదముల వరకు రెండు చేతులతోను స్పృశింపవలెను.)
(ఈ క్రింది మంత్రము చదివిన తరువాత నీటిని ఆచమనము చేయవలెను.)

ఓం సూర్యశ్చ మామన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః
పాపేభ్యో రక్షన్తాం। యద్రాత్యా పాప మకార్షం।
మనసా, వాచా, హస్తాభ్యాం। పద్భ్యా ముదరేణ శిశ్నా।
రాత్రిస్తదవలుంపతు। యత్కించి దురితం మయి।
ఇదమహం మామమృతయోనౌ। సూర్యే జ్యోతిషి జుహోమి స్వాహా।

## మధ్యాహ్నిక కాల మంత్ర ఆచమనము

**వినియోగము**

ఆపః పునంత్వితి మంత్రస్య ఆపః ఋషిః (శిరస్సు)
అనుష్టుప్ ఛందః (నోటిని) బ్రహ్మణస్పతి ర్దేవతా (హృదయము)
ఆపాం ప్రాశనే వినియోగః (శిరస్సు నుండి పాదముల వరకు రెండు చేతులతోను స్పృశించవలెను.)
(మంత్రం తరవాత ఆచమనం)

ఆపః పునంతు పృథివీం। పృథివీ పూతా పునాతుమాం।
పునంతు బ్రహ్మణస్పతిః బ్రహ్మపూతా పునాతుమాం।
యదుచ్ఛిష్ట మభోజ్యం। యద్వా దుశ్చరితం మమ।
సర్వం పునన్తు మామాపోఽసతాంచ ప్రతిగ్రహగ్గ్ స్వాహా।

## సాయం - మంత్రాచమనము

**వినియోగం**

అగ్నిశ్చేతి మంత్రస్య సూర్య ఋషిః (శిరస్సు) అనుష్టుప్ ఛందః (నోరు) అగ్నిర్దేవతా (హృదయము)
అభ్యంతరం శుద్ధ్యర్థం ఉదకప్రాశనే వినియోగః (శిరస్సు నుండి పాదముల వరకు రెండు చేతుల
తోను స్పృశింపవలెను.)
(ఈ క్రింది మంత్రం తరువాత ఆచమనం)

అగ్నిశ్చ మామన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః
పాపేభ్యో రక్షన్తాం। యదహ్నా పాప మకార్ షం।
మనసా వాచా హస్తాభ్యాం। పద్భ్యా ముదరేణశిశ్నా।
అహస్త దవలుంపతు। యత్కించ దురితం మయి।
ఇద మహా మామృతోయోనౌ। సత్యేజ్యోతిషి జుహోమి స్వాహా।



## ఆచమనం

ఓం కేశవాయ స్వాహా। ఓం నారాయణాయ స్వాహా।
ఓం మాధవాయ స్వాహా। ఓం శ్రీ కృష్ణాయ నమః

## పునః మార్జనము

**వినియోగం**

దధిక్రావణ్ణ ఇతి మంత్రస్య వామదేవ ఋషిః (శిరస్సు)
అనుష్టుప్ ఛందః (నోరు) సురభి మత దేవతా (హృదయం)
మార్జనే వినియోగః (ఈ మంత్రము చదువుతూ నీరు శరీరముపై చల్లుకోవాలి)
మం॥ దధిక్రావ్ణ్ణో అకారిషం జిష్ణో రశ్వస్య వాజినః
సురభినో ముఖా కరత్ ప్రణ ఆయూగ్ం షి తారిషత్॥

## ప్రాతః కాల అర్ఘ్య ప్రధానమ్

పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీ మహాయోగేశ్వరీదేవి సహిత ఏకైక అఖండ గురుసత్తా ప్రీత్యర్థం ప్రాతః సంధ్యార్ఘ్య ప్రదానే వినియోగః
(అర్ఘ్యము ఇచ్చే సమయములో రెండు పాదాలు సరిగ్గా పెట్టి కుడి మడిమను ఎత్తి పెట్టి ఉంచవలెను. బొటనవ్రేలు మిగిలిన వేళ్ళకి తగలకుండా అర్ఘ్యము ఇవ్వవలెను.)

**వినియోగము**

ఓంకారస్య బ్రహ్మ ఋషిః (శిరస్సు)
గాయత్రి ఛందః (నోరు) పరమాత్మా దేవతా (హృదయము) అర్ఘ్యప్రదానే వినియోగః॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ స్వాహా॥
(సూర్యునికి 3 సార్లు అర్ఘ్యం ఇవ్వాలి)
(కాలాతిక్రమణము అయినచో 4వ అర్ఘ్యము సప్తవ్యాహృతులతో కూడిన గాయత్రి మంత్రము చదవాలి.)

## మధ్యాహ్న సంధ్యా వందన సమయమున

మాధ్యాహ్నిక సంధ్యా అర్ఘ్యత్రయ ప్రదానం కరిష్యే.
ఓం హగ్ం సశ్శుచి షద్వసుర న్తరిక్ష సద్ధోతా వేదిషత్
అదితిః దురోణ సత్। నృషత్ వరసత్। ఋతవత్।
వ్యోమసత్। అబ్జా। గోజా॥ ఋతజా । అద్రిజా । ఋతం బృహత్॥
(గాయత్రీ మంత్రంతో 3 సార్లు అర్ఘ్యం)
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ స్వాహా॥